
మణి మంజీరాలు

(కణ్ణగి జీవిత చరిత్ర)



- రచయిత -

కొండవేటి రామకృష్ణయ్య

ముదివర్తి పోస్టు, నెల్లూరు జిల్లా

1989

మూల్యం : రు. 30-00

అంకితం

తల్లి నెరుంగనేను, భువితండ్రి నెరింగినవాడ, వారికిన్
ఉల్లముసంత సింపగను, నుత్తమపొత్తము వారిపాదముల్
మెల్లగజేర్చి నేఋణము, మేదిని దీర్పతలంచినాడ। వే
కొల్లలుగాగ దండములు గూరిచి భక్తిని నేనునిచ్చితిన్

ఇట్లు
కొం. రామకృష్ణయ్య

This Book is Published with the Financial Assistance of Tirumala Tirupati Devasthanams under their Scheme aid to Publish Religious Book.

ముద్రణ :- సింహపురి ప్రెస్, ట్రంకురోడ్డు - నెల్లూరు.

పీఠిక

భారతదేశము వేదకాలమునాటినుండి పతివ్రతా తిలకములకు పేరుగాంచినట్టిది. పురాణ కాలములలో సీత, సావిత్రి, అనసూయ, చంద్రమతి, సుకన్య, మొదలగు మహాపతివ్రతలకు జన్మనిచ్చి స్థిరకీర్తి నార్జించినది. నేటి మన కథానాయకురాలగు 'కణ్ణగి' కూడా పతిచర్యా భాగ్యంబుచే, సచ్ఛీలగుణాదులచేత, మేటి పతివ్రతాతిలకమై సకల మహిళాలోకంబునకు వన్నెతెచ్చి, తనవుభయ కుటుంబులను, స్థిరకీర్తితోనింపి, సకలమహీతలంబున చిరయశస్వియై నిలచినది. భర్త తన ధన,ధాన్య, భోగభాగ్యంబుల, మణిమాణిక్యాది రత్నచయంబుల, స్వర్ణగృహాదుల నన్నింటిని వేశ్యాపరంబు గావించినను పతిని పల్లెత్తుమాట యనక, తన సహనశీలంబులే పెట్టని కోటగా నిలచినది.

భర్త వేశ్యాగృహ బహిష్కృతుడై యచేతనావస్థలో నున్నప్పుడు తానే తనభర్తనుచేరి, శుశ్రూషలచే, యారోగ్యవంతుని చేశినది. అట్టి 'కణ్ణగి' సతి చరిత్రమునే క్రొత్తరీతిలో పద్యనవలా ప్రబంధకముగా భగవత్కటాక్షముచే రచించితిని. దానికి కావలసిన ముద్రణా వ్యయంబును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానములవారు ద్రవ్య సహాయమొనర్చిరి. వారికి యెంతయో కృతజ్ఞతాభివందన శతంబులర్పించుచున్నవాడ. ముద్రణలో యాలస్యమైనందులకు క్షంతవ్యుడను.

ఇట్లు

మీ సహకారమును సర్వదాకోరు

మీ విధేయుడు, గ్రంధకర్త

కొండవేటి రామకృష్ణయ్య

ముదివర్తి (మకాం), నెల్లూరుజిల్లా.

ఉ॥ కన్నగి దివ్యగాథ భువిగాయుత నిత్యము వైశ్యలోకపుం
పున్నమ వెన్నలోయనగఁ పూర్తిగభానుడు తారకాతతుల్
కన్నులపండువై నిలచు కాలము భూమిని వాసవీసతీ
పున్నెము పంటకాలమును పూర్తితలంపున నిల్పునట్లుగా 1

చం॥ హయములు సైన్యపంక్తులును। నబ్బురమందెడునట్లుపల్లకీల్
హోయలునుజారు। సుందరులు।నున్నతవంశులునుండనెందరో
పయనముజేయుచుండె। విశీబాయగనుండెడివేళ। యెన్నియో
భయమునుబాపు। దివ్వెలను। పట్టుకభృత్యులు వెంటనంటగా
2

కం॥ కావేరీ నౌకాశ్రయ
మావేళను లెక్కలేని యటులను। జనముల్
పోవగ మిత్రులు నిద్దరు
నీవిధి మాట్లాడుకొనుచు నేగిరి త్వరగా 3

గీ॥ అగు। నెవరది। యక్కజమనుగు మిత్ర
పాపనాశన। నీవును వచ్చినావె?
నీవు రావని యెంచుచు। నేనునుంటి
యనుచుబల్కెడి మిత్రుతో, యనియెనిట్లు 4

కం॥ సోదరుఁడు వచ్చుచుండెడి
నేదరియగ రాకయున్న నెఱయుమదినిన్
వేదన నొందెడి తండ్రియు
కాదనకను వచ్చినాఁడ, కారణమిదియే 5

చం॥ అనియెడిమిత్రుడగ్గరగ యాతనియశ్వము, దోలి, లింగమున్
గనుముయదృష్టమన్న, గనగానగు నిందునకోవలున్మహా
ఘనుడట, కాంచనంబుగొని, గాంచకతృప్తిని, కీర్తికాంతనున్
గొనియునువచ్చుచుండె, వెలగూర్పగలేనటు, వెల్గుచుండగా
6

గీ॥ ఓమహాలింగమా? నీకు నున్నవారి
లోన శ్రేష్ఠుఁడు శ్రేష్ఠియు, తాను కూతు
నిత్తునంచును, వినియుంటి యేమియిపుడు
కోవలునకిత్తు నంచును, గూడవింటి 7

వ॥ అను పాపనాశనుని, గని మహాలింగమిట్లనియె 8

క॥ పరనారిని, గంటితొగన
పరిగాదని యాంక్షవెట్టె జామాతయుతా
సరిపడునే యదినాకును
వరమిత్రమయంచు బల్కె, వాడునునవియెన్ 9

ఉ॥ కన్నగివంటి సుందరిని। గానగరాదెట, యట్టిదానినిన్
మున్నుగ జాయగా బడిసి। మోహవశుండవునౌచు నీవునన్
కన్నెలవేరెవారిగన। గానెటు। బుద్ధినిగోరుదీవు, నా
కన్నియు విస్మయంబునయె। కట్టుకథల్విడవోయిమిత్రుడా 10

వ॥ అనియన మహాలింగమిట్లనియె 11

చ॥ అతివలయౌవనంబు మఱియందములన్నియుదూరముండగా
అతిగనుగోరుచుండు। నదియంతికమందునజేరి వశ్యమై
కుతుకముదీర్చగాయపుడె। కోరికలన్నియుతీరి। యంతతో
కుతుకముచచ్చిపోవుగద। కోరికపర్వులుదీయు మిత్రమా 12

వ॥ అనినవిని పాపనాశనుండిట్లనియె 13

చం॥ చిరునగవంకురింపగను। చిక్కనిచక్కనిచుక్క కన్నగిన్
దరసియుపొందినంత। మరిదాపులజేరగవేరె సుందరిన్
అరయగవచ్చునొక్కొ। యదియంత। యసాధ్యముగాదెయేరికేన్
మరువగరాని శోభగొను। మానినిగాంచిన యంతభూమిలో 14

కం॥ అని యెవ్వరనిరిటు। సుందరి
గొనుయందము। పురుషు। వశముగొనుపరకల్లే
అనుభవమూనిన తదుపరి
గొనునేయాకర్షణంబు। కొంచెముమదిలో 15

వ॥ మణియువేశ్యలయందము యెప్పుడు మోహావశీకృతంతుం
జేయుగదాయన 16

కం॥ వెలయాలియంద మెపుడును
తులలేనిది యౌచునుండు, తుదివరకనగా
గలగలనవ్వియు, వేశ్యయు
నిలువదుయధికారమందు, నిశ్చయమదియే 17

వ॥ అంత పాపనాశనుడు మహాలింగముం జూచియిట్లనియె 18

కం॥ ఎవరెటులాడిన లింగమ
భువిలో రసికాగ్రమణివి, పూర్తిగనీవే
ఎవరేనియుగలరేవురి
యవితథ రసవర్తకుడవు, నన్నిటమిన్నై 19

గీ॥ రూపవిపణిలో సాటియే, యేపుమీరి
యనుచు నవ్వుచుపాపనాశనుడునంత
లలితనృత్యోత్సవంబున లలితగూడ
పాల్గొనునెయన, యౌనని పలికెనతడు 20

మ॥ పెరియన్నాయకి దత్తపుత్రియగుచు, న్వైభ్రాంతినిన్గొల్వ తా
నెరజాణౌనని, వింటినిక్కువమె, నిన్నేమాధవీ పేరిటన్
వరలున్నామెయు, రాజమాలికకునై వచ్చున్ననవ్వింటి,పి
పరకున్వచ్చెనెయంచనంగ, నతడున్పల్కెన్నటన్వేగమే 21

గీ॥ రాజమాలిక యెపుడు। విరాజమగుచు
నలకు లీనపువార కాఁతలకుతప్ప
వేరపెరవారికినివొంద। వీలులేదు
"మాధవి" లలిత గోటికి। మాలదెపుడు 22

చం॥ అనవినినాదుబుద్ధి యిదియంతయుగాదు। సునందమాటలన్
విసియును బల్కి తిట్టులను। వీడెనునెప్పుడో యాకులీనతల్
చనియె. కులీనవేశ్యయని। చక్కగచేలమకిచ్చి గౌరవం
బఱచెనురాజునంచు। మరియందలిమాటయుజెప్పియుఁడగా
23

సీ॥ ముసలితనఁబున- పసచెడిరాజును
తప్పుద్రోవనుబట్టె- నప్పుడట్లు
చేలమ్మ నారీతి- జేరగనారీతి
నిల్పుగొనగలేదు- నిశ్చయముగ
శంకర మొదలియు- చక్కని పతకము
వఁజికన్యలె పొఁదవలెనటంచు
నిశ్చయించియునుఁడె। యిరువదియేండ్ల దా
నాటిమాటయుతప్ప నేటివరకు

గీ॥ వంజికన్యలె పతకము। ల్బడసియుండె
కులగణికెలేను- పొందంగగలుగు వారు
ఇంకపెరవారలేయిందు। నెన్నటికిని
జేరరంచన। మాధవి జేరునెట్లు 24

వ॥ అనిమహాలింగమన పాపనాశనుండిట్లనియె- కులీనవేశ్యాగణం
బులుతప్ప। వేరేయెవ్వారలు పాల్గొనలేకుంటఁజేసి। యిట్లంటివి.
యిన్నివత్సరంబుల తరువాత। మాధవినృత్యోత్సవంబున పాల్గొన
బోవుచున్నయది। మాయరుంధతిగూడ పతకము మాధవిదేనని
బలుకుచున్నయది 25

గీ॥ ముసలిరాజును। మతితప్పి. మసలుకొనుట
వలన। చేలమ్మ। కులవేశ్యభావమేమి
లేకపోవుట। గౌరవ। మింకిపోవ
చేసికొనియెను। మఱియింత వాసిలేక 26

కం॥ శంకరమొదలియు పతకము
బింకంబదియేల। వంజివెలదియె। పొందున్
శంకయులేదని జెప్పెను
నింకసుగడచియునుపోయె। నేలను తడవన్ 27

గీ॥ కులగణికలేగాని। మతియే। వెలదియైన
యందునృత్యోత్సవంబున। పాల్గొనకను
నుండె। గెలుపన్న। ప్రశ్నయే। యుండదుగద
నేడు పాల్గొను మాధవి గూడనిజము 28

చం॥ పలుకుల వించులింగమది, పట్టపలేకను కోపమెంతయో
గలగలనవ్వి క్రోధమున। కన్నులనెర్రని జీరగ్రమ్మగా
నిలచియుబిచ్చమెత్తుకొను। నీచపుచేలమ శిష్యరాలకో
లలితనుగెల్చు నేర్పునమెలంగుట। కోకిలకాకి సామ్యమా 29

గీ॥ సరితథాస్తని। తురగము। త్వరగ త్రోలి
కొంతదూరంబునేగియు। నంతనతడు
స్వర్ణముద్రి కలెన్నియో। చల్లుచుంటి
వంట। లలితకు దోసిళ్ళ వింటినేను 30

వ॥ అననతండు 31

కం॥ తెలివిగల వైశ్యుడెప్పుడు
మెలగడు తనమార్గమీడి। మేలిమిస్వర్ణం
బులగని। ధరపెట్టెడునని
తెలియుము నాతపముపండు। తీరునుకోర్కెల్ 32

గీ॥ మదనపతకంబు। లలితయు వదలకుండ
గెలచు। నేనుసులలితను। గెలుచుటద్ది
నిశ్చయంబగు రేపట నిన్నుబోలు
వారు(క్రుళ్ళియేడ్చుట। నిక్కువంబుజూడ 33

గీ॥ ఓమహాలింగమా। నేను। నున్న వారు
క్రుళ్ళుటెందుకు। గృహమున కోరినట్టి
భార్యయున్నది। వాడలో। భామయుండె
యదియె। యమరావతీయన। నని యెనతడు 34

ఆ॥వె॥ ముసలితనమువచ్చి। ముడుచుక పోయిన
పలుకునీవు। నిందుపలికితిగద
ఇట్టివానికెల్లు। నెరుగకు రసికత
రసవిహీనుడనగ। పొసగునిన్ను 35

కం॥ ఎవరేమనియనసుంతయు
చెవిజేర్చక। మోహియగుచు। జేరియువేశ్యన్
భువిలో లక్ష్మని తన్నుట
యవివేకమటంచునేను। ననియెదయెపుడున్ 36

చం॥ సరిసరియంచులింగమట, బాలగహేళనజేసి నవ్వుచున్
సిరిసిరియంచుచచ్చునదు, ఛీయని, మూర్ఖుడటంచు నేను నన్
దరియగలేను, లక్ష్మియది, తానుస్వయంబుగ వెంటనంటియే
పరుగులుదీయగావలెను, బాగయదృష్టముపట్టినట్లయేన్ 37

గీ॥ నన్ను జూడుము, చింతయేనాడు లేదు
తల్లిదండ్రులకిద్దియు, నుల్లమునను
నుంతనచ్చదు మూర్ఖులు, వంతపాడు
ధనమటంచని॥ యేవేళధనపుచింత 38

కం॥ కాలముకలసియు వచ్చిన
యేలనుచేకురదు లక్ష్మి, యెచటను మరియున్
చాలగకుంటికి, గంగయు
మేలనతాదరసితీరు, మేల్గానతానున్ 39

వ॥ మహాలింగంబీరీతిపలుక పాపనాశనుండు 40

గీ॥ అట్టికలిమియురాకుండ, నట్టెనిలువ
యేమియౌనన, నామీద యీసుబూని
కీడుగోరుచునుంటివి, నేడులలిత
మిమ్ముకాదని నన్ను తానమ్మకొనుట 41

ఆ। వె॥ ఈసుతోడనేడ్వ। నేడ్వుడంచుసునేను
నిశ్చయంబుబూని। నిలుచువాడ
నాయదృష్టమింత। బాయదునంచని
హయమదిల్చెవేగ। యద్దిబోవ 42

కం॥ నౌకాశ్రయంబు నందున
చేకొనుదివిటీలు। వెలుగుజిమ్ముచునుండన్
నాకముదాకెడుస్తంభము
లేకొనియుండె। ధ్వజములును। నెన్నియొనుండన్ 43

వ॥ వ్యాపార సంబంధంబైన యనేకవస్తుసమూహంబులు। గుట్ట
లుగా పేర్చబడియుండె। నందుతన్మధ్యంబున మణిగణభూ
షితంబులై స్వర్ణలతాపరివేష్టితంబై। నానావిధపరిమళద్రవ్య
విరాజమానంబై నగరవైశ్య చక్రవర్తులనదగు। మహా
శ్రేష్ఠులైన। మహాశ్రేష్ఠులనగు మాసాయి శ్రేష్ఠియును।
కాబోవు వియ్యంకుడును మహాశ్రేష్ఠియునైన మాసాత్తు
శ్రేష్ఠియును। రత్నకంబళంబళంబుల। సుఖాసనాసీనులై
యుండ। వారికి కొంచెము దూరంబున। యితరనగరవర్తక
సమూహంబులు పరివారసహితులై గూర్చుండియుండిరి 44

గీ॥ సార్థవాహులు కోవలు, జాడకొరకు
నౌకలనుచూచుచుండి, రనేకులచట
బ్రాహ్మసుముహూర్తమందున, పట్టణంపు
తీరదేశంబుజేరుట, దివ్యమనుచు 45

గీ॥ ఎంచి రప్పించుకోరిక, మించియుండ
యాముహూర్తమునందున, యచటజేర
పంచె, సుతునకు కన్నగి, భామతోడ
వరప్రధానంబు జరుగంగ వలసియుండె 46

ఆ.వె.॥ అమసాత్తుశ్రేష్ఠి, యాదక్షిణాపథ
మంత పేరు మోసినట్టివాడు
మధుర, యింద్రప్రస్థ మహనీయ పురముల
వర్తకస్థలములు వరుసనుండె 47

ఉ॥ నౌకలనేకదేశముల. నాణ్యతమించెడి వస్తుజాలముల్
ఏకముగాగ, కొంచుజని, యెప్పుడును త్తరథారతంబునన్
ఆకమనీయమై, వరలునట్టివి, సింహళ రోముదేశమం
దాకమనీయవస్తుతతి, తానును వానిని విక్రయించుచున్ 48

గీ॥ ఎన్నొ ద్వీపంబు లందునమిన్న లౌచు
వెలుగువాణిజ్య కేంద్రము ల్ద్వీపములను
వెలయుచుండెడి, కడువృద్ధిగలిగియవ్వి
రోము, సింహళంబుల, 'యవ' భూములందు 49

గీ॥ వేల్లినాధుని సుతు, పరిరక్షణంబు
నందునుంచియు, కోవలు సార్థవాహు
జేసియుద్వివత్సరంబులు జేరబోయె
యతడు దీచ్యాతిదేశము, లన్నితిరిగి 50

ఉ॥ ఆతనివెంటనంటి, మరివైశ్యసుతుల్తనతో సమానులున్
భ్రాతనువోలె, తామనుభవంబును పొంధగవైశ్యశ్రేష్ఠులున్
ఆతతవస్తుసంతతిని, యంతయుగూర్చియు పంపవారలున్
ఆతరిపోవకుండనట, యాదునెలల్గ డువంగయప్పుడే 51

కం॥ తమతమ నైపుణ్యంబుల
తమవారలు మెచ్చునట్లు, తగినధనంబుల్
అమరిచిరి, వేల్లినాధుని
సమరస భావంబుతోడ, చక్కగదళముల్ 52

గీ॥ కోవలుండును। ప్రతిచోట। గూడెనిజము
లక్ష్మి। వ్యవహారకుశలతలలమిమించ
తండ్రికన్నసుమిన్నయా। తనయుడనుచు
నెల్లవారలుపొగడంగ। నెల్లయెడల 53

మ॥ ప్రియపుత్రిస్సుగుణాలవాల తనయన్ప్రేయస్వరూపాకృతిన్
నియమారాధను। పుణ్యశీల।గుణినిన్నిష్ఠాత్మసంశోభితన్
ప్రియసున్నాయనివాని। శీలయుతుని।న్విశ్వంబునన్కీర్తినిన్
వ్యయముస్సేయవివాని, యల్లునిగ।భావంబందునన్గోరియున్ 54

ఆ।వె॥ కుప్పుస్వామిపుత్రు। కోరిమహాలింగ
మనెడిపేరివాని। గొనగనెంచి
అతనివర్తనంబు। నవివేకమీక్షించి
పుత్రినీయుతల। పూర్తివీడె 55

ఉ॥ కోవలనామువైశ్యకుల। కోటి। మణిప్రభవిభ్రమాంచితున్
భూవలయంబునన్ప్రతిభబూనినవారిలో।శ్రేష్ఠు। శ్రేష్ఠియున్
తావినికన్నగిన్నొసగి। తానునునిల్లరికంబుగోరగా
తావినడంచునెంచి। మదిదానినివీడియువెంటవెంటనే 56

కం॥ తనకు సమానపు వియ్యము
ననిమాసాయి యుతలంచి, నాకన్నగియున్
గొనియెడు సంతానంబది
గొనువిశ్వఖ్యాతియంచు, గూడియుముదమున్ 57

వ॥ ఉండుమాసాత్తు శ్రేష్ఠితనయుంగాంచి యాలోచనాధీనుండగు
వియ్యంకుంగాంచి తనకొమారుండగు కోవలురాక యెరిగించ
58

గీ॥ అచటహర్షాశ్రువుల వ్రేలనవల ద్రోచి,
పూజ్యుడైనట్టి మీమామ, పుణ్యవరుడు
శ్రమయనక యింతదూరంబు, చక్కవచ్చె
దండమర్పింపుమనగను, తనయుడంత 59

కం॥ కూతునునిచ్చెడునంచును
నాతడువినియుంట, సిగ్గునందియునచటన్
ఆతనికి నమస్కారము
చేతులుసాచియునుజేసె, శ్రేష్ఠికివేగన్ 60

గీ॥ హర్షపులకితగాత్రుడై, యల్లునిగని
కౌగలించియు, దీవించి, కోర్కెదీర
పంచరత్నాళిదిష్టిగా, పట్టిత్రిప్పి
పారవైచెనుశుభమును బడయునట్లు 61

కం॥ స్వాగతమిచ్చిన ముఖ్యుల
వేగమతాకలసి కొనియు, వివరములడిగెన్
తాగొనె భూసురబొద్ధుల
యాగమ మంత్రాశిషముల, యతిముదమొప్పన్ 62

గీ॥ తీరమంతయు, ముదము, నపారముగను
పొంది, స్వాగతమివ్వగ, నందునున్న
అలపురోహితుడతివేగ యందువచ్చి
యందునున్నట్టివారిని, యపుడుగాంచి 63

కం॥ కావేరినదిని పూజల
వే వేగమ తనిపి యంత, విధులను విడకన్
నీవునుపురినటు జొచ్చుట
యీవిధిశ్రేష్ఠంబటంచు, నెనయగబల్కెన్ 64

గీ॥ మిత్రమండతితోగూడి, పాత్రుడతడు
తండ్రి మామయు పురికిని, తరలిపోవ
స్నానఘట్టంబుజేర, స్వజాతివారు
వెంటనంట కోవలుడంత వేగముగను 65

సీ.। స్నానఘట్టంబున- జనములులేకను
నిర్మలంబుగనుండె- నిశ్చలముగ
బిచ్చగాడొకడును- సచ్చటగూర్చుండి
కన్నులుమూయుచు- గాంచుచుండె
విరుగ బూసి నతరు- ల్విస్తృతంబుగనుండె
యిరుప్రక్క- లందున- యెన్నోతరులు
కోవలుండునువేగ- గూడియుమిత్రుల
స్నానఘట్టంబును- సరగజేర

గీ॥ అమిత సౌందర్యరాశియై। యచ్చరలను
బోలు। మాధవీనామయౌ। పొలతి మిన్న
పూజజేసియువచ్చుచు। పుణ్యవరుడు
కోవలునకెదురయ్యెను- కోవలుండు 66

గీ॥ శకునమెంతయో। యద్భుతజనితమయ్యె
యంచునబువంగ। వెంటనే యంటియుండు
కన్ననాముంతుశ్రేష్ఠియు- కడుముదమున
పట్టికెనీరీతి మాధవీవర్తనంబు 67

గీ॥ నేడు నింద్రోత్సవంబున। నెలతమిన్న
రాజమాలిక పొందంగ రాపుతలచి
యున్న నర్తకీమణి నాగ. మున్ననీవు
మెరుగు పంచని। మాధవినిట్టె గాంచి 68

కం॥ ఎవరను కొంటివో యీతడు
నవిరళ లక్ష్మీనివాసు డాఢ్యుడు నితడున్
భువికోవళ నామాఖ్యుడు
నువిదా? వినియుంటి వెపుడు। నుత్తమువీనిన్ 69

వ॥ అనేక విదేశంబుల వ్యాపారంబు గావించి। యఖండ ధన
రాసులనార్జించి। యనతికాలంబున। కీర్తిపతాకల నల్దుకుక్కుల
నెగురవేసి। నేడే మన పురంబున కుంతిరిగివచ్చి యున్న
వాడు. యనిపరిచయ వాక్యంబులు కన్నపుశ్రేష్ఠిజేసె- 70

చం॥ పరిచయమిట్లుజేసినను। భామిని మాధవి బుద్ధి నింతయున్
దొలంగనీక। సిగ్గులముతో నిలుచుండెను తల్లియంతటన్
వరలనమస్కృతుల్।నడగవంగియు।దండములట్టిపెట్టుచున్
తరణియుచంద్రుడు న్నెపుడు। తథ్యము వేరెవరింత తెల్పగా
71

గీ॥ వీడు కుద్భ్యాధతీర్చును, నీకు నివ్వి
యేల, మాకుపవిత్రంబు నెంతొమంగ
ళంబు, నైనహారంబును, నందికొనెద
యనియు, పెరియనాయకిగొని, యరిగెనంత 81

గీ॥ ఆమెసాగినదిక్కునే, యతడు గనియు
నతిసమర్థత గల్గిన, యతివయనుచు
అయిదుముద్రల నిచ్చియు, నద్దిబిచ్చ
గాని, లక్ష్మినెల్లనుగొనె గాదెయసియె 82

కం॥ ఈమెయునంతతొసాగెను
నామెయునేమివ్వకుండ, హరియించెమడిన్
ఈమెను మించినదామెయు
నీమహియనె కన్ననవ్వి, యెంతయులేదక్కా 83

ఉ॥ చేతులపిధిమారుచును, చేరిన యౌవనద్రవ్యమెవ్వడేన్
పాతదియంచు త్రోయుగని, పండితుడెన్నడు బుద్ధిహీనుడై
చేతముపారవేసికొని, చేరడు మిత్రమ, బుద్ధిమంతుడు
ఏతరివీడకుండు, సిరినేగొని తావరించు స్థైర్యుడై 84

కం॥ ఈవృత్తాంతము పురిలో
తావలమై వార్తలకును। తానును వెలసెన్
కోవలు తండ్రియు। మామయు
తావడసిరి తృప్తి యెంతో తమమదియందున్ 85

కం॥ వెలయాలి వాడలన్నియు
చిలువలు. పలువలును జేసి। చెప్పుకొనంగా
గలుగు నదృష్టము। మాధవి
తొలగగజేసుకొనెయామె। తూర్ణముగాగన్ 86

గీ॥ తెలివిలేమిని చేకొని। వెలితివడియె
శ్రేష్ఠివర్యులయవమానచె యిదములచె
వచ్చునుత్సవ కార్యంబు పడయకుండ
నడ్డుపడునంచు నందరు। ననిరియందు 87

వ॥ మాధవినిపసితనంబున। పెరియనాయకి వెలయిడి। ఖరీదించె
పెరియన్నాయకి తల్లిగూడా యామెను నావిధంబుననె।
విలుచుకొనియె యావేశ్యాకులంబుల। పంజివర్గంబు।
యిలంగాయి. నలంగాయ యని మూడు వర్గంబులుగా
విభజింపబడియె। యాచారభేదంబులు। వాటియందు
కోకొల్లలుగా నున్నయవి. యవియట్లుండ- 88

గీ॥ నర్తకీమణులెల్ల। రనంతముగను
నృత్యమందున పాల్గొన్న। నిక్కముగను
మాధవీలలితలమధ్య- వాదమెంతొ
తీవ్రమగునంచుననుకొనిరా ప్రజలును. 89

గీ॥ వంజివంశాన। పేర్గొనె। ప్రబలమగును
నందు। రాజమ్మయనునామె। యతివలలిత
తల్లి। వేశ్యవాటికకెల్ల। తానెపేరు
గాంచినవనితగాయట। మించిపోయె 90

సీ॥ వైశ్యశ్రేష్ఠులకెల్ల। వర్తిల్లుపేరును
వేశ్యరాజమ్మయు- వేగపొందె
పెరియనాయకియన్న। పెంపుడుకూతురు
మాధవియన్నను। మాటపడదు
ఆపురేశ్వరుమంది- రంబునతానుప్ర
ధానవేశ్యగనుండె। ధనముజిమ్మి
వంజికులమ్మంత। పట్టియునుండెను
సామంతులెందరో। నామెవెంట

గీ॥ నలరు, మాధవీ, పెరియనాయకలయందు
యెన్నియో మాటలను జేర్చి, యెన్నొ విధము
లంతటప్రచారమున్చేసె యమితముగను
లలిత తల్లియు, రాజమ్మ కలుషితముగ 91

మ॥ పెరియన్నాయకికిగాయకీమణిగ, నవ్వీటన్మహాగౌరవం
బరిసెన్నింటికివచ్చు నాయవసవ్యాపారిస్థనాఢ్యున్నటన్
ధరబన్నాయను పేరుతోబరగు, నాతండేధనందివ్వగా
పెరియన్నాయకి లెఖ్ఖలేనియటులన్పొందజెసెన్త్వరన్ 92

వ॥ అట్లు, రాజమ్మ పెరియ, నాయకిల మధ్య వైరంబు పెరుగ 93

గీ॥ నృత్యగురువును, రాకుండ, నిశ్చలముగ
ధనముయెరవేసి, పిలిపిన, తగుదుననుచు
మాధవికి విద్యగరుపగ, మానకుండ
వచ్చె చేలమ్మ ముందుకు, భయములేక 94

ఆ.వె॥ ముందురాజపితకు మందులగొనియును
నంతులేని సిరిని, యనుభవించి
ధనమునంతబోవ, ధరణిలో చేలమ్మ
ముష్టియెత్తుకొనుచు పోవుచుండె 95

గీ॥ విద్య గరుపంగ రాకున్న। వేరెవండు
తానె విద్యను గరిపియు। తగువిధమున
రాజపతకము గెలిపించి। రాజగౌర
వంబునందంగ జేతును। నంచుబలికె 96

వ॥ ప్రతినయొనర్చి యాచేలమ్మ నిట్లని ప్రకటించె 97

కం॥ మరియును శంకరగురువుల
కరఁదౌగడ్డంబు పెరికి। యాగడ్డంబున్
ధరియించెద నేననియట
కరుగకువాక్యంబులామె। కరమటు బల్కెన్ 98

కం॥ అదిమొదలు నామెమాటలు
మదిమెదలగనవ్వుకొనుట। మానరుజనముల్
కదిలెడి చర్చలవినియును
నదిరెనునావేశ్యయందు నామాటలకున్ 99

కం॥ అరయూరునుండి రాజును
తరలియు ప్రతివత్సరంబు। తానునుసభకున్
వరుసగ వచ్చుటజరిగెడి
మరినృత్యంబదియు జరుగ। మానకరేడున్ 100

గీ॥ శ్రేష్ఠివర్యులు। నిద్దరు। నిరతరంబు
ప్రభువునరసన గూర్చుండి। వరలుచంద్రు
కోవలునకల్లై రాజును గూర్చెనపుడు
నట్టిమర్యాద వీడక। యనవరతము 101

సీ॥ నృత్యోత్సవంబున, నిరతంబునగరంబు
నెన్నటులేనట్లు, నెన్నదగిన
దీపమాలికలెన్నో। దీపించునట్లుగ
వెలయంగ జేసిరి వీధులందు
కస్తూరికలయంపి। కలయంగజల్లరి
ముగ్గులెన్నియొవేసి। ముచ్చటగను
అలపతాకలునింగి। నంటియునెగురంగ
శోభనెంతయు గూర్చె। శోభనముగ

గీ॥ సంప్రదాయంబు మేరకు। చక్కగాను
సభను నడుపంగవలశినయట్టి వారు
దేవదాసియు। నాట్యంపుదేశికుండు
నందువచ్చియుజేరిరి। యందరచట 102

శా॥ కావేరీపురినుండు కాంతలును, చక్కన్భూషణాలంకృతిన్
కావేరీపురివైభవోన్నతికి, తార్కాణంబుగా వారలున్
ఆవేశన్నటజేర, చేలమయు, తానందన్కురూపంబు, కాం
తావారంబులజేరకుండ నిలచెన్తా వెల్పలనూచుచున్ 103

గీ॥ లలిత, మాధవి, నృత్యంబు, లలవిమించ
పతకమును బొందుకోర్కెయునతిగనుండ
అందరందునమెచ్చగ, యందమొప్ప
నెవరు నెవరంచు, చర్చలు జేయుచుండ 104

కం॥ వెలయాలి సముదయంబున
గలసియుతామందునుండి, గనుచునునుండెన్
అలఘుని కోవలునచ్చట
లలనయునా మాధవియును, లాలిత్యముగాన్ 105

కం॥ మనసుమ, వశమునునుంచగ
యనయముయత్నంబుజేసి, యటవిఫలుండై
గనుచును కోవలుడుండెను
వనితను మాధవినియందు, బాయనిమమతన్ 106

వ॥ అట్లు మాధవి లలితల నృత్యంబు ముగించినంత. 107

గీ॥ లలితయాయాసమెంతయో। యలముగొనగ
వుచ్ఛనిశ్వాసములతోడ। వుండెనందు
మాధవినిగాంచి। యీర్ష్యయు మదినినింద
తల్లిప్రక్కగ నిలబడె యుల్లమందర 108

గీ॥ న్యాయనిర్ణేతలందరు. న్యాయమందు
నిర్ణయింపగలేకను। నిశ్చయించి
నారు। పతకమెవ్వరికిని। యందబోదు
స్వర్ణనాణెము। లిచ్చుట- జాలుననుచు. 109

చం॥ అదివిని। మాధవీలలన। యామహరాజును। గాంచలేచియున్
ముదమును వొందరాజు। కరముల్మొ కుళించియు. నిట్లుబల్కెతా
విదితులు। మీరు తీర్పునకు వేరొకమాటను బల్కనెట్లనౌ
అదియటులుంచి।విన్నపము నందగజేసెద చిత్తగింపుడీ 110

సీ॥ ఏనాడు సభలోన। యీరీతి న్యాయంబు
నిలుపుట జరిగెనే। నిపుణులార
నృత్యోత్సవంబున। నేడిట జరుపుట
ప్రభువుల నిర్ణయ- పాటవంబు
శంకించునంచును। సంశయంబున నేను
వినతిజేయుచునుంటి వినుడుమీరు
నృత్యంబుమరలంగ। నియమింపజేతుము
నలసట లేకుండ- యనుమతించ

గీ॥ న్యాయనిర్ణయమును- జేయునంతవరకు
సాగుచుండెడు। నృత్యంబు। సత్యమిదియ
శారదారూపులైనట్టి వారుగురుపు
లిందుగలరంచు మాధవి యందువలుక 111

ఉ॥ బాలికనిర్ణయంబు। మరిబాగనిమెచ్చియు। ధర్మసమ్మతం
బేలను। నిల్పుటంచునట। యెంతయు నిశ్చయమూనజేసియా
బాలల। నృత్యమున్మరల। బాగుగజేయుడటంచు రాజునున్
మేలననెల్లవారునట। మించగరానిది యాజ్ఞజేసినన్ 112

ఉ॥ భూపతియాజ్ఞమీరగను। పొందకధైర్యము। వారుయిద్దరున్
ఆపయి। వాద్యగానమల। నందరుమెచ్చగ। నృత్యమందునన్
చేపడు రాజమాలికని। శ్రమజేసిరి। శాస్త్రరీతులున్
ప్రాపుగనుండ। యాలలిత। ప్రాభవమీడియు-మూర్ఛపోయినన్
113

గీ॥ మాధవి విజేత యంచను మాటలంత
మారుమ్రోగంగ। రాజును జేరవచ్చి
విజయహారంబు। మాధవివేగగొనగ
వేసెమెడలోన। యందంబు। వెలిగిపోవ 114

కం॥ హారముతోడుత కోవలు
నారమ్యంబైన హృదయ, హారముగెల్చెన్
మీరగరాని ప్రతిజ్ఞను
జేరిచినెరవేర్చుకొనియె, జేడియయందున్ 115

గీ॥ విజయుఁడైనట్టి మాధవి, వేడ్కమీర
విజయ రథమున గూర్చుండి వినుతమైన
రీతులను వెల్గ, వెంబడి, నాతితోడ
యెన్నోరథములు, పోయెను, నెంతోవేగ 116

గీ॥ ధనికులెందరో, మాధవి దరినిజేర
కోరికలతెల్ప, వారిఁ జేరనీక
ఎవరు లక్షఎనిమిదియై, యొసయునట్టి
యలకలంజుల హారంబు, నందుకొనిన 117

వ॥ వారినే నేను చేపట్టుదునని వివరించిపంచె 118

చం॥ చతురతమించు వేశ్యయది, చాలగకూతు మనోగతంబునన్
మతినిడి నమ్మకంబున, సమంబగువానినిజేరి, యిట్లనెన్
అతిగను, నిన్నుబుద్ధినిడి, యన్నమమానియు నీదుకోసమై
సతతముమన్మధార్తివడి, జాగరమున్నిటజేయుచుండెగా 119

కం॥ వరలక్ష్మి ప్రేమికున్నట
యరసియు హారంబు నేడునాక్రయమంతన్
అరయగనిచ్చియు గొనునట
ధరలో రత్నాలశ్రేష్ఠి। తనయుడునను మా। 120

కం॥ హారము మీదరికంపితి
నేరను నికమీదనేను నేమియుజేయన్
హారముకొనెదవా। కాదని
కోరికలీడేర్చుకొనెదొ। కోవల చెపుమా 121

గీ॥ కోవలుండును దానినే। గోరుచుంట
యట్టి సందేశమును తెచ్చునట్టివాని
కంత ధనమిచ్చి। రత్నముల్। యమితముగను
నిచ్చిపంపెను। నామెయు మెచ్చగాను 122

వ॥ అట్లుండునెట మాసాత్తుశ్రేష్ఠియు తనకాబోవు కోడలికి
కాన్కగా నిచ్చుటకై - 123

మ॥ మణిమంజీరములన్మసాత్తు। మణులున్మాణిక్యముల్లోపలన్
గొని, వింటించియు, పాండ్యరాణికచటన్గూర్పంగనౌ।యట్టివే
గొని తెచ్చెన్ధరలోన। నాస్నుషకు। నింకోచోటలేవంచు। తా
ననిపించెన్ప్రజలందు। కీర్తిగొనగా। యవ్వానినిన్శ్రేష్ఠియున్
124

కం॥ ఈకోమాధవి పంపిన
యాలోచననుండుజాబు। నాతడుగనియున్
బేలయి "పన్యా..నిర్మిత
లీలోద్యానంబుజేర- లేఖయుతోడై 125

వ॥ ఉండ। యతిరహస్యంబున। గ్రీకునిర్మాణ పరిశోభితంబై.
సకలకళానిలయంబై, యొప్పు। నాయుద్యానవనంబున। చతు
ర్ద్వారంబులుండు యేద్వారంబున। నరుగుదెంచునోయని।
నాల్గుద్వారంబుల రహస్యంబుగా పరిచారికల నియమించి
కోవలునిరాక తెలియునట్లుగా యేర్పరిచె- 126

ఉ। మాతులుబుద్దినిన్నెఱిగి। మాధవిప్రేమయుమించియుండగా
ఆతలపుల్నిరంతరము। నందుననిద్దురలేకజేయగా
ఆతడునొక్కరోజు।యుగమంచును।నెంచుచునుండునప్పుడే
భ్రాతనువోలు।వేల్లియును। వాడును। వేశ్యలపొందుమానగా
127

గీ॥ మంచిదంచును। నతడు। బోధించియుండె
తండ్రికెప్పుడు। నివియేమి దగులువడవు
జీవితంబున యెరుగడు। చివుకజేయు
వేశ్యసంపర్కభారంబు। వినుతకీర్తి 128

గీ॥ వెండిబంగారురేకుల। వినుతికెక్క
పెక్కుశిల్పాలు నెక్కించి। నిక్కువముగ
నుండునంచును। నిల్పెను। మెండుగాను
రత్నకంబళములెన్నొ ప్రణుతికెక్క 129

కం॥ ఫలపుష్పంబుల తరువులు
నలకృత్రిమపు సరసులెన్నొ। నలరుచునుండన్
మిలమిలలాడెడి పక్షులు
కొలువై యుండంగనిల్పె। కూరిమిమీరన్ 130

ఉ॥ మానకవచ్చునంచెఱిగి। మాధవియాశతో। నాసముద్రముఁ గా
గానగవచ్చునట్లు। నటకట్టియుఁ నుండెడి। ద్వారదేశమున్
ఆనవసుందరాంగియు। ననంతమునై యటువంటియాశయున్
మానసమందునిల్పికొని। మానకకోవలఁజూడ జూచుచున్
131

చం॥ అవసరమైన। కార్యముల నన్నియు జేసియు నక్కడక్కడన్
అవిగనరాని యట్లు। నటనావనచారుల। నిల్పికోవలుం
డవనిని చేరగానె। యదియంతయు తెల్పగ। యందువారలన్
జవమునజేరునట్లుగను। చయ్యనజేసెను నామెతల్లియున్
132

ఆ.వె.॥ తంద్రి బాధమదిని। తడవగయోర్వంగ
లేనివాడు। తానుగాని మదిని
వృద్ధిజెందుచుండు। వేళనునిదియంత
జరుగభయముజెంది। వదలుచుండె 133

శా.॥ ఎన్నేనిన్మది చిక్కబెట్టగను। వానిన్నిష్ఠయేచేయకన్
మున్నెన్నడును జూడరాని సుఖమున్పొందంగ। దాదానినిన్
మూన్నాళ్ళేయయు। జేరకుండగను। సంపూర్తిన్జేయగాలేక। తా
నెన్నండున్మదివీడలేని। వ్యధతో। యెంతేని కామార్తుడై -
134

గీ.॥ అతివమాధవి సౌందర్య। మందుదవిలి
యామెచాతుర్యవాక్ఛ్రేణి। మామెనట్టె
వదలలేకుండె। మరియుంక। వర్థిలంగ
చేయదగినట్టి। కులకీర్తి। చేవచెడుప 135

మ.॥ మదిలోనొప్పక కోవలుండు। నటయే మార్గంబునుస్వీడగా
తుదిదాకన్మది విల్పలేక, తనలో। తూర్ణంబుగా కీర్తినిన్
వదలన్లేకను। పెంపునొంద ధరలో వాణిజ్యసంపాదనల్
మదిజామాత కుబేరుడై తనరుట న్మాన్యుండునై యొప్పుటన్
136

వ॥ తనవిషయంబంతయు మాతులుండగు మాసాయిశ్రేష్ఠి
దృష్టింజేరుటయు, మనస్తాపంబు గలిగించుచుండె మఱియు
యద్భుతసౌందర్యరాశియు, లక్ష్మీసంపన్నయు, సుగుణాల
వాలయు। పతిచరణ, సంసక్తమానసయునైన కన్నెగిం భా
ర్యగాపొందుట తనప్రవర్తన కారణంబున బాధాకరంబుగా
దోచుచుండె- 137

చం॥ అయినను నాల్గురోజులయె। యామెనుగాంచియు నవ్వియప్పుడే
అయనము లందునాల్గునయె। నంచును బుద్దినితోచుండెగా
పయినముజేయుచుండెమది। వారణజేసినగాని। రాత్రులన్
వ్యయమును జేయకష్టమయె।భావములొక్కటినిల్వకుండెగా
138

కం॥ కావేరీనదితటిని
న్నావెలదుకగాంచి పల్కినట్టివిమాటల్
కోవలు మది మెదలగనవి
కోవలుతల తిరిగిబోవ। గూర్చెనుక్షోభల్ 139

చం॥ మనసదినిల్కడన్గోనక। మానుటచేతను। కొవలుండునున్
తనమది నేదదీరగను। తానునునశ్వమునెక్కి। సంభ్రమున్
గనితటమంతజూచియును। గ్రక్కునవచ్చుచునుండ దారిలో
గనెనొకనాతి దుఃఖమున। గాంచగలేనటు లేడ్చుచుండగా
140

కం॥ దరసియు నామెనుకోవలు
దరసియు। నడుగంగ। నామెయాచరితంబున్
వరలెడు జాబును నిచ్చెను
మరణమునొందెడునటంచు। మాధవియనియెన్ 141

చం॥ గనుగొనిలేఖశంకతొలగంగను। నందునసుండునట్లుగా
మునుగొను। మార్గమంతయును। పూర్తిగజాబునుజూచియందునన్
గనుపడుచుండు యవను। గాదిలితోటను నుండునంచునున్
మనమునతోషమున్గొనియు। మార్గముతో చెనటంచునాతడున్
142

గీ। మామభయమడి మదిలోన। మదనపెట్టి
మధురసంభాషణంబుల। మాధవియును
గలుగజేసెడి మత్తులో గానకేమి
నాగరత్నభాషణములు। బాగుత్రోయ 143

గీ॥ పెరటిత్రోవను। సూర్యుండు। వేగవచ్చి
మాద్రిచేరంగ। కోవలుడశ్వమెక్కి
మిత్రులిద్దరు వెంటరా। మేటిపైన
కబురులాడుచు తిరిగెను। సుఖనుపోక- 144

వ|| ఇట్లు తిరిగితిరిగి యంత- 14

ఆ|వె|| ఝాము ప్రొద్దుబోవ, యేమార్గమూహించె
దానిబట్టిపోయి తప్పకుండ
పరుగులెత్తి జేర బన్నావనంబును
కళ్లెమందెనొకడు, కరమునుండి- 14

కం|| కళ్లెము సేవకుడటు గొని
చల్లనిదండంబు లొసగ, చక్కగనొకడున్
మెల్లగత్రోవయు జూపగ
యల్లననుద్యానవనిని నతడటుజేరన్ 147

కం|| వనమున పన్నాశ్రేష్ఠితో
మనమారగ పాచికలను, మాధవితానున్
గొనియును నాడుచునుండెను
గనుచునుతల్లియును, మాల, గట్టుచునుండెన్ 148

గీ|| పెరియనాయకి, దండలు వరుసగట్టు
చుండి, మద్యంబుపాత్రయు, నిండినంత
ఇచ్చెపన్నాకు మధ్యలో, యిచ్చుచుండె
యామె తాంబూల మెంతయో నమితప్రీతి 149

కం॥ ఎన్నియు జేయుచునున్నను
కన్నులు కోవలునిరాక, గాంచుచునుండెన్
సన్నగనవ్వుచునుండియు
నెన్నియొమాటలను బల్కె, యెంతయు వేడ్కన్ 150

ఉ॥ కోవలురాకచారుదట, గూడగ వేగము వచ్చి చెప్పినన్
ఆవివరంబునంతయును, నచ్చటవించును వన్నాముడున్
భావికథావిధానమును, బాగుగయోజనజేసి, వేగమే
బోవగలేచి, పాచికల, ముట్టక పైచియుబోయెనాతడున్ 151

మ॥ పెరియన్నాయకి, మాధవిన్గనియుతేవేయంచు,చేపట్టియున్
త్వరగానామెను, మంచమందు బవళింపన్జేయబోవంగనా
పరసీలోచనతల్లిగాంచి, నిటులన్చక్కంగ, తాబల్కెగా
వరవ్యాపారము, ప్రేమనామమున, చేపట్టంగనే బూనితే
152

కం॥ మాటలు వించును పెరియయు
నేటికి యీలాటిమాట, యీగతివలుకన్
బోటీవేగమవచ్చెడు
బోటికు విముఖతకను, చూపుము ప్రేమన్ 153

చం॥ అనియుననంతతోన। త్వరితంబున। కోవలఁ దందువచ్చియున్
గనియుననందునామెను। వికాసముగూడగ। దండమంచుమున్
అనియును। నందుమాధవిని। యార్తినిబొందుచునుండ। గాంచియున్
గొనెనొకొ దుఃఖమున్నిటుల। గూడగవచ్చుటకయ్యె జాప్యమున్ 154

కం॥ అనియన పెరియన్నాయకి
యనె వినుగనకుండనిందు। నామెయు విల్వన్
గొనె దుఃఖము। పోగొట్టుట
కనిశముకష్టంబునయ్యె। గానకనిన్నున్ 155

ఆ॥వె॥ ఎపుడు వచ్చునమ్మ। యేగతిప్రాణము
ల్నిలువుకొందు నిచట। నేను చెపుమ
అన్నమింతతినక। యెన్నెన్నొ చెప్పిన
వినక యేడ్చుచుండె। వినుమునీవు. 156

ఆ వె। పెండ్లి యాడినంత। విడుచునెనిన్నును
యట్టివాడుకాదు ననుచునేను
చెప్పుచుంటిగాని। చెప్పిన వినకను
యేడ్చుచుండె। నేను నేమిచెపుదు 157

గీ॥ అన్ని చెప్పంగనీరీతి। యన్నివినియు
నతడు మాధవిప్రక్కగ। వెతలఁగుడుచు
పట్లు ముఖమును చేతులహత్తుకొనియు
నుండ। మృదువుగ। నిమురుచునాడెనిట్లు 158

కం॥ నావైపు జూడు మంచును
కోవలుడాహస్తములను। కూరిమినిమురన్
అవలఁద్రోచియు హస్తము
నావైపున తిరిగిపండె। యామెయువేగన్ 159

వ॥ అదిగని పెదియనాయకి। యిట్లనివ్రాక్రుచ్చె 160

గీ॥ అందివచ్చెయదృష్టంబు। నందుకొమ్మ
యెన్ని జన్మాల తపము। నేమున్నుజేసి
యుంట దేవసమానుడు। నుండెయడుగొ
నీదు పూజలు ఫలియించె। నిక్కవమగ 161

మ॥ అనగామాధవి। రాతిబొమ్మకును। పుష్పాలంకృతిన్జేసినన్
గొనునే।రాయియు।నేగతిన్నమములన్గూర్పంగనవ్వాసనల్
గనగా। శక్యమె దేవుడేయయిన। నేగావించుపూజావిధిన్
గొనకుండన్నిటుజేయునొక్కయవియున్స్తోపంబునన్పల్కెతా 162

గీ॥ చేతులూపుచు పెరియయు చెప్పెనిటుల
మూడుకాలంబులందున। నాడునిట్లు
జేసి యెఱుగము। చోద్యంబు చేరరాగ
పలుకకుండ వచ్చినగూడ। యఱుకగొనుట 163

వ॥ చోద్యంబుగా నున్నయది। నేనుబ్రోపుచున్నదాన. నీయిష్ట
ప్రకారంబున ప్రవర్తించుమని. పెరియనాయకి। ప్రక్కకుం
తప్పుకొని రహస్యంబున యేమిజరుగునోయని। నిరీక్షించు
చుండెను 164

కం॥ కౌగిలి జేర్చియు మాధవి
యాగగలేనట్లునతడు। నామెతోననియెన్
వేగమ యీశిలతనునీ
వేగద ప్రాణమిచ్చి। వెలయించుటయున్ 165

ఆ.వె. అట్టినీవుదీని। గట్టిగనమ్మంగ
లేకపోతివింక। యేగతినిట
నమ్మగలరు చెప్పు। నామాట నమ్ముమీ
నిన్నువిడచి బ్రతుక। నెన్నదేవి 166

వ॥ అననామాధవి। క్రీగంట గనుఁగొనుచు 167

కం॥ వచ్చెడు నీహృదయేశ్వరి
యిచ్చకములు నేలగాని। యింకెటునీవున్
పుచ్చుకొనెదు పూజావిధి
యిచ్చట నీకేల। నాతో। యీవిధినండజ౯ 168

చం॥ అనియెడుమాటకున్నగియు। వైశ్యకులప్రవరుండు। మాధవిన్
గొనియును।కౌగలి।న్నదుట।గూర్చియుముద్దును।లోకరీతివిన్
మనుచుటకే వివాహమని। మానినిసమ్మము। నీవులక్ష్మితో
గొనియెడుయజ్ఞమంచుమది। గుర్తునునుంచుము। శ్రేష్ఠిలక్ష్మినిన్ 169

వ॥ గైకొనిహవిస్సుగా సమర్పించి ప్రకాశంబుగా వెలుఁగ
వలశినది 170

సీ॥ దానితో మాసొత్తు। ధరణిలో। లక్ష్మితో
సాటిలేనట్టుల। సాగుచుండు
అదియె నాదగు। మదియందున నిలచెడి
యలరహాస్యంబుగా- లలననెరుఁగు

అనగను మాధవి యతివేగ కౌగలి
విడివడి, కోవలు వేగగాంచి
ఆవెల్గు వెలుగంగ- మావెల్గు నార్పుట
ధన దాహమని- నేను తలచుచుంటి

గీ॥ ధనమె కావలెననగ, నాధనమె గొనుము
ననగ కోవలు కామాట, యొశనివోలె
హృదయమందున నాటంగ నతడు నమిత
కోపమందియు యభిమాన భావమంత 171

వ॥ పెరుగమేడయంతయు మార్రోమ్రగునట్లు, మాధవీయని
కేకవైచి- 172

గీ॥ చేత ఖడ్గంబులాగంగ చేడెతాను
మదిని నూహింపలేని, యాపదయురాగ
బెదరి, గజ గజ లాడుచు, వేగముగను
ప్రక్కకుంతప్పుకొనెనామె, భయముతోడ 173

కం॥ గడగడ వణకెడు మాధవి
గడువడి, గనుగొనుచునుండ, గాంచెనునతడున్
వడితన కోపము తరుగగ
నుడివెను ప్రేమించుటన్న, నూహయె నుండన్ 174

ఉ॥ దేవికి, లొంగనట్టిది, దిట్టతనంబును గల్గి, నేనునున్
మానిని, ప్రేమయున్న, పరమార్థము నామదినిండియుండెగా
కానిచో, నీదుజీవితము, గొంతుననంతము నంచునాడుచున్
బూనియుదర్పమున్నతడు, పొందియునెమ్మదినిట్లునాదెతాన్ 175

వ॥ నగరహార, మధుర, పూర్వరఖం, బార్బరిక ద్వీపంబులే
యెల్లలై నిలుచునట్లు. పేర్గాంచిన కుబేర సమానులైనకోటీ
శ్వరుల పాదాక్రాంతులజేసుకొన్న మాసాత్తు వంశాంకురం
బును, యేవారకాంతయైన, యిట్టిమాటలాడి, ప్రాణంబులతో
నిలచియుండుట యసాధ్యంబుగదా 176

ఆ॥వె॥ క్రోధమెంతయున్న, గూడిన ప్రేమయు
నదియెమించు, నంచు, ననుచునతడు
కరమునందు నుండు, ఖడ్గంబు విడిచియు
గూరుచుచుండె నందు కోపలుండు 177

కం॥ ఎప్పుడు జూడని కోపము
నెప్పుడు నూహించలేని, దిట్టిదిగనియున్
అప్పుడతి గర్వమంతయు
నప్పుడెహరియించ, భోగకాంతయునంమెన్ 178

గీ॥ కోవలుని ప్రేమతోఁ గౌల్చి, కోమలాంగి
మేలుకొని వేగపరువెత్తి, మేదినినట
కోవలుని పాదముల్పట్టి, గూరుచుండె
కరములనుచుట్టి స్పర్శచే, కరము కలఁగి 179

కం॥ కన్నుల నీరును నిండగ
యన్నెలతయు, నెంత ప్రేమ యందిన వేశ్యన్
ఎన్నడు నమ్మదు లోకము
వెన్నగకులటనెడు పేరు, నిలనొందుకతన్ 180

గీ॥ ఓమహాశ్రేష్ఠి యూ బ్రతుకుండియేమి
పోవదేమగునంచును, పోయివేగ
చత్తునంచును బరువెత్తి చానఖడ్గ
మందునున్నట్టి దానిని యందుకొనగ 181

సీ॥ వేగమే యేగియు, వేశ్యహస్తంబున
నున్న ఖడ్గంబును- నూడబెరికి
కౌగలిజేర్చియు- కుటిల కుంతల నేను
నీదు ప్రేమనునిందు- నిక్కముగను

నమ్మిచుంటిని। ప్రేమయిమ్మహిస్థిరముగ
నుందునంచసుమాట- మింటిసాక్షి
ఇచ్చుచుంటిని నీకు- నిలలోన వంశపు
కీర్తికిమచ్చయు- గూర్చలేను

గీ.। అదియు మాత్రము నొప్పను। ననగయామె
నద్దినేను సుసహియింప స్వామియనుచు
నాకళంక బు బాపెడి। యర్క నెట్లు
మలినపరుతును వంచుసు। మాధవి యని 182

సీ.॥ చేతులు కంఠాన- జేర్చియు కౌగలి
బిగియించి మాధవి- వేగపల్కె
మానాయిన శ్రేష్ఠి- మహనీయ పుత్రిక
యామెను పెండ్లాడి- యమితమైన
అతనిమైశ్వర్యమంతయు గూడంగ
మాసొత్తు సుతునకే- మహినితగును
మీదువంశపు కీర్తి- మిన్నంటియుండుట
కంటెగోరెడిదేమి- కలదుగావి

ఆ।వె। నేనుపతితనంచు। నిక్కంపు ప్రీతితో
ప్రేమదానమింత- పీడకుండ
గైకొనుడనిబల్కి- కాంతయుజాలితో
గూడుజూపు జూచె- కోవలునట 183

శా॥ ఆచూపున్గని। జాలమత్తు। గొనియు। న్నాతండు జేసాచియున్
ఆచాన్పిగియూర కౌగిలినిజేర్చన్నామె యాకౌగలిన్
తాచేతన్మెలమెల్లగా పెదవులందన్ముద్దుల న్నింపుచున్
ఆచెంతన్గనుపించు మద్యమును।తానందనోప్పవుచున్నెచ్చెలిన్
184

ఆ।వె॥ పిలువనతడు నామె- పిలవకుండగజేసి
నీదుప్రేమదాన మిందుగొనగ
భిక్షకుండనౌచు- పీడకనిత్యంబు
నీదుముందు నిలుతు- నేనునెపుడు 185

ఆ।వె। మద్యపాత్రనింపు- మాధవి పలుకగ
బదులుపలుక తలనుపైకినెత్త
అంతలోన నటకు। నామెకు నెచ్చెలి
నాగరత్నవచ్చి నాతికోర్కె 186

గీ॥ తెలిసి వివిధంపు రుచ్యంపులలమి కొనిన
మధుర భక్ష్యంబులెన్నియో వదలకుండ
అందునుంచియు, నొకక్షణ మందునిలచి
వెడలిపోయెను, నెచ్చెలి వీడియామె 187

వ॥ అంతనాగరత్న వెడలిపోవ, పేడినిట్టూర్పునిగుడించుచు
మెల్లన కోవలుని వైపునకు తిరిగి, మద్యపాత్రంజరిపి,
యింకెన్ని రోజులు నాసముఖంబున నిలచియుందువు భిక్షా
యని ప్రశ్నించె 188

సీ॥ సప్తమీతిథినాడు, సంఘంబు ధర్మంబు
నన్నియునేకమై, నాదు దేవు
నాదుగుండెలనుండి, వాదుగపె, కలించి
వేరొకహృదయాన, విడకనుండు
నట్లుగగూర్చిరు, నసహాయ నౌచును
ప్రేమించినందుకు, ప్రేమమయుని
నావాడటంచని, నేభయంబున బక్క
లేకుండపోదును, నాకుహక్కు

గీ॥ ఏలలేకుండ బోయెనో, యేను స్త్రీని
కానాకో వేశ్యనై యుండ, కాంతకున్న
గుణమునొందంగ రాదొకో, కోరినట్టి
రూపమందియు, విధిచేత, నీపగిదిని 18

వ॥ వంచింప బడితిననిపల్కుచుండ కన్నులశ్రుసిక్తంబు
లయ్యెనంత 19

ఉ॥ ఏలభయంబు నీకు, మది యీభయమంత నిరర్థకంబునో
ఏలపరిత్యజింతునిను, నెప్పుడు నీకనుకూలవర్తినై
మేలచరింతునన్న విని, వీడకనుందువు దొంగనొత్తునాన్
చాలగ కన్నగీసతి, నిజాయితి మాధవి దోచెనంచనన్ 191

మ॥ అలవైవాహిక బంధనంబుననుఁ ధర్మంబింతయు స్వీడకన్
మెలగన్భూజును పట్టిదట్టమగుచు న్మేలున్ధర్మపాశంబుతో
చెలగున్కన్నగి సర్వజీవితసిధిన్వేబూనె తాబల్మితో
కలనెన్నంఘుము ధర్మమున్ననుచు, వక్కాణింపరే లోకులున్
192

ఆ॥వె॥ ఆమెహక్కుతాను- నవలీలగై కొని
పోయెనంచు బలుకు- పుడమియందు
అనగకోవలుండు- వినియును, నియ్యది
స్వీకరించమేలు- నీకునాథ 193

కం॥ ఇది నీనాయిష్టంటని
పదరగ. మనతోడకాదు, వరలెడు సంఘం
బదియేర్పరిచిన నియమము
వదలగ వీలెట్లునౌను- బాగుగవినుమా- 194

వ॥ అననామాధవి దేనివలన సమంజసంబు కాదన 195

కం॥ సంతానము కొఱకేగద
యింతీయన నాదువలన, యేర్పడు సుతుడున్
అంతేగదయన, నీసుతు
కాంతాకులకాంత పతిగగనునెటు చెపుమా? 196

గీ॥ కఠిన సత్యంబునిదియంచు, కరమువణక
వెల్లబోయెను ముఖమంత- వేగముగను
సాంత్వనంబంధి, నవ్వియు- సాటివారి
వోలెపుట్టి, యంగముల్- పున్నవల్లె 197

కం॥ కులసతి కుండెడియధికము
తొలగించిరి ప్రేమకిచ్చు- తొరవుఫలమున్
అలఘుడ కామంబనిధర
పిలతురునిది కాదె ఫలము ప్రేమంబునకున్ 198

కం॥ అది యన్యాయంబనగా
యది తొలగింపంగనాకు నగునే చెపుమా?
మది వెలిగెడి నీజ్యోతిని
వదిలింపగ నేరితరము పల్లవపాణీ 199

కం। కోవలు నావేశంబును
నావనితయు జూచుచుండ నాతడు నామెన్
వే వేగమ తానెత్తగ
కోవలుడటు జూడ యామెగూడక దానిన్ 200

ఆ।వె। మీమిమాటనేను- కాదనకుండగ
విశ్వసింపదగునె- పీడకుండ
అనగమద్యపాన- ఘనమత్తుడాతడు
నామె కౌగలించి యనియెనిట్లు 201

ఉ॥ నాదగు ప్రేమకున్నిచట నమ్మకమూనెడునట్లు నేను నీ
కేదగురీతి చేయదగు నిట్టిది కార్యము నీవుపంచినన్
కాదనకుండ జేతునిక కామినిపన్నుము సాహసంబునన్
నీదరి నేనుగూర్చిమది నీకునుసంతసమంత గూర్చెదన్ 202

కం॥ అనవిని దూరము జరిగియు
కనులను మెరుపదియు వెల్గ। కామినితానున్
కనుచునుకోవలు క్షణమటు
యనెనీ సాహసముజేయ। నగునేనీకున్ 203

కం॥ ఎందుకు నీకాలస్యము
పొందకు సంశయమునీవు। పూర్తిగనన్నున్
పొందిన లక్ష్మికి లోబడి
యందినదేదైనకాని। యడిగిననిత్తున్ 204

గీ॥ కోరుచున్నాను। తప్పకు। కోర్కెనాది
గలదు। తీర్చుము। తొలినాడు గలుగురేయి
నాకు వలయును। కన్నగి। నీకునాకు
తగినపరిచర్య జేసెదు। తథ్యమయిన 205

గీ॥ నిదురవోయెడి. వానిదొనెదను పదను
బాకుగ్రుమ్మంగ బెదరియు। వేగమెటుల
అదిరిపడునట్లు। నతడును। నదటిపడియు
ద్రిమ్మెరంబోయి జూచెను। నమ్మకుండ 206

గీ॥ కొంతవడిదేరి కోపంబు, గూడుబాధ
యతని మనసది, విలవిలలాడిపోయె
ఏమిపల్కుతి, కన్నగి, యిందునిచట
నీదుదరినుండుటా, యనె, నిలువలేక 207

చం॥ అనవిని, కన్నుమంచునట, నావిడలేచియు, నేమి శ్రేష్ఠి, నా
మనమున, ప్రేమజ్యోతినిట, మాయక వెల్గునటంచు, పల్కుతే
గనబడె, చిన్న లికిట, గక్కునయారెనె, వెళ్ళవచ్చు, నీ
వును, నిక ప్రేమగీమయని, పూదర పెట్టకు నెందువేనియన్
208

కం॥ అనియని, విసురుగలేచిన
గనిమాధవి యెంత, విసుకు, గలుగగతానుణ-
గొనెబాహుల కౌగలిలో
వినునా ప్రాణమవునీవు, వీడక జేతున్ 209

శా॥ కామాగ్నిన్నపుడిగాలగా, కనుఱు, నక్రోమంబునన్నై ద్రనై
ఏమాటన్నటనాడగూడదో, నదేయీరీతి వ్రాక్రుచ్చె, నే
నీమాటన్తొలినాటిరేయి, వినుమా, నేతెత్తుమావంశపుం
నామాలక్ష్మిని, కన్నగీసతిని, నీపాదాలనేజూడగా 210

కం॥ అనవినియా నందంబున
వినగానిది, గర్వమెంతొ, వేగమెగొనగా
నని, యెనలేనానందము
గొననట, నాలేమజేసె, కోవలునకటన్ 211

సీ॥ కన్నగీపై వాహ- కారణంబుననట
నృత్యోత్సవంబును- నెనయజేయ
మాధవిగలదంచు- మాసాయిశ్రేష్ఠియు
మన్నించి పిలిపించె- మాధవినట
తాంబూలమంపి ంచి- తగునని ముత్యాల
హారంబునిచ్చియు- నంపెనందు
పెరియఃయునదిగొని- వేగంబ మాధవి
యున్నచోటుకుఃజని, యన్నెలతుక

గీ॥ గాంచి ప్రార్థ్యంబుచేయంగ, మించినిన్ను
పిలువనంపెను శ్రేష్ఠియు, చెలువపొమ్మ
అన్నమాధవి యొప్పక సున్ననందు
నామె చేలమ్మ మాటతో, నందుఃజనియె 212

కం॥ దక్షిణ భారతమందున
యాక్షేపణలేనివాడు। వైశ్యులలోనన్
లక్షాధికారులెందరో
యాక్షణమున। దేశదేశమందలి వారల్ 213

వ॥ మహాశ్రేష్ఠులైన వారనేకులు వివాహంబున। కరుదెంచ
మహాజన వాటికల నామహాశ్రేష్ఠులకు। విడుదులు
విందులు। నత్యంత ఘనంబుగా యేర్పాటు గావించె 214

ఉ॥ ఆదినమందెమాధవియు।నందుననృత్యము।జేయునంచు।నిం
పాదిగనెల్లవారునట। వాడగ మాధవి కాదుపొమ్మనన్
వాదిడిచేలమాఖ్య। తనభావన। నాగురుదక్షిణంచు। సం
పాదనజేసెసమ్మతిని భావమునందున తృప్తిబూనగా 215

సీ.। సప్తమీతిథివేగ- సామీప్యమౌచుండ
కావేరి నగరంపు- ఘనచరిత్ర
స్వర్ణాక్షరంబుల- చక్కగలిఖియింప
తగునట్లు- మస్తాబు నగుచుండె

ఆమహాశ్రేష్ఠుల- యత్యంతవిభవంబు
వెలయుగ వీడ్కోలు- వెలయజేసి
దేశదేశంబుల- దివ్యంపు సంపన్న
వర్తకశ్రేష్ఠులు- వచ్చియుండ

ఆ॥వె॥ పట్టణంబువందు- వర్తిల్లువర్తకుల్
వాడవాడ- విఫణి- వాడలంత
వస్తుజాలమెంతో- నిస్తులమౌచుండ
నిలిపిరందు- లెక్కకలవిగాక 216

కం॥ ముత్యపు చిప్పలతోడను
నత్యంతము। వందమొప్ప- నందలివారల్
నిత్యము వస్తువులెన్నియొ
స్తుత్యము నౌనట్లు। జేసెశోభిలుచుండన్ 217

వ॥ నానావిధ పరిమళద్రవ్యంబులతోడఁ విఫణివీధుల విక్ర
యించుచుండిరి 218

కం॥ కన్నగి కోవలు జంటయు
నెన్నగదగి నట్టిదనుచు- నెందరొసందున్
వన్నెలుచిన్నెలు। గలుగగ
యన్నెలవునచెప్పుగొనిరి- యధికముగాగన్ 219

గీ॥ అలవివాహంబునందు। నత్యంతసుంద
రాంగిమాధవి నృత్యంబు। బాగజేయు
దాని। గాంచంగ నగువొకో। తప్పకుండ
గాంచవలె నంచు నెంచిరి। కాంక్షతోట 220

మ॥ ఘనవైవాహిక।లగ్నమందునను। చక్కన్మంత్రపూతంబునై
మనుచున్నుండగ। నగ్నిసాక్షిగొ। భామారత్నమున్గోవలన్
మనుదంచున్ముడివేసి రిద్దరికి। యామంత్రంపుసుధ్వానముల్
వినిపించెన్నలుదిక్కులందుపను। సంప్రీతిన్గొనన్నందరున్
221

గీ॥ దేశదేశాలనుండియు। నాశతోడ
వచ్చియుండిరి। యతిథులు। నచ్చటకును
నృత్యసంరంభమందున నిపుణమతులు
వెంతయో యలంకృతి జేసిరందమొప్ప 222

వ॥ ఆమాధవి నృత్యోత్సవంబునకు ప్రత్యేకాహ్వానితయై వచ్చి
చేలమతనయా సనంబున। యధివసించె। మాధవి నృత్యం
బుగొనసాగదాని। గని- 223

సీ॥ నృత్యంబు జేయంగ- నత్యంతముదమును
నందియువారలు- మాధవియును
కావేరి నగరంబు- గర్వింప తగినట్టి
యందాలరాశిగ- యలరుచుండె
నృత్యంబె రూపుగా- సత్యంబుగానందె
యంచుననందరు- నందువాగడె
దంపతులిద్దరు- తగినట్టియాసన
ములయందు గూర్చుండె- యలఘుమతుల

గీ॥ కన్నగి కోమలచరణ- కాంతులంత
యవియు లోకోత్తరంబులై। యలరునట్టి
దివ్యకళ్యాణమంజీర। దీప్తులంత
యిబ్బడిగజేసె నంచును। నబ్బురపడె 224

మ॥ పదహారేండ్లు గతించిపోయెగద। నాభార్యారత్నమే పోయియున్
అదిగానేటికి। సౌధరాజికళతో। నందబులు న్వెల్గగా
తుదిదాకన్మణిమంజిర ధ్వనులు। నెంతో మోదముస్గూర్పగా
వదలన్లేకను। నుండుగాకయని। యెన్మాసాత్తువాన్యేశ్రీయున్
225

మ॥ మణిమంజీరఝుణంఝుణధ్వనులతో। మార్రోగెమాసాత్తుదా
ఘనసౌధంబు దిగంతరంబులను। వెల్గన్దివ్య మాణిక్య. సం
జనితాబంధుర। కాంతిపుంజములతో। సతీప్లయా కన్నగి
వనితారత్న చరిత్ర ధాత్రిస్థిరమై వర్థిల్లగానందునన్ 226

గీ॥ ఏడుతరముల నుండియు। నింతవరకు
గడపదాటి యెరుంగదు। పుడమియందు
వృద్ధిచెందుచునుండెను। విడువకుండ
కోశమంమిన సంపద। కోరినట్లు 227

ఆ।వె। కష్టకాలమందు- కలగిన వ్యాపార
భారమందు నవుడు భార్యయొప్ప
ఋణముగాను నందు- గొనుటయు నొప్పగు
నదియె మనకు తగినయట్టి విధము 228

ఆ।వె। అప్పగించియున్న। యధికారముల। మాదు
గృహమునెపుడు విడక। గూడియుండి
నిలచియుండునట్లు। నీవునుచేయంగ
వలయునంచుబలికె। యలఘుడపుడు 229

కం॥ అని యాశీస్సులనిచ్చియు
చనియెను మాసాత్త్వశ్రేష్ఠి। చక్కగ క్రతువుల్
ఘనదానంబులు పూజలు
ననవరతంబందు- నిచ్చిరందరు వాగడన్ 230

సీ॥ తొలినాటిరేయిని- తోయజాక్షిని చెలుల్
సరససల్లాపము ల్సాగుచుండ
పన్నీటస్నానంబు- బాగుగజేయించి
యగరుధూపంబుల నందువేసి
కురులంత యందంబు- గూడంగచెలులటు
దీర్చిదిద్దియు వారునేర్పుగాను
శృంగారరీతులు- పొంగారనెజ్జను
ప్రియసఖి దేవంతి- ప్రీతితోడ

గీ॥ పట్టుపరుపుల బాలీసు। పట్టుదిండ్లు
తోడసిద్ధంబు జేసెను- నాడె మొప్ప
కన్నగీసతి తోడ్కొని। కన్నెలంత
ద్వారదేశంబునందున। వచ్చినిలచి 231

కం॥ గుసగుసలాడుచు చెవులను
పసగలిగిన మాటలాడు। పడుచులలోనన్
వెసదేవతిగని కన్నగి
యసమానము నౌచు। నిట్లునవియెను తానున్ 232

గీ॥ నాదుకుడికన్ను యదిరెను నాకునేడు
నంచుభ్రాంతపు చిత్తంబు। నందివలుక
కౌగలించియు కన్నగి। గూడుహితవు
క్రొత్తగావున యదటిది। గూడియుండె 233

వం॥ తలుపులు తీసిమెల్లగను। తన్వివి కన్నగిలోన నెట్టియున్
తలుపులమూయ దేవతియు। తానును బూనుయపూర్వశోభలన్
వెలెగెడు। రత్నభూషలను। పీడనికాంతియు వేగపర్వియున్
వెలుపలజేరెమున్నగను। వేగమువందన మాచరింపగా 224

తే॥ సిగ్గుభయమును మదిలోన। జేరుగొనగ
మొగ్గవోలెను ముడుచుక। ముదితయందు
నిలువబడియున్న యామెను। నీటుగాను
వేగవచ్చియు లేచియు- భీతహరిణి 235

గీ॥ వోలెయున్నట్టియ మెను। జాలిలేక
జేరరాగను। కుడికమ్ను। జేరుకీడ
టంచునదిరెను। కోవలుదంతమీద
హస్తమునుబట్టి యెవరునీవంచు నడిగె 236

చం॥ పరుషపుమాటలాడు। తనభర్తను కన్నగిగాంచి। యెన్నడున్
ఎరుగని యట్టిమాటలను। యీగతిబల్కగ, భ్రాంతచిత్తయై
సురిగిన రీతినిల్చె। తనశోభన మందిర ద్వారదేశమం
దరవిడినట్టి। మొగ్గగతి। నామెనుగాంచియు నిష్ఠురంబుగా 237

గీ॥ మరలియీరీతి బల్కెను। మరచివావె
యెవరునీవంచు నడుగగ। యేమినాకు
బదులు చెప్పపటుంచును। భయముగదుర
బల్కెకోవలుండనునట। భార్యమందు 238

ఉ॥ ఏమనిబల్కుదాన। యిదియేమిటి యీగతిపృచ్ఛజేసెడిన్
ఏమును ప్రీతినే। మదిని। యెంతొయెరుంగుదు। లక్ష్మిగూడినే
నామదిమాయమర్మములు। నంటవు। నేమనిజెప్పనౌను। నం
చామహికన్నగీసతియు నాదగమాటలు రాకయున్నచో 239

గీ॥ బదులువలుకవు। యెవరవో। పలుకుమీవు
యనుచుగర్జింప। గదియంతనలము కొనియె
ఇక తప్పదటంచును నింతితాను
నిశ్చయించియు। నీరీతి- నిజమువల్కె 240

కం॥ వణకెడు కరములతోడను
జనిపతిపాదములపట్టి। సతియిటులనియెన్
అనఘా నీపదదాసిని
యన। నౌ। వినదలచుమాట యదియేయనియెన్ 241

చం॥ పురుషుడు। భార్యరూపమున।పొందెడునాతిని।దాసిగాగనున్
అరసిననెచ్చటైన। వెలయాలిని। ద్రవ్యమునిచ్చివీధినిన్
వరలెడు దానినిన్గొనెడు।భార్యనునీగతి దాసిరీతిగా
ధరలొలికించి। తెచ్చుటది। దాపరికంబునులేని మాటయే 242

కం॥ ఎఱిగితి వేయనియనియును
మఱిపలుకవదేమియన్న। మాటయులేకన్
వరలగకుడి కన్నుటులను
వరుసగ నదురుచునునుండె। బాయకనామెన్ 243

కం॥ పుట్టుకనుండి యునామెను
పట్టుకయున్నట్టి గౌరవంబును, మఱియున్
గట్టిది యభిమానంబును
నెట్టుకగొట్టు కొనిపోయె, నింతయులేకన్ 244

కం॥ మాసాయిశ్రేష్ఠి పుత్రిని
యీసమయము నందుకాదు, నిప్పుడునేనున్
ఈసరికోవలు దాసిని
గాసరిబోల్చుకొనుచు సతి, కరమటులపల్కెన్ 245

ఆ, వె, తలయువంచియామె- తనపరిస్థితికంత
సహజశాంత స్వరము- సమకురంగ
ఔను తెలుసుకొంటి- యంచునుపల్కెను
నదరుచుండె- కన్నువదలకుండ 246

గీ॥ తనయహంకారపూరిత దర్పముసను
కన్నగీసతియావమాన- కలితగాగ
చేయ, రూపసినంచును, చిత్తమందు
తలచుచుండె నటంచును, తలచిపలికె 247

కం॥ నీదగు నందమునా మది
కాదగు విలువదియు॥ గ్రుడ్డిగవ్వకు సరియౌ
కాదనకుండగ యెఱుగుము
నీదరియనిబల్కెఁ దామ॥ నిక్కపు పలుకుల్ 248

గీ॥ ఔనునెఱిగితి ననిబల్కి॥ నువిదతోడ
నాదువెనునంటి నీవును॥ నాదువెంట
రమ్మనితరులకెవ్వరి॥ కిమ్మహినిట
యెరుగరాదంచు॥ నానతియిచ్చివేగ 249

ఆ॥వె॥ ఆమెయనుసరించ- యాకోవలసిమార్గ
మతడుగోపనంపు- మార్గమూని
చిత్రశాలదాటి- జేరెప్రకోష్ఠంబు
కన్నగిసతిచేయి మున్నెనట్టి 250

కం॥ బలమున యీడ్చుచుబోవగా
చెలియటు॥ బరువెత్తెవిడక॥ శీఘ్రమతానున్
గలుగగ శూన్యమనంబది
తొలగకజనె ధర్మ్య మార్గతోయము వెంటన్ 251

ఆ.వె. ఝాము ప్రొద్దుపోయె- జవ్వనిమాధవి
కోవలుండువచ్చు- త్రోవకొఱకు
తల్లితోడగూడి- తానునుజూచుచు
నుండె వనమునందు- నువిదవిడక 252

ఆ.వె. తానుజూచుపధము- గానుపించెను, శూన్య
మగుచు, ఝాము, ఝాము- నల్లెగడిచె
అకుగదలయామె- యటుజూచుచుండెను
తనదుకోర్కెదీరు- ననుచునందు 253

ఉ॥ సేవకుడందు ఘంటలను, చేతితొరెండును గొట్టి, నవ్వియున్
భావమునందు మాధవికి, పట్టునగుండెల కొట్టినట్లుగా
కోవలుడందు, మాటనటగూడగ రానటుతోచి, మద్యమున్
అవనియందు త్రాగియును, నామెయునీడిచిగొట్టె, గిన్నెనున్ 254

కం॥ తనచెలిపాటను జూచియు
గొనివీణను, దానిమీద, గూరిచిపాటన్
వినుమని పాడినగనియటు
గొనికోపము నాపుమంచు, కోపలియరచెన్ 255

గీ॥ ఆపువీణెను। విరచియు। నవలవేయు
దిక్కు-మాలిన యందెల। నిక్కు-వముగ
పాఱవేయుము। కావేరిపట్టణమున
యలఘు మంజీరములకీర్తి। యట్లకొనియె 256

కం॥ చిరబురలాడుచు మాధవి
కరముల బాలీసుదిండ్లు। కరుకుగ విసరెన్
పెరిన్నాయకి వచ్చిన
యరసియు భయమదియులేక ననియెను నిటులన్ 257

కం॥ వెలయాండ్రు నందరొక్కట
నిలిచియు స్తోత్రములుజేయ। నిక్కు-ముగాగన్
గలుగవె సతులకు మహిమలు
నిలకోవలుడును, మగటిమి। యేడ్చినవాడే 258

కం॥ అనియని యేడ్చుచునుండగ
గని। చెలులను సైగజేసె। గనపడకుండన్
జనుదని మాధవి జేరియు
తనకరముల। నిముడుచుండె। తల్లియునామెన్ 259

గీ. నన్నుపార్థంబు గైకొంటి, మున్ను నేను
యాశలన్నియు పెంపొందవలదటంచు
ఇన్ని బాధలు, నెత్తిన, యిట్టికొనుట
వద్దటంచును చెప్పితి, నద్దె్రతోచి 260

గీ॥ అలకులీనుడు రసికుడు నైనగాని
యతనిభార్య కురూపియై, యలరుచున్న
జారతనమున, యిటువంటి, సంకటముల
భార్యగౌరవమందగ, వర్తిలుగద 261

ఆ।వె। ఆమెమాటవినియు- నామాధవియు పండ్లు
పటపటయనునట్లు- నటనుకొరికి
అట్టివిలువ నేను- యిట్టినాశంబును
నొందజేతునంచు- నందు బలికె 262

గీ॥ పిచ్చిదానివినీవును, వేశ్యయనుచు
సతియటంచుగని లోకాన, జరుగుచుండె
ఎట్లుపుట్టితి మోయన్లై, యిలను నడువ
వలెను, గోడలందునచావ, వలెనువారు 263

కం॥ కులసతియే కొంతంబున
నిలచియు కాలఁచుచునుండు, నిక్కముమనమున్
నిలచియుసభలో గాలగ
వలయును, విధిసత్యమమ్మ, వలదికనలతల్ 264

గీ॥ అనుచు మాధవి తల్లియు ననునయింప
నాయహంకృతి, చల్లారకంత కంత
పెరుగచుండగ, నింతలో, పరుగుతోడ
వచ్చెచెలికత్తె, రొప్పుచు నైనమంత 265

వ॥ ఈరీతి వివరించె- 266

కం॥ కోవలు రథమటువచ్చియు
యావని, సంకేతపథము, నంటియునుండెన్
ఆవెలది కన్నగిసతి
కోవలుప్రక్కగనె, యుండె, గూర్చొనియునియెన్ 267

కం॥ జలజలరాలెను, కనులను
గలిగినయునందజలము, కట్టలుఁద్రెంచెన్
మెలెగెడి యుల్లాసంబది
గలిగియు ముల్లోకములను, కరమటుగెలువన్ 238

వ॥ గలిగిన మానసోల్లాసంబునందె। స్వాగతంబిచ్చుటకై పోవు
మాధవిని పెరియనాయకి చేయిఁపట్టినాపి యీరీతిబలికె
269

కం॥ తప్పులుజేయుట సహజము
తప్పులుసరిజేసి కొనిన। డానవెగొప్పొ
అప్పడతి కన్నగీసతి
గొప్పది। యవమానమీవు, గూర్చకునిందున్ 270

గీ॥ తల్లిమాటలు చెవిదాక। దాకలేదు
వారిమార్గంబు। జూచుచు। వనితయుండె
అప్రవహోష్ఠంబునందున। నాగరత్న
పల్కుతిటులను- విన్పించె- బాగుగాను 271

వ॥ నాకు ముత్యాలహారంబు। కానుకగా రావలె। యనుపల్కు।
నాగరత్న ను। నవ్వుచు। నీకు నాలాగే। శంఖరత్నమాలనొ
సంగెదననిపల్కె-- 272

కం॥ నవ్వుచు కోవలుడప్పుడు
నవ్వనితయు। తోడునుండ। మాధవియెదుటన్
నవ్వనిలచిన పెరియయు
చివ్వననట। రత్నగాంచి। శీఘ్రమువలికెన్ 273

గీ.వె. నిలువు గ్రుడ్లతోడ- నిలుచుంటి వేమిటి
గిరిజశర్వుగూడి- వరుస నిలచె
అనుచువచ్చి పెరియ యాకన్నగీసతి
పాదములనుతాకి- బలికెనిట్లు 274

కం॥ నీవును సాక్షాత్సతివిట
నీ వేడను, నిట్టిగృహము- లెచటనుతల్లీ
నీవిటనిలచియునుంటివి
నీవిటురానేలయనుచు, నెన్నియొవల్కెన్ 275

గీ॥ స్పృహాయుపీడియు, మాధవిజేరినట్టి
కోవలుని నేత్రములవంక గూర్మిమీర
జూచుచుండెను, నిల్చుండి, చోద్యముగను
మాటరాకయు నొక్కింత మాధవియును, 276

వ॥ ఆమెకన్నుల మత్తునత్యధికంబయి. యొప్పుచుండె 277

కం॥ పున్నమినాడును, జలనిధి
యెన్నలవున. పొంగి, వారు, నెలతకు కనులన్
వన్నెలు కాంతులు జిమ్మచు
వున్నను, కోవలుడుగూడ, జూచుచుండెన్ 278

శా॥ ఎన్నోసార్లట్లు। మాధవిన్గనిన। తానేవిస్మయావిష్టుడై
మున్నెన్నండును। గానరాని। రసరూపు। న్నైవ్యతవంబామెలో
కన్నారంగని। బాహ్యదేశమున। వేగన్నానుగా మర్చియుఙ్
తన్నేప్రాణసముంబుగా. తలచుకాంతన్నానగా తల్చుచున్
279

గీ॥ కొంతసేపటు నిల్చియు। నంతలోన
తెలివినొందియు। నిద్దరు। వెలుగునిండు
కోవలునికండ్లు। విజయంబు। గూడెనంచు
మాధవిని గాంచి। నీరీతి మాటలాడె 280

కం॥ నీకొరకిటు దాసిని। నే
నేకొనితెచ్చినాడ। గాంచుమీవును నినినన్
ఆకన్నగి సహనముగొని
తాకదలక నిశ్చలంబు। దాల్చియునుండెన్ 281

గీ॥ పెరియనాయకి। కోవలు। వరుసజూచి
తప్పు తప్పటు। మాట్లాడతగదటంచు
నవ్వులాటకునైనను। నవ్వయిట్లు
నామహాశ్రేష్ఠి కోడలు। నాదిలక్ష్మి 282

కం॥ ఆమెతో మేమెటు। సరియగు
నామాటలు తగదటంచు। నామెయు వేగన్
నేమంబని నాణెంబుల
యామహి। దిష్టియును। తీసి। యంతట దాసిన్ 283

గీ॥ వేగమేపిల్చి। బంగారువిలువపీట
గొనియురమ్మంచు జెప్పంగ। గొనకనద్ది
మాధవియు। నాగరత్నను। కాదటంచు
నిలిపియిట్లని బల్కెను। వెలదితోడ 284

చం॥ నిలువుము। కాలికిగజ్జలదు।నీవును తెమ్మిటు!శీఘ్రమేయనన్
చెలియట తెచ్చియివ్వగను। చేడియకన్నగి జేరి। నీవునున్
గలుగువివాహకాలమునగాంచితినా ప్రియుప్రక్కగూర్చొనన్
చెలగెడి నాదునృత్యమటు। జేరగసంతసమంత జూచితే 285

చం॥ ఇలనిటగజ్జకట్టియును। నిప్పుడునృత్యము నేయగావలెన్
కులుకుచు నేనునాప్రియుడు।గూర్చొని ప్రక్కలజూచుచుండగా
చెలియిటులాడ।తల్లియగు।చేడియ.మానసమందు నెద్దియున్
మెలగుచునుండె। నద్దియటు। పేర్కొనజూచి భయంబుజెందియున్
286

గీ॥ కోవలుని జూచిభయమున త్రోవమార్చి
మాధవినిగాంచి చేయెత్తి। మానినియట
నంగనాచివి। వేషాలనంగయున్న
నేర్చినావీవు। యంచనెయింతియామె 287

ఆ।వె। చేయిపట్టిలాగి। శ్రేష్ఠిమహాస్నుష
హాస్యమాటనేల యనుచువలుక
హాస్యమేలనమ్మ। బాదెదనేనును
నిజము వలుకుచుంటి। నేనుసిపుడు 288

గీ॥ బూజువట్టిన నియమంబు। పోకదలను
లోకమంతయు చాటంగ। నేకమగుచు
నుండ। నాప్రియుతానును। గూడియున్న
గొనగ యత్నించుచుసిమెకు। గనగయుందు 289

కం॥ నాకంటె మిన్నయేమిట
యీకుల నాతులకు। నన్న। పేక్షితిలోసన్
ఈకన్నుల జూడంగను
నేకోరితినంచువలుక। యీమాటలతో 290

గీ॥ పెరియనాయకి గుండెయే. విఱిగిపోయె
యే,మిపని। ముదనష్టపు; యిట్టిపనిని
చేయరాదన। చాలింక. చేయకున్న
చేతగానట్టి దానవు. చేతగాని 291

గీ॥ యట్లపడియుందు। నావేళమంతయుడుగ
యేమితెలియును। నీకును నేమితెలియు
నంచుపల్కెయు. మాధవి। ననియె మరల
నాగరత్నను గాంచియు! నాతివేగ. 292

కం॥ తత్తరలాడెద వేమిట
నిత్తరియన నాగరత్న। యేమియు పలుకన్
చిత్తము నొప్పక యున్నను
బిత్తర గజ్జలునునాడె- భీతితొవణకన్ 293

గీ॥ పెరియనాయకి, మాన్పు౯డి। తిరుగలేక
నాల్కపిడుచయు గట్టంగ। నాతియుండె
కోపలుండును, మౌనంబు। గూడిప్రక్క
బవ్వళించియు నుండెను। బాగవించు 294

గీ॥ గజ్జలూనియు రత్నయు- కన్నగికివి
మాధవికి మధ్య నిల్చియు- మాటరాక
నిలువబడి యుండ। మాధవి నిలువలేక
గజ్జెలన్లాగి కొసియును కఠినముగను. 295

సీ॥ క్రొత్త కోడలవీవు- కోరిక నాయది
తీరంగ గజ్జలు- తీర్చికట్టు
మంచును నాడెదు- మాధవి మాటలు
కోవలుండును వించు- గూడియుండు
మద్యంబు త్రావంగ- మదినింపు కోర్కెయు
నాగరత్ననుజూచి నాజ్ఞజేసె
కన్నగిమౌనంబు- గాంచగ మాధవి
కదలు పతివ్రత। గజ్జగట్ట

గీ। వేమి। కదలక మెదలక। యిట్టెయుండి
మదిని సందేహమూనియు। వదలకిట్లు
ఉటింపేయని। పలుకంగ। యువిదమాట
వినియు కన్నగీసతియిట్లు। యనియెనందు 296

కం॥ తలయెత్తి మాధవిన్గనె
మెలగెడి సౌజన్యమంత - మిన్నగనుండన్
తలయును వంచెను గాంచియు
యిలసందేహమును నేమి, యెంచనుచెల్లీ 297

ఉ॥ కాంతసురూప మోయనగ, చల్లగనాడిన, కన్నగిసతీ
భ్రాంతవికార దూరమయి, వ్రాలినమాటలు, మందునిప్పునన్
శాంతజలంబుచల్లినటు, జాణమనంబున వచ్చిపడ్డ, నా
కాంతయు, సందియంబు గొనగా, నిటయేమియులేకయున్ననున్ 298

ఆ.వె. సందియంబునీవు - నందకయున్నను
జాగునేల! నీకనంగనెంత
కన్నగిసతియట - కంఠంబు విప్పియు
పలికే దృఢముగాగ పలుకులంత 299

సీ॥ సోదరీ కళ్యాణ - శోభితమై యొప్పు
మంజీరములు నాకు మంగళమని
పతిదేవులిందున - పాదంబులనుజేర్చె
నీపాదముల కంధమే విధంబు

నందంగజేయును- నంచని కన్నగి
సతియును। శాంతంబు- చక్కఁదనరు
కళ్యాణమంజీర- కమనీయశబ్దంబు
మాధవిగుండెపై- మాటుపెట్టి

గీ॥ కొట్టువిలుకాని బాణంపు। పట్టువోలె
తాక। గర్వంబు కన్నుల తాఁకుచుండ
కోవలుని వైపుజూచియు। గూఢహాస్య
మిట్లు। మాధవి మాట్లాడె- యిట్టిగొనక

సీ॥ కమనీయ మంజీర- కళ్యాణమందంగ
నిటనుండు కులనాతు। లెంతోమంది
నీపట్ల యీర్ష్యయు- నెలకొనెనంచును
వినియుంటి। నిందున। వేగవినుము
నీదగుభర్తను- నీవానిగను జేయు
మంజీరముల- శక్తి మహిమలేదు
నాదగునందెలే। నాదరిజేర్చెడి
యంచను। మాధవి యనగవినియు

గీ॥ శాంతసహనంబు౹ అంతయు జారకుండ
కడుదృఢంబున౹ కన్నగీకాంత యిట్లు
పల్కె౹ నీదుయందెలపైన౹ చుల్కనైన
ద్వేషమింతయు౹ సోదరీ తెచ్చుకోను 301

కం॥ కన్నగిశాంత స్వరమట
మిన్నగు దృఢ మూనియుండె౹ మించగతానున్
ఎన్నడు చేయగలేనని
యన్నెల తమరింతగ్రుంగె౹ యాశ్చర్యమునన్ 302

వ॥ అంతమాధవి విసురుగ లేచి౹ కన్నగిసతి సమీపంబుగా
బోవుచు- 303

కం॥ ఉన్నత కులమని గర్వము
కొన్నావిట౹ హీనులమని౹ కొంచెపుబుద్ధిన్
ఎన్నగకాంచితి మమ్మను
నన్నను కన్నగియు నట్లు౹ నాడెనునందున్ 304

గీ॥ సోదరీ! హీనురాలని చూడలేదు
నీదుదోషంబు౹ నిందునయేమియుండె
ఈపరిస్థితులిట్టుల౹ యెలమిజేసె
శాంతగంభీర స్వరమున- చక్కవలుక 305

చం॥ అనియన, వేశ్యకాంతయట యంతయు వించుననోడిపోతినే
నని, మనమందు బాధపడి, నామెకునేగతి నన్నుజూపగా
గొను, నధికారమెక్కడిది, గూడెనదేమిటి, వారికీవిధుల్
అనుకొని కన్నగీసతిని, కంఠమువట్టియు, పిండిజంపగా 306

గీ॥ కసియుపుట్టంగ పెద్దగాయఱచియద్ది
కోపలునిగాంచి పల్కెను, క్రోధమంత
పొంగ! వింటివే, ముద్దుల పొలతిమాట
నన్నునిందించు రీతిని॥ యన్ననతడు 307

గీ॥ మద్యపానంబు చేతనుమత్తుసగము
సగము స్పృహయును గలుగంగ, సరిగనతడు
మద్యపాత్రను లాగుచు మాధవిగని
చూచుచున్నాడ, చక్కగాచూచుచుంటి 308

కం॥ మఱిసన్యాసము గొన, రా
తిరి, నిటులముహూర్తమిందు, తెలగనిపుడున్
దరికిని వచ్చెనటంచని
పరికించుచునుంటి నేను, భామిని యనగా 309

ఆ|వె| అట్టి మాటవినియు। నాపేరియయునిట్లు
ననగరాదు రాదు- ననుచునామె
ముంమెజరుగజూచి- ముదుసలిదానిని
గూరుచుండు మనుచు గోరిజూపె 3

కం|| నీవును భయమది జెందకు
నీవనితలజూచుచుంటి, యిందున నేనున్
ఈవిధి శోభన రాత్రిని
నేవీక్షించుచునుంటి- యెవ్వరుగనెదిన్ 311

గీ|| అలలునలలుగా నిండించి, యతడు నవ్వి
చేతనుండిన మద్యంబు చేయిజారి
వస్త్రములమీద, పడకంగ, వనితరత్న
యతనివస్త్రంబు పిండుచు నతివయున్న 312

ఆ|వె| ఆమెమోముజూచు, నాతనిగనుగొని
మండిపడుచు నందు, మాధవియును
తల్లిమీదజూపె, తనదగు కోపంబు
నీవులేచివెళ్ళు, నిందునుండి 313

సీ|| అని యన కోవలుం- డని యెనునీరీతి
మాధవి నిజమైన మాటవల్కె-
కోరికలెన్నియో- కొనసాగనీ రీతి
యౌవనబిగువులు- నుండుచోట
యౌవనంబది ఎంకి- యుండెడునీవిట
రసభంగమంతయు కొసకుజార్చ
తగునేయటంచును- తగుముందు జనునీవు
సని, నాగరత్నని గనియురమ్ము

గీ|| నాదుప్రక్కను గూర్చుండి నాకు మద్య
మిచ్చుచుండుము. నేనును పుచ్చుకొనెద
దానకంటెను మద్యమే చాలమేలు
త్రాగియూగుటయే నాకు, తగినరీతి 314

కం|| రా, నాగరత్న యొడికిన్
రానీ, మధుపాత్ర, నీవురమ్మిక యనుచున్
మానిని కౌగలి జేర్చగ
గానలేకద్ది వేశ్యగని కోపంబున్ 315

ఆ|వె| ముద్దుగొనగదాసి- మూర్ఛిల్లునట్లయి
ప్రక్కపీటమీద- వరలుచున్న
ప్రమిదనెత్తి విసరె పడిచావు మంచును
శ్రేష్ఠినీవు యేమి చేయుచుంటి 316

ఆ|వె| దాసిదానితోడ- తగువయ్యె నీరీతి
సరసమాడ నంచు- త్వరగబలుగ
అంతకోవబుండు- ననియెనునీరీతి
నాదుమనసువచ్చు నటులనేను 317

గీ|| చేయువాడను నీవును- చెంతజేరు
దాసివేగద. యిచ్చట| తగుదుననుచు
నన్నునాపని| యంతస్తు. మిన్నయంచు
యెత్తిపొడుచుట- తగునటే| యింతయైన 318

ఆ|వె| నాగరత్న నేను- నాజ్ఞనునిచ్చితి
మాధవినిటతన్ని- మరలరాక
యుండునట్లు| గెంటు| యుండెదు వెలుపల
నంచు గర్జనంబు| నతడుజేయ 319

చం|| వినుచును శ్రేష్ఠిమాటలను। వీసులమాత్రప్పడి। రాయివోలె। తా
గనుచును। నున్నకోవలుడు। గర్జనచేయుచులేచి మైకమున్
గొనుటను కన్నులెర్రవడ కోమలిరత్నను నొక్కచేతితో
గొనియును। మాధవిస్దరసె। గూడెమునిద్దియుగాంచిసుంతయున్ 320

గీ.। కన్నగీసతి। శాంతంబు। మున్నెరూపు
దాల్చినటులను। శాంతంబు దాల్చియామె
తలయువంచుక నిల్చుండె। లలనరత్న
పీడి। కోవలుండును। ముందు వేగవచ్చి 321

గీ|| గర్వభూయిష్టమైయుండు। కాంతముందు
జేరికోవలుండును, నటశ్రేష్ఠముగను
జూపుజూపుల జేర్చియు। చెంపపైన
తలయు తిరుగంగ కొట్టెను- తలముసాచి 322

కం|| నాతో తులతూగెదనని
నీతలపున తలచినావె। నీకునుగర్వం
బే। తలకెక్కెను। దాసివి
ఛీ। తొలగుము। విపణియందు। జేరియు వెలకున్ 323

కం॥ అమ్మాడుబోయెడు వేశ్యవు
నిమ్మహి। నాతోసమంబు। నేగతి నీవున్
కామ్మాగొనెదగెదవునిలు
పొమ్మాదూరంబుగాగ పూర్తిగనింకన్ 324

ఆ।వె। దెబ్బతినియు। మదిని- యబ్బిన యభిమాన
మెంతొజార। యేడ్పువందియామె
చెప్పబోవునట్టి। చేడెనునవలకు
త్రోసిముందుకేగె। రోషమునను 325

ఉ॥ పోవుచు తాముహూర్తమటు। పుణ్యసతీమణి। కన్నగిముఖం
బే। వహించుచు శాంతమును।నెంతయు।సౌమ్యపురూపువోలె।నా
తావున నిల్చునాసతిని। తానునుగాంచి శిరంబు వంచియున్
ఆవనితా శిరోమణి సమంబుగ జేరియ పేక్షతోడనున్ 326

కం॥ ప్రక్కను జేరినవెంటనే
యక్కజమొనగూర్చు। యెందకారున బడియున్
దిక్కులు తెలియని। మనిషికి
దిక్కైచల్లనగునీడ- తీరియుచిక్కన్ 327

గీ॥ ఎంతహాయిని పొందునో, యంతహాయి
గొనియు కన్నగీసతిరూపు, కోవలుండు
ప్రధమ వీక్షణమును దీక్షబరపి యతడు
నిట్లు తలపోసె యెంతయో- వింతతోడ 328

కం॥ ఇంతటి సుందరమూర్తికి
యింతటి శాంతిస్వరూప మెనసిన దానిన్
ఇంతటి యపకారంబును
చెంతన్చేర్చితిని నేను; ఛీ యిది బ్రతుకా 329

గీ॥ సాధ్వి, తొలిరాత్రి, జేరంగ, చక్కరాగ
యిట్లుజేయంగ, బాధను నెంతగొనెనొ
కులట, పాపిష్ఠి వేశ్యకై, తలయుమునుగు
నాపదల జిక్కిపోతిని, యయ్యొదేవ 330

గీ॥ గాజుపెంకును గాంచియు మోజుతోడ
రత్నమ్మని యెంచి- యవివేక- యత్నమూని
మణిని తన్నితి, ఛీయని, మహితయశుడు
తనను తానటురోసెను, తనదు మదిని 331

గీ॥ మదిజుగుప్సయు నిండంగ మాన్యుడతడు
తిరిగి, చురుకుగ, మాధవి దరినిజేరి
నాగరత్న యొడినిబడి, రోగిరీతి
నున్న, దానిపై, కన్నిడి, యున్నతుండు 332

శా॥ ఏలాయీగతి, యిద్దియున్జరిగె, నేనీరీతి, యీ వేశ్యనున్
చాలన్నిట్టుల ద్రుళ్ళికంపుగొను, నీచానన్మదిగ్గోరియున్
నాలో ప్రేమయటంచు,రోగమదియున్నాకున్నిటన్వచ్చె,యిం
కేలా, నాపరువు ప్రతిష్ఠ, యిటులన్నిదేరె, యంచాతడున్
333

గీ॥ అని తలంచుచు, కన్నగి నతడుగాంచి
నన్నుక్షమియించు, కులలక్ష్మి, నిన్ను నిట్లు
ఈగతిని వేశ్యముందుకు. నేనుతెచ్చి
యింత యవమానమును జేసి, తింతవరకు 334

ఉ॥ ఏపతి యీగతిన్దరను, నిట్టియనర్ధము తెచ్చియుండెనే
ఓపడతీ ముహూర్తమట, మున్నుగ నీగతి నేనుజూచినన్
ఈపగి దిన్నెను. న్కులట చెందకు జేర్చిమనంబు,నార్తినిన్
ఏపడయంగ జేసితిటు, యింతిరో యెంగిలికూడు తించునున్
335

గీ॥ బ్రతుకు విషనాగి యియ్యది। పటురయంబు
నీదు తొలిరాత్రి। యీగతి। యిట్టిదాని
అలయహంకృతి। బాల్పడ। నట్టైజేసి
నాడ। పదబోవుదము। క్షణమీదనేను 336

చం॥ అనియనికోవలుండునట ద్వారముదాటియు। కన్నగీసతిన్
గొనికరమందున। న్వెడల। గూడగశోకము। వేశ్య వేగమే
జనిబరువెత్తి। కోవలుని। చాయకుజేరగ। వేగమూనగా
గని। నిలువంగలేక। నట। కన్నగితూలిన యామె వట్టియున్ 337

గీ॥ తొలగుదూరంబు ముట్టక। తొలగిపొమ్మ
నన్నదాకెదు యర్హ్మాత। యున్నమున్మ
తొలగి పోయెను। కులటను। గొలచినేను
మూర్ఖుడనునైతి। శోకాన। మునిగిపోతి 338

ఉ॥ కూరుకుపోయెగొంతు। మరికొంచెముతాను పెకల్పలేకనున్
జేరియుతల్లి దగ్గరకు। చెంతనునిల్వగ। కోవలుండునున్
కోరెనటన్స్వరన్పొరియ। గూడుమునిద్ది యుజ్ఞాపకంబుగా
చేరినయిత్తెయెవ్వరికి। చేడెతానిన్ను మొసళ్ళ జేర్తునే 339

కం॥ అనియాజ్ఞాపించియునట
గొనికన్నగిజేయి, తేగ, గూడగనుదమున్
జనెత్వర, వరుడట, పురస్త్రీ
గొనె విధవత్వ, మయిన కులవధు పెండులి పధముల్ 340

వ॥ మణిమంజీర ధ్వనిత, సౌభాగ్య పథంబున, మంద్ర
మంద్రంబుగా మ్రోగె- 341

గీ॥ పెదవిదాటినదాటును. పెన్నయనుచు
విదులుపల్కెడి వాక్కులు! వదలనగునె
శోభనపురాత్రి జరిగిన, చోద్యమెల్ల
నగరమంతయు మార్మోగె, యగణితముగ 342

చం॥ తనసుతునిస్మరించి, మదితానును, నిట్టిదియూహయెందునన్
గొనకనునుండ, యిద్దివిని, గూడయసహ్యము, శ్రేష్ఠికోవలుం
డనయము, పొందినట్టి, ఘనమైన పొగడ్తల యెన్నొవీనులన్
వినియునునుంట, వైశ్యకుల, విశ్రుతఖ్యాతిని పెంపుచేయగా
343

చం॥ గనుగొనితృప్తుడై, పడతిగాంచియు పెండిలిజేసి, తోషమున్
గొనియునునుండునట్టితరి, గూడినయట్టి యవాంతరంబునన్
మనమదితట్టుకొంచు ధరమాన్యుడు నిల్వగలేక, కోవలున్
గొనకను కన్నగిన్తనకు గూడినబాధను, చెప్పబోకనే 344

వ॥ తనయందునత్యంత గౌరవంబున ప్రవర్తిల్లువేల్లినాధునిం 345

ఆ।వె। పిలువబంచితాను- వివరంబు నడుగంగ
వేల్లినాధుడంత। విశదబరచె
దేవదాసికధను- కోవలుదేసిన
తప్పటడుగునంత తప్పకుండ 346

ఆ।వె। అంత వినియు శ్రేష్టి- యంతరంగంబది
కలత వెట్ట ముఖము- తొలగ వెలుగు
కులముగుణము జూచి- కూతునిచ్చెను శ్రేష్టి
యేమిచెప్పవాడ- యింతనేను 347

కం॥ కొంతకు మెల్లగ లేచియు
యంతఃపురమదియు జేరి। యాకన్నగిని
చెంతకు పిలిపించియునట
యంతఃకరణమందునుండు। నద్దియునడిగెన్ 348

శా॥ తల్లీ నాసుతుడీవు నొక్కటియె, యెంతన్వేరు లేదింతయున్
ఉల్లంబందు ననుండునద్దిసిట। నేనునిన్ను ప్రశ్నించెదన్
మెల్లన్నోరియక। నీకుతండ్రిననీ। నీమేలొక్కరునంచెంచియున్
ఉల్లంబందున। నుండునద్దితెలుపనొప్పలన్ని టన్నాకునున్ 349

కం॥ మా యింటి దీపమీవును
నోయింతీ కోనలుండు। నున్నతమగునా
ఈయింటిని మాలిన్యము
తోయించెను నిందునట్లు। తోయజనయనో 350

గీ॥ నిజము సెప్పుము। నీభర్త। నిన్ను నేడు
యెచటికేవియు। తోడ్కొని। యేగనేమొ
అద్ది తెలుపంగవలయును। నన్ను నపుడు
శాంతమూర్తియునగునామె। చక్కగనన 351

గీ॥ నాదుభర్తయునన్ను భవంతి నుండి
యెటకుగొనిపోవలేదంచు। నింతవలికె
అటనసత్యంబు జెప్పంగ। నామెహృదయ
ఘోషవెల్వడె గొంతులో గూడునటుల 352

సీ॥ అంతమహాశ్రేష్ఠి- యామెను వీక్షించి
యంతరంగబున- యంతయెరిగి
నిట్టూర్పువిడిచియు- నీదుసౌశీల్యంబు
నియమవ్రతంబున- నీదుతండ్రి

వంశంబుధన్యంబు- వడసియు వర్థిల్లె
యుటయసత్యంబును- నిందువలుక
మాగౌరవంబును- మహినిల్పుచుంటివి
తల్లిశ్రేష్ఠియు రెంట- ధన్యవమ్మ

గీ॥ నేనెదౌర్భాగ్య జీవిని- నేనెభూమి
గౌరవంబును నిలుపంగ- గూడనిందు
శక్తిలేనట్టి వాడనై- చవటనైతి
యంచులేచి ప్రకోష్ఠంబు- నందుటోయె 353

ఉ॥ అందునకొంతకాలమట। నాతడునందు పచార్లుజేసి। తా
నందున నిల్వలేక। మరియట్టులెసౌధము పైకిజేరగా
అందుననైన శాంతిగొన। కాతడు। కోవలుడట్లుగౌరవం
బందిన। యద్దిపోవునటునట్టు లగొట్టగ। బుద్ధిజారగా 354

గీ॥ అందుతిరుగాడుచుండగ। యమితత్వరగ
వెల్లినాధుండు కోవలు। వెంటగొనియు
వచ్చి। జేసినతప్పుకు। వ్యధనుమదిలొ
గూడియున్నాడు। నిందునకోవలుండు 355

సీ॥ అనగమహా శ్రేష్ఠి- తనయునిగానంగ
మదియిష్టపడకను- మాన్యుడతడు
తనయయిష్టతనంత- తలయును నూపియు
నెరిగింప కోవలు దెరిగియద్ది
తనతప్పిదంబును- గొనిబుద్ధి తనభార్య
శాంతరూపిణి సతి యంతబాధ
అవమానమూనంగ- యటుజేసియుంటచే
యంతరంగంబును- నదిదహించె

గీ॥ ఉత్తమంబగు సంస్కారమున్నతముగ
నుండ, వివశత్వమూనియు, నుండేనతడు
తండ్రికఠినంబుగానను- దండనంబు
చేయ, కొంతయు పూరటజెందియుండు 356

కం॥ తననటు జూచియు తండ్రియు
గొనుయూరట కొంతయైన- గూడగచేయన్
గొనిపౌరుష మేదైనను
ఘనకార్యముజేసితాను గణుతికినెక్కన్ 357

వ॥ మదిని నిశ్చయించినవాడై 358

గీ॥ తాను వైశ్యుడై। వెలయుట। ధరణియందు
తతితుడైనను। గౌరవభాజనుండు
బొచు వెలయుట. వంశంబుగౌరవంబు
నిలుచునట్టులజేయంగ। నేర్చువాడు 359

చం॥ జనియ టకన్నగిన్గనినగ।చయ్యన జేరియు। దేవి,యంచునున్
అనియును. నన్నుసద్గుణము లన్నియునంటియునుంటచేతనే
అనితరమౌ జయంబుగొన। యందునపుట్టిన యగ్నిచేతనే
ఘనతరమూర్ఖతన్నిటుల। గాల్చితి జ్ఞానముపొంది తేనునున్ 360

గీ॥ పుటముబెట్టిన స్వర్ణంబు బోలియున్న
దానిచేతనె భవితవ్యజ్ఞానమంత
తెలసినాడను క్షమియించు లలననన్ను
పలుకనిరీతి భర్తయు పడతిమిన్న 361

వ॥ శిరంబు సిగ్గునవంచి నొకలిప్తకాలంబు నూరకుండి తన
శిరంబు పైకెత్తి 362

చం॥ గనియటభర్త్రుపసతి। గ్రక్కున మీరిటబల్క పల్కులున్
గనినను। నిందు నాహృదయ। గానమెబల్కుచునుండె। వేరుగా
గొని। క్షమియింపబోలునిట। గూడినయెవ్వరి తప్పులేదు। నీ
వును। మరినేను। చేయమిది। పూర్తిగనావిధిలాగెయివ్విధిన్
363

ఉ॥ కన్నగిమాటలన్వినియు। కన్నగి। పోయినదానినీమదిన్
ఎన్నగరాదు। వైశ్యుడను। యెంపికజేసిన బేరమందువన్
సన్నగజారె। బేరమున। జాలినదైన। యదృష్టమాతనిన్
ఎన్నడుపీడబోదు। గనజేసిన బేరముదిద్ది గెల్పునున్ 364

కం। గొనియెడు నంచును బలికియు
గననొడబడకున్న। తండ్రిగాంచియు వ్యథనున్
జనె మామనుగనుగొనగా
యనయమునటు జరుగుదాని, యాధ్యంతములున్ 365

వ॥ సమస్తంబు నెరిగించి, మామను క్షమియింప వేడుకొన,
యతండు నల్లుని వేశ్యాసంపర్కంబున గలుగునపఖ్యాతి
యును। వారి కపట ప్రేమంగూర్చి। వివరించి మఱియు
విట్లనియె- 366

కం॥ అనుభవములు, నాదగునవి
గొనుమిది, పీడంగవలదు, గుర్తుంచుము, నీ
వును, వైశ్యుండెపుడును ధర
గొని, వస్తువులనమ్మి ధనము గూర్చెదు నెపుడున్ 367

వ॥ కానివస్తు వ్యామోహియై, తనధర్మంబు విసర్జింపడు- ధనార్జనంబుకొఱకు ప్రాణనష్టంబైనను వెనుదీయక, ధనం బార్జించు, ప్రాణాపాయంబైన సమయంబుల నట్టిధనంబును తృణప్రాయంబుగా విసర్జించు. వ్యాపారికి పరపతి ప్రాణం బుతో సమానంబు, వర్తకుండు చేసిన, తప్పులదిద్దికొని, సంఘంబున గౌరవమర్యాదలఁ పెంపొందించు, కావున, నీవిషయంబుల మనంబున నిలిపికొని, గౌరవ మర్యాదలఁ కాపాడ ప్రయత్నింపుమని విహితబోధజేసి- 368

కం॥ అల్లునిగాంచియు, తనదగు
కొల్లలుగానుండు ధనము, గూర్చియునంతన్
చల్లని వ్యాపారంబును
నల్లుని పరమతడుజేసె, యప్పుడెనందున్ 369

గీ॥ కార్యభారంబు బూనెడి, కర్తలనట
యెల్లవారిని పిలిపించి, చల్లగాను
అంతనెరిగించి, వ్యవహారమంతనతడు
జూచుకొనునంచు, నాజ్ఞల సారదిజేసె 370

చం। అదివిని సార్థవాహులట, నప్పురినుండెడు శ్రేష్ఠివర్యుడున్
కొఱవయులేని యాధనము, కోవలుగూడగజేయ, వించునున్
అదివరకుండువారు, నొకసైరట కోవలు నాధిపత్యమున్
మదియనుమోదమందియును, మధ్యదళారులపీకిపైచియున్ 371

గీ॥ నగరవీధుల లలితయు, నగరవధువు
లైనవారలు, రాజమ్మ లందుకుట్ర
బన్ని, యిలకులీనుల నవమానబరచి
నట్టివారల, నగరంబునందునుండి 372

ఆ॥వె॥ వెడలనంపవలయు, విధిగను, ననుచు
వాడ వాడలందు, బలపమూని
బహుళమైనరీతి, పలుకులచాటిరి
వారియందుహీన భావమూని 373

కం॥ ఇది యటుజరుగుచునున్నను
వదలదు సందియము। నగరప్రజలకు మదులన్
ఆదిరియునుండు దళారుల
వదలక కోపలుడునందు। వారలనెల్లన్ 374

వ॥ పన్నావ్యాపారధాటికి। తట్టుకొనలేని। వారియందరితోడఁ
కోపలుండు సంబంధంబుల పెంచుకొనియె। ఆమధ్య
దళారీలు। స్తిమితపడి। వారు నిలువశక్తిగలవారలై
పరికించునప్పటికి। కావేరీపట్టణంబున వ్యాపారంగంబు తారు
మారయ్యె. యిట్టి వార్తలతో। కావేరీ। పట్టణంబంతయు
సంపూర్ణంబుగానిండి యల్లకల్లోలంబయ్యె 375

చం॥ ఇటుజరుగంగ।మాధవియు।నెంతయుగ్రుంగిజ్వరంబురాగతా
నటస్పృహలేకయుండగను।సందియఁజూవగ।పట్టణంబునన్
నటనటనుండువైద్యులు।ఘనంబుగలంచములూనివైద్యమున్
కుటిలత జేయవచ్చినను। కోమలికి న్విషమిచ్చునంచునున్
376

గీ॥ పురిని నుండెడు వైద్యుల। పెరియయందు
పిలువకుండెను। దానికి గలుగు దుఃఖ
మెంతొ। యంతులేకుండెను। వింతులందు
వారిని బహిష్కరింపగ। బహుళముగను 378

ఆ।వె। యోజచేయుచుండి। రున్నతులందున
యంచువాడవాడ। ననుదినంబు
పురమునందు జనులు। పూర్తిగవినగను
బడియెనింకనందు। వాదువెడలె 378

ఆ।వె। రాజధాని నుండి। రాజాజ్ఞ వెల్వడె
పురము వెడలనంపు, త్వరగననుచు
కోవలుండు వేగగూడెను పన్నతో
నంచుమాటవించు। నందు పెరియ 379

కం॥ వారికి జరిగెడు యోచన
నేరికి తెలియంగరాక। యెనసెను నదియున్
చేరగ కోవలు బోధలు
నారసినను విడచిపోవు। నంచును భయమున్ 380

ఆ।వె। గౌనియునుండె పెరియ। గూడెను జ్వరమంచు
నెరిగి పన్నశ్రేష్ఠి। త్వరగవైద్యు
పంపియూరకుండె। పంపినదాసిని
జూడకుండ పంపె। చోద్యపడగ 381

చం॥ మఱియొకవార్తయు। న్వెరియ మానసీమను, గాటుపెట్టగా
గురిగొనివేయు నాయుధము। గ్రుచ్చినరీతిని వచ్చిచేరె। నా
పురినటు। కోవలుండు। పనిబూనియు। పన్నను నీటముంచగా
సరియగుతుత్న మున్నతడు చక్కగగూర్చెనటంచురూఢిగా
882

గీ॥ పెరియనాయకి। మాధవి జ్వరముగొనగ
కోవలునితోడ గూడియు। కొంతవరకు
తన్నుతానును దూషించి। తనదు మదిని
స్థిమితమదిలేక। గంతులు। చేడెవేసె 38

గీ॥ ఇంతలోనను। వెలుపల సందడివిని
దృష్టిసారించిరిద్దరు। దూరమునను
వచ్చువారిని జూచియు। నచ్చెరువును
గొనిరి। పెరియకన్నులలోన। యొనరెమెరుపు 384

ఆ।వె। నాగరత్నలేచి। సాగినయజమాని
గాంచి గౌరవంబు। గనగయామె
అంజలించెతాను। నభిమానమెంతమో
మదినినిండ। దాసిమనుగడ కని 385

ఉ॥ బంగరురంగు గడ్డమును। బాగగుకన్నులునీలిమంబులై
పొంగులువారు। స్ఫూర్తిగొని।పూజ్యుడునౌనటునంటిపన్నయున్
చెంగటజేర। దుఃఖమది। శీఘ్రమనాముఖమందజేరగా
అంగనదానిన్గనియు। నాతని కౌగలిజేర్చునాతడున్ 386

కం॥ ఏగతినున్నది మాదవి
జాగును లేకుండ। తెల్పు। చానరొయనగా
ఈగతి బల్కెను పెరియయు
బాగగునే। కలువరింత। బాగుగహెచ్చెన్ 387

ఆ।వె। ఆమె మాటవించు। నామాధవిని జూడ
పన్నశ్రేష్ఠిలేచి। పడతియుండు
దరికిజేరనడచి। తానును జూచెను
జ్వరముతోడ స్పృహయు। బాయుదాని 388

కం॥ చందనకర్పూరంబుల
కొందల మందంగ। నుదుట। గూర్చగపట్టన్
తొందర మాధవి దగ్గరి
యందతడును। ప్రక్కమీద। యామెను గనుచున్ 389

ఆ|వె| గూరుచుండె| ప్రేమగూడగ పన్నయు
స్పృహయులేనినామె| జూచియంత
కరముసాచియామె| కరమునునిమురగ
నిప్పుకణికవోలె| నప్పుడుండె 390

గీ|| ఆమె చేతిని తనచేత| యందుకొనియు
అగ్నితోడను చెలగాట| మాడినావు
నీవుగాలుట గాదిట| నీతోగూడి
పురమునంతయుగాలెను| పూర్తితల్లి 391

కం|| ఏకాంతమందు పెరియయు
తాకాంతుని తోడగూడి| తనమదిలోనన్
చేకురునయ్యది యడుగగ
యేకాంతము జేరుకొరకు| చేకొనిపోయెన్ 392

గీ|| అతని గూర్చుండబెట్టియు| నంగితీసి
మంచిగంధంబు తెచ్చియు| నెంచితాను
అతని యంగంబులకు బూసియామెయడిగె
యాసవంబది తెత్తునా| యనుచునడుగ 393

కం॥ కాదిది త్రాగెడు సమయము
నేదైననుపనియుజూచు। నిదివేళయుగా
నీదైనమాట ద్రోయక
యేదీ తెమ్మిపుడు త్రావుదేనునునిండున్ 394

కం॥ ఇంతటి నుండియు। నాకును
నింతీ త్రాగడమె। పనియు। నేమియువేరే
ఇంతయునుండదు। నంచును
నంతటనవ్వుచును। జూచి। యాతడుమరలన్ 395

ఆ।వె। అనగక్షణమునాగి। నామెయుస్వయముగ
మద్యపాత్రనంది। మానకుండ
అతనికి త్రాగి। యతడునుసుంతయు
తేరె। పాదములను। జేరివత్తె 396

వ॥ మాసాత్తుశ్రేష్ఠి సుతుండగు కోవలుండు విన్న కలిసెనా
యని యడుగ 397

కం॥ మాసాత్తుశ్రేష్ఠి। సుతుడదె
మాసాయికి। యల్లుడతడు। మనమిటనిపుడున్
కాపా: తిరుగటిరాళ్ళకు
వేసరకును। మద్యజిక్కి వెలుపలరాగన్ 398

వ॥ ఎవరిచేతనైనపనియని నిరాశాహృదయుండై, మద్యపాన
మత్తుండగు నతండుమందిరంబు ప్రతిధ్వనింప బిగ్గరగా
నవ్వె అంత పెరియనాయకి- 399

కం॥ ఏమని జెప్పగవచ్చెను
సామీ కోవలుడు నీకు, చయ్యేనచెపుమా
అమాటకు పన్నయునిట
లేనుని జెప్పుదును, మీకు, వింతిరానేను- 400

గీ॥ ఇంటినుండియు మిమ్ముల, జంటగాను
వెడలనంపుమటంచని, నుడివెనతడు
అనగతత్తరపాటుతో, యతివయతని
జూచుచుండెను రెప్పలు, మూసుకొనక 401

చం॥ తగినటునేనుజెప్పితిని, దానికి, వ్రేలికిగోటికిందునన్
తగిలినబంధనంబునెటు, దాల్చునోయట్లిది వేరుజేయగా
తగనిది, పెద్దదై పెరుగ, దానినితీయుటయొప్పు, గోటినిన్
మిగులకతీయ నెట్లగును, మేనికి కీడునుచేయదే భువిన్
402

ఆ|వె| అతనిమాట వినియు| నా పెరియయు| గౌర
వంబుతోడ| చూపు| నమరునట్లు
ప్రేమతోడకలపి| ప్రియునటు
జూచియు| దెబ్బదీయుమిమ్ము దిట్టగాడు 403

కం|| పన్నెనువ్యూహమటంచును
విన్నానిట నేననంగ వినిచెనునతడు
పన్నుటయైనది| కొనుటకు
కొన్నైననులేకజేసె| కోవలుడిందున్ 404

గీ|| నాదళంబున నుండెడినట్టివారి
చీలదీసియు| తనలోన| జేర్చుకొనియె
కోవలుని తెల్విగాదిది| కోరిశ్రేష్ఠి
జేసినట్టిది| నామాటజేరగానె 405

చం|| మనసుత| శ్రేష్ఠిపుత్రియెడ| మానవికీడునుగూర్చె| దీనినిజ
మనమునవొప్పుకోవలయు|మానినియంచన| నామెకండ్లలో
దొనదొననీరుగార| నిటతొయ్యలికేనును నెంతొజెప్పితిన్
వినదయె మూర్ఖురాలనగ| వెంటనెనాకును జెప్పియున్నచో
406

ఆ।వె। నేనుయెట్లోజెప్పి। దీనినిజరుగక
జేసియుండువాడ। చెప్పకున్న
కతననింతయయ్యె। గాకని। యోజన
జేసియిట్టులనియె స్థిరముగాను 407

ఆ।వె। నన్నుమిమ్ము। వేరుమున్నగజేసియు
మిమ్ముశిక్షజేయ। మేలటంచు
వారుయోజచేసి। బాగుగయోచించ
మనిషియన్నవాడు। మహినిగోనునె 408

కం॥ అనవిని పెరియయు। పన్నను
గనుగొని। తుచ్ఛులముమేము। గావలెనని। నీ
వును। నీగతి యిటత్యాగము
గొనధవె। యనిపలుకనంత। గూడియుముదమున్ 409

చం॥ ఇదియెటుత్యాగమౌను। మరియింతటి। దానికెపన్నయేగతిన్
మదిని। దరిద్రుడౌదనుచు। మానినియెంచితి। వర్తకంబునన్
ఇదెయిటువంటి నష్టములు। యేర్పడుచుండుట। సిద్ధమేగదా
వదలగలాడనేమిము।సమంజసమౌనాకొ। యంచువల్కెనన్
410

గీ॥ అతనిమాటలవివియును। నతివ పెరియ
మనసుద్రవియింప। జరిగియు। గొనియుగర్వ
మింత। శిరమును। నురమునసంత జేర్చి
కన్నులరమోడ్చుదానివి। కరముదువ్వె 411

కం॥ ఇద్దరుశ్రేష్ఠులతోడను
ముద్దియవైరంబువచ్చె। మూర్ఖతగొనగన్
అద్దిరమాధవి నిపుడును
సుద్దుల పనియేమి। రక్షజూడగవలయున్ 412

ఆ।వె। గోరుచుట్టుమీద। గురిజూచిరోకటి
పోటుబడ్డయట్లు। పూర్తిగాను
పన్నశ్రేష్ఠికుండు వ్యాపారనౌకలు
దోచిరంత। పన్నుతూలివడగ 413

ఆ।వె। దానితట్టుగొనగ। దారియులేకను
గొనెదరిద్రరూపు। ఘనముగాను
కోవలుండుశ్రేష్ఠి। గూర్చినవ్యాపార
భారమూని। వెంటవర్తకులను 414

ఆ॥వె॥ పెక్కుమందిరాగ, విడువకన్నగి
యావిదేశయాత్ర, కతడువెడలె
తరుణివెంట విడక దాసదాసీజనుల్
పెక్కుమంది, రాగప్రేమతోట 415

చం॥ జనగయనంతమౌ జలధి, చావభయంబును, నొందనందునన్
గొనెపతి, కౌగలి, న్నదియ, గూర్చెనురక్షయు, గాంచిదానినిన్
గొనియుసఖుల్సహేళనను, గూర్చిభయంబనుసాకుతోడుతన్
గొనియెను కౌగలిన్విడక, కోపలియంచును, నాడిరయ్యెడన్ 416

వ॥ కన్నగి భయంబుసాకుగాగొని, కోపఱుండు 417

చం॥ అదిగొతిమింగిలంబనిన, నయ్యదిగాంచినయంత యామెయున్
మదిభయమంది, భర్తనటు, మానకకౌగలి వీడకుండగానన్
అదియెమరింతకోపలున, కయ్యెనునెంతయొహాయిపూర్తిగా
ముదమునుజెందె, స్ఫూర్తిగొనె, మోహనరాగవశీకృతాంగుడై 418

సీ॥ అకాలమందున, యాడువారికి విద్య
గురువనియాచార, కారణమున
అకుటుంబములంమి, సాగకయుండిన
చదువుసంధ్యలుసాగె, చక్కగాను

కన్నగీసతిపెండ్లి। కన్నను మూడేండ్ల
ముందుగా తల్లియుపొందెసుగతి
అప్పటినుండియు। నామెయేశ్రేష్ఠిదౌ
సంద్రంబుబోలు। సంసారమంత

గీ॥ చాకచక్యంబుగానామె। చక్కదిద్దె
పెండ్లియై వెనుకనామె। పీడకుండ
అత్తవారిల్లు। చక్కగదిద్దెనామె
యెవరికేరీతి। యేపనులెట్లజేయ 419

గీ॥ వలెనొనారీతివారల। బనుపుచుండె
గౌరవంబేమొ పెద్దలజేరగాను
జూపుచుండెను కన్నగి। చౌరవలన
యందరానంద మందున యందికొనిరి 420

ఉ॥ కన్నగి చాకచాక్యమును। గాంచిన కోవలు మానసంబునున్
ఎన్నగలేని తోషమున। యిష్టమునుంగుచునుండెగాని। తా
మున్నుగ మానసంబునకు। మోదమునందజేయు మాధవిన్
దిన్నగనప్పుడప్పుడు। మతిన్నొకవైపున పీడకుండెగా
421

చం॥ విడువక కన్నగీసతియు। ప్రేమతొ భర్తకు సేవజేసినన్
విడువగుప్రేమయందున।వినిర్మలమైతగు। యాజమాన్యపుం
గడుసరి జీవితంబొకటి। గానగవచ్చెడి। నైనమాధవీ
పడతియుదాసిగా। సఖియభావన। లాలనప్రేమ జూపియున్ 422

కం॥ ఆకర్షణంబు జేయుచు
నాకోరికలన్నిపొంగ। యామెయుదానిన్
చేకొననియక దొరకక
యాకాంతయు నేడిపించుటదియును ప్రియమై 423

వ॥ కోవలునకు కన్పించుచుండె। కాని కన్నగీసతిప్రేమంబు
కల్మషరహితంబై। సనాతనంబై। స్థిరంబై। యకలకంబై।
హక్కుభుక్తంబై। కన్పట్టుచున్నందునను, విరామంబు
లేక। యేసమయంబునసైన యందుచున్నందువలనను
యాకర్షణంబు కొంతతరిగినట్లు కోవలుండు భావించుచుండె- 424

ఆ।వె। అమెపొందుతనకు। యధికారయుతమొచు
నడ్డులేకయున్న। యందువలన
పదముక్రియయు। లేక। భాసిల్ల దేరీతి
యటులశాంతిలేక। యతడునుండె 425

కం॥ ఎప్పుడూ మాధవితోనిక
తప్పుడు పనులెందుజేయు। తగదని తానున్
చెప్పనగైకొనె శపథము
నప్పుడు నటనందువలన। యాతడు దానిన్ 426

చం॥ జలనిధి యానమెప్పుడును। చక్కగ నొక్కటియై తనర్చదే
ఆలలటు నొక్కతూరిగను। నాకసమంటెటునట్లు వచ్చియున్
లలనల। మోహావశ్యత। విలాసముగూడగ। బుద్ధియెట్టులన్
అలజడి జెంద,నౌకలును।నట్టులనూగిసలాడు। ఆప్తయున్
427

కం॥ క్షణమటు నుండుసునప్పడె
క్షణమాన। సంతసముగూర్చు। క్షణమునమబ్బుల్
ఇనుడును గనుపడకుండగ
ఘనముచ నాగసముగప్పు। కాదనలేకన్ 428

వ॥ ఆయోర్యలపి, బార్సికోమంజూ। మొదలైన రేవు పట్టణం
బులఁదాటి కోవలుని వ్యాపారనౌకలు। సికందరియా
జేరెనంత 429

కం॥ అందున కోవలుదంపతు
లందుండెడినా, సికందర, నెడి, వానితో, తా
మందింది యాతిధ్యమునట
యందున యుద్యోగివలన, యందిరివర్పల్ 430

కం॥ కోవలుని భార్యతోడుత
సేవింపగ, గౌరవంబు, జేకురునటులన్
వేవెగమె, విందులునట
గావించిరి, సంతసంబు గాంచగవారల్ 431

చం॥ అచటశిలామయంబునయి, యందమునై యలరారు స్తంభముల్
అచటనమర్చు, నాసనములన్నియు చిత్రవిచిత్ర శోభలన్
అచటనుశిల్పముల్గనగ, యంతటరంగులతోడ గూడియున్
ఎచటనుజూడ, మోదమును, నెంతయుగూర్చెను, తద్గృహంబునన్
432

కం॥ పూర్వుల చిత్రపటంబు, ల
పూర్వములై నట్టి, వాని పుష్పంబులతో
సర్వము శోభను గూర్పగ
సర్వులుముదమందసుందె, చక్కగనందున్ 433

సీ॥ సభకును నతిథులు, సర్వులురాగను
పుష్పంబులందించి, పూర్తిగాను
చిత్రకళాశోభ- చెలువారుచుండెడి
పాత్రలందునయిచ్చె- మద్యమందు
పుష్పగుచ్ఛంబుల- పొందికయుందించి
గంధంబు పాదముల్కలయయద్ది
గొనివచ్చివారల- గూర్చుండజేసిరి
నర్తకీమణులంత- నర్తనంబు

ఆ॥వె॥ నొక్కచోటజేయ- నొకవంక కీర్తనన్
పాడుచుండ- నందువారు దాని
వినియుతన్మయంబు- గొనెరటువారలు
మత్తులగుచునుండ- మమతతోడ 434

కం॥ తనవాక్చాతుర్యంబున
ఘనుడా కోవలుడునందు- ఘనులగువారిన్
గొనివేసె- భార్యతోడుత
గొనయాతిధ్యంబు- నందుగూర్చిది పిలువున్ 435

ఆ॥వె॥ సతియువెంటరాగ, మతిమంతుడాతడు
నచటిదేవతలను- నతడుజూచె
పెద్దవైనయట్టి। పిరమిడ్లనందున
జూచెసతియు, వెంటజొబ్బిలంగ 436

గీ॥ అందువ్యవహారమంతయు। నతడు దీర్చి
రోముదేశంబు జేరంగ- తాముదలచి
యుండ కావేరి నుండియు। నందెనటకు
పురికి రమ్మంచునాజ్ఞయు। త్వరగనందు 437

గీ॥ మామదౌ యాజ్ఞనతడును। మతితలంచి
వస్తుచయమంతనచటనే। బాగయమ్మి
తనదుదేశంబుజేరంగ। తగునటంచు
బయలుదేరెను పురినటు। త్వరగజేర 438

చం॥ అతడువిదేశయాత్రలను। నంతయుపూర్తిగజేసికొంచు। రా
నతనితోవెంట నంటుకొని। యాతనితోడుత। సార్థవాహులై
జతగను।నుండువారికిని। చక్కగయర్థము। కోరినట్లుగా
అతడునునిచ్చె। యద్దివిని। యుందలితక్కినవారు వెంటనే- 439

ఆ॥వె॥ అతనితోడ గలసి। వ్యాపారమందున
వృద్ధినిగోరివారు। విడువకుండ
తండ్రిబోయినంత తనయాస్తితోడుత
మామయిచ్చినట్టి- మహితమైన 440

గీ॥ అండదండలు ప్రోత్సాహ। మంతనిచ్చె
లెండువంశంబులందుండు। దండిపైన
వర్తకంబుల। ధనముల। వదలకుండ
వచ్చిజేరంగ। మామను। వదలకుండె 441

కం॥ ఆతని యనుమతి తోడను
చేతమునటు మెచ్చునటుల। శీఘ్రమనందున్
ఆతడు కావేరీపురి
ఖ్యాతినిజేపట్టె ప్రభువు। గాంచెడు దానిన్ 442

గీ॥ ఆమహాశ్రేష్ఠిచాతుర్య। మంత పెరిగి
నలగిపోయిన పన్నయు। మెలగలేక
మధురజేరెడు యోచనయతడుజేసె
పాండ్యరాజులు। పాలించుపట్టణంబు 443

కం॥ చేరెదననియన పెరియయు
నారసి। యాయోజనంబు। నామెయు భయమున్
చేరగ। పన్నయు మాటయె
గూరుపభయవృద్ధి। తానుగూడియు వెంటనే 444

చం॥ తనదరియున్న యర్థమది। తప్పకపన్న యెరిగినంత। నా
ధనమును। వర్తకంబునకు। తానునునీయుమటంచు గోరెడిన్
అనుకొని।యాతనిన్విడువ జాలక।నామెయు సంశయాత్మయై
తనధనమంతగాచుకొను। దారినిగానగ। చింతతోడుతన్ 445

గీ॥ పెరియనాయకి। పన్నల। ప్రేమచాల
కాలముననుండి। సాగుచు కలసియుంట
ప్రేమకొరకును। ప్రాణంబు। విడువుమన్న
సిద్ధమగు ధనమునువీడ। సిద్దపడదు 446

కం॥ దీనికి కారణమారయ
చానయునామాధవియని। చాలగకోపం
బూనియునుండెడు। లక్ష్యము
దీనికి నామాటయందు। దేనికియుండున్ 447

ఆ॥వె॥ నాదుమాట వినక, పైదలి కోవలు
దిందువచ్చునెడల, క్షేమముగను
మించునట్లునేను, మేఖలా దేవికి
యుత్సవంబుజేతు, నున్నతగతి 448

వ॥ అని ప్రొక్కుకొని యున్నకతంబున, నయ్యుత్సవంబు
నకు ధనంబు విమ్మని పెరియనాయకిని వేధించుచుండె 449

ఆ॥వె॥ ఉత్సవంబుజేయ, యున్నతుడౌ శ్రేష్ఠి
వినినముప్పువచ్చు, ననగవినదు
పన్నవిన్నయెడల, పైబడు క్రోధంబు
నన్నమాటవినదు, నటివయిందు 450

కం॥ గడచె నురెండగుబుతువులు
విడువదు తనపట్టునుంత, భీకరమగుచున్
గడచను రోజొకయుగముగ
పడతికి శూన్యంబునయ్యె, భావము మదియున్ 451

ఉ॥ కోవలుగూడకుండుతరి, కోమలి. దువ్వియునంద మొప్పగా
ఏవిధిగానుపించదట సిద్ధురమానియు, నామెయొక్కటీ
భావమునందుశూన్యతను, బాగుగనింపియు రాత్రివేళలన్
ఆవనజారితారకల, యాకసమున్నట జూచుచుండెడిన్ 452

సీ॥ ఇటులను జరుగంగ- యింతలో మాసాత్తు
క్రేష్ఠి యారోగ్యంబు। చెడగనతడు
దానిని తప్పింప- దారియులేకున్న
మరణించె మాసాయి మహితయశుడు
ఆవి దేశములందు। కోవలుడుండుగ
వేగమేరమ్మని। వేగుబంపె
త్వరగనుతిరిగియు- తనదేశమును జేర
వచ్చునంచుసునట- బాగయెరిగి

గీ॥ సంబరంబున రోజులు- చానమరియు
పరిగణించుచు నుండెను। భామ। రత్న
రేవులకుపంపి। యందున। వలయునద్ది
తెలసికొనుచుండె। మాధవి గలగకుండ 457

కం॥ క్షణమొక యుగముగ గడుపుచు
వనితయు నటనున్నతరిని। వచ్చెనునంచున్
వినియును కోవలురాకను। గనె
సంతోషంబునామె। గ్రన్ననవందున్ 458

గీ॥ మ్రొక్కుకొన్నట్టి దానిని। మొదమునను
దీర్చ। నుత్సవంబులు। మరిదీనులకును
అన్నదానంబులు ఘనముగ వన్నెకెక్క
చేయదలచెను। వినురారు। చిత్తగాగ 459

గీ॥ అమెసంకల్పమెంతయు। నమరకుండ
పెరియయడ్డంబు గల్పించు వరుసజూచి
కార్యసాధనబుద్ధితో। కదలియామె
వచ్చెతల్లియున్న గృహము। భామవేగ 460

ఉ॥ ఆమెనుజూచితల్లియును। నామెమనోగతభావమంతయున్
తా।మదిచక్కగనెరిగి। దాసజనంబుల నందఁనుండకన్
వేమరు బొమ్మటంచు। నదిపీడక. సైగనుజేసి। కూతునున్
ఆమెకరంబువట్టియును। నప్పుడెతానొడజేర్చి వెండియున్ 461

కం॥ సాకులు జెప్పిన సాగవు
నీకలికికి యనుచునామె। నిశ్చయమూనెన్
తాకొనెను నాప్రయత్నమె
నోకలికీయిదియు నీదియొక్కతె పనియున్ 462

గీ॥ కాదు, నాదగు పనియోదు, కలికియుండె
నీప్రియునికొరకేరీతి, నీవునిందు
విరహవేదన గొంటివో, సరిగయటులె
నేను గొంటిని విరహంబు, నిక్కువముగ 463

ఆ.వె. నేనునిన్ను సరిగ, నిక్కంబు యర్థ బు
చేసుకొంటినమ్మ, చిత్తమందు
నాపరిస్థితియిక, నీవును నెరుగుము
నీదుమేలుగోరి, నేనుజెపుదు 464

ఆ.వె. కన్నకడుపుకంటె, మిన్నగుపెంచిన
ప్రేమయద్ది నీవు వినుముదీని
ఆమెచెప్పుచుండ, యేమనకుండను
వించునుండెయతివ, వీనులనిడి 465

సీ॥ నేనునునీతోడ- నిక్కంబుతెలుపక
దాచియుంచితి, నేడుతప్పకుండ
చెప్పెదవినుమమ్మ, నిప్పుడె నగరంబు
వీడనిశ్చయమేను- వేగగొంటి

పరిణయమాడిన- భర్తయుగాడమ్మ
కన్నబిడ్డవు నీవు, గాదుగాన
పన్నను నిన్నును- బాసియుపోవంగ
సిద్ధంబునేనును జేసియుంటి

గీ.। అంచునాడంగ దీనికియంతయేది
యనగ, మాధవి పెరియతో యనియెనిట్లు
ఉత్సవంబును జరుపంగ, నున్ననిందు
మేలుగలిగెడు వంచన, మించితలచి 466

గీ.। ఉన్నదానవు నీవును, నన్నియివ్వి
శ్రేష్ఠిగారికి తెలిసిన, చిక్కులెన్ని
వచ్చునోసుంతనీవును, బాగమదిని
యోజనేయుము మాధవియున్నదాని 467

ఉ॥ కావుననీవు నాదు వెనుకన్నను వీడక నాతోవచ్చినన్
నీవును నేను, నామధురనే, నివసించియు, క్రొత్తజీవితం
బీవును నెన్నుకొందుమని! యిందుననాకును బాసజేయుమా
నీవిటుబాపజేసియునవేకముతానటు యుత్సవంబులన్ 468

వ॥ చేసికొనవలసినది। దీనికినాకేమి యభ్యంతరములేదని।
పెరియనాయకి వివరించ। మాధవి యొకనిర్ణయంబునకు
వచ్చివుత్సవంబుజరుప వలశినదేయని। వక్కాణించె।
యంతనా పెరియ నావాగ్దానంబేమియన- 469

ఉ॥ నేనెటుజేతునమ్మ। యది। నీధవితవ్యము పాడుజేయగా
కానిదిగాన। శ్రేష్ఠియును। కానుకగా। నగలిచ్చియుండెగా
వానిలొలక్షరూప్యములు। బాగుగపెంచితివీవు। నిక్కమే
బూనియువిద్యనుస్గరిపి। పొందగజేసితిని। కీర్తివిద్యలన్
470

వ॥ కావుననీవు నాలక్షరూప్యంబుల గ్రహింపనగు 471

కం॥ మిగిలినదానితొ నాకును
తగుపైనటువంటియిల్లు। ధరసియిటన్
వగవలదిట। కొనియివ్వుము
తగవేలను నాకుదగిన। దారినిజూతున్ 472

గీ॥ పెరియనాయకి। యోచించి। త్వరగనీవు
వేరుపడుచుంటి విప్పుడు। వివరముగను
నీదుతండ్రికి నేమని। నేనుజెప్ప
గలనటంచన। వేశ్యవు। గానతెలియు 473

కం॥ ముందుగ నేమను జెప్పిన
చందంబునజేసియంత, చాలిననీవున్
అందంబగు కథలల్లియు
పొందింతువు, నమ్మకమ్ము, పూర్తిగనమ్మా 474

శా॥ వేరైపోయిన మాధవిన్గనియు, నవ్వీటన్నెటనూచినన్
వేరేచర్చలులేక నాజనములు, న్విభ్రాంతులై, యందరున్
సారంబంతయు తీరిపోనగును, పన్నానాముదున్వేగుకా
వేకీపట్టణమీడిపోయె, నటనే, విశ్రాంతి యానంచునున్
475

కం॥ పెరియయు నొక్కతెయింటిని
యరయగ నివసించుచుండు, నామెనుగనగా
అరులకు పరమానందము
వరలెను, రాజమ్మ మరల, వచ్చుచునుండెన్ 476

కం॥ కోవలుని పిచ్చిలోబడి
యావనితయు, మాధవియును, నటులనునుండన్
వేవేగమె వెడలించితి
కావలయునె, శ్రేష్ఠితోడి, ఘనవైరంబున్ 47

ఆ।వె। ఎందుకమ్మమాకు। నంతటి వారితో
వైరమంచు పలికి। వనితతాను
పన్నజేరెమధుర। బాగుగనుండిన
నేనుబోదు మధుర। నిక్కువముగ 478

చం।। అనుదినమిట్టివార్తలను। నందుచునుండిన। కోవలుండునున్
గొనకను। నివ్వియేవి। తనుగూడిన। వర్తక।కార్యమందునన్
మునిగియునుండె। నైననివి। ముట్టకపోవగలేదు। వానినిన్
మనముననుండనీయకను।మాన్యుడుజెసియు నిగ్రహించియున్
479

గీ।। తాసురాపాన మదివీడి। తగినయట్టి
వ్రతములను పూజలనుజెసె। వనితగూడి
అన్నదానంబు బీదల। కమితముగను
చేయుచుండెను। నాతడు। చిత్తమూని 480

కం।। కోవలుదంపతులను। నిట
యేవిధిగనుగొన్న। మనకు నెంతటి పుణ్యం
బావహిలునంచునందరు
కోవలు, కన్నగినిగూర్చి- గొనియాడిరిగా 481

సీ॥ మణిమేఖలాదే- మహితంపునుత్సవ
కార్యంబుజరిసించె- ఘనముగాను
పట్టణంబుననుండు- ప్రముఖవైలనెల్ల
పిలచియువిందును- పెద్దగాను
జరిపించె మాధవి- చక్కని నృత్యంబు
గానంబులను గూర్చె- గానిగురువు
చేలమ్మజాడయు- చేరగలేదందు
యేమయ్యెనోగాని- యెరుగకుండె

గీ॥ పెరియవచ్చియు- పలుకక- వరుసగాను
సతిధులును గూరుచుండెడి- యట్టిచోట
గూరుచుండెను- శంకర- గురువుగూడ
వచ్చిగూర్చుండె- వైరంబుబారంద్రోలి 482

ఆ౹వె౹ గజ్జకట్టి లలిత౹ ఘనమైన నృత్యంబు
దందరౌననంగ౹ యందమొప్ప
అందుజేసె౹ యంత నామాధవినిగాంచి
నృత్యమాడుమంచు౹ నిట్టెజెప్ప 483

కం॥ అందుకు నొప్పక మాధవి
యెందరు బ్రతిమాలుచున్న। యింతయుగొనకన్
అందలివారికి। వ్రాశిన
విందాగీతంబులందు। వినిపించెను తా 484

ఉ॥ కోవలునే తలంచుచును। కోరికతీరక। నిందువేగమే
ఏవిధిజూచినన్నికను। నెన్నిదినంబులు। భూమియందునన్
తావసియించు। జచ్చునని। తత్పురమందలి నెల్లవారలున్
ఆవిధినాడుచుండిరట। యందులకేగిన వర్తకుండటన్ 485

గీ॥ కోవలునకద్ది తెలుపంగ। కోవలుండు
నేపనియుజేయుబుద్ధియు। నింతగొనగ
శాంతిలేకుండ। మాధవీ కాంతగూడి
గడపినట్టి క్షణంబులు। గణనజేసె 486

చం॥ అయిననునీతియున్మరియు। నాతనికుండు వివేకమంతయున్
వ్యయమయిపోకయుండుటను। వాటినిమించిన। శ్రేష్ఠికన్నగి
భయమదిబుద్ధినిన్నిలచి।బాయకనుండె।భయంబుగొల్పుచున్
వ్యయమునుజేసికట్టినది। భవ్యపునోదయు।క్రొత్తదండునన్
487

ఆ.వె. వచ్చియుంట గాంచి। బాయగనీ చింత
జలప్రవేశమందు। జరుపనెంచి
రెండురోజులందు। నుండగడానిలో
నిశ్చయించె సతితో। నిశ్చయముగ 488

చం॥ పవలునురేయి। కన్నగిని। బాయకయుంట।మనోవ్యధార్తియున్
అవనతమయ్యెకొద్దిగను। నందలినోడకు। నాయకుండునున్
భువినటజేర్చనోడను। విభుండవు। నాజ్ఞనునిమ్ము। సాగరం
బవధిని। మించిపొంగె। సుడిగాలులు వీచెభయంకరంబుగా 489

క॥ తీరము నోడను జేర్చగా
కోరగనావికులుగూడ। కొందరురాగన్
తీరనియవసర ముండిన
జేరగదగు తీరమందు। జేరకరేవున్ 490

చం॥ అతిగనలంకరించి। యతివైభవమ్మూనెడి। నోడకక్ష్యలో
సతితోభుజించి।యందున।విచారముపీడియు।గూర్చొనంగనే
కుతుకముగూర్చనందున। గూర్చిరికుక్కలు పందెమెంతయో
మతిముదమంద। జూచెనట। మానినికన్నగి। తోషచిత్తయై 491

ఆ।వె। వాటిపౌరుషంబు। పరికించుచుండియు
మౌనమూనియున్న। వానిభర్త
గాంచివ్యాకులంబు। కడఁత్రోయనెంచియు
నలవినోదమూను నట్టికథను 492

గీ॥ చెప్పుమంచనిదేవంతి। జీరివలుక
చెప్పుచుండిన వినుచుండె। చెప్పునద్ది
మనసుకెక్కిన। జాడయు। గనగరాక
దాసదాసీజనంబుల। తానుపిలచి 493

కం॥ గలుగవినోదము మీదును
సలలితమైనట్టి। పాట। సమకురజేయన్
గలఁగును ముదమని పలుకగ
వలదనివారించె వారివైశ్యవిభుండున్ 494

కం॥ అంవరుపోయిన వెనుకను
నందుండిన। కన్నగినట। గాంచియునతడున్
ఎందునచలనము లేకను
యందునస్తంభించిపోయె। వాకోవలుడున్ 495

మ॥ అనిమేషుండయి। కన్నగీసతిని। యిట్లాతండుఁ గాంచంగ। నా
వనితారత్నము। కన్నగీసతియు। తాభర్తన్నిరీక్షించియున్
అనెతానిట్లును నిర్నిమేషతను। గాంచన్నాదు వక్త్రింబునన్
గొనగా నేమదియుండె। వింతగనగా గూర్చిన్నిటన్నేమియో 496

చం॥ అని యిటు కన్నగీసతియు। నాడగ కోవలుఁడెంతొ బుద్ధినిన్
గొనిసటువంటిభావమును। కోమలిబుద్దినెరుంగకుండగా
మనసున నిల్పి। గూర్చొని।సమంబుగ।నాదు విశృంఖలంబునున్
అణచగ।నీదు కల్లకును। నబ్బెనుశక్తియు। దాని గూర్చియే 497

కం॥ మనసున తరచుచునుంటిని
వనితాయసి యనగనామె। బాగుగననియెన్
అనిశమ నీదు ప్రభావము
గొనుటను। నిట। నాదియేమిగూడదు సింధున్ 498

చం॥ మనసుకి చిత్రమౌగద। సమంచితసుందర రూపరాశివై
మసియెడుసిన్న। కన్నులతో। మానినిగాంచగ వృద్ధిషట్టకన్
గొనియు మహాపరాధమును। గూర్చితినీయెడసంచు।నాతడున్
గనియెగవాక్షమందునను। గానగవచ్చెడి। యంబురాశినిన్ 499

గీ॥ అల్లకల్లోలమై యుండె। యంబుధియును
విప్లవంబదిజెలరేగ। విశ్వమెటుల
అల్లకల్లోలమగునన్లై। యంతగాంచ
కడుభయంకరమైయుండి। కడలియపుడు 500

ఆ।వె। దానిస్థితినిబోల్చి- తానుమనంబును
నబ్ధిగాంచునతడు- నందుబలికె
నాదుమదినినుండు। నంతయునీకును
జెప్పతలచితేను। తప్పకుండ 501

ఉ॥ నాదుమనంబు।స్థైర్యము। యనాదృతి। యెవ్వరిప్రేమనుంతయున్
కాదనకుండనుండె। నిల్వగను। కామినినామనసంతనెందుకో
ఏదరినుండకుండగను। నింగినిస్వేచ్ఛతో। పర్వులెత్తగా
నాదుమనంబుగోరె మదినావశమందున నుండకుండగా 502

చం॥ అనవిని శాంతమౌస్వరము। నందగ కన్నగియిట్లు। బల్కెదా
గొవనగునే భయంబుమది। గూడదునిట్టిది। మామగారునున్
జనగను స్వర్గలోకమును। చక్కగ మీరిటులై తిరయ్యయో
అనియన కోవలుండునట। యన్నిపనుల్నిట నక్రమంబుగా
503

మ॥ వదలన్నోర్పికను జేయుచుంటిగద। వ్యాపారంబును। స్వీడనే
మదిశిష్టాచరణంబునిక్కముగ। భామాయిన్నియున్జేసినన్
మదిలోనేను। నసహ్యమున్గొనుచు। నేమానంగలేకుంటి గా
ఇదియేనామనమందు। నుండునది। యెంతిస్వేచ్ఛనున్గోరెడిన్ 504

గీ॥ వినియు కన్నగీసతియిటు। లనియెవేగ
యిట్టియాలోచనంబును। నేనుజేయ
నాదుజీవితసర్వస్వ॰ మిందుమీదు
యోచనుండంగ। కొరతయే।మోచునుండు 505

ఉ॥ నామనసంత వక్రముగ। నాతిజనంగనుగోరు। నీదునౌ
నామహనీయరూపమది। యచ్చుగవచ్చియు। నిల్చుచుండగా
ఏమనగావలెన్నపుడు। వింతటిభీషణ విజ్వరంబునున్
భామరో పొంగుపాలపయి।బడ్డ।జలంబుగణంగునట్లుగా 506

ఆ।వె। అణగిపోవజూడ। యచ్చెరువయ్యెను
స్త్రీప్రభావమింత। నేమొయనుచు
అనగనామె। భర్తయందకు జేరియు
భుజముమీదజేయి। బూన్చియనియె 507

గీ॥ మంత్రతంత్రంబు లెరుగను। మహితమైన
నీదు ప్రేమయు తప్పించి। నేను వేరె
ఏమియెరుగను సంచని। యెంతో చనువు
గల్గగయు మాయకతనుండ। కాంత బల్కె 508

ఉ॥ మాయలు మంత్రమః క్షణము। మాత్రమునిల్చెడు।నీ సుశీలమే
మాయక।యింత గర్వమును।మాయని నేనును నీదుముంగిటన్
ద్రోయగలేక।మక్కువతో।తొయ్యలి నిల్చితి నీవు నన్ననున్
జాయవునైన మించితివి। చానరో। నొక్కొకతూరి కోపమా
509

చం॥ అనవిని కన్నగీసతియు। నాతనివాక్కుల। విన్నయంత నే
వణకెను। నాకసంబునను। వర్ధితెనా మెరుపుల్లిశాంతముల్
జనియెను। దాపియొక్కతెయు।జయ్యనవచ్చియు। దూతనొక్కడున్
గనుగొన వచ్చియుండెనని। కాంతునితోనట జెప్పె వేగమే
510

గీ॥ ఇపుడు జూడగజాలను। యేను ననుచు
సైగజేసెను। నదియుమ। చానగని యు
ఏమిపనిమీద। వచ్చెనో। యేరు పంప
దూతజూడక పంపుట। నీతిగాదు 511

కం॥ అనవుడు రమ్మని యనగను
గనిదాసియు। గానుపించు। ఘనమగుపడవన్
గనపడె। రాచపుకార్యము
గొనివచ్చెను। మీతొవేరె। గూడగనతడున్ 512

ఉ॥ కన్నగికిమొదముత్తెలుపగా। నతదేమియు। యిష్టమూనకన్
తిన్నగనిచ్చెనట్టిగియు। దేవతితోడను గూడియుండు। నా
వన్నెలు।చిన్నెలస్తరిగి। వర్తిలు మాధవియుండు నావనున్
కన్నులగానటోయె। విధిగాదననెవ్వరికౌను భూమినిన్ 513

గీ॥ దండమునుబెట్టి। వేగంబ। దాదులంత
తెరలువేలాడు చోటికి। నడుగజేసి
తెరలుతొలగించి। చూడంగ। తెరలమధ్య
మంచమందున బడియుండు। మాధవిగనె 514

ఉ॥ కన్నులనమ్మలేక. యట। కాళ్ళకదన్నడి। యేడ్చుదాసినిన్
కన్నులగాంచె। పాదముల పట్టిగనాహృదయంబుజేర్చియున్
గ్రన్నవచ్చుకోవలుని।గాంచియురోదనమెక్కువౌచు। యీ
అన్నులమిన్న జీవముల।నందదుతావిషయమంత గ్రోలుటన్
515

గీ॥ అనుచు పెద్దగ శోకింప। గనియుదాని
తెచ్చుకొన్న నిగ్రహమంత। తీరిపోవ
నిలువలేకను నాతడు। నిలువలేక
మాధవీయని యరచియు। మహినివ్రాలె 516

ఉ॥ అంతకు నంతకున్నచట। నాపెనుగాలులు హెచ్చె। నోడకున్
అంతకుముందునుండు। నలనావకు మధ్యను। నంధకారమున్
ఎంతకుగానరానియటు। హెచ్చెను। గాలికితాళలేకనున్
సుంతయు నావయున్నిలువ। జూడగరాకనుదూరమయ్యెగా
517

కం॥ చెరియొకవైపుకు బోయెను
మెరుపులు నటనిలువకుండ। మెఱయుచునుండెన్
వరలెడు దానిని కన్నగి
యరపియు। నాప్రాణమదియు। నరిగెను చెలియా 518

వ॥ అనియొక్క పెనుకేకవైచె। యామెహృదయంబు।
ఝంఝూమారుత తాడికసాగరంబురీతి। యల్లకల్లోలంబయ్యె
519

కం॥ కావేరి తీరమందున
యా వెలసిన। నొక్క గ్రామమందునజేరెన్
ఆవెలదికియు పచారము
లావేళను జేసి। యతడు। నామెనుబొందెన్ 520

గీ॥ విరహమందిన వెనుకను। వీరువారు
కలయుటయ। యెంతయో। యిక. కలనుగూడ
వీడరాదంచు। ప్రతినలు। వేగవారు
జేసికొనిరంత। వారలు। చిరమునుండ 521

ఆ।వె। నాగరత్న విడక। సాగించె సేవలు
బహుమతులనునెన్నొ। బడసెనామె
పగలురేయి। యనెడు। నెగడొందుభేదంబు
తెలియకుండవారు। మెలగిరందు 522

కం॥ పూర్వపు సంతోషంబు। ల
పూర్వములైనట్టివాని। బొందెనునతడున్
సర్వము వ్యాపారంబుల
నుర్విని ధనధాన్యచయము। లున్ననుమరచెన్ 523

మ॥ తనబుద్ధిన్బొరపాటునన్పదగు। నుంతన్నా మహాశ్రేష్ఠినిన్
గొనడందున్మరిపన్న పేరుగొనక। నొక్కెక్కెల్నటన్దిరగా
గొనియాడన్నట।తన్నగిసతిని।తాకోపించె।నా(మాధవిన్)వేశ్యయున్
జనరోజుల్లట। భార్యయాసతిని। సచ్చారిత్రగాంచంగనౌ 524

గీ॥ అనుచుమాధవి పోర్వెట్టి। యతడుపోవ
ప్రతినజేసెను। పోవగ। వచ్చువేళ
భయము పీడించె। యడుగునుబడగలేదు
శ్రేష్ఠి। లోకంబు జూచియు। జేరెభయము 525

కం॥ చివరకు మాధవి కొరకై
యవిరళ భయమంత వదలి। యాతడుబోవన్
భువిబోవుచునతడను కొనె
యెవరేనియు భయముగూర్ప। యేగతిబోలున్ 526

గీ॥ నేనుజానిసగాదెట। నిక్కముగను
వారుజెప్పినరీతిగ। జేరినడువ
ఏలనాకిందు। నొక్కడనేలబోవ
నీవునావెంట రమ్మంక। నిశ్చయంబు 527

చం॥ అనుచునుబల్కుచున్నపుడె। యామెనుతోడ్కొని పట్టణంబునన్
జనియును। వెల్లినాధునట। చాలత్వరనిప్పిలిపించి। యాతడున్
మునుజరిగున్న లెఖ్ఖలను। పూర్తిగజూచియు, మామచేతనుఁ
గొనుచును సన్నవానినటు। గొబ్బునవానిని। సుతలేకనున్
528

వ॥ అన్నివ్యాపార యొప్పందంబుల రద్దుజేసి। మాధవితో
గూడి వేరుగృహంబున నివసించుచుండె 529

ఆ।వె। వెల్లినాధుగాంచి। వేగంబనీవును
పన్నశ్రేష్ఠియమ్మ- వనముమరల
గొంపియు। రమ్మువేగ- యనగను। చిత్తంబు
నంచువెల్లినాధుడరిగియంత 530

మ॥ మరురోజాతఁడువచ్చి, యవ్వనము నీమాటక్రయంచిచ్చియున్
కరమున్గోటి టంచు। నాడియును। నిక్కంబైనయా లెఖ్ఖలన్
సరిగానుండిన। వాటినన్నియును। నిశ్శంకన్నటన్నిచ్చియున్
వరమౌతాళపుగుత్తులన్నచట। విభ్రాంతుడునై। శ్రేష్ఠియున్
531

గీ॥ చూడనుంచియు। వయసది। నేడునింక
చేయలేనంతవచ్చెను। చిత్తమింక
దైవచింతనజేయుచు తరుగుకాల
మింకగడుపంగ। గోరియు। నిచ్చినాడ 532

చం॥ అనియను వేల్లినాథు। పలుకాతడు। ఖండనజేసి। యిట్లనెన్
అనియెడుముందునీవు। నిటుచక్కగ నీగతిపల్కలేదు। కా
వున। నిటనీకు। దైవమున బుట్టుకవచ్చెనె భక్తియిప్పుడే
అనియన।వేల్లినాథుడును। నయ్య।నిజంబగునీదుమాటయున్ 533

కం॥ ఐదుతరంబుల నుండియు
మీదైనటువంటియుప్పు। మేమును తినుచున్
మీదు ప్రతిష్టకు. భంగము
యేదైనను। జేయకుండ। యిప్పటిదాకన్ 534

గీ॥ వారు మేమును గలసియే। పాటుబడియు
నిల్పినారము నేటికి నేనునిట్లు
చెప్పవలసియు వచ్చెను జెప్పరాదు
ననుచు కన్నులనీరును। గొనుచునతడు 535

కం॥ క్షణమటులాగియు నతడును
దినదినమును, వృద్ధిజెందు, దివ్యపులక్ష్మిన్
గొనియెటు నాచేతులతో
నని, మరిమాటయునురాక, నతడటనుండన్ 536

వ॥ కోవలుండు, నాతనింగనినట్లు మాటరాక సిలిపితిరే,
తరువాతిదానిఁ పూర్తి జేయుండన, వేల్లినాధుండు 537

గీ॥ చపలురాలని, లక్ష్మికి, చంచలయని
కడుప్రసిద్ధియునంచనా నుడువుచంద్రు
ఇపుడు లక్ష్మిపతియె, వదలియింటినుండి
వెలుపలకువచ్చె, లక్ష్మికి గలదెచోటు 538

సీ॥ వేల్లినాధుడుజేయు, హెచ్చరికనువిని
కలగుండు వడియును, కరమునతడు
మదిలోనవిద్రించు, నదియునుమేల్కొన
కొద్దిస్పృహకెనందు, కోపమూని
పిచ్చివానివోలె, విస్మృతి తెలిసిన
యదిసహింపగలేని, యతడునెపుడు
మాధవిమత్తులో, మనుచునుండు చే
మంచిదంచునునత, డెంచుచుండె

ఆ।వె। వీటికేదియైన- వేసినయుద్ధము
కోపమూనుదాని- నాపలేని
స్థితికివచ్చెనతడు। జెప్పెదునతనిని
జూచియిట్లువలికె- జోద్యమలర 539

గీ।। శ్రేష్ఠిగారును। కన్నగి। జేరియిట్లు
జెప్పిపంపిరే। మీరును జేరకున్న
నేనును। దివాళదీయుట। నిక్కమనుచు
తలచియుందురు। దానినితప్పుజేతు 540

కం।। మీమది యిష్టములేనిచో
నేమియుబలవంతమిందు। నెందుకునుండున్
మామది యిష్టములేదని
యామాటయునేనుజెప్ప। ననియెనునతడున్ 541

గీ।। కార్యవాహుండు। వృద్ధుడు। ఘట్టివాడు
కోవలుని వీడెనంచను। భావమంత
పురినినిండెను। ప్రజలంత తరచితరచి
జెప్పుకొను చుండిరదియంత। చిత్రముగను 542

ఉ॥ కోవలుడింటినిన్గొనగ, గోరకభార్యను, గౌరవంబునన్
ఏవిధితానుబొందగను, నింతతలంపక, వేశ్యభామనే
కావలెనంచు, నుండగను, కామినివేశ్యయు, వానిలోగొనన్
తావహియించె, వేషమది, తప్పకరోజునకొక్కరీతిగా 543

సీ॥ ఉత్సవంబనిజెప్పు- నొకరోజునింతియు
ప్రతమని నొకరోజు- వనితబలుకు
ప్రతికక్షిలందర- పనివడిపిలిపించి
కానుకలిచ్చియు- కాంతబంపు
రాజమ్మకూతురు- రమణియౌలలితయు
కూర్మిస్నేహితులయి- గూడియుండె
ఆమెతోగూడియు- నతిసనివహోస్యంబు
పట్టించుచుండిరి- ప్రతిదినంబు

గీ॥ అట్టినెపమూని, బహుమతులట్టె గొనిరి
నగరమందున శ్రేష్ఠులు, నగటుతోడ
వారి వుంపుడుగత్తెల బంపినారు
పనులజేయించుకొనిరట, పలువిధముల 544

కం॥ లంచములెన్నియొ మాధవి
గొంచును ధనమంతజేర్చి। గొనరానియటుల్
మించిన వేశ్యను వెంటను
గొంచున। బాహ్వాళికేగె। కోవలుడుతగన్ 545

ఆ.వె. ఇనునికాంతిగూడి। ఘనకన్య లెంతయో
మెఱసిపోవుచుండె। మించియవ్వి
నేనుమిమ్ముబొంద। నిక్కంబునామది
ఝల్లెమెరయుచుండె ననుదినంబు 546

చం॥ అదివినిపించనల్లె యాటయాతడు। సృష్టిలోచిత్రచిత్రముల్
వదలకయెన్నొగూడుగద। మాధవి। నీవు। విసంబుమ్రింగగా
వదిలియునిన్నునావిసము।పట్టియునాయభిజాత్యమంతనున్
విదిలిచిజంపివైచెనిట। పీడక కన్నగి శీలముండినన్ 547

వ॥ అదియెంత మాత్రము నన్నుగౌరవభాజనునిగా నిలుపలేక
పోయెగదా! 548

గీ॥ ఆవిసమె చారలిట్టుల। నంతగట్టి
గానుపించెడు। సంధ్యను గావలెనని
పలుక। మాసిపోయిన। శక్తి। పట్టుబట్టి
వెలుగుజూపిన కరణిని। పీడకుండె 549

చం। చెదరినమానసంబు। నటుజేర్చెడు సూత్రమురీతి। సంధ్యయున్
వదలకనాకసంబునను। ప్రాద్దిశనుండియు। పశ్చిమాశకున్
కదిలెడునట్లు తోపగను। కాలుగదల్పగ నందెసిల్బియున్
మదిబరువెక్కుదృశ్యమును। మానకజూచుచునుండె నింటిలో 550

కం॥ దేవంతి ప్రక్కనేయట
యా వేదనతోటి। మఃగుదనవయగ। గనుచున్
ఆవనితయుండె। క్షణమట
పోవగగూర్చుండెనామె। బొందియువనటన్ 551

ఆ।వె। గొంతుపూడిపోయె। గూడగకన్నీళ్ళు
దాసియున్నదంచు। తలపకుండ
అస్తమించునినుని। కాంతినిదొంగలి
మబ్బులన్నిమురిసె। మానకుండ 552

గీ॥ గడచిపోయిన కాలంబు। విడువకుండ
హృదయమందున। సాయంత్రమది యునిండి
యుండె తలచినహృదయంబు నూడునట్లు
ననినదేవంతి। మదిలోన। రగిలెయగ్ని 553

వ॥ అదివిన్న దేవంతి। విచారభారావనతయై। నిట్టూర్పు
నిగుడించి సంధ్యాసమయంబు నొక్కటేగాని। యొకరియా
నందంబు - మరియొకచోట యందించుచుండుగదా? 554

ఉ॥ ఇక్కడ మానసంబునను। నెందుకుగూర్చుడు।సంతసంబునున్
అక్కడనాదుభర్తగానగా। సుఖమయ్యెది। నాదిగాదొకో
అక్కజమంద। కన్నగియు। నాడగనిట్లు। బహూకృతివ్వగా
నక్కడజేరునట్లు। పరిచారకులొక్కరి వెన్ననొక్కరున్ 555

ఆ।వె। పరుగులెత్తివచ్చి। వారునురొప్పుచు
కోవలుండు నిన్నుగోరివచ్చె
అనుచుజెప్పి। రందునారుమాసములయ్యె
నగరమందుజొచ్చె। ననుచువారు 556

ఉ॥ ఇప్పటికిన్మనంబునను। నింటికి బోవగబుద్ధిపుట్టగా
అప్పుడువచ్చు కోవలుని। రాకనుఖించును। నామె వెంటనే
చప్పునగుండెయంతయును। జారగగూడగదీసియామెయున్
ఎప్పటివోలెమారియును। నింటికివచ్చెడు వానిరీతిగా 557

కం॥ మనమున తలచియుకన్నగి
వినయమునను లేచి నిల్చి పిరికియునగుచున్
మనియెడు సీరుని పగిదిని
గనవచ్చెదువాని వోలె గ్రక్కున నటకున్ 558

ఉ॥ మాయలు కృత్రిమంబులును మాధవి జూపగ కోవలుండునున్
హేయమునైనదంచు మదియెంతొ తలంచియు శాంతిగోరియున్
జాయను జేరవచ్చె త్వర చాలభయాకులచిత్తయుక్తుడై
మాయగలేని భీతియది మాయని గాయము రీతిసల్పగా 559

కం॥ జేరగనేనటు కన్నగి
యారసినను కోపమూను నాబిడనుండిన్
జేరియు బ్రతిమాలియునే
కోరిక దీరంగ మదిని గూడెదు ముదమున్ 560

గీ॥ ఆమె కోపంబు బోవంగ నందు నేను
యెట్టి యత్నంబు జేయంగనేల వలదు
అల్పసంతోషియామెయు ననపరాధ
దేవలతలతోడ సాటియౌ దివ్యవనిత 561

కం॥ అనియెడు వ్యూహాలుదారికి
గొనకనునటమున్నె। యందు। గూరిమితోడన్
గనబడె। కన్నగిముఖమున
గననీక వికారమేమి। గనియునునామెన్ 562

ఆ।వె। మనసులోనిభావ। మంతయుపోనాడి
స్థిమితపడగలేక। జేరియందు
కోవలుండుతానె। గూర్చుండె। గంధపు
పట్టెమంచమందు। నట్టెనతడు 563

చం॥ చక్కనిదారు శిల్పములు। చక్కనిబంగరు। కోళ్లనుండగా
అక్కడహంసతూలికల। తల్పమునందున। యందమొప్పగా
చెక్కియునున్నతీవెలను।చిక్కనిపుష్పసముచ్చయంబులన్
అక్కడెగోడయందున।నమర్చిన।గూటిలోవిగ్రహంబునున్
5:4

కం॥ మెరయుచు గనుపించెనునట
వరలెడు నాపీటమీద। ప్రవిమలగంధం
బురుతర పుష్పంబులతో
వరలుచునందుండెశోభ। బడయుచునందున్ 565

గీ॥ ఉద్యమందున వ్రేలాడె, గూర్మిమించు
స్వర్ణపీఠెయు, చిత్రముల్చక్కఁగియు
పరికరంబులు, నచ్చోటవరలుచుండె
పరుపుమెత్తలు, క్రిందుగపాచికలును 566

కం॥ హేళన కైనను, దేవతి
యాలలనయు మాధవి, యట, యనియెడుననుచున్
చెలినటు, వెలుపలకంపెను
చెలులను మరిలేకపంపె, చేడియయంతన్ 567

కం॥ పాదము లొత్తుచు కన్నగి
నేదయునటదీర వంత, చేడియనతడున్
తాదరిలేకను నుండగ
యేదైనను జరిపె, దానియింతయుపోకన్ 568

ఉ॥ పెంచునెమళ్ల పిల్లలను, వెట్టెను, పంటలుపుష్పలంబుగా
అంచనలన్ని మించగను, నందెనుచేతికి, ముందునెన్నదేన్
మించగసిట్టురాలదనె, మీకనివుత్తమ పట్టువస్త్రమున్
ఎంచియుతెచ్చె, వస్త్రముల. శిల్పాలు, స్వర్ణముతోడజేసియున్ 569

ఆ।వె। మిత్రభారతీయ। మిళితంబులౌచును
శిల్పములను। నందుజేర్చియతడు
మిత్రవాసుడిందు। మీకనియుంగర
మిచ్చినాడు। నంచునింతిజెప్పె 570

గీ।। సఖులవ్యాపార। విషయంబు। సర్వమందు
సేవకుల। వారివలనను జేరుచున్న
సర్వవిషయంబు లెరిగించె చానయామె
తండ్రిమాటయు। మాధవిదైనమాట 571

కం।। సుంతయునెత్తక యామెయు
పంతంబున। వెళ్లినాధు। దరిగినవెంటన్
ఎంతయు నష్టమువచ్చిన
యింతైనను తెలియజేయ దింతియునచటన్ 572

మ।। తనచేజేసిన। సాపరాధమునకు। న్తన్వంగిచే దండనం
బును। పొందంగను। వచ్చియుండుకతన। న్బుద్ధిన్ప్రవర్తిల్లనున్
ఘనమై। యుండగ। తల్లక్రిందులగుచున్గన్పట్టె। గాదానినిన్
గనియెనోకను। నద్దితిన్నగను। నకాకాంతన్గననోర్కెపమై 573

వ।। మించుచు-దె- 574

కం॥ కోపము జూపియు। నలిగిన
యాపడతిని క్షమయుగోరి। యామెతొ౾గడుపన్
తాపడసిన యయ్యదినీట
యేపనిచేయకనుటో౾యె। యింతయుగూడన్ 575

గీ॥ తనపరాజయమంతయు। తానెగొనియు
నింతకాలంబు। నేనింట యింతిలేక
తిరిగినాడను। యెక్కడో౾। తిరిగి తిరిగి
నిన్నుతలపక యుంటినే। నీవునిపుడు 576

కం॥ ఎచ్చటికేగి తివీవును
నిచ్చటననుపీడి నేగ। యెంతయు మేలా
అచ్చము నడుగవు నీవును
కచ్చయునింతైనలేదె। కళ్యాణముఖి 577

ఆ।వె। అతసమాలవినియు। క్షణమటులుండియు
మీరునేమిజేయ। మేలునాకు
గలుగునంచుతలతు। నలఘుడుదేవుడు
సుఖములిచ్చు మీకుజో౾ద్యమేమి 588

కం॥ కన్నగిశాంత స్వభావము
కన్నారగగాంచి, కోపకంపితుడగుచున్
నిన్నను పాషాణంబుగ
కన్నగినేదలచువాడ, కరమటునీకుఁ 579

గీ॥ ఇన్నిదినములు, నేనును నెక్కడుంటి
నద్ది తెలియదా? బాధనునందలేద
అన్న, గృహమందునుండెదు, వారినెల్ల
యెరుగుచుంటయు గృహిణికి, నెప్పుడుండు 580

గీ॥ మఱియునిందించవేమిటి, మహినినీవు
మాటకైనను, ననగను, మానినియనె
విజ్ఞులెప్పుడు నెరిగియే, విడువకుండ
పనులుజేతురు, నిందింపవలెనెనేను 581

గీ॥ నేనుజేసెది పనులన్ని, నిక్కువముగ
నాదువిజ్ఞత యెరిగించు నట్టిదేన
అనుచురెట్టింప, కన్నగియమితశాంత
స్వరముతోడుత, కావనివనితబలికె 582

చం॥ మణియును నేను జేయుపని। మంచిదిగాదనినీవు నన్నునున్
ధరణినియడ్డుపెట్టకను। తప్పితినేలనటన్న। నామెయున్
వరదులుమీరుముందుగను। బాగనిచెడ్డని। చెప్పునాజ్ఞనున్
వరముగనిచ్చియున్న। నటుబల్కగవచ్చును। నాజ్ఞలేదుగా- 583

చం॥ అతితమప్రేమయున్గొనియు।నత్యధికంబుగ। నిన్నుగోరుచున్
మతినిడి। నేనుజేయుపని। మానుమటంచని కోపమూనినన్
అతివరొసేదుకాళ్ళబడి। నన్ను క్షమించుమటంచు। వేడియున్
అతియగుపాపమున్దరను। బాయగనుందుగ దాక్రమంబునన్ 584

కం॥ కన్నగి నేత్రంబులునట
యెన్నగలేకుండజలము। యెంతయుగ్రమ్మెన్
అన్నెలతస్థిమితపడియును।
గ్రన్ననని టు వల్కెవేగ। కాంతునితోడన్ 585

సీ॥ దాసీజనులదుఃఖ- ధారణగూర్చియు
ప్రశ్నింపగూడదు- ప్రభువులకును
మీదుఃఖమంతయు- నాదుఃఖముగబూన
తల్లిదండ్రులునాకు- తగినయట్టి

సంస్కారమిందున - సమకూర్చియుండిరి
నననును కన్నగియనగనతడు
అటులైననీవును, నల్లెభావించుచు
నింటనేపడియుండు నింతినీవు

గీ॥ నీతినియమంబులన్నియు, నిట్టెదుల్చి
యీసుఖంబుల, కింతము నెచటగలదొ
నేనుజూచెదనంచును, నిర్భయముగ
వికటముగనవ్వ, గదియింతవేగ్రగమ్మె 586

ఉ॥ కన్నులు నప్పగించియును, కాదనలేకను, నవ్వుజూచుచున్
కన్నగిభావమందు, సుడిగట్టెడు, దుఃఖము నిల్వగలేకనున్
మున్నుగ, ఘోరవాతగతి, మూలముతోడుత లేచితీ, వెయున్
ఛిన్నముగాని చెట్టునటజేరియు చుట్టినరీతి నామెయున్ 587

గీ॥ కోవలుని హృదయంబును, కోమలియును
వేగబరువెత్తి హత్తుకవిడువకుండె
చాలకాలంబుగడువగ, చానస్పర్శ
యందుమధురానుభూతిని, యందజేనె 588

గీ॥ మనసులోపల డాగియు। మసలునద్ది
నగ్నసత్యంబు నాత్మను। నట్టెతట్టి
ఆక్షణంబున। యేశక్తి యైనగాని
బంధనంబును విడదీయ। వలనుబడునె 589

గీ॥ హృదయమందున తలవాల్చి। వదలకుండ
యశ్రుజలముల। నురమును। నామెతడిపె
ఆమెకన్నీరు తుడిచియు। నందుమీద
తన్మయత్వంబుతోడుత। తానుబలికె। 590

మ॥ ననురప్పింపగ। తావిసంబుగొనె। చానా। వేశ్యయున్మాయతో
గొను। నాదుర్మిషమంత। ప్రాణముల పోగొట్టన్నమర్దంబుగా
దను।వాక్కుల్మది।నేనెరింగియు। నీటన్త్రాక్కామమోహాబ్ధిలో
గనలేకుంటిని యొద్దు। నేమికతమో। కాంతామహాశ్చర్యమా
591

కం॥ వెలయాలు। కులటయదియును
కలవటమంత్రాలు। మాయ। కానియునిజమౌ
తలచిన దానిని వివశత
గలిగెడునను। నర్ధమింత। గాంచుమునీవున్ 592

కం॥ నేరము జేసినవారిని
యారయనటుజేసినట్లు। నధికముగాగన్
నేరను। జీలఁచునుంటిని
ఘోరమునగు శిక్షనేను। గుడుచుచునుంటిన్ 593

గీ॥ మాయతోగూడు ప్రేమను। మాధవిగొనె
యతితమంబగు। ప్రేమంబు। నందునిన్ను
గోరుచున్నాను। మిమ్ముల। వేరుగాక
యెట్టియాకర్షణంబును। నేనుగొనెదొ 594

ఉ॥ నాదగుజీవితంబును। ననాశ్రయమై। తనరారుచుండు। నా
మీదగు। నాకసంబు। నటుమేల్గొనపోవగలేక। భూమినిన్
నేదగురీతిచేరగను। నిందుననేరక। మధ్యమందునన్
ఏదరిలేనిపక్షిగతి। యిట్టులబోవుచునుంటి కన్నగీ 595

వ॥ అని కోవలుండువలుక దానికి సమాదానంబుగా। కన్నగి
ప్రాణేశ్వరుని హృదయంబున హత్తుకొనియె- 596

కం। కన్నగితోడను గూడియు
మున్నటుగతియించెనిద్ది। పూర్తిగవిడకన్
తిన్నగరోజులు నెట్టుచు
నున్నను। కన్నగియుభర్త। యొందగముదమున్ 597

గీ|| బహుమలు నెన్ని యోనట। పంపుచుండె
వేశ్యకడకును। కన్నెగి। విడువకుండ
కోవలునకద్ది। ముదమును। గూర్చెగాని
శ్రేష్ఠితోడను। మాట్లాడజేరలేక 598

వ|| సిగ్గునయెదురువడలేక। యున్నయల్లునితోడ। గలియక
మహాశ్రేష్ఠి తనపనులుతాను నిర్వర్తించుకొనుచుండె 599

చం|| మునుపటియంత।యుత్సుకత।పూనగలేని సుటోమె।కార్యమున్
గొనియెడునప్పుడున్న యిన। గూడినరోజులు। టోపుచుండగా
అనుకొనిరంత కోవలుడు। నంతయుతా విడనాడి। కార్యముల్
అనువుగజేయుచుండెనని। యప్పుడె మాధవి। గర్భమూనగా 600

గీ|| అదియు వినియును। కోవలు। హృదయమంత
స్థిమితమును। గోలుపోయెను। జేరెపన్న
అట్టిసమయంబునందున। యరుగుదెంచి
పాతకక్షలవిడనాడి। పన్నవేగ 601

ఆ|వె| కుశలమడిగివేగ। గూడియుపెరియను
మధురగొనుచు। టోడు। మానినియవి
తెలిపెవిందులెన్నొ। పలుపంగ పన్నయు
కోలుకొనెడునంచు। కోరిఫలుక 602

గీ॥ మామ పేర్విన్న। కోపంబు। మదిని పెరిగె
దానితోడుత। వ్యాపారధ్యానమంత
బెదరి క్రిందుమీదుగజేసె। చిత్తమందు
శ్రేష్ఠిగారిని గాంచంగ। సిగ్గునందె 603

ఉ॥ కన్నగి మాధవిన్నమముగా గను చుండుట స్థైర్యభావమున్
మున్నుగ పొందిన న్గృహము। మోదము మించెడి। గౌరవంబునున్
కన్నగితండ్రి। తండ్రి। మరిగాదివృత్తియు। వేల్లినాధుడున్
క్రన్నన మానసంబునను। గారియ పెట్టెడి। పీడకుండగా 604

కం॥ ఇద్దరు యువతుల మోహము
పెద్దగనయి। వ్యావహార మెంతయు చెడగా
పెద్దలు మామయు। మంత్రియు
దుద్దునలేకుండబో। గూడెను చెరుపున్ 605

గీ॥ వ్యాకులంబును। నొందియు। వ్యావహార
మంతచెడిపోవ। మాదుపై - పగయు పెరుగ
పెరియపన్నయు। దానిగాని పెంచియగ్ని
యాజ్యమును పోసినట్టుల। యమరజేసె 606

చం॥ కొలది దినంబులట్లుచన, కోరికదీరెడునట్లు పన్నయున్
తొలి, తనవైభంబుగొనె, తొయ్యలిమాధవి, తల్లిగాగ, తా
వెలిగియు, తారరాలుగతి, పీడకికోవలు, నెల్లవారునున్
వెలయిడి, కొన్ననాతిగగు, వేశ్యకు సంతతినిచ్చె నంచునున్
607

ఆ,వె, పదుగురారుమాట వదలక కోవలు
డందు హాస్యభరితుడయ్యెనందు
శ్రేష్ఠికన్నతాను, జేసెను మిన్నగ
బారసాలయందు, పన్నశ్రేష్ఠి 608

కం॥ కన్నగిం మాధవి బిడ్డకు
నెన్నగ రాఃట్టి, వాని యింటికిపంపెన్
సన్నుతిజేయగ కాన్కలు
నన్నెలవున, యున్నవారు, నాశ్చర్యపడన్ 609

మ॥ వెలయాలిస్మృదమంత, నింపగనః, నవ్వేళన్నుతన్గఃన్న, యా
వెలయాలప్పుడు, కోవలున్గనగ, తావేగంబుగా వచ్చియున్
వెలయన్నిగ్గును, చేరునామె, గనగా, వీక్షించి, నాభామయున్
వెలయించెన్గద, పితృభావమును, నీవేయిప్పుడు, న్వీడకన్
610

గీ॥ సుతనుయిచ్చిన। తల్లియు। శోభతనర
నీవు కళ్యాణమంజీర। నికరములను
తెచ్చియివ్వగగోరగ। యిచ్చుటకిని
వచ్చినానన। నవ్వెను। ప్రణలముగను 611

కం॥ వెలయిడి। మోహము తీరగ
మెలగెడి। వాడెట్టులౌను। మేలగుపితయున్
ఇలలో దానికి సంతతి
గలిగిన। గౌరవమునెంతొ। కామినివించే 612

వ॥ అట్టిబిడ్డకు కళ్యాణమంజీరంబులు। ధరించు యోగ్యత
యెక్కడ నుండి వచ్చు తండ్రియు దానికి తండ్రి
గానేరదు- 613

కం॥ అనవిని। మాధవి గ్రుంగియు
మనమును। నటగూడదీసి। మాననియనియెన్
గానకిది। హాస్యము కొరకై
వినిచితి ననకోపలుండు। వినియును। ననియెన్ 614

గీ॥ దానినెఱిగియు। గెలువంగ। దారిలేని
వాడునయ్యును। నిటులను। బలికెనతడు
నవ్వులాటకా। యిట్లాడ। హవ్వయింక
కోవలుని కోశమందున। గూడియుండె 615

చం॥ ధనమును। వజ్రముల్మణులు। తప్పితనయ్యవిబాయకుండగా
ననునిటనుండుదాకకద। నన్నును బాయవునంచు నవ్వునన్
గొనియును।నవ్వ।నాగృహము గూఢముగాగను నిండెదానినిన్
వినియును। వేశ్యకాంతకట। వెల్లనబోయెను। మోమునంతయున్
616

గీ॥ దేశదేశాల మార్గొగు। దివ్యమైన
కోవలుని వ్యాపారమునట। కోరితెచ్చు
కొన్నపన్నయే। మాసాత్తు। గూర్చెనెనట
యాసనంబున పన్నయే। యధివసించె 617

కం॥ వ్యాపారభారమంతయు
నాపన్నాశ్రేష్ఠిగారి। యనుయాయులు తా
ఏపుగగైకొని రందున
యాపన్నయెనడుపుచుండె। వ్యాపారంబున్ 618

గీ॥ అంతిపురియందు మేడల, నంతపన్న
యనుచరులు నిండిపోయిరి, పాతవారు
ఒకరుయిద్దరు మాత్రమే యుండిరందు
వారు కన్నగి దూషించి, భవనమందు 619

ఆ। వె। నిధులున్నచోటు విధిగనునెరిగియు
నదియువేగమేగి, యద్దివేశ్య
కంతతెలుపవారు, నంతట కోవలు
పేరుమీద యాజ్ఞ పెట్టివేగ 620

గీ॥ అదియుమాధవిజేరెదు, నన్నియింట్లు
వెండిబంగారుతోడను నిండియుండు
నవ్వివెలవెల బోయెను, నద్దిగనియు
వెలది దేవంతియోర్వక, మెలగుచున్న 621

కం॥ దీపారాధన మాత్రము
నాపదు, జేయుటయునింత, యాగృహమంచుఁ
ఆపయి మంజీరనాదము
లేవనివడి వినబడునటు, నెంతయువిడకన్ 622

సీ॥ ఒకరోజు దేవంతి- యురుగుచు కన్నగి
యున్నచోటుకువచ్చి- యోర్వలేక
కోపంబుచేతను- గూడగశాంతని
నేసహింపనునిది- యింతగూడ
బంగారు, ధనమును, పట్టుకబోయిరి
కానియిపుడు మించి- ఘనపువంశ
కీర్తికి మచ్చను- పూర్తిగగలిగింప
బూనిరి దానిని- పొందనీను

గీ॥ మనప్రకోష్ఠంబునందున। మనెడువంశ
పట్టి బంగారుతోడుత। పనరునద్ది
మాయమైపోయె। యెందుకో మదినినెఱుగు
కోశమేమియు వృద్ధిని గొనదు। సుంత 623

వ॥ మఱియది యెప్పుడు యెందుకు దొంగిలించినారో।
యెరుగుదువాయన కన్నగి 624

ఆ।వె। వంశవృక్షమందు- బాగుగ మాధవి
కూతురుపేరు వ్రాయగోరి। వారు
దొంగిలించినారు। తొయ్యలి నిజమేన
యనగనదియుభ్రాంతి। నందియంత 625

చం॥ ఎవరదిచెప్పిరాదు। ఏది। మీరునెరింగిన యట్టెయయ్యెగా
ఘవియన యెవ్వరిందునను। పూర్తిగ చెప్పగలేకపోయినన్
నునిధితమయ్యె। వంశమును। చొప్పడనిల్పగ। జన్మనిచ్చెగా
అవితథమైన। యామె మది। యక్కజమౌఁటె. నేనెరుంగుటన్
626

కం॥ అని దేవంతిని కరమును
గొని। దగ్గరగజేర్చికొంచు। గూడగ ప్రీతిన్
అనె। యిటువంచన తోడను
గొని పాడియుతప్పియిట్లు। గూర్చెనునిచటన్ 627

మ॥ అన, దేవంతియుకోపమున్గొనియు। నమ్మా నేనునందేగియున్
గొనితెత్తున్నలపట్టకంబు। కులమున్గూడంగ।సత్కీర్తియున్
గొనరాదిట్టిదినేను। దాసినయినన్। గూర్మిన్సఖిత్వంబునే
గొనుదాన।న్మరిమీదుసొమ్ముతినియే గొంటిన్నిట సౌఖ్యముల్
628

చం॥ ఇదిసహింపలేనునన। యింతియు పంతముపట్టెదేలనే
ముదితరో।వంశకర్తయిటు।పూర్తిగయన్నిటయాధిపత్యమున్
వదలుకొనె। న్నికమ్మనము। పట్టగతప్పులు। పిచ్చిదాన। నీ
కెదియిటహక్కు మాధవిని యెక్కనమాడగనేలనిందునున్
629

గీ|| ఆమె నిట్టూర్పువిడిచియు। నంతయనియె
వంశపుంకీర్తి కెప్పుడు। బాధ్యులగును
ననగపురుషుండు నిక్కంబు। యయినసబబె
వంశమానునిల్ప। యాడదే। వసుధమిన్న 630

కం|| సతియిటు లేకనువంశము
సతి। యేలాగునను। వృద్ధిచక్కగగల్గున్
గతినీవేయిక వంశము
నతిగౌరవమంద జేయునటులను జేమన్ 631

గీ|| సభియు నిటులాడనిట్టూర్పు। చానవదలి
పలికెనీరీతి। కన్నగిభాషణముల
అయిన మాధవియాడదే। యతివనీవు
నేననెటులనో। యట్టిదే। యిందునామె 632

గీ|| సరిసరియయిన। నింకను। వరలునేమి
నీదుకళ్యాణ మంజీరమింక నేల
అదియుగూడను గొనిపోయి। యామెపాద
ములకు కట్టియురమ్మింక। మోదమూను 633

గీ॥ మౌనమూనిన కన్నగి మౌనమంత
యొప్పుకొనినట్టిదేయని, యువిదవేగ
పరుగులెత్తెను, దేవంతి మాధవిదగు
భవనమును జేర, కోపంబు, వర్ధిలంగ 634

గీ॥ వేశ్యకన్యలతోగూడి, విడపకుండ
జూదమాడెడు, కోవలు, జోద్యపడుచు
మధువునిండిన పాత్రయే, వదలకుండ
ప్రక్కనేయుండె మాధవి, భవనమందు 635

ఉ॥ త్రాగుట జూదమాడుట, సతంబునువీడక, యన్యచింతనల్
తాగొనకుండ, కోవలుడు, తద్భవనంబున రేపవళ్ళునున్
ఆగతినుండ, మాధవియు, నంతయు ద్రవ్యముగూర్చ యత్నమున్
ఏగతివీడకుండెనట, యింతియు దేవతివచ్చి యందునన్ 636

గీ॥ కోవలునిగాంచి, దండంబు గూర్చియందు
విలువదేవంతిజాడను, తెలసివేశ్య
పరుగు పరుగున వచ్చియు, భామయంత
తనువు కోవలుతాకంగ, తానునిలచె 637

కం॥ దేవంతిని। కోవలుడట
భావమునను సెఱుగునట్లు। పరికించియు:తా
ఆ వెలదులతో జూదము
తావెలిగించుచునునుండె। తరుణులునందున్ 638

వ॥ హాశ్యంబులయన-దర్భపు ప్రసంగంబుల। మాధవి తోడం
గూడి కోవలుండు జూదంబాడుచు। దేవంతివచ్చిన విష
యంబు పట్టించుకొనకయున్న। నాదేవంతి కాళ్లుపీకుచున్నను
కొంతవడినిలుచుండి ధైర్యంబుజేసికడకుదేవంతిసీరీతింబలకె
639

సీ॥ కులలక్ష్మి కన్నగి- లలితసౌభాగ్యంబు
నందినచేడియ నిందునన్న
శ్రేష్ఠిగారిది। వంశ. స్థిరప్రతిష్ఠకు। నిందు
సాక్షిగానన్నను। సతియునంపె
మీవద్ద న్యాయంబు। మేలందవేడంగ
స్వామియటంచును- చక్కబలుక
మాధవిముఖమును- మాడ్చుకజూచెను
పాచికలన్నియు బట్టిచేత

గీ॥ జూచె దేవంతి వైపున। జోద్యపడుచు
సరిగగూర్చొని। యట్లైన చాననన్ను
న్యాయమర్దింపబంపెనా। యనుచు నతడు
నింతకాలంబు గడువంగ। యిప్పటికిని 640

మ॥ ఇదె యర్థించెను।నా మెనన్ను మొదట।న్ని న్నేండ్లుగా।చెప్పుమా
అదిజేతున్న న। కోవలుండు। వినియు। న్నా వేశ్యకోపంబునన్
మదిలోనున్నది।యేమెఱుంగకయు।యీ మాడ్కి-ప్రవర్తించి।నీ
మది।నన్యాయమునాకు గూర్పకలతే। మన్నింపవేయంచనన్ 641

వ॥ దాని ప్రార్థనంబును లెక్కింపగ నాదేవంతి- 642

ఆ।వె। సహనశీలియామె, సతి। త్యాగరూపిణి
శ్రేష్ఠిగారివంశ స్థిరసుకీర్తి
చిరమునిలుపనిపుడు। జేరియున్యాయంబు
గోరప్రార్థనంబు। గూర్చెస్వామి 643

వ॥ అనకోవలుండు। నీమదియందుగల కారణంబెఱిగింపుమన
దేవంతి మహాశ్రేష్ఠి గారి గృహాభ్యంతరంబున విరాజిల్లు।
స్వర్ణవంశవృక్షంబును నేరికి।తెలియక తెచ్చియున్నారు

స్వామీయన, మాధవియందుకొని యింద వంశప్రతిష్ఠ
జారుపనియేమి యున్నది, వంశవిభుండునిందే యుంటం
జేసి, యాపట్టికయిందే వుండుట సమంజసంబనియని 644

సీ॥ తలయెత్తి భవనంబు- తానునునల్దిశల్
జూడంగభావంబు- చేడెయెరిగి
స్వరమును సరళంబు- చక్కజేసియు
పట్టికంబది- ధూళిబట్టియుండ
దానిని తెప్పించి- నేనునుశుభ్రంబు
జేయంగ కంసాలిజేర్చినాను
అదియునుజేరంగ- నాపట్టకంబును
నిందుప్రతిష్ఠను నేనొనర్తు-

గీ॥ అనగవేశ్యాగృహంబున, యమునిజేరు
విటులకెల్లను, పిండంబు, పెట్టుచుండ్రు
బోలునంచును, బలుకంగ పొలతివినియు
కోపమూని యురెచ్చియు నాపయినిటు 645

కం॥ కోపము నాకసమంటగ
నాపడితియు। వేశ్యనేను। నగుదునె యనుచున్
చేపట్టను మంత్రంబుల
నాపదములు నగ్నిచుట్టు। నటుతిరుగవుగా 646

గీ॥ బూటకంబగు పనులేవి। పొందకుండ
యాత్మసాక్షిగ। వరియించి అందువలన
నే కులవధువనౌదును। నిక్కుపంబు
ననగ కోవలుడంతట యనియెనిట్లు 647

గీ। సాని, సంసారిగామది। తానెతలప
వచ్చు లోకంబుసానిగా। బలుకనుగద
నీదుతండ్రియు పన్నయు। నీదుతల్లి
ధర్మపత్నిగ తలచునే తనదుమదిని 648

గీ॥ వారి భావనవదలుడు। బడసితేను
మీదువలనను సంతతి। మించకోప
మంతపలుకంగ। కోవలుడందునిట్లు
ననియె। మణిమేఖలానామమందు జెక్క 649

వ|| నాదు వంశవృక్షంబు తెప్పించితివి, కారణంబు తెలిసెయని
కోవలుండు పెద్దగానవ్వె 650

ఉ|| పూనకమూను దానివలె, పొందితినేను పరాభవంబునున్
దానివి, తానెరింగినటు, తల్చి శివంగిని వోలె లేచియున్
గానగలేవె, వంశమున, గల్గువెలుగింక, నాదుకూతురే
బూనితి వంశవృక్షమున, పొందగ జేయగ కూతురు పేరునున్
651

వ|| అట్లునా సుత మణిమేఖలా నామంబు వంశపట్టికలో
లిఖింపబోయిన ప్రాణంబుల మీముందే వదలగలదాన-
652

సీ|| తలవాల్చి దేవంతి- దానిని గమనించె
కోవలు మాధవి, గానెదురీతి
మాధవిజూచుచు- మాట్లాడకుండగ
గూర్చుండె వతడును, కొంకుమదితో
మెదలగయోచించి- వదలక తడబాటు
ముఖమందు గన్పడె, మగుదకందు
పెట్టూర్పు నిగుడించి- పట్టగలజ్జయు
వాడంగముఖమంత, పలికెనిట్లు

గీ॥ నీదు ప్రాణంబు మీదను। నేను నేల
గొంటిమక్కువ। లోకానగూడినిన్ను
బహుళ దూరంబువచ్చితి। వంశవృక్ష
ము౦దు నీకూతురు పేరును। బొందుపరుతు 653

గీ॥ అనియు దేవంతి వంకను। గనియునిట్లు
పలికె। పోవచ్చు। నీవింక పలుకుమిట్లు
నీతో గూడియు న్యాయంబు నీతియన్ని
విడచినాడంచు పలుకుము। పడతి యనియె 654

మ॥ ఘనమైవెల్గెడు శ్రేష్ఠిగారి కులము। న్గాంచంగ లేరైతిరే
అనగా కోవలుడిట్లుబల్కె,-నిజమే। నాసంస్కృతుల్ నన్నియున్
జనె। స్వల్పంబగు మాటకీ వెలదిని న్జంపంగ। నేఖడ్గమున్
గొనియుంటిన్నది కాలమయ్యేగద। జంకున్దీరెగా దేవతీ 655

ఆ।వె। దండమిడియునంత। మెండగు వినయంబు
గల్గియున్న। దృఢముగల్గబల్కె-
స్వామిజెప్పుదంత। జనియును జెప్పుడు
వ్యక్తి కాకనికిద్ది- బడయగాడు 656

చం॥ కులమునకంతకున్నిదియు। గూఢుసమస్యయు। గాననేనునున్
ఇలయిట। యేకొలంబునకు। నింతిప్రతిష్టయు గల్గి। ప్రాణముల్
వెలయిడి। యుంటి। దాని విటపీగగజేయగ। నేనెదీనినిన్
కులపతి కన్నగీసతిని। గోరియు। గౌరవనీయుఁడౌచునున్
657

ఆ.వె। వెలుగుచోళరాజా। వేగమజేరియు
న్యాయమింత జరుప। యడుగుడాన
అనగ వినియునందు। నామాధవియుతేగ
సాంఘికంబునౌచు। జరుగునాద 658

చం॥ అరచుచు పెద్దగాను వెల।యాలను। న్యాయము నేను గోరెదన్
కరమటుతట్టు జూపుచును కార్యముపొందగ జారచోరులన్
సరగునబంపి। మాయలను। చక్కగజేసియు మమ్మునెల్లరన్
సరకులజేసి, మార్చగను। చాలగనేను నెరింగిపొందనే 659

గీ॥ నేకులవధువుగానుంటి। నిందు నేను
నా ప్రతిష్ఠయు నాకుండె। ననగదాసి
మీదుపలుకులు గౌరవమంద దగెదు
నీసమస్య సమస్యయే। యెట్లుబోవు 660

కం॥ రాజసభాంతరమందున
నేజని న్యాయంబుజేయు డిందున ననియున్
రాజును నడుగమనవియెను
నాజవమునకడ్డులేదు, ననియెను నందున్ 661

గీ॥ ప్రభువు నేలను, న్యాయంబు, పట్టిగూర్చ
కాలుదేజాలు న్యాయంబు, కట్టబెట్టు
నంచుమండుచు మాధవి, కందమంత
యొడిసిపట్టెను, గాంచియు కోవలుండు 662

ఉ॥ కోపముబూనిమద్యమును, గొంచుచునుంటచె,దుర్మలందు నై
బాపగపాపకార్యము జవంబును, గూడగతీసికొంచునున్
ఆపడితిన్కరంబునను లాగియుగొట్టెను, నొక్కబెబ్బనున్
పాపమ్ముద్రిమ్మరద్దిరిగి, పట్టువీడియు కొయ్యబారెగా 663

కం॥ పరిచారికలట జూచుచు
కరమట నుండియునువారు, గ్రన్ననునందున్
జొరబడకుండిరి భయమున
మరితొప్పుచునుండెనందు, మాధవకతా 664

గీ॥ ఇన్ని సంవత్సరంబులు. నేగనతడు
బలము నుపయోగపెట్టుటవలన, శక్తి
హీనుడౌచుంటినంచును, నెరిగియతడు
దిగులుపడె, నాగరత్నను, తేరిజూచి 665

గీ॥ కోపమూనియు, హెచ్చించిగొంతు, నరచె
గృహమువీడియు పొమ్మింక, క్రూరురాల
అనుచుదాసిని జూచియు, ననియెనిట్లు
మెడనుపట్టుక త్రోయుము, పడగనవల 666

మ॥ విని క్రోధంబున, లేచి, మాధవియు నీ వేనన్ను పొమ్మంచు నున్
యననేలా? యిదినాదు తండ్రిగొనె, నాకై, దాసియున్నా యదే
యనగా వించును, కోపలుండు, వికటంబైనట్టి హాసంబునున్
గొనియెన్, వేశ్యయు, గొన్నదాని విట, నీకున్నింత గర్వంబొకో
667

గీ॥ ఆమహాశ్రేష్ఠి తనయుండనైన నేను
నిన్ను నీతల్లి తండ్రిని, నిక్కమిదియ
ఒకటిగాదిట, రెండుగగొనియు నేను
దానమివ్వంగగలవాడ, తలగిపొమ్ము 668

గీ॥ వెడలిపొమ్మన్న కదలవు। వెడగునీవు
ననుచు నాగరత్నను బట్టి। యవలకీడ్చె
బదులు తీర్పంగ మాధవి. బయలువెడల
యామెచేతిని బట్టెను। నందెయుండి 669

చం॥ వెనుకను నిల్చిమాధవిని। వీడకపట్టియు। నివ్వెరింపగా
మనమున సందియంబుగొని మాధవివెన్కకు జూడనందునన్
తనవునమౌనివస్త్రములు। దాల్చియు నిల్చిన చేలమాఖ్యనున్
గనుగొనె। దేహమద్దియును। కాంతితొ వెల్లగవిస్మయంబునన్
670

గీ॥ పెరియనాయకి యుండెడి। నిరవుజేర్చ
నాగరత్నయు। మాధవిరాగ వెంట
వచ్చెచేలమ్మ। యారోగ్య భాగ్యమంత
యెట్లువచ్చెనోయంచును। వింతయైన 671

కం॥ ఆడుగుగ లేదట మాధవి
యడుగులపై బడుచునామె। యాతనినడతన్
విడువక జెప్పెనునీగతి
పడతులతో। కామవాంఛ। పడనెడునంచున్ 672

కం॥ త్రాగుచు। వీధుల। వేశ్యల
తాగూడియు తిరుగవచ్చు। దాసనుకులమున్
ఏగతి పొందదు మచ్చయు
కాగా। నాకూతుపేరు। గనపడునటులన్ 673

వ॥ వంశపట్టికలో వ్రాసిన మహాశ్రేష్ఠి। కులంబునకంతయు
మచ్చవచ్చు నటకదా? 674

ఆ।వె। శ్రేష్ఠిమనుమరాలు। చెప్పిరిబౌద్ధులు
విద్య। గరిపెనిందు। విడువకుండ
ఉత్తమంపుయువతి। యున్నతకులమున
నుండువర్తనంబు। నున్నతగతి 675

కం॥ పురమున శ్రేష్ఠికిధనమది
ధరలేదింతయును। నంత। తండ్రిదిగాదే
వరునిటజూచుచు నుండెను
వరుడునుదొరకంగ। తండ్రి। భాగ్యమునంతన్ 676

ఆ।వె। వారికిచ్చితాను। బడసెడు విశ్రాంతి
యంచుబలుకనంత। పంచువీధి
వెంటబోవుచుండె। వీడకవినెనట
చేలమాఖ్య। యామెచెప్పునదియు 677

గీ॥ పెరియచేలమగాంచియు। విస్మయంబు
నంద। చేలమ్మ పెరియను। నందుకొనియు
కౌగలించెను స్నేహంబు। గూడియుంట
మాటలేకుండ। మాధవి నంటియుండె 678

కం॥ వచ్చినదానా। యెక్కడి
కచ్చెరువును గల్గనీవు। నరిగితివడియున్
చెచ్చెరజెప్పుము నీవని
యచ్చెలువను కౌగలించె। యాశ్చర్యమునన్ 679

గీ॥ వారుమాట్లాడుచుండగ। భావమంత
యోచనాంబుధిమున్గగ నున్నయామె
వారిగొనకను। గృహమును జేరసరిగె
మాధవియు నంతపెరియయు। మాటగల్పె 680

ఆ।వె। నీదురోగమంత। యేతీరుగాబోయె
యెందుబోతివీవు। నింతవరకు
పదియునైదునైన। వత్సరంబులుబోయె
చెప్పుమంచు పెరియ। శీఘ్రమడిగె 681

వ॥ అనగా చేలమ్మ తనవృత్తాంతంబీరీతి యెరిగించె 682

ఉ॥ చేరితికాశి। యాత్రికుల జేరియు। వారితోనేను। నందునన్
జేరియుసాధువాక్కునిని। సేవలుజేయగ।మెచ్చిమౌనియున్
పారియుబోవరోగమది। వాడెనుమందులు।రోగమంతయున్
పారగ। నేనునీస్థితిని। బాగుగనందియు।మిమ్ముజూడగా 683

కం॥ పురమును జేరినవెంటనె
యరసితి। మాధవినిగూర్చి। యంతయునేనున్
పురమును బాసినదాదిగ
జరిగినయదియెల్లతెలసె। చక్కగనాకున్ 684

గీ॥ అద్దివినియును పెరియయు నాదుఖర్మ
చచ్చునప్పుడు। శాంతిగ। చావనీదు
పురిలోయధికార। వర్గంబుపూర్తిగాను
తనదుచేతిలో నున్నట్టు। తానుతలచు 685

గీ॥ ఎన్నొభోగంబులుండిన। యింతిపెరియ
మదినిశాంతినిలేకుండ। మసలుచుండె
వేశ్యవాటలనేగాక। విపణివీధి
పేరువిన్పించె। మాధవిపేరె యెచట 686

చం॥ ధనమువికొల్లలై పెరిగె, దా౹కిశాంతియు, మానసంబునన్
గొనదటసుంతయేవి, వురిగూకిన రచ్చలుగాంచి యెంతయో
గొనెనదినిస్పృహన్పెరియ, గూడగపన్నయువచ్చి, చెప్పినన్
వినదనియీర్ష్యజెందియు వివేచనజేసియు, స్థబ్ధచిత్తయై 687

ఆ, వె, ఆమెశాంతినొందె, యదియెంతకాలమో
నిలువదయ్యెయంత, నిలువకుండ
శ్రేష్ఠివద్దకరిగి, శీఘ్రంబ దేవంతి
యంతతెలిపె యందు, సుంతపోక 688

కం॥ అప్పుడె నగరశ్రేష్ఠులు
నప్పురమునసుండువారు, నార్యునిశ్రేష్ఠిన్
చప్పునగలువగ వచ్చిరి
యప్పుడె, నారాజుజేరు, నప్పురమునకున్ 689

వ॥ అని వర్తమానంబు జేరె- 690

గీ॥ నగరమందున పన్నయే, దగిలిపేరు
పెరిగిపోవుచున్నాడు, సరిగజూడు
మనగృహంబుల యవనులు, గొనిరి పెత్త
నంబు, నంచునుశ్రేష్ఠికి, నందు తెలుప- 691

కం॥ దీనికి విరుగుడు జూడగ
మానినయిటమీద, మనకు, మానెదు పరువున్
గానగ వేశ్యలు గృహముల,
బూనెడు, యమ్మకమునకును, పూర్తిగ నింకన్ 692

కం॥ అనివిని శ్రేష్ఠికి కన్నుల
వదలెను మత్తింతవున్న, పటురయమునవే
పదువురతోడను రాజును
పదదర్శనమదియుగొనగ, పంపుదమనియున్ 693

సీ॥ వార్తలవినియును- వర్తకశ్రేష్ఠుండు
రాయబారముబంప-రాజుకడకు
నిశ్చయింపగనెద్ది- నిశ్చయంబునువమ్ము
జేయంగ వన్నయః- జేసెనిటుల
బంగారునాణెముల్- ప్రబలంబుగాజల్లి
దళముసభ్యులజీల్చె- తగినయటుల
మాటకారితనంబు- మహిలోనగొప్పగ
గలుగువాడును వన్న- నలుపులేక

అంతకన్నను చాతుర్య మందియుంట
దళము సభ్యులనందరఁ దారిమార్చి
వేఱుత్రోవనఁబంపెనుఁ వారినెల్ల
వారుఁబోయెడి త్రోవలదారిగాచి 694

వారటురాయబారులనుఁ బంపగఁ నాయమువింటి ముంగికిన్
జేరుపనుండతా తెలసిఁ జేసెదు తంత్రములన్నిఁ వారినిన్
మీరియు వేరుదారిగొనిఁ మించియు వారటురాజధానినిన్
చేరకఁ విస్మయంబుగొనఁ చేరకరాజ్యము జేరిరెల్లరున్ 695

కావేరీపురి లేకను
నావలపట రాజధాని యందునలేకన్
ఏవిధి బోయిరొ వారలు
యావిధి తెలియంగలేకఁ యందలివారల్ 696

ఇదియిటులుండ శ్రేష్ఠియును నెంతొసమర్థుని వాక్యకోవిదున్
విదితముచేయరాజునకుఁ వేగమఁబంపెనుఁ వర్తకంబునున్
మొదలిడివారుఁ నెందరటుఁ పోవుచుఁ వచ్చెడివారితోడనున్
కదలియుజేరిరాజపురిఁ గమ్యముజేసియు రాజుకంతకున్
697

ఆ.వె. విన్నవించవినియు, పీరడురాజును
చేరనూరునందు జేరియుండు
వనమునందు వేటబాగుగజేయగ
పోవునంచు, వెడలి, బోయిజేరె 698

చం.॥ వినియును చోళరాజు, పురిపీడియు యుద్ధముజేయదేశముల్
గొనితిరుగంగుదేశమున, గూడుననర్థము, లన్నివించుమన్
అనఘుడు రాజధానియికి, నాదరయూరును వీడివెంటనే
గొనునటతాత్వరన్నికను, గూరిమిపీడక వెంటవెంటనే 699

వ.॥ కావేరీపట్టణంబును రాజధానిగాజేసుకొని, పరిపాలించునను
వార్త, కావేరీపురినున్న యవనవ్యాపారులైన పన్నా మొద
లగువురికి ముచ్చెమటలు బోయునట్లొనరించె, చోళరాజ్యం
బును, వీడి, యిన్ని సంవత్సరంబులకు పోవలసివచ్చి
గదాయని పరితపించుచుండె 700

చం.॥ ఇదివిని క్రోధవేగమున, యింతియుమాధవియాశలన్నియున్
తుదిమొదలంటగూలగను, తొయ్యలిజీవితమంత రాఁయై
కదలనిరీతినిల్చె, యికకాదని, నాపెరియాఖ్య పన్నతో
కదలగవిశ్చయించుకొని, కాదనకుండగనీవు వెంటనే
701

కం॥ మణిమేఖల తోడనుమము
వెనుకొని రమ్మిమ్మనుచు, వివరము జెప్పన్
వినకను, తనసంకల్పము
మనమున, నటపీడకుండె, మాధవియందున్ 702

చం॥ అనుకొననట్టి కార్యములు, నట్టెపయింబడ, నామెక్రోధమున్
గొనియును, శ్రేష్ఠిమీదపగ ఘోరముగాగనుదీర్ప, యంతటన్
మణిమయమంజిరంబులను, మానక కోవలుచేత బొందుటల్
ఘనసతికన్నగిన్గృహిణి, గాదని యింటినినుండి గెంటియున్ 703

చం॥ పతికిని, శ్రేష్ఠివాక్కుఘనమైతనరారగ, వచ్చుదానిచే
మతినిడి నన్నుగెల్వగను, మాన, వలెన్నటులేక పోయినన్
అతితమ ప్రీతిపాత్రుడగు, నాతనియల్లుడు కోవలుండునున్
మతియటుబోవమాధవిని, మాటకునైనను, పీడలేకనే 704

గీ॥ చిక్కువడియుండ, నన్నేమి జేయుననుచు
మాధవియు పన్నపెరియల మాటలన్ని
గొట్టివేసెను, వారంత గూర్చిధనము
వెండిబంగారములు, మరివిలువమైన 705

ఆ।వె। విలువగలిగియుండు। వేలగువానిని
వెంటగొనుచువారు। వీడునవియు
మాధవికినియిచ్చి। మాటునరాత్రిని
పురినివీడివారు బోయిరంత 706

మ॥ పొలిమేరల్నటుదాటగానె। వనిలో పూర్ణంబుగా దొంగలున్
పొలియన్జేసియు। పన్నను పెరియనున్సార్థ్ధనంబంతయున్
తెలియన్రాకనుబోవ। నయ్యదియు। నెంతేవీనులన్వించునున్
చెలి। యామాధవి నెత్తిపై। పిడుగున్చేరంగ నేరీతియో 707

వ॥ ఆకీతిగా మాన్ప్రడిపోయె। యదిమొదలు నామెలో ప్రతీ
కారి వాంఛ జాజ్వల్యమానంబు నైనయగ్ని హోత్రంబు
పగిది। ప్రజ్వరిల్లుచుండె 708

మ॥ పరదేశస్థులపైన భారమిడియున్ వ్యాపారసారంబు। నా
దరికిన్బోవకయుండ। పన్నయిపుడు న్దాటంగ। వారెల్లరున్
దరిత్రోవత్తెలియఁగలేక। వెలయాంద్రందందునే యాజ్ఞలన్
నెరవేర్పన్జనుమన్న వానినెయటన్నిక్కంబుగా జేయుచే
709

కం॥ పరమార్థమంచు వారలు
నెరవేర్చుచునుండనందు నెరజాణలు తా
కరమలు జేయగవచ్చిరి
సరగుననవి తల్లక్రిందుచక్కగ గాగన్ 710

ఆ॥వె॥ పన్నరాజధాని వరకును లంచముల్
పెట్టివారినంత పట్టియుండె
రాజుచూడ యుద్ధయోచననివిసుంత
జెవినిచేర్చకుండె జేరవిభుడు 711

కం॥ కావేరీపురి లోనను
నేవేవియు జరుగుచుండె నింతయువానిన్
ఏవియు నెరుగక వ్యక్తికి
నీవిధి జరిగెడునటంచు నెంచుచునుండెన్ 712

గీ॥ ధనవినాశంబుతోపాటు గనగపురిని
కులవధువులందు నీతియు గూలిపోయె
నగరవృద్ధులు శ్రేష్ఠితోననిరిదాని
వేశ్యవాడలముందున వైశ్యవరుల 713

గీ॥ గీములన్నియు వెలవెల। గేలిసేయు
నట్లు బోయెను। సుపదలంత జేరె
వేస్యగృహములనీరీతి। వెలయజేసి
కీడుదాటు దమవి। యోజనాడు జేసి 714

కం॥ మణిమేఖలకును పెండిలి
గానియును నటరాజరత్న। కూరిమిసుతుకున్
ఘనముగ జేయగ నెంచితి
మని తెలియ జేయనద్ది। నంతయు వినియున్ 715

కం॥ దానికి లొంగియు మాధవి
గానగజని కోవలునట। గ్రక్కునబల్కెన్
దీనికి మోదము తెల్పుము
నేనిక సంతోషమంద। నిక్కముసీవున్ 7!6

గీ॥ అనగనిట్టూర్పునిగుడించి। యనియెనతడు
నేనుపతితుండనై యుంటనిక్కువంబు
అంతరాత్మయు వింకచావంగలేదు
హేళనను శ్రేష్ఠికొడుకింత। లెఖ్ఖగొనడు 717

॥ రాగదని మాటకోవలు
దేదయినను జెప్పలేదు। నీవిధిజేయన్
కాదిది యాచారము। మరి
కాదా సంఘంబుబెదరి, కడదారిబడన్ 718

॥ అనవిని। వేశ్యకాంత। మదియంతజుగుప్సయునిండ। కోవలున్
గనియెనె। నెందువల్లయిట, క్రమ్మరనయ్యేనునంచు బల్కగా
గనకను। దానిమోమునిట। కాంతరొవేశ్యలు నెందరైణకో
గనిరిటవారు పుత్రులును। గాంచగనానాకొవారికీ విధిన్ 719

। మారినసంఘము। నప్పుడు
కూరిమినటుజేయవచ్చు। కోరిక దీరన్
నేరను సంఘముమార్చగ
యారయబలహీనుటనిట। యందున నేనున్ 720

॥ ఒడలుకంపమెత్త। నువిదయీరీతిగ
పలుకబోవనతడు। పలుకుదినగ
నొల్లకుండ। యనియె। నువ్వెన్నివిధముల
జెప్పుచున్ననేను। జెవియునొగ్గ 721

కం॥ రాగదని మాటకోవలు
దేదయినను జెప్పలేదు, నీవిధిజేయన్
కాదిది యాచారము, మరి
కాదా సంఘంబుబెదరి, కడదారిబడన్ 718

చం॥ అనవిని, వేశ్యకాంత, మదియంతజుగుప్సయునిండ, కోవలున్
గనియెనె, నెందువల్లయిట, క్రమ్మరనయ్యెనునంచు బల్కగా
గనకను, దాని మోమునిట, కాంతరొ వేశ్యలు నెందరైణకో
గనిరిటవారు పుత్రులును, గాంచగనౌనొకొవారికీ విధిన్ 719

కం॥ మారినసంఘము, నప్పుడు
కూరిమినటుజేయవచ్చు, కోరిక దీరన్
నేరను సంఘముమార్చగ
యారయబలహీనుటనిట, యందునవేనున్ 720

ఆ॥వె॥ ఒడలుకంపమెత్త, నువిదయీరీతిగ
పలుకబోవనతడు, పలుకుదినగ
నొల్లకుండ, యనియె, నువ్వెన్నివిధముల
జెప్పుచున్ననేను, జెవియునొగ్గ 721

గీ॥ అంతవరకొచ్చి నిలచిన। యంతమీద
నిన్నువిడచి పోవంగ। నేమ। వెనుక
తగ్గనంచును। కోవలుదండిమాట
వినియుచెదరియు నీరీతివనితబల్కె 722

వ॥ నీకూతు సౌఖ్యంబుగోరియే। యింతవట్టువకాణించితి
నని కన్నులనీరు నింపె 723

గీ॥ తరతరంబులనుండియు। ధరణిలోన
వేశ్యలకు పుత్రులెందరో। వలయుచుండె
కులవధువుకంటె భాగ్యంబు। గూడునట్లు
చేసినారిల యెందరో జేసినారు 724

గీ॥ వేశ్యకన్యకు లీనుడై వెలయునరుని
పెండ్లియాడినవానిని। వేలునెత్తి
జూపుమెందున। క్షమియింపు। చూడునీదు
నశ్రుజలములు వ్యర్థంబునందనే 725

సీ॥ మణిమేఖలయు। శ్రేష్ఠి- మనుమరాలగు। కుల
ధర్మమింత గొవగ। తప్పకుండ
ధర్మవర్తనబోవు- తరుణిని కులవృత్తి
యేరీతి బనుపగ నేర్పగలను

కన్నగిదేవియు- గవిన సంతానంబు
కులలటగా మారునే గోరిజేయ
కన్నగిసంతాన మన్నను కోవలు
దంతతీక్ష్ణంబుగా। నతిడః జూచె

గీ॥ తలవంచుకమాధవి। తానుజెప్పె
నేనసత్యంబు జెప్పను। నిక్కమిదియ
వేఱుదారియులేకను। వేశ్యవృత్తి
బూనియుంటిని నేనును। బూర్తిగాను 726

ఉ॥ కన్నగివోలె। నేనునిట। కాదనలేనటువంటి రీతిగా
మున్నగ జెప్పుచుంటివిను। పొందితినేకులకన్య జన్మమున్
తిన్నగబొందియుంటకును। తీర్చినసాక్ష్యములేదు దానమున్
ఎన్నివిధంబు ఘాతలటు, యేర్పడ నేనును వేశ్యవృత్తినిన్ 727

కం॥ గొనలేదిట మరినేనును
గొన సంతానంబదియెటు గూడునుమార్చన్
అనినను కోవలుండందున
వినకున్నని రాళపొందె। వెలదియునంతన్ 728

సీ॥ మదిలోన మెదలెడు- మాననికోపంబు
బదులుతీర్చగ మదిత్వరను పెట్టి
మణిమేఖలావృద్ధి- మదిలోన నుంచుక
గ్రుంకుచుండెను। నదికొంతతడవు।
మాధవి భవనంబు- మార్రోగె విప్రుల
మంత్ర ఘోషలతోడ- మహితరీతి
వ్రతములు పూజలు- విదితంబుజేయంగ
విప్రులు వచ్చియు- విడువకుండ

గీ॥ దక్షిణలబొంద। జేయించె। ధరణిసురల
వేశ్యవాడల నివసించు। వేరువారు
వేశ్యకాంతలతోగూడి। విడువకుండ
వచ్చిపోవుచునుండిరి। వానివినగ 729

గీ। పానశాలలు నిలబడె। వట్టిపోయి
నైతికంబగు విలువలు। నందుపెరిగె
నగరపతనంబు వేశ్యల వగలవలన
కాదటంచును తెలుపంగ। కాంతగోఠి 730

గీ॥ అందునుండెడి యుద్యోగులంతవారి
తప్పులన్నియు। వాణిజ్యతప్పిదములు
అంచువారిపై నెట్టియు। వారుతప్పు
కొనగ తలచియు। వేశ్యకు గూర్చిరెంతొ 731

వ॥ అమిత సహాయ సహకారంబుల నందించుచుండిరి 732

కం॥ దినమున కొక్కొక విధముగ
వినవచ్చెను రాజధాని। విడచియువార్తల్
వినియును నధికారులపని గొనె
రాజును కోపమెంతొ। కోరెనుదానిన్ 733

ఆ।వె। తొలగజేయగోరి। యలఘుడు రాజును
పురిని జేరునంచు పొక్కెవార్త
దానివినియుగూడ। దడచియు మాధవి
దారితాను తొలగ। తలచలేదు 734

ఉ॥ కోవలుమాధవిన్విడచి। గూడగవేరగుత్రోవ। జేయగా
కోవలుడద్దిత్రోయగను। గూడియువర్తకులెల్ల. శ్రేష్ఠిన్
ఏవిధినైన కోవలుని। యింటికితెచ్చుట ముఖ్యమంచునున్
తావినిపించి। మీదునిట ధైర్యముతో నిలువంగ జాలుగా 735

గీ॥ గర్వమెంతయో। మాధవిగలిగియుంట
దానినణచంగ యోచన। దగులకున్న
దానితోపాటు। మనమంత తధ్యమింక
మునిగిపోవుటయంచును। ననిరివారు 736

చం॥ అదివిని శ్రేష్ఠి। దీర్ఘముగ। శ్వాసయువీడియు। దీనిచేతిలో
వదలియుగౌరవంబు। నిటువర్తిల నాకు విధించెదైవమున్
అదియటులుండ। నేనునిట। యందరకున్నగు రీతిజేయగా
వదలకజెప్పుడన్న। మదివారును। కోవలునెట్టువైననున్ 737

ఆ।వె। దానియింటినుండి। తరలింపయద్దియు
దానిగర్వమణచ। తగినదారి
అద్దివినియునందు। వృద్ధుడు శ్రేష్ఠియు
నిట్టులనుచు బలికె। నిజమునంత 738

కం। రాజోద్యోగులు। గురువులు
యాజవ్వని వెనుకనుండె। పరదేశములన్
రాజాలని సరుకులునిట
బాజారునకొచ్చిజేరె। బహుళముగాగన్ 739

కం॥ వానిని యమ్మాట కెవరును
గానగరారైరి। యిచటగావున మనకున్
దేనికి వ్యాపారంబిటు
మానుట సరియైనదంచు। మదితలచెదనే 740

చం॥ అనియన శ్రేష్ఠియున్నదియు। తతంయువించును వైశ్యముఖ్యులున్
అనిరిటు। నిట్టిపల్కులను। నాడుట యేలను మీరు। మాకునుణా
వెనుదగిలున్న జాలు। నికపీడక మేమును జూతుమన్నియున్,
గొనవిటసేని స్పృహము। గూడగజేతుము।రాజస్నేహమున్
741

వ॥ మీరు మా వెక నున్నారనజాలు మాబలంబు పెరుగునని
వ్రాక్రుచ్చిరి- 742

ఉ॥ కోవలుడందు। సంజకడ।గూయువేశ్యల। భ్రష్టతాచునున్
ఆవెలయాంధ్ర గూడికొని। యంబుధితీరముజేరి। త్రాగుచున్
ఏవిధినైన ద్రవ్యమును।నెంతయుకొంచునువచ్చుమిత్రులన్
కోవలుడందుగూడివిన గూడనిమాటల। యాటలాడుచుణా
743

కం॥ కన్నగిని మాధవినియట
యెన్నోనిందలును జేసి। యీర్ష్యతొవారల్
ఉన్నను వర్తక పుత్రుల
కన్నులగనినిందజేసె। కడజాతులుమన్ 744

చం॥ తలవనిరీతి। శ్రేష్ఠియును। తత్తలమందునజేర జూచియున్
మెలగెడివైశ్యపుత్రులకు। మిన్నునకేగెను ప్రాణసంచయం
బులు।నటచేతనున్న। మధుపూర్ణపుపాత్రలు। జారెభూమిపై
చెలగెడిదుష్టగోష్ఠు। శ్రీఘమదూరమునయ్యె లిప్తలో 745

గీ॥ వెలుగుజిమ్మెడి కాగడా ల్చెలగచేత
సేవకులు వెంటరాగను। జేరినట్టి
మామగారినిగాంచియు। మహినియందు
చేతనున్నట్టి మధుపాత్ర చేతజారె 746

కం॥ తడబడుచు లేచినిల్వగ
వెడగుప్రయత్నంబుజేయ। వీడకగనియున్
అడుగులు పదియును వేసియు
కడువడి భుజమటులబట్టె. కాదనకుండన్ 747

ఆ।వె। మామ స్పర్శవలన। మదియంత తనువంత
పులకరించె చేయి। తొలగజేయ
బూనవీలులేక। పొదవియు
గట్టిగపట్టెయల్లు కరముబాగటంచు 748

ఆ॥వె॥ ఒకరినొకరుదీక్ష। నొనరంగజూచుచు
మామగారి వెంట। మానకుండ
రథమునెక్కివారు। పథమున పదిమంది
ముందువెనుకయుండ। బోవదొడగె 749

క॥ జనగనురథమున వారలు
గనుగొని యావింతజనులు। గ్రన్ననపురిలో
అనుకొనిరెచ్చట గనుగొన
గని। వీథులలోనివారు। కాదనకందున్ 750

శా॥ జామాతన్గొని శ్రేషిచూపులట తాచక్కంగ మార్గంబుపై
ఏమాత్రంబును బాయకుండనిలుప। న్నింకన్నటన్నొక్కవలుం
డామామన్గని। మౌనమీడియును। మీరయ్యోనిటన్నెంతయో
నామార్గంబును వీడిపోవ। నిట। యున్నాళ్ళున్నపేక్షించితే
751

క॥ తలత్రిప్పి కోవలున్గన
గలుగుమనోవ్యథనుతాను। కాదనలేకన్
పరికెను మామతో నిటులను
నలఘుడముందీవువచ్చి। యరసిననన్నున్ 752

గీ॥ ఇటువినాశంబు జరుగక। యెంతొ మేలు
గూడియుండుననంచన। కోవిదుండు
అదియె యోచించుచుంటిని। యనుచునతడు
పలికెయల్లునితోడను పటురయమున 753

చం॥ ఇదివిధివ్రాత గావున। గతించినదానినిగూర్చి। చింతయున్
వదలుట మేలు। యిప్పటికి। బాసియుబోయిన దేమిలేదు।నీ
మదిస్థిమితంబొనర్చుకొని। మానినకార్యములన్నిజేకొనన్
అదిపదివేలు। మీదువెనునంటియు।నందరునుందు రంచనన్ 754

గీ॥ అదియంభవమంచును। నతడుననియె
కోవలుని గ్రుచ్చిజూచుచు। గూరుచుంత
తలయునెత్తుగ। కోవలు పలుకులిట్లు
వినగవచ్చెను। నీరీతి। వివరముగను 755

ఉ॥ ప్రాణములున్నయంతకును। పట్టగయాపదలెన్నొ।వానినిన్
తానునుదాటుయత్నమును।తప్పగజేసేడుగావి।యన్నియున్
గానగ వ్యర్థమైచనును। గావునయంతయు। మోహవశ్యమై
బూనియునుండుగాదెయన। పొందరివారలు గేహమందునన్ 756

గీ॥ మామ అల్లుడు గలసియు క్షేమమొప్ప
గృహము జేరరాగ, సేవకు ల్గాదిజూచి
దాసికాజనమంతయు, తాముగనియు
విస్మయంబంది రందరు, వేగయద్ది 757

కం॥ పతియును తండ్రియు గలసియు
సతికన్నగియుండు గృహము చయ్యనజేరన్
అతిత్వర వినియును నయ్యది
మతివేదనయంతనణచి, మానినియందున్ 758

గీ॥ వేదనాదీత భావంబు, వెల్లివిరియ
మదిని శాంతంబు బూవియు ముదితవేగ
అంతిపురిద్వారమందున యతివనిలిచె
యదియు దేవంతితన విజయంబునందు 759

కం॥ తలచెను శ్రేష్ఠియు నక్కడ
గలిగెడు నాసనములందు, గ్రక్కున వారల్
తిలకించుచు గూర్చొనియును
నలఘుడు హితబోధజేసె, యట్లనికందున్ 760

శా॥ నాదేమున్నదియింక భూమిపయికోన్నాళ్ళేగదా। నాయనా
ఏరైనన్నిటనున్నయంతయును। మీదే। యిప్పుడీవీటిలో
రాదేసుంతయు లోపమిందునవి చాలంబేల। వైభవ్యందునన్
ఈదేశంబున నిర్ధనుండయిన। యెంతైశ్వర్యధైర్యందునే
761

ఆ.వె. తట్టుకొనియులేచి। ధరణిలో నార్జించి
నిలువబడుటమనకు। గలుగునిద్ది
అనుచుచెప్పయితంత। వినుచును కోపలు
దందుగూరచుండె। యంతమామ 762

గీ॥ సుతనుజూడంగ గృహమును। జొచ్చివేగ
యెన్నోవత్సరములుపనె। యిప్పుడందు
తండ్రి కూతుళ్ళు। గలసియు తగినరీతి
పలుకరించుట ప్రథమంబు। బహుళముగను 763

చం॥ తనయను। కన్నులన్గలపి। తానునుజూడగ యామెతండ్రినిన్
గనుగొనే వేదజనిత। గద్గదయౌచును। కన్నులశ్రువుల్
దొనదొనరావాని। నతిదూకకనిల్పియు। తీవ్రవేదనన్
తనువుణంక కన్నగియు। తండ్రిని గాంచియుజేరె కౌగలిన్
764

కం॥ కన్నగి దుఃస్థితి జూచియు
కన్నీటిని గోటఁద్రోచి, గాంచియుతనయున్
మున్నిటు జరుగునటంచును,
గన్నానాకా నీదుభార్య, గతియగుతల్లీ 765

చం॥ జరిగినదానికిన్మది విచారమునందక, నీదుభర్తనున్
మరచెడునట్లు సేవలను మానినిజేయుము నీకుపట్టణం
బరయగమేలు గూడనగు, నయ్యదిజూచినవారులేరుగా
తరుణియటంచు జెప్పియును, తానునుస్వగృహమేగేతండ్రియున్ 766

గీ॥ కోవలుని పరిచర్యల, గోరిజేయు
నట్టి దేవంతి పరుగున యందుజేరి
కన్నగిని కౌగలించియు కాంతబలికె
పార్వతీదేవి రూపంబు, బడయునీవు 767

వ॥ సన్యాసినీవేషంబు పరిహరింపుము విన్నుసర్వాలకృతం జేసె
దయని- యనుచున్న సమయంబున- 768

కం॥ నవ్వుచు కోవలుఁడందున
యువ్వేలదులునున్నచోటు, నతడును జేరన్
అవ్వనిత సిగ్గుతోడుత
జివ్వనతలవంచి నిలచె, జేరగపతియున్ 769

కం॥ కావేరీ జలధులునట
యేవిధిగలయంగనందు। నెటులనునుండున్
ఆవిధి గొనుటచె తపమును
యావెలది వెలిఁగె। వెల్గుయద్భుతమనగా 770

చం॥ కదలగ కన్నగీసతియు। కాలికినుండెడి మంజిరంబులుఁ
మృదుమధురంబుగా। ధ్వనులు మ్రోగుచునుండగ యామెపాదములు
వదలకజూచుచుండియును। బల్కెను। గజ్జెలమ్రోత యెందుకో
హృదయము నాదిచుట్టియును। నీగతిమ్రోగెడు కన్నగీనతీ
771

గీ॥ ఆత్మతంత్రులు మ్రోగంగ। యుద్ధివినగ
మానివేసితి శనియిట। బూనివిడడు
దివ్యమంజీరములు వాకు। నవ్విగజ్జె
లోఁలెగన్పించుచుండెడు। నువిదయిందు 772

కం॥ ముకురము పగిలినదావిలొ
నికరముగా ముఖముగనగి। నెటులనుగాదో
సకలము స్పష్టముగానిటు
ప్రకటంబుగ గానబడని। భాగ్యరహితుదన్ 773

గీ॥ అనగ దేవంతి। శనియిటు। గొనెడు మీదు
శత్రువుల। దేవతలుమీరు। శనికితావు
లేదుపదుడింక వడ్డింతు। మీదుశ్రమయు
తిరునంచని దేవంతి। జేరిపలుక 774

ఉ॥ కన్నగిమీదు। శ్రేష్ఠిపయి। కారణముఁన్గొనలేని కోపమున్
మిన్నుననంట। మాధవియు మేదినిపిచ్చిదివోలె।యశ్రువుల్
గ్రన్నన జారఁవార। మరిఘట్టిగ ముష్టిబిగించి। కక్ష్య। లో
గొన్న సివంగివోలె। నటు। కోమలి తిర్గుచునుండె నందునన్ 775

సీ। అపుడు నాదుకోనంగ। యుందుండె పన్నయు
పెరియనాయకిగూడి- వీడకుండ
అన్నివిధఁబుల- యవకాశమునుబట్టి
యోడించిరామెను- నున్నవారు
దానితోపగయును- దండిగబెరిగియు
దానితోమరుగుచు- తరుణియుండె
తనకును కాగుండ- తనవాని కోవలు
విడదీసి కూతును- వేగగూర్ప

గీ॥ శ్రేష్ఠివేసిన పాచిక జేసెత్తు
యనుచు తలపోసి, మాధవి యమితమైన
కోపమూనెను। మదియందు గూడియుండె
భయము కొంచెము బాయక వనితమదిని 776

గీ॥ ఏది యేమైన కానిమ్ము యేనునిందు
జయము సాధింతునంచును, సరగుననట
నిశ్చయించెను యొకరూము నేగనంత
వచ్చెచేలమ్మ మాధవి పడయనందు 777

కం॥ వచ్చి చేలమ్మనుగని
హెచ్చగుదుఃఖంబుతోడ, యింతియునామెన్
గ్రుచ్చియు కౌగలిజేర్చెను
నచ్చము తల్లియునువోలె, యామెయునంతన్ 778

ఉ॥ వచ్చువిపత్తునే యెదిరి, పారకధైర్యముతోడ నిల్చియే
ఇచ్చలు దీర్చుకోవలెను, నెప్పుడు జీవితమొక్కరీతిగా
చెచ్చర నేవిధిన్జరుగు, చేడియ ప్రాణముబోవు, సంకటం
బొచ్చిన, వైరమూనినను,నుండదుసౌఖ్యము కష్టమొచ్చినను
779

ఆ।వె। వానితోడ మనము। బాగుగ పోరాడి
నేర్చుకొనగవలెను। నిశ్చయముగ
నాదుమదిలో పగయు। నాకునుండంగ।
సౌఖ్యమదియునొంత। షుదతినేను 780

వ॥ అని చేలమ్మవలుక నామాధవి యిట్లనియె 781

కం॥ కోవలు గొనుచును బోయెదు
నెవిధిగొనియైనగాని। యేర్పడేపగనున్
బోవగజేతును నేనును
నీవేగనుచుండు మింక। యిందునననియెన్ 782

కం॥ ఆలోచించిన కొలదిని
చేలకునాగ్రహముమించె। విజయముబొందన్
కూలని సంకల్పంబున
యాలో। నిశ్చయముబూనె। యామెయునంతన్ 783

ఆ।వె। ఝాముప్రొద్దుబోవ। చానయు చేలమ్మ
తిరిగివచ్చిచేర। నరసియంత
పగయుకొంత తరుగ। పరువెత్తి చేలమ్మ
కౌగలించెయింతి। కౌగలించి 784

కం॥ ఆపదవచ్చినయప్పుడు
చేపడు ధైర్యంబు గొనగి। చేకురు పనులున్
ఒపదతి జీవితంబది
తాపడయదు నిశ్చలంబు। తలచు దీనిఁ 785

గీ॥ ఎదురుదెబ్బలు తగిలెడు। వదలకుండ
ప్రాణములమీదవచ్చెడు। పడతియపు డె
మతియుబోయెడు రీతిగ। నతిగగల్గు
పగయుబూనంగ దళితంబు। బడయరాదు 786

కం॥ ప్రాణులలోనను నిమిడియు
కానగరానట్టి జడత। ఘనముగనుండున్
దానిని పోగొట్టగవిధి
పూనిక నీవిధినిగూర్చు। పూర్తిగబడ్డా- 787

గీ॥ కష్టమొందినవేళనే। గనగవచ్చు
నరుడు। గుణపారమెంతయో సరగనేర్చు
కొనగవలెనంచు చేలమ్మ। ననియునేను
తీవ్ర కోపంబు తోడను। తీరమేది 788

ఆ॥వె॥ దొరకకుంటనుండి॥ సరియైన మార్గంబు
యనగ పెంట ననియె॥ నామె వేగ
దొరక కెందుబోవు॥ దొరకియేతీరును
శ్రేష్ఠిరాజుగారు॥ చేరులోన 789

గీ॥ కోవలుని గొంచుపోయియు॥ కూతుకావు
రంబుచక్కదిద్దగగోరి॥ యందుగర్వ
మంతవట్టిది యామెను॥ నట్టెజేతు
ననుచు పలుకగ చేలమ్మయనియెనిట్లు 790

చం॥ సమయము మించకుండగనె॥ చానరొ మాధవు॥ యింకనీవునున్
కొమరిత వెంటనుండగొని॥ గూడగవేగము॥ పట్టణంబునన్
అమరగరాదు॥ వేరెపురియందున జేరియునుండు మీవునున్
సమయముగాదు నీకు॥ మదిచాలగనుండెడియద్ది జూడగా
791

గీ॥ ఇటుప్రతీకార మీవును నింపుదీర్చ
తలపనద్దియే పునరావృతంబు నొచ్చు
పెరిగిబోయెడి॥ నంతంబు దొరకదెచట
ప్రాణముస్దియు నొక్కరి బాయకుండ- 792

శా॥ ఎన్నోయాతనలంది। శ్రేష్ఠివలన। న్దేవంతితో। కూతుతో
నన్నేదూషణలెన్నొ జేయమదిని। న్నాలింపలేకుంటి। నే
నన్నేవత్సరము। క్షణంబునయి నన్నేమాత్రమున్నాంతి। గా
నన్నున్నుందగ నిచ్చిరేయనగ। విన్నన్నంతచేలమ్మయున్ 793

ఆ.వె। శాంతస్వరముతోడ। చక్కగ చేలమ్మ
యవియెనిట్లుదాని। వందుగాంచి
కన్నగియును మదిని। కాదనలేనట్టి
బాధలొందియుండు పడతియెంతొ 794

గీ॥ నీదుకష్టబున్నట్లనే। నీకునట్లై
యవలివారును కష్టమున్నందు చున్న
దానినెరిగున్నయప్పుడే। దక్కనీకు
శాంతిమదికిని। యోచన చక్కజేయు 795

చం॥ ఇదిమనమెంతజెప్పినను। నింతయు తావిమనట్టిరీతిలో
మదిని నెరుంగనింతయును। మానినియాగ్రహపీత బుద్ధియై
హృదయమునందుచేలమయు।నీగతిజెప్పగ రెచ్చిపోయియున్
వదలియు నామెజ్ఞనియు। పాపనుతెమ్మని నాగరత్నమున్ 796

వ॥ మణిమేఖల నిద్రించుచున్నను। తీసుకరెమ్మని
యాజ్ఞాపించె- 797

గీ॥ దానివ్యవహార మంతయు। తానుజూచి
మదివిరక్తియుగల్గిన ముదితగాన
హాసరేఖయు। పెదవిపై। యాడుచుండ
తలయునెత్తియు జూచియు। తానువెడలె 798

వ॥ అట్లుబయలుదేరిన చేలమ్మను జూచి నాగరత్న 799

కం॥ గదిలోనికి। చెలిపోవుచు
ముదితయు చేలమ్మ జనగ। ముందుకుజనియున్
వదలక మణిమేఖల నిట
సదయత గాపాడుమీవు। చాలవియనియెన్ 800

గీ॥ విధివిధానంబు। కటువుగా। విడువకుండ
నుండు వ్యక్తి జీవితమంత। నున్నతుండు
దేవుడేరీతి। సంస్కార భావమూని
హితముతోడనో। దండన నెరపియెట్లొ 801

చం॥ సరిగను జేసితీరునది। చక్కని సత్యము। దీని వ్రాతయున్
ఎరుగుట కేరికౌను। నిటు నేను। నహంకృతిబొందియొక్కటన్
బరపిడాన నాతలయు బ్రద్దలుగాగకు। బొప్పిగట్టియున్
ధరయిటులై తియంచనగ। దాసియు యోజజేసె వెంటనే 802

చం॥ మరియిట దీనికేతగిన। మార్గములేదన। యామె దేనికే
త్వరగను జెప్పుమన్న। యదిబల్కెను। మాధవి। కోవలుండునున్
దరసిననాటి నుండియును। తానుమరొక్కని గోరకుండగా
జరిగెనుగాదె। నాకులపు। చానకు సానికి భేదమేమిటన్ 803

గీ॥ సానియాటల పాటల। చక్కజేయు
కాని సంసారి యిలువీడి। తానురాదు
భేదమేమిట। వారికి వీరికిందు
యాటపాటల పాడుట। నంటునేమి 804

గీ॥ మఱియు చిన్నమ్మ సాటియా। తరుణలకిట
కులవధులౌచు నుండంగ। గలుగుగోర్కె
తీరకుండగ। కారణం బాదయగను
నేమిటనియును। పసిపాప యేమిజేసె 805

చం॥ అనియనశ్రద్ధగా వినియు। నాయమ చేఁ వ్రాయఁ ట్లు బలెక్కటో
వినుమిట। యిద్దరునలుగు। వీడనిసంస్కృతి। లోఁ బేదమ్ముల్
గొనియునున్ండె। వేశ్యయది। గూడియు। మాయము। హావభావముల్
గొనియెడు। దాని। వేరయిన కోమలి హక్కులను బొందునంతియే 806

చం॥ మరియెటు। నంతరంబులిట। మానకవచ్చెను। మూర్ఖురాలినే
సరిగను జూచుచుంటినిట। చానలునెందరో భర్తచాటునన్
గునుతిడలేని హీనమగు। ఘోరపుకార్యములెన్నొ జేయదే
మరిమనకన్న యేమిటిట। మాననిగొప్పది। యెందుజూచినన్ 807

కం॥ అనయాలోచించియు నట
నోఁ గూడవు ప్రశ్నలకును। నుచితపురీతిన్
గనగ సమాధానము నిట
గొనరావవ్వియుసు నెందు। గూడగ। మనకున్ 808

మ॥ అచటన్మాధవి యొక్కటేసిలచి। యేకాంతంబునన్నెంతయో
విచలంబై। మనసంత। నుండగ। నటన్వేదంగ లేకుంచగా
అచటన్నుండియులేచి వేగముగ। తానాయింటిలో జొచ్చియున్
ఎచటన్నుండినరత్నభూషణను। నెంతేద్రవ్యమున్నంతయున్ 809

ఆ।వె। బండ్లమీదవేసి। బాగుగదాటించి
వనమునందు। చెట్ల। మాటున దు
జేర్చి। వేగవచ్చి। చేరట యందరు
నిద్ర। యింటికంత నిప్పుపెట్టె 810

గీ వీధులందున బడియును। వీడకుండ
మంట మంటలంచును। నేడ్చి। మాధవియును
దాసదాసీ జనంబులు। తాము వెంట
నంటయేడ్చుచు పురిమధ్యకామెజేరె 811

ఉ॥ సుందరమై। మనోహర। ప్రశోభితమై। తనరారు గేహమున్
అందున యగ్నిప్రీతిగొన। యందరు నిద్రనువీడి లేచియున్
కొందరు నందునిద్దియుమ। గూడగకోపము। శ్రేష్ఠి దీనినిన్
ఇందునజేసెనంచునట। యెందరొ జెప్పిరి। చేరువారలున్ 812

కం॥ దాసీజనంబు తోడను
దాసియు గృహమంత వేగ। పడతియు వెంటన్
కాసులు నన్నియు బోవగ
మాశాత్తు గృహంబుజేరె మాధవియంతన్ 813

ఆ।వె। వేశ్యవాడవీడి। వేశ్యయౌ మాధవి
పురముకంత వన్నెపొంది చేయు
శ్రేష్ఠిగారియింట జేరగమాధవి
గాంచి యద్ది చర్చ యెంచిపెరిగె 814

కం॥ ఎక్కడజూచిన యెక్కడ
పొక్కను హాస్యంబులాడు పూర్తిగజనముల్
చక్కగ రచ్చల చర్చలు
ప్రక్కలనెటుజూడ జరిగె బ్రహ్మాండముగా 815

ఆ।వె। శ్రేష్ఠిగారిపైగ। చేకొని కొందరు
పరప్రచారమందు బాగజేసె
శ్రేష్ఠిగారి పరువు। చీలదు నొక్కటే
యలకులీనులంత యందగలరు 816

వ॥ అనియనేక ప్రకారంబుల ప్రచారంబులు ప్రారంభించిరి। కులవృద్ధుల సమావేశపరచి। పంచాయితీ జరిపి। ధర్మ నిర్ణయంబు జేయవలెనని వైశ్యకుల హితులైన పెద్దలు కోరిరి- 817

కం॥ దరయూరు వదలి రాజును
దరసెడి నావేళయందు। దగులగనిదియుఁ
వదమగు నపచారంబవి
కరమటు పెద్దలునుబల్కె। కాదనరాకన్ 818

సీ॥ తరతరంబుల నుండి- వరలెడి కులమున
పెద్దయౌచుననందు- పేరుగలిగి
మాసాత్తు శ్రేష్ఠియు- మానక సాగింప
కోవలునతు గూడ। గూడియుండె
దానిని యెరిగింప- దానికి యాతడు
తప్పుజేసినవాడు- ధరణిలోన
న్యాయంబు జెప్పంగ- యర్హుడు కాదంచు
పలికియు- మాధవి। పాదమిందు

గీ॥ పెట్టతప్పగు। దానిని వెడలగొట్ట
నాదుశక్తికి మించెదు। నద్దియిద్ది
వేశ్యయైనను। నాపట్ల ప్రేమయెంతొ
గలిగి యున్నది నిక్కంబు। గాననేను 819

ఆ।వె। వేశ్యవాడవిడచి। వేశ్య। కులీనుల
యిండ్లజేరి। యందు। నె లేని
పురిలోనుంచదగిన। పూరుష శ్రేష్ఠిదౌ
యింటియందు జేరయెట్టులౌను 820

కం॥ డరయూరు వదలి రాజును
త్వరకావేరి పురినిట। వరలెదునంచున్
జరిగినదిది। రాజుకునిట
మరియపచారంబటంచు। మాట్లాడిగా 821

గీ॥ తరతరంబునుండియుః పురిలోనింను
కులపుపెద్దలు। మాసాత్తు కొలమువారు
అదియు కోవలునందగ। దగునటంచు
చేరిపెద్దలు కోవలు జెప్పవినియు 822

మ॥ అపరాధెప్పుడున్యాయమూర్తిగను। నుండంజెల్లునేయెందుసన్
అపరాధంబది। మాధవీపడతి నీలాగున్నొనర్పంగ। నే
నిపుడున్నెమియు చేయజాలనిట। నేనేనామె ప్రెమించుటన్
ఎపుడున్త్రిప్పగలేను। గానిచెడులున్నె చ్పోటనున్నుండుగా 823

కం॥ కులవృద్ధు లద్దివివియును
పలుకులు మీయవియు నిజము, బాగుగకానీ
గలిగివ కన్నగిసతికిట
గలుగును నపకారమిందు, గావున చెపుదున్ 824

వ॥ మఱియు మీవంటివిజ్ఞానధనులు జేయవలసినపని కాదు
గదాయన- 825

గీ॥ నేను విజ్ఞానపరుడనా, నిక్కమేన?
మయసభను బోలుదానిలో స్వయముగానె
బ్రతుకుచుంటిని, నందునవచ్చుదాని
తమర సెలవిచ్చియుంటిరి దాని వింటి 826

చం॥ అనవిని,వృద్ధశ్రేష్ఠి,యిటులాడెను,కోపముమించ కోవలున్
గనుకొని, యిద్దినొక్కరికిగగ్గెడు కార్యముగాదుగావ, వే
జనియును,మేమురాజునకు,చక్కగజెప్పెదమంత,వేశ్యనున్
గొనియునువచ్చి,గౌరవముగూడు కుటుంబములందునుంచగా
827

గీ॥ తగినపనికాదటంచును, తప్పకుండ
వెడలనంపు మటంచును, వినిచివారు
వేగ, ప్రక్కనేనిలుండి, యింతవోక
వినెడు మాధవి కోవలుగనగవచ్చి 8?8

ఉ॥ ప్రక్కన గూరుచుండగను। భామిని యింటిని నుండిపంపంగా
నక్కడ చేతగానిగతి। యందుననుండగ। యామెకార్యమున్
మక్కువతో గ్రహిపగను। మావినవారును నెన్నొతర్కముల్
చక్కగజేసికాలిన గృహంబునుగట్టియునందునుండగా 829

గీ॥ మంచిదంచును కోరిక। యెంచిపలుక
దానికిసమాధానంబు। బూనియుండ
ఇటుల వెలిబుచ్చె। దగ్ధంబు। గృహమునయ్యె
దానిగట్టుట వ్యయమది। కానినేను 830

ఆ।వె। ఉన్ననగలునమ్మి యెన్నగగట్టిన
జీవనంబుగడుప। గావలయును
మీరుజూడనిందు। మించినవ్యాపార
మంతవీడియుంటి। దిందునేడు 831

కం॥ సొమ్ములు। ధనమది పోవగ
యిమ్మహి। నేనెట్లు। బ్రతుకు। నీడ్చెదనిందున్
అమ్మాయి పోషణంబును
సుమ్మీగానజాలనేను। చోద్యమునిదియే 832

ఆ॥వె॥ ఇందునేనునుండ యీగతినిర్ణయ
మేనుగొంటి, యిందునేను నుండ
మేలుగల్గునింక, చాలగకన్నగీ,
సతికి మీదుకూతు కతిగనిందు 833

గీ॥ వైశ్యవర్గంబులోనను, వదలకుండ
చర్చజరుగుచు నుండెను, సత్వరంబు
ప్రభువువచ్చిన వెంటనే, బాగుగాను
నగరమునుండి గెంటుట, తగవుగాదు 834

వ॥ అని పెక్కు విధంబులవాదంబులు, విన్పించుచుండె
యయినను, మాధవిపట్టుదల వీడక, ప్రభువులు వచ్చు
దినంబులు సమీపించుకొలది మనంబున భయంబు వదలక
బెదురుచు గడుపుచుండె 835

సీ॥ మాధవి కూతురు- మణిమేఖలాఖ్యకు
కన్నగి శుశ్రూష- కరముజేయు
కపటంపు ప్రేమయు, నెపుడునుజూపింప
ప్రేమవలకబోయు- విడువకుండ

కన్నగిస్వచ్ఛత- గాంచియు మాధవి
పనులనన్నింటిని గొనగజేసె
ఇంటిఖర్చులకైన- నియ్యక నౌకర్ల
నందరపోషింప- నందుకామె

గీ॥ నగలునమ్మియు, తాకట్టునగలు పెట్టి
కాలమంతయు గడుపంగ గాంచివేశ్య
విస్మయంబునునందెను, విడువకుండ
వ్యయము నంతయు నామెపై, బడగజేసె 836

కం॥ నోరును మెదపక కన్నగి
చేరుచునటనన్ని, కాని చేడియమదినిన్
చేరియునుండిన కపటము
నారసిమదియంత దుఃఖమందుచునుండేన్ 837

కం॥ కన్నగి మదిలో మెదలెడు
నన్నియునట వచ్చుదినము, నతిత్వరలోనన్
కన్నులపొడగట్టెను, నిక
మెన్నెలవునగడుచునేడు, యేగతియనుచున్ 838

గీ॥ మదినితాపంబు జెందియు, నతివయంత
భర్తకుంతెల్ప యాతడు, పలుకునెట్లొ
నంచు, భయమంది, మాధవి యంతరంగ
మందు, తానపార్ధంబును, నందునేమొ 839

చం॥ ఇటులమదిన్దలంచుచును నింతియుకన్నగి, యశ్రుజాలముల్
బొటబొటజారి, చన్నుగవపూర్తిగ ధారలతోట నిండగా
అటకునుజేరు దేవతియు, నయ్యదిగాంచియు, నంతబుద్ధి, ప్ర
స్ఫుటముగ తానెఱింగి, యంటజొచ్చియు, వేగమనంతికంబుకున్ 840

కం॥ ఎందుకు దుఃఖము నందుట
యందేగియు శ్రేష్ఠితోడ, యంతయు జెపుదున్
ఇందులనున్నది యంతయు
ముందేచెల్లించినావు, ముదితరొ నీవున్ 841

చం॥ తెలియక నుండయేదియు, మతిన్నటనుంచెనొ, నద్దితెల్పగా
వలయునటంచు, దేవతియు, బల్కగకన్నగి, యామెగాంచియున్
కులసతి, లేమినిన్దనదు, కూరిమిభర్తకు జెప్పరాదుగా
వలసినవాని దీర్చగను, బాధ్యతయామెదె యెల్లవేళలన్ 842

కం॥ అనియని దేవంతి తొనట
యలినది। తా। గానిరేపునంతయు గడపన్
గొనగను లేవనిమదిలో
యనుకొనె। నీకీతిసతియు। నాత్మలొతానున్ 843

కం॥ ఏడుతరంబుల నుండియు
గూడిన సిరియెల్ల। నేడుగొనె। నాశంబున్
నేడిట। గర్భపు కోష్ఠ
గూడెడు కోశంబునుండె। గూడదు తాకన్ 844

ఆ।వె। కోశమందునుండు। గూడినద్రవ్యంబు
వెలికితీయు। పనియు। గలుగరాదు
వెలికితీయదాని। వీడక వెంటనె
త్వరగడానిగూర్చ। నరయవలయు 845

ఉ॥ వంశప్రతిష్ఠకు న్నృయమువర్తిల। ధర్మముబాయువేళలన్
సంశయమింతలేక। యదిచక్కగతీయగవచ్చు। వెంటనే
భ్రంశముగాక యుండునట। వంశవివర్ధనిభార్య దానినిన్
అంశముయేమిలేనియటు। నంతయుజేర్చియు తీర్పగావలెన్
846

గీ॥ దానితరువాత సంపద తనకునున్న
వైశ్యగణముల। కళ్యాణవర్థితములు
నైన। మంజీరములె। కనియంతవట్టి
యంత కోశంబు బోవంగ। యవుడెవిడక 847

వ॥ కళ్యాణమంజీరంబుల విక్రయించి। పోయిన తమవైభవం
బుల తిరిగి సంపాదించి। కులవైభవంబుల కాపాడుకొన
వలె। యనియామె వాదించ। దేవంతి యందు వినక
కోవలునిఁజేరి। యంతయు। కొదులేక చెప్ప। నక్కడనే
యున్న మాధవి యెగిరిపడి నీరీతిబలెక్కె 848

ఉ॥ కూతురు తండ్రియున్గలసి। కుట్రనుబన్నిరి। వారునీగతిన్
ఈతరినన్ను। నాదుసుత। యిద్దరినిన్నిట। కూడువెట్టకన్
నాతియుజంపబూనె। మరినాకును। నాసుతకిట్టి శిక్షయున్
చేతమువెచ్చజేసినను। జేయగవచ్చునుగాని। మిమ్ము నున్ 849

కం॥ ఆకలితోడను జంపగ
యాకలికి పతివ్రతాత్వ। మంతయునిదియే
నాకును మంజీరంబులు
చేకురినన్లేకపోవ। జేసెదనేనున్ 850

ఆ|వె| వదలకుండ మిమ్ము| బాగుగనేనును
వేశ్యనైనగాని| విడువకుండ
మీకుబాధలేక మేదిని నేనైన
యింతతిండియెట్లొ, పెట్టగలను 851

ఆ|వె| మరుదినంబునుండి| మాధవి బీగముల్
పెత్తనంబునంత| విడువకుండ
తానుగోసియె| యెందుతాళముల్వేసిన
గదియునున్నదాని వదలకుండ 852

కం|| కోవలున డగ్గరుంచుక
యా వెలదియు| కన్నగినట| యెందునపిలుచున్
కావలశిన బీగంబుల
కావలెననియడుగ| యామె| గ్రక్కుననిచ్చున్ 853

గీ|| దాసదాసీజనంబులు| తప్పకుండ
యందునుండెదు| వారల| నంతమంది
కన్ని జరుగుచునుండెను| నందు నిద్ధ
రన్న పానంబులునులేక| యలమటించె 854

గీ॥ గృహమునందున వేశ్యయు। గూడితిరుగ
రానిచోటది। యెందును దానికున్నె
ఎచట బీగంబులేసిన। యింతగదియు
కానుపింగ వెంటనే। కన్నగినట 855

గీ॥ పిలువబంచియు। తాళముల్వేగకొనుచు
పలుకులేకుండ। కన్నగి మెలగునవ్వి
ఇచ్చివేయును నాజ్ఞను। మెచ్చినామె
యన్నిగృహముల। గదులను। నన్నిగనియె 856

గీ॥ ఒకగృహంబది। జూచిన। నన్నుబీగ
మద్దివెంటనే మాధవి యాజ్ఞజేసి
యందుకొను కోవలువి యంతికంబునందె
యావిధంబున యన్నియునందు కొనియె 857

ఉ॥ అన్నిప్రకోష్ఠముల్నటులె యాటవెలందియు। లోగొనంగ।తా
నెన్నడుజూడ నట్టి। గదియెంతయు। లోహపుద్వారబంధముల్
మిన్నగుతాళముల్నచట। మేల్గొనజేయు। ప్రకోష్ఠమందునన్
వన్నెలబూవుబోడి।గనిబంధనమూనినదానితాళముల్ 858

ఆ।వె। లోగొనంగతలచి। యాకన్నగీసతి
యంతకంత బాధలంతపెట్ట
ఆమెతాళములను। నందకుండగజేనె
యేదొవంకపెట్టి యింతవరకు 859

కం॥ కోవలుని గూడ నడిగియు
నావెలదియు విసుగుజెంది। యందియు కోపం
బేవిధి నైనను వానిని
తావడయగ నిశ్చయించి। తరుణియు జేరెన్ 860

వ॥ ఈవిధంబున మాధవి గుప్తకోశంబు। నెవ్విధంబుననైన
స్వాధీనంబును గొననిశ్చయించి। కన్నగీసతి వలన గొన
నేరక। కోవలుఁజేరి యడుగ 861

ఆ।వె। అత్తగారివలన। యుత్తమసతియగు
కోడలొద్దజేరు। నేడుగూడ
దానిదాకరాదు। ధరణిలోపురుషుండు
గృహము జొరగరాదు। సిహజమిదియ 862

ఉ॥ తల్లియుబోయినంతటను తండ్రియుతానునువచ్చిద్రవ్యమున్
అల్లప్రకోష్ఠమున్తెరచి। యందునవేయక। బాహ్యదేశమం
దల్లనునుంచువాడు।స్నుష।వచ్చినవెన్కను।నట్టిద్రవ్యమున్
మెల్లనజేర్చు లోపలను। మిక్కిలినిద్ది నిజమ్ముసమ్మమా 863

ఆ।వె. ఎన్నివత్సరంబు లేగెనోదానిలో
నుండుద్రవ్యమింత। యందరాదు
దానిమీదహక్కు తగు కోడలికి దక్క
పురుషునకును గూడ। పొందరాదు 864

ఉ॥ ఇంతనలేనిద్రవ్యమది। యేడుతరంబులనుండి। యందునన్
కొంతయుతీయకన్నచట। గూడగపెట్టియు నున్నదన్న। నా
యింతియునంతయున్నెరిగి।యేగతినైనను దానిబొందగా
పంతముబూని కోవలునిబాయక యెన్నొవిధంబులూనియున్ 865

చం॥ కపటపుప్రేమజూపుచును। కమ్మనిమద్యము బాయకుండగా
ఏపుడునునిచ్చుచున్మనను నింతయుపీడని దానిబొందగా
అపుడును।కౌగలించియును।నన్నివిధంబుల నాత్మకార్యమున్
నిపుణత తాంత్రికుండు। నటనిష్ఠుర కార్యములూని యేవిధీన్ 866

గీ॥ శవమునందున సాధనచక్కఁజేసి
సాధకుండెటులను తానుసాధనంబు
గూర్చునట్టుల, మాధని కోవలుపయి
గూర్చియెన్నియో విధముల, కొంకులేక 867

ఉ॥ ఎన్నియొతంత్రముల్చరపి, యేగతినైనను, వేశ్యలోఁగొనెన్
అన్నియుతర్కముల్సలిపి, యావిధకన్నుల నీరుగ్రమ్మగా
మున్నుమది స్వీచారమును, పూర్తిగజేసియు, నద్దికోవలున్
తిన్నగజేరి ప్రక్కగను, తీరికనీగతియిట్టి జెప్పితా 868

సీ॥ నేనును జెప్పెడి, నిక్కంపు మాటయు
కటువుగా నుండును గానిమీరు
మదిలోన యేమని- భావింపగూడదు
పాదసాక్షిగ నేను బలుకుచుంటి
స్వార్ధంబునుంతయు- చాలగనాలోన
లేదటంచునుతాను- వాదునేరపి
ఇద్దరు భార్యలు- నిలకులీనులకును
నుండుటభావ్యమే- నుండనేమి

గీ|| కులసతిగ నేనులేకున్న। నిలనుమీదు
పాదదాసిగా నైనను। వనరుదాన
దానికంగీకృతియు మీరు। బూనువారొ
కాదొ। యంచయొప్పెద। కాదననిట 869

కం|| అనియన। నన్నును నిందున
పనుగయమునింటికేని। పదపడిమీకున్
గొనియెడి సేవాభాగ్యము
గొనకుండనఁజేయ। యోర్పుగొనుదె నీవున్ 870

గీ|| అనగ సహింప। నేనును। నతివనీవు
నాదుప్రాణంబవౌచును। మీదునుంటి
అనినవెంటనే నన్నును। నాదుకొనగ
తగినకార్యంబు జేయంగ తగినయటుల 871

సీ|| ప్రభువును పురికిని- వచ్చుట శ్రేష్ఠియు
నన్నును గెంటుట- మున్నుజరుగు
ధర్మంబు సంఘంబు- తక్కిన వారును
మీదుపక్షమెజేరి- మించియుండు

నేనును వేశ్యను- నేమియు జేయంగ
జాలనిదానను- జేలనిందు
ఈయాపదసుబాపి- యెట్టుల రక్షణ
గూర్పగనీవును- నేర్పరివిట

గీ॥ దీనిదాటునుపాయంబు। నేమజెపుదు
ననగ। యేమనకోవలు। దతివయనియె
శాస్త్రవిధినన్ను పెండ్లాడ। చక్కనైన
తగునుపాయంబు నంచనె। తరుణియదియు 872

శా॥ నీతోడన్నిట పెండ్లియా? సబబు। నన్నే మెచ్చునే? లోకమల్
ఖ్యాతిన్గోతిని త్రోసినాడ। ధనము న్గావించితిన్నీ పరం
బీతీరున్నను గోరగాదగునె। నేదేనిన్నను గోరగా
చేతున్గానిటు పెండ్లియాడుమని। యిన్నీ। గోరగానౌనాకో
873

చం॥ అనవిని వేశ్య।మాధవియు। నాడెనును నాతలరాతయీగతిన్
గొనుచుని వ్రాసెబోలునని। కోవలుమాటను వించుమోమునున్
వనితకువెల్లవార। నటుబల్కెను। నీగతినాకుగల్గు। నం
చని।మదినేనెరుంగుదు। నిజంబిట। శత్రులజేతజావగా 874

గీ॥ ఏలవలయును। నాకునై నేను గోతి
నూతిలోబడి చచ్చుట। యుత్తమంబు
అయ్యొనాసుత। నాకును। పాపమెంతొ
జేసిపుట్టినా విటనీవు। శీఘ్రమిందు 875

కం॥ అనుచును మాధవి నిలువున
గనుచుండగ। కోవలుండు। గ్రక్కున బడియెన్
మునుతల నేలకు తగులగ
గొనెగాయము రక్తమంతొ గూడియుగారెన్ 876

గీ॥ చిన్నగాయంబునైనను। నన్నెలంత
శయ్యమీదనెజేరియు। చానయుండ
సకలపరిచర్యలనుజేసె। సతియునైన
కన్నగిసతి రేబల్కదనకను 877

గీ॥ మాధవికి స్వస్థతయు గూడ। మానకుండ
కోవలుండు వివాహంబు। గోరిచేసు
కొనగయేర్పాటు జేసెను। కొంకకుండ
ధనము నాశించు భూసులు తానెతెచ్చి 878

మ॥ సుముహూర్తంబది।దగ్గరన్పడగ। యచ్చోభూసురుండొక్కరుం
డమరెన్దర్శివ్యపునాళ। బంధుగులు। నొక్కండ్రై నరాకుండనే
సమకూర్చెన్పదునాలుగేండ్లగను।తాసామీప్యమున్చేరియున్
ఆమరెన్నిగ్గుల మొగ్గగాగ। నటనెంచన్లేనియానందముఁ 879

గీ॥ గొనుచు కోవలు ముందుకు। గూర్మివచ్చి
పెండ్లియాడినవెన్కను। విడువకుండ
తనదు లక్ష్యంబుసాధింప తానుతలచె
సతినినై తిని। పతిదంత। సతికెజెందు 880

గీ॥ అనుచు కోవలు తనచేతగొనియునామె
బాగ త్రాగించి పురివెట్టి। పడతివేశ్య
కన్నగీసతిదెసకును। కార్యమంత
జేయ। పురిగొల్పి పంపెను। ఛేడెయద్ది 881

కం॥ నీపయి వ్యామోహంబది
యేపుగనున్నదియనంగ। యిదిసౌఖ్యంబౌ
ఓపినమట్టుకుతెత్తును
నోపడతీయనుచునతడు। తూలుచువెడలెన్ 882

ఉ॥ కన్నగియున్న కోష్ఠమును। గ్రన్నన కోవలుడందు జేరగా
కన్నులగాంచియాసతియు।గౌరవ మొప్పనమస్కరించియున్
కన్నులుగానరానిస్థితి। గానగవచ్చెడు। వానికెంతయో
ఎన్నోవిధంబులస్తోత్రియజేసెను దానికి। కోశమివ్వగా 883

ఆ। వె। కూడదంచుజెప్పె కోమలికన్నగి
యామెమాటవించు। కైపువలన
అగ్గివోలెవెలిగి- యామెనుగొట్టెను
నద్దిదాసిగనియు। నమితత్వరగ 884

గీ॥ కావు కావుడంచును కేక। కలికిదాసి
వేయవినియును। రెచ్చియు వీడకుండ
కన్నగిసతి నీడ్చియు। నున్నయట్లు
వెలుపలకుద్రోసి। తాళముల్వేగ గొనియు 885

గీ॥ గనియుమంజీరములజాచి। గొనగనెంచి
సాహసింపగలేకను। చాలవెరచి
రక్తసిక్తంబు నౌచును। రామతనువు
కంపమొందుట। దేవంత। గాపుకేక 886

వ॥ అన్నివిడచి మౌనంబుగాయున్న దేవంతిని। యందు
గుంపులు గుంపులుగాజేరి వీక్షించుచున్న జనంబులంజూచి
జంకువడి యాయాసంబున రొప్పుచు। బలమంతయు నుప
యోగించి। తలుపులను బంధించి। పాదంబుల కదల్పనేరక।
కవాటంబు నానుకొని గూలంబడియె 887

ఉ॥ ఆదినమంత కోవలుని యండకుజేరగ సాహసంబునున్
పోదగునట్లు చేయకయ। పూర్తిగనుండిరి కోవలుండునున్
ఆదరి ద్వారెమందునవె। యట్టులతాబడియుండి। త్రాగకన్
వేదనతీరమద్యమును। వీడియునుండియు కన్నుప్పియున్
888

గీ॥ చుట్టుబరికింప। శూన్యంబె। నట్టిగాను
పించె తలపోటుపెద్దగా। వీడకుండె
మిట్టమధ్యాహ్నమైనను। నట్టెనందు
పలుకరింపగరారైరి। వనితగాని 889

గీ॥ దాసదాసీజనంబులు। ద్వారమునకు
వెలుపల న్రాకపోకలు। సలుపుచుండె
రెవ్వరందులేనప్పు। డిట్టెలేచి
గడియవేసియు సేవకువడిగపిల్చి- 890

కం॥ కన్నగివచ్చిన తలుపులు
నెన్నగయాలస్యమింత జేయకమీరున్
తిన్న తెరువుండనియని
కన్నెత్తియుచూడకుండ గబగబచనియెన్ 891

ఆ॥వె॥ తల్లికొరకునంద। తనయయునుండగ
గాంచెకోవలుండు। గాంచగానె
ఉలికిపాటుతోడ। వున్నట్టి తనయను
భ్రాంతచిత్త యగుచువణకుదాని 892

గీ॥ సుతను జూడంగ నడుగులు నతికినటుల
నిలువబడిపోయి। యామెచే గలుగ ప్రేమ
గాంచతనదు రూపమెనట। గానబడక
ప్రేమవుప్పొంగ భుజములు। వీడకుండ 893

కం॥ పట్టగరాకను ప్రేమయు
గట్టిగహృదయంబునకును। కాదనలేకన్
అట్టేయదు మగస్పర్శకు
నట్టిట్టయి జూచుచుండె। తండ్రిని సుతయున్ 894

చం॥ కనులను జాలువారుచును, కాల్వలుగట్టెడి యశ్రువాహినిన్
తనమదియందె, నిల్పగను, తానటుశక్తియులేక యేడ్చుచున్
గనుగొని, యెంతపాపమును, గట్టుకపుట్టితి వీవు తల్లి, నీ
ఘనమగు పాపకూపమున, కాదనలేకను గూలిపోయితే 895

గీ॥ అనుచు వెక్కిళ్ళు వెట్టుచు, నశ్రువులను
వదలు కోవలు మాధవి బాగగాంచి
ఎదురుపడకుండ చాటుకునదియుబోయి
తండ్రి కూతుండ్రు నొకటిగా, దరసిరిందు 896

ఆ॥వె॥ అదియుజాలునాకు, వదలక కోవలు
దట్టినాదువంక, నతడు నిలచు
అంచుసంతసంబు, నందియు వెలదియు
పొంగిపోవుచుండె. పూర్తిగాను 897

సీ॥ ద్వారము మూసెను- తగదని కోవలు
డందలిజనములు, నడ్డిగనియు
అందరక్షమియింప- నామెయు తలవంచి
వేదియు, దేవంతి వెంటరాగ

ధర్మశాలను మామ- తగువైన రీతిని
గట్టించెదానిలో- కరముజేర
వెడలగ। దేవంతి- వీడకముందుగ
దారి జూపుచుబోయె। దాసియయ్యు

గీ॥ కోట్లకుండెడు వారికి కూర్మితనయ
కులవధువు పాదచారియై। కూలపరువు
వీధినడువంగ గాంచియు- విడువకుండ
పురమునంతయు గగ్గోలు। పొందియుండె 898

గీ॥ ధర్మసత్రంపుయధికారి తానెవచ్చి
యాశ్రయంబును గోరగ। యద్దిగాంచి
సర్వనాశన మదిగూడె। సర్వమిందు
నేమిమిగులగలేదమ్మ। యేమిలేదు 899

గీ॥ వినగరానట్టి కార్యమే। కనులగాన
వలసివచ్చెను పురమంత పాడుబడియు
బోవుకాలము వచ్చెను పూర్తిగాను
నంచుబలికియు లోసల। కంపియామె 900

చం॥ ఇదివిని శ్రేష్ఠిదారుణము నెం యొ ఘోరమునైన వార్తనున్
మదియటుతల్పలేక యటమానియుచేష్టలు గూరిమండియున్
పదపడిదిగ్గున్నతడు బాగుగలేచి హఠాత్తుగాగ తా
వదలక పల్లకిన్త్వరగ పట్టుకరమ్మని యాజ్ఞయిచ్చియున్
901

చం॥ వదలగలేని జీవితము బాసినయట్టులవేగ పల్లకిన్
హృదయము తల్లడిల్లగను నీక్షణజేయగ ధర్మసత్రమున్
పదపడమంచు వేగ జనె వచ్చినతండ్రిని గాంచె పుత్రియున్
పదయుడునైన వానిగనె చానయు దేవతి యంతనందునన్
902

వ॥ అంత దేవంతి హృదయవిదారంబుగా రోదించుచు మాహా
శ్రేష్ఠి పాదంబులపై బడి మీపుత్రిక కన్నగి యేరూపంబున
నున్నదో గాంచుమని రోదించు దేవంతి తల నిమురుచు
నిలుచుండ- 903

చం॥ అనఘునితండ్రిగాంచి యటశయ్యను దిగ్గగబోవనాపియున్
తనువునగాయమాల్తగుల తాసును శాంతముతోడ మోమునున్
ఘనముగ వెల్గుచుండగను గారియ పెట్టెడి మానసంబునున్
ఘనుడటనిల్పలేక సుతగాంచియు కౌగిలిజేర్చె నామెనుః
904

గీ॥ కనులుమూసుక నుండిన కన్నగికిని
యెప్పుడోపోవు తల్లియు। యిట్టిమదిలొ
మెదల కన్నీటి చుక్కలు హృదయమందు
జారజూచియు। శ్రేష్ఠియుచక్క బలికె 905

మ॥ కనులన్నింపగనేలతల్లి। యికనాకా దుఃఖసంబంధముల్
గనరానీకను। నేనుపుత్రునిగ। నిక్కంబిందుపిండంబులన్
అనియంబున్నిట పెట్టగాదగుదు। నీవంచున్మదిన్నమ్మియే
గనుగొంటిన్నిట। రెండుమార్గముల। నీకాంక్షన్ని కన్తెల్పనో 906

మ॥ నినునేగొంచును। బోయినాగృహమున న్నినుంచివ్యాపారమున్
గొనిరాజిల్లగ। నెంచినాడ। పటుకాకున్న న్నిలన్సర్వమున్
జనియు న్రాజునకప్పగించియును। నేసన్యాసము న్బూనెదన్
గొనుమా నిశ్చయమేదొ మదినిన్నో రెన్నొటుండునో 907

సీ॥ కన్నగిగాంచయు- కన్నతండ్రియునటు
పలుకంగ వినియును- పలుకకుండ
కనులుమూసుక నుండి- కాసంత యోచించి
నీవుపల్కినదెల్ల- నిక్కమగును

మీదు రెండ మార్గమెంతయు మేతాను
శ్రేయస్కరంబునై- చెలగునద్ది
మెట్టినింటిని వీడి- పుట్టింటికేగుట
కిచ్చగింపకయామె- యిటులబల్కె

గీ॥ కన్నులశ్రులుగారగ, కన్నతల్లి
గర్భమెంతయో పుణ్యంబు, గాంచెనమ్మ
వంశములు రెండు ధన్యంబు, బడసెనమ్మ
నాదుదుఃఖంబులన్నియు, నన్నువీడె 908

గీ॥ శాంతిలభించేతల్లిరో, జాలునాకు
ననగ, కన్నీరుగార్వాలై, యందుగార
ఆమహాశ్రేష్ఠి, సన్యాసమందు కొనగ
యన్నియేర్పాట్లుచేయగ నాజ్ఞయిచ్చె 909

సీ॥ తనమదినుండిన- ఘనమగు కోర్కెయు
ప్రభువులకీరీతి- ప్రాసిబంపె
నాదు కోశమునంత- నీదరిజేర్చితి
వర్తకుల్చితికిన- వారిబ్రతుకు

బాగుజేయుమటంచు- వ్రాశియు మాసొత్తు
వంశంబు చరితంబు- వదలకుండ
మాధవి కోశంబు- మాయతోలోగానె
దానిగైకొని- వేగద్రావినంత

ఆ॥వె॥ వర్తకాభివృద్ధి। బాగుగజరిపించి
స్వర్గమూను శ్రేష్ఠి। చల్లబరపు
అందుమీదవచ్చు। నాదాయమునవింత
వారికిచ్చి బ్రతుకుదారి జూపు 910

చం॥ అనుచును వేడిరాజు। తనదానపు పత్రము। పంపి। వెంటనే
గొనయధికారమంతనిట। గూర్పుమునొక్కనిబంధముక్తునిన్
ననునొనరింపుమంచు వినయంబున। పంపినదావిగొంచునున్
గొనుక్షణమందెనొక్కనిని। గూడగనాయధికార మందునన్ 911

ఉ॥ పంపుచురాజు। లేఖనటు. పంపెనుశ్రేష్ఠికి దానిజూచియున్
తెంపునజేసుకొన్న తపధీగుణమార్గము। నింతవీడకన్
పంపినశ్రేష్ఠి సూచనను। బాగుగకోవలు। తండ్రికోశమున్
సంపదయంతగైనగ చానయు మాధవి కొయ్యబారెగా 912

గీ॥ ఏదియంటని యోగిగా। నింతయయ్యిన
పలుకకుండగనుండె। కోవలుండునందు
గృహమువీడి మహాశ్రేష్ఠి। కోర్కెదీర
దానధర్మంబు లెన్నియో। దగినరీతి 913

కం॥ చేయుచులెక్కకు రానటు
బాయక జనమంతరాగ। వర్తకవిభుడున్
బాయగ కావేరీపురి
తోయములటదాట తానుతోతేరంగా 914

గీ॥ వేషభాషల వీడియు। వెడలిపోవ
తానుకాషాయ వస్త్రముల్తగునటంచు
వేగధరియించి వారికి వినతిజేసి
పడవనెక్కెను వర్తక। ప్రభువునంత 915

ఆ।వె। వీడుకోలునివ్వ। వీడకనగరంబు
నంతవిడువకుండ। యంతవచ్చె
ప్రేమపాత్రురాలు। ప్రియపుత్రిక
కోవలుండుతక్క। కొరవవారు 916

వ॥ వచ్చి వీడ్కోలు జేసిరి। దేవంతి మాత్రము వచ్చి
ప్రణామంబుజేసె। చేలమ్మ జనసందోహంబున నిలువ
బడియుండె 917

కం॥ చిరపరిచిత కావేరీపురి
తరలినయట్లందుబాధ। తానునుదవిలెన్
పురివదలిన మాసాయిని
పరికించియు యన్యభావ। భావనతోడన్ 918

కం॥ ఎక్కడ విన్నను। రాజును
నిక్కడ జేరుటయె తడవు। విందునజేరన్
అక్కలికి వేశ్యకిందున
యక్కజమౌశిక్షవేయ। ననియెదుచర్చల్ 919

గీ॥ శిక్షబడవలె మాధవి। జేరుగర్వ
మంత। పోవలె కులసంప్రదాయమంత
పూడ్చుదానికి। శిరమును। బూనిగొరిగి
గార్దభంబును నెక్కించి। కట్టిదాని 920

కం॥ మణిమేఖల కొరకై యట
వనితయుయేదైనగాని। బాయకజేయన్
గొనదట వెనుకంజయు। మరి
మనమున వేశ్యంపుభావ। మందియునుంటన్ 923

గీ॥ రాజప్రతినిధి నాకట్టియోజసల్పి
జాలిగొలుపంగ యెంతయో చక్క-తెల్పి
తాపతివ్రతభావంబు దగులువడుట
మనసుకెక్కెడునంతయు। మమత గొలుప 924

సీ॥ తనవ్రతాచారంబు- తగుపైనతీతిని
మాటి మాటికిజెప్పి- మానినిపయి
గలుగనపోహాయు- కామినిమాటలు
విసిపించెనందున విడువకుండ
ఏరీతిగానైన- నెంతయు కార్యంబు
సాధించుకొనివచ్చె- చానయామె
ఆకారణంబున- యావేశ్యకాంతయు
క్రమము తప్పక రోజు- గనగబోయె

గీ॥ కోవలుని పట్ల ప్రేమయు। గూడియుండె
పరపురుషమదిలోనను। వరలచేయ
తుండె। తనకున్న తెలివిని గూడియామె
దానికవకాశముండిన। దానిగొనగ 925

వ॥ ఏల జంతు గొనవలెయుని యామెతలపోయుచుండె 926

చం॥ దినములునట్టులే గడువ। తీర్చినపాచిక యద్దివెంటనే
గొనియెను। తన్నెపీడగను। కొంచెముమార్గములేక దానినిన్
గొనగను। మానసము గూడగబేదము। నామెయుండగా
వనితనుబొందుకోర్కెయది బాగుగమించగ నాతడెంతయో
927

ఆ॥వె॥ పొందుగోరుచుంట- పొందియుభీతియు
వేశ్యసతికి మదిని భీషణంపు
మదనమెంతొ జరిగె మహిమయందు
రాజుకు। ప్రతినిధినటవదలి। పరుగులెత్తి 928

కం॥ వచ్చియు కోవలుహత్తుక
నచ్చెలువయు। కోర్కెదీర। నరసుఖమందున్
ఎచ్చటజూచిన నస్పృహ
హెచ్చెను భయమదియు। మించె। యెంతయుమదినిన్ 929

ఉ॥ కన్నగినుండి, కోవలుని, కాంచనభూషణ ద్రవ్యరాసులన్
క్రన్ననగైకొన న్గలుగు, కాదనరానిది తోషమూనె, తా
నన్నియుగూలద్రోసియును,వర్తకశ్రేష్ఠుడునొక్క మాటతో
అన్నియుగూలద్రోసెనని, యామెయునెంచెనునిష్పిహాయయై 930

గీ॥ అగ్నిసాక్షిగ పెండ్లాడి, నట్టియామె
వేశ్యకాకుండ సతిగనవశ్యముండె
సాక్ష్యమింతయులేదయ్యె జనులునిందు
నెట్లునమ్ముదురని మదినెంచియామె 931

మ॥ మణిమంజీరములున్నతీత్వము నిటన్మన్నించు సాక్ష్యంబుగా
గొనగాన్తానుతలంచి,మాధవియు,తాగూడంగవాంఛించుచున్
వనితారత్నము కన్నగీసతిని, తాబాయంగనేచేయ, తా
ననునెట్టన్నపుడవ్వి కోవలుడు, తానుస్త్రీయగా బోవుటన్ 932

వ॥ జూచినదిగాని, తనకోరిక తీరకపోయె, యేవిధంబున నైన మణిమంజీరంబుల బొందనిశ్చయించె యందుతన ప్రాణం బులు పోయినను సంతోషంబని నిశ్చయించె 933

సీ॥ ఇంద్రోత్సవంబులు- నెంతొవేడుకజేయ
పట్టణంబంతయు- బాగుపరచి
చోళదేశాధీశు- పాలితమౌచును
కావేరీనగరంబు- కలుగనుండు
రాజధానిగయద్ది- రాణించుచుండుట
యుత్సవంబులు- నెంతొయుత్సుకతను
నూతన వధువునే రీతిసింగారంబు
జేసిడి నారీతి జేసిరందు

గీ॥ నాట్యమాడెడువారలు। నగరమందు
యైంద్రజాలికులెందరో। యందుజేరె
కవులుగాయక పండితబ్రువులువచ్చి
పురమునందుననుండిరి। పూర్తినిండి 934

చం॥ పతియిటువచ్చి పట్టణము। బాయకనుండుటజేత। నింకనున్
అతియగు వేశ్యవాడలిక। యన్నియు మానెడునందువార్తలున్
సతతమువచ్చె। వర్తకులు। చక్కగవర్తక మెంతో వృద్ధినిన్
మతినిడి జేయునంచునట। మానవారు తలంచుచుండగా 9?

మ॥ వెలయాంద్రందరు।పై భవంబులతో।నవ్వటన్మహాగర్వమున్
వెలయింత్రంచును।రాజువచ్చియును।తావేశ్యాగృహంబందునన్
మెలగన్నుండెడి।రత్న భాగ్యధనముల్మెలంచుతా లాగియున్
వెలయాంద్రన్నట గర్వహీనులుగ। తావేగంబుచేయించుగా 936

గీ॥ వేశ్యలందరు నంతయు వినియువారు
ధనమునంతయు। బూడ్చిరి। ధరణియందు
పురినివీడియు కొందరు బోయిరపుడె
నాల్గురోజుల పతియును। వెళ్లునచట 937

కం॥ అనియనుకొను చుండిరినట
గనగనుపద్రవము। నొకటి। గ్రక్కునవచ్చెన్
అనుకొననిరీతి నడియటు
ఘనముగ పొంగుచునువచ్చి। కాఠిన్యమునన్ 938

ఆ।వె। పొంగిపొరలినదియు। పూర్తిగ। రాజుకు
స్వాగతంబుపలుక। ప్రబలముగను
అందుజేయబడియు। నత్యంతశోభతో
వెలయుజేయునన్ని। జలముగలసె 939

కం॥ బీదజనంబుల గృహములు
నాదరినుండుటనునవ్వి। యందునగలసెన్
ఏదరిగానక వారలు
నాదరిహాహారవంబు। లందరుజేయన్ 940

సీ॥ నారీమణులగూడి: పూరుషులెందరో
నటవిహారంబులు- నందుచుండ్రు
అట్టిదిజనులెల్ల- నందు లేకుండ
నిర్జనంబౌచును- నెనయుచుండె
ఇంద్రోత్సవంబుల- నెనయంగ వెలసిన
స్వర్గంబు- నేటిలో జక్కగలనె
వెల్లువజూడంగ- వేకువఝామున
జనులుగుంపులు గూడిజనుచునుండె

గీ। కోవలుండును మాధవి। గూడిబోవు
గోర్కెవెలిబుచ్చ। మాధవి। కోడెత్రాచు
భంగిబుసకొట్టి। నీకేతి బలికెనద్ది
బ్రతుకుకది యొక్కటే। తక్కువయ్యెనాకు 941

చం॥ వరదలలోన నుండినట। బాయని యశ్రులగొట్టు గొంచునున్
సరగునబోవనుంటినది। చక్కగబోయినవారె భూమినిన్
కరముసదృష్టవంతులుగ। గాంచిరివారలు సానుభూతినిన్
ధరదురదృష్టమంతులిట।దాటినమండిన నొక్కటేగదా 942

గీ॥ వేశ్యపల్కులు వినియును। వీడెనతడు
సహనమంతయు। రెచ్చియు। చానజూచి
బల్కెపురుషుండు స్త్రీకియేపాటునైన
జేయరానట్టి దానిని జేర్చినాను 943

సీ॥ నామామగౌరవ నాశంబుజేయగ
వైభవంబును వృత్తివదలినాను
నీకొరకిందున నేనవహేళన
యపకీర్తి యెంతయో నందినాను
వంశప్రతిష్ఠకే- బాయని మచ్చను
జేకూర్చితృప్తిని- జెందినాను
ఉన్నదంతయు- నిచ్చియున్నను నికును
తృప్తిని జేకూర్చ తీర్చలేను

గీ॥ వేశ్య వినియంత నీరీతి, వేగబల్కె
యెన్నొమృష్టాన్నములు నుండి యింతివుప్ప
లేకపోయిన, దేవుడనేక(మైన) భంగి
సుందరాకృతిజేసియు జూడప్రాథ 944

గీ॥ ఇంతలేకుండ జేసిన యేమియౌనొ
పతియునుండియు రాజ్యంబు బడయకున్న
పేరుతోడుత నేమౌను, వేశ్యయింట
పెరిగి, వధువుగా నేనిందు బిలువబడుచు 945

వ॥ ఉన్నను నన్ను, సతిని పిలుచు వారు లేరు గదా 946

ఉ॥ ఎంతయొ ప్రేమజూపినను, నేనిటగుండెను కోసిపిడకన్
పొంతలజేర్చి పెట్టినను, పూర్తిగ జీవితమంత మీకునై
యంతయుధారవోసినను, నయ్యెయొనాకొరకింతత్యాగమున్
ఎంతయుజేసినాననుచు, నిప్పుడుబల్కితివిద్ది త్యాగమే 947

వ॥ అని మాధవి యనవిని కోవలుండు 948

గీ॥ నీదుప్రేమంవు విలువయే, యెంతదైన
నాదుహృదయంబు, శాంతినియందలేదు
అనగనౌనౌను, శాంతిని యందలేదు
యేమిచేయగలారము, నిందుమీకు 949

ఉ॥ ఉన్నది శ్రేష్ఠికూతురట। యూర్వశివోలెను। దేవకన్యయై
మిన్నునమండి భూమికిట। మీకొరకై దిగివచ్చి। నేనునున్
కన్నులకింద దయ్యమగ। గానగవచ్చితి। లోకమందునున్
ఎన్నగవచ్చుహీనగుణ। మెంతయుబొందిన దాననంచునున్
950

కం॥ కన్నీరుగార కన్నుల
యెన్నడులేనట్టి। కోపమెంతయుగలఁగన్
ఉన్నను। మాధవి ముఖమును
కన్నులగాంచుననుండ। గలిగెను దయఁయున్ 951

ఉ॥ కన్నగిపైన యీనతియకారణ ద్వేషమః నీవు। బొందగా
ఉన్నదియేమి యామెదెస। యుత్తమమౌభవనంబునీకునున్
ఉన్నది।యన్నిహక్కులును।నూడగపాపమునామెదిక్కునున్
మన్నన గాంచలేక, సతిమానిని వీడియుబోయె మాధవీ 952

ఉ॥ ఔనిట। పాపమానతిని। యుండగనివ్వక। వెళ్ళగొట్టగా
కానిదిచేయనేల। మదికాంతతీనీవును। నుంగవచ్చుగా
దానదయార్ద్రశీలురయి। దాసినినీభవనంపు రాణిగా
పూనియుజేసినాడవది। పూర్తిగనుండునె। రాజురాగనే 953

ఆ. వె. నాదుగృహము ధనము, నంతయులాగి
వెళ్ళగొట్టనుండ, వీడిపోయి
వీధులందునేను, విడువక నుందునో
దేశమీడిపోయి, తిరుగవలెనొ 954

చం॥ అనియనిపల్కి మాధవికి, యశ్రులు కన్నులగార, భీతియున్
గనుపడ, నామె మోముగని, గ్రక్కున కౌగిలిజేర్చి, యిట్లనెన్
మనమున నుండగావలయు, మాటిది గాదిట పిచ్చిదానివే
ఘనడగురాజు నీగృహము, కాదనినెట్టిననెట్ట వచ్చుగా 955

గీ॥ కానినానుండి వేసును, గాదుజేయ
వంశగౌరవమందున వైభవంబు
పైన, యభిమానముండెడు, బాయకుండ
యట్టిగర్వంబుతోడు యానాడుజంప 956

వ॥ ఉద్యుక్తుండనైతి యేనాడు నాభార్య కన్నగిని యింటి
నుండి వెడలించితినో యానాడే యన్నివిలుప్తంబయ్యె
యికనీవీనాకు మిగిలియున్న దానవు 957

కం॥ నేనిక నాలుగు రోజులు
కానగనిట నుండుదాన, కావునయనుచున్
మానినమాటలు రాకను
దానినిగని కోవలుంచు, తడయక బల్కెన్ 958

చం॥ భవనము గైకొనున్దనము బాయక పుచ్చుకొనున్గదా, మదిన్
అవగతమయ్యెనిదునిక, యంపునుపట్టణమందునుండియు—
భువినినుగూడియే వెడలిపోవుదు పట్టణమీడి నంచునున్
అవివిని వేశ్యకాంత, యిటులాడెను, నెక్కడజేరగావలెన్
959

సీ॥ మనమిద్దమెయ్యైన- గొనియును భిక్షంబు
బ్రతుకంగ వచ్చును- విధియటంచు
మణిమేఖలను వెంట- మనమునుగైకొని
పోవంగ దస్సులు- పొదివిచుట్టి
నాకూతుగొనిపోయి- నావిధంబున వేశ్య
కమ్మంగ నేనేమి- గనెడుదాన
అనవినా యోచించి- నాకోవలుండును
దాటయుపాయంబు- తరుణి చెప్పుమ

గీ॥ భవనమంతయు పోవంగ, బాగమనము
చిన్న గృహమును గైకొని, చేరుదవుట
నీదు దరినున్న ధనమది, నిందుపొదుపు
జేయచాలించు మనగను, శీఘ్రమనియె 960

కం॥ దానిని గైకొన, రాజును
బూనియు వేశ్యకును శిక్ష, పొందగజేయన్
గానగరానిది లేదిట
పూనుడు, సతులందు రాజు పొందెడు ప్రేమన్ 961

కం॥ పతి యెడనపచారంబును
సతివిసమును పెట్టకున్న, జాలడు రాజున్
సతికినిదండన జేయగ
నుఱియందుననుంచుమీపు, మానకయనగా 962

సీ॥ మాధవి మనసులో- మరిగెడు మాటయు
కోవలునకునింత- తోపకుండె
అటుపైన యేమైన- నామెయుచెప్పునో
యనుచునునాతడు- సతివజూచె

పెదవియు కదుపక - వినువీధిజూచుచు
నున్నట్టి మాధవి కన్నులూర
భయముతో ముఖమంత - పాలియుబోవంగ
పెదవులు వణకెను నదటుతోడ

గీ॥ హృదయమంత ద్రవింపగ యింతజూచి
ప్రక్కజేరియు కోవలుడక్కలికికి
తలనునిమురుచు భయమేల, తరుణినీకు
కఠినశిక్షను విధీయింప గనడురాజు 963

ఉ॥ ఎంతటికోపమున్న, పతియింతటిఘోరపు క్రూరకార్యమున్
సుంతయు నొప్పదామనసు, చూడిటుజ్ఞాపకమున్నదే మదిన్
అంతటిగొప్పదౌసభలో యందరు జూచుచును దయందునన్
కాంతరొగౌరవంబు నటుగంటిమి నుండును పాను భూతియున్ 964

గీ॥ సంఘమందున దోషిని, చానకాని
చెడ్డయో మంచియోనిట, జేసియుంటి
తరుణి కొరకొచు త్యాగంబు, దానిఫలము
కొంతయైనను లేకుండ, కాంతబోదు 965

చం॥ అవసరమైన నేనెఱని, యంత యురాజుకు విన్నవించెదన్
భువినిటు ప్రేమకు స్థానము బొందినకట్టిది, యిందునొత్తునున్
అవగతమౌనటు బ్కదురజాలదు, ప్రేమ, యనంత విశ్వమం
దవహితమౌచు నడ్డుగనరాకను, పోవుచునుండు నెప్పుడున్ 966

గీ॥ సంఘమెంతయు వృక్షంబు చక్కఁబోలి
నిడనిచ్చుచు, వృద్ధియై, నెగడుచుండు
అవధిదాటియుబోలేదు, నద్దిగా
ప్రేమయాకాశమంచున, విడువకెపుదు 967

కం॥ నేనును యాతాశంబున
గానగరానట్టులందు కడువేగమునన్
పూనికబోయితి, భయమును
బూనను, నోరమణియెందు, పూర్తికనికనున్ 968

ఉ॥ కోవలుమాటలున్వినుచు, గూడిముదంబును, వేశ్యకాంతయున్
ఆవడినిల్పు, కాంత, పనియప్పుడు యెప్పటియట్లరాగ, యా
కోవలుగాంచి, నింకనిటగోరి విహారము, నాకాసంబునన్
నీవునుజేయుచుంటివిట, నిక్కపులోకము దానికింతయున్ 969

గీ॥ సుంతపొంతన కుదరదు। మీదుహృదిని
యెంతయును దాగమున్నను నాదుశత్రు
గణము। రాజును జేరియు। గనియువారు
పన్నకూతురు మాధవి బ్రతికియుండ 970

ఆ। వె। పురమనిందునిపుడు। పూర్తిగదానిని
యురికి పంపకున్న। యూరునాడు
చెడునటంచుజెప్ప। జేరెనె విస్మయ
మిందు మిమ్మునేను। నిట్లుజెప్ప 971

కం॥ పురమునసుండెడి వారలు
సరగుననిట్లాడుచుండ। జాలగవింటిన్
ధరశ్రేష్ఠియు సన్యాసము
త్వరగైకొనె। దానిగొనియు। తప్పకవారన్ 972

గీ॥ పన్నపైనుండు। క్రోధంబు పన్నజావ
దానితీర్చుకొనంగను। దారిలేక
నాదుపైనింత పగయును। నింతపోక
తీర్చుకొనగను తలచిరి। తీరికగను 973

ఉ॥ మౌనము బూని। యోచనను। బూనియు పట్టణమీడి నేగగన్
బూనెభయంబు।నంటకును। పొందెభయంబు।ముందునుయియున్
గావగవెన్కగోతి। యెటుగానగరాదట బోవుమార్గమున్
దానమునీవునేను। యిక। తప్పకయీనది నీటమున్గుతే 974

చం॥ శరణము। వేరుదారియిక। బానరొకానగరాదు। నింకిటన్
కరము సుఖప్రదంబగును కామినినామణిమేఖలాఖ్యనా
ధరణి సమంపుశాంతి నిటదాలిల్చిన కన్నగి చేతపెట్టినన్
వరబెడి నింకనీపు। నీట। పట్టగగోరెడి కార్యమంతయున్
975

గీ॥ ఏమి మాట్లాడకుండిన। యింతిగవియా
క్షణము యోచించి। నాతోడ మునిగిజావ
సిద్ధపడవిట। నీరాత చేరునట్లు
నట్లెయనుభనించుమునను। నతివయంత 976

కం॥ సౌమరి। యసమర్థుకునగు
నామనుజుని గట్టుకొన్న। యతివయుధరలో
ఏమనియడుగక। కష్టము
తీమాడ్కిని యనుభవించు। నెప్పుడు విడకన్ 977

ఉ॥ వారధూటి పల్కులవి। బాణము పోలికవచ్చి నాటగా
జారుడు। కొన్ని వర్షములు। జారకమున్నదిదే సమస్యపై
వీరుడు। నొచుకత్తిగొని। వేగమచంపగబోయె। మాధవిన్
మీరినకోపమంది। నిటమించిన నిప్పులవోలె కన్నులన్ 978

గీ॥ మెరయచురచుర జూపుతో। తరుణిజూడ
పెదమొగంబుగ గూర్చుండి। పడతియున్న
అట్లు నిట్లును తచ్చాడి। యతివదరికి
నేనశక్తుడనంచసి నెంచినావె 979

ఆ॥వె॥ వీరుడైనవాని। కూరిమిభార్యకు
నురియుదీయునంచు। నురకదేల
అనగ నిన్నునురిని గొనితీయువాడను
లేదుపిచ్చిభయము నేడదేల 980

గీ॥ పిచ్చియో రోగమో నోటవచ్చినట్లు
ననుడు। నేనునుచచ్చిన। యంతమీద
కన్నగిని గూడుహాయిగా మున్ననాదు
శక్తిలేమిని మాధవి। చావలేదు 981

వ॥ శరీరంబున ప్రకోపించిన రోగంబువలననే మరణించెనని
పల్కుడు 982

గీ॥ లేనిచావును నూహించి, చాననన్న
యిరుకుననెట్టి గోరియు, నిట్లునాడ
నాదుప్రాణాలపై యాశ, నాకులేమి
నీదుప్రాణాల కొరకునై, నేనునుంట 983

గీ॥ వదలినిట్టూర్పు మాధవి, వద్దులెండి
యూకదంపుడు మాటలనేకమార్లు
వినియుంటిని క్రొత్తగావినెడిదేమి
మనసునుండిన మార్గంబు, గనకయున్నె 984

కం॥ ప్రాణముల మీద మోహము
బూనియునిటనున్నవేగ, పూర్తిగ, మీరే
దేని, యుపాయము మదిలో
గొనకనిట నుండువారె, గన్ననజెప్పుతీ 985

ఆ.వె. తెచ్చిపెట్టికొనిన, తేరయౌదుఃఖంబు
వెడలగొట్టనేను, వేగజేయు
నాయుపాయమింత, నడలకచెప్పుము
నీడుకొరకు నేను, చేతునద్ది 986

చం॥ నిశితముగాగ। కోవలువినీతిమతిన్గని। మెల్ల మెల్లగా
విశదముచేయగా జనియు। పీడకహస్తము నాభుజంబునన్
కుశలముపొందనుంచియును। గూడెనుపాయమునద్దిజెప్పెదన్
విశదముగాగ యంచనగ। పీడక। కంఠము నాస్వరంబునున్ 987

వ॥ ఆందోళన వలన స్వల్పంబుగా వణకె 988

సీ॥ ఏమియులేదిట। నిందువ నేనును
కొన్నిరోజుల కోరకిన్ని చెపులు
సోదరి కన్నగి- శుభ్రంపు కళ్యాణ
మంజీరములు తెచ్చి- మంచిగానె
నీదుభార్యనటంచు- నెరుగంగ నెల్లరు
గుర్తుగనవ్వియు- గూడియుండ
తెలసినరాజును- తిన్నగనన్నును
నేమిజేయంగ లేడునిద్ది నిజము

ఆ।వె। బాగుపడినస్థితియు। పదపడినవ్వియు
నిచ్చివేయవచ్చు। నీదునాజ్ఞ
వానిదాల్చుహక్కు। బాగుగనాయదె
యయినమీదుమాట యవనిదాల్తు 989

కం॥ ఏమియు పలుకని కోవలు
నామెయు నొకనిముసముంచి, యంతటయతనిన్
ఏమంది నేను జెప్పిన
దేమియుమదికెక్కలేద, నింతయుననుచున్ 990

ఉ॥ లాలనతోడహస్తము, విలాసముతోడుత చేతగైకొనెన్
బేలయుడగ్గరన్జరిగి, లేగముద్దిడి, యుత్సవంబునన్
కాలికియవ్విదాల్చియును కాదనకుండిక, మీదుప్రక్కనే
చాలగనేను రాగయిట, చక్కగమీదగు కీర్తిపొంగదే 991

ఆ, వె, ప్రేమయనగనేమొ, వివరంబుగానిందు
చెప్పుకొనెడు, వీడకప్పుడిందు
ఒక్కపనిని మీరుచక్కగ సాధింప
కున్న నేమియగునో మిన్నకుండె 992

కం॥ అనియును మాధవి మౌనము
గొనగను నదిగాంచివేగ, కోవలుడందున్
వనితను గనుగొనియిటులనె
గొనిరమ్మట పానపాత్ర, కోరికతీర్తున్ 993

గీ॥ బాగ త్రాగించు। నీదగు ప్రాణములను
నిలుప। కన్నగి ప్రాణము ల్దులుపుటకును
భయము లేకుండునట్లుగ బాగనన్ను
నిందు ప్రోత్సాహపరుచుట। పొందగాను 994

గీ॥ నాకు ప్రాణంబులేలను। మీకు చెప్పు
నట్టి మణిమంజీరములవ్వె। యందజేయు
ఆమె ప్రాణముల్బోవంగ। నపుడెరాజు
నాదుజీవంబులుంచునె। యవనియందు 995

ఉ॥ ప్రాణములున్నదాక। మరిబాయదు తానధికార మింతయున్
తానన। యౌనునెందుకిట। తానును డీడును। శక్తిహీనుడన్
ఏనును। సోమర్పిరికి। నెందునుగానను సత్యమిందునన్
తానటనవ్వి। తిట్టిపియు। తథ్యమునన్నెగ త్రోయలేవుగా-
996

గీ॥ ఏనుజీవిత మంతయు। ఓ క్లైతిట్ల
మయము మార్చివేసితి। మానినియిక
ఏమిసామర్థ్యమున్నది। యింకనాలొ
యయిన నొకసారి జూపింతునద్ది గనుము 997

ఉ॥ చాలగ త్రాగితూలుచును। చానయు కన్నగియున్న సత్రమున్
మేలనిపానపాత్రగొని। మెప్పును బొందగవేశ్య దగ్గరన్
చాలగజీర్ణమైనిలచు। సత్రపువాకిట మున్నునెందరో
ఏలనుకుండ। పెట్టగను। నెంతయుతృప్తిని బొందిపోవగా 998

వ॥ ప్రసిద్ధిం జెందు సత్రంబు మహాశ్రేష్ఠి నిర్యాణానంతరంబున
జీర్ణంబై శిధిలావస్థ జేరెనొక్క వృద్ధ సేవకుండు దానిఁ
వీడలేక కాచుకొనియుండె. 999

గీ॥ తప్పత్రాగియు। కోవలు। దప్పుడందు
మురుగుకల్లుతో గూడెడు। మురుగుబాన
వోలెనుండెడు। కోవలు డొప్పుగాను
నోటికిందవచ్చినట్లుగ। పాటుపడుచు 1000

కం॥ వచ్చెడు యజమానినిగని
యచ్చోటనె నిలచిపోయె। యాశ్చర్యమునన్
అచ్చపలుడు మత్తులోపడి
యచ్చోటికివచ్చె వెంటపరిచారికలున్ 1001

గీ॥ వెంటనుండగ వచ్చియు। విసురుగాను
యెవడురా యిచ్చటనునిండు। శ్రేష్ఠియు
ఉన్న। దానినివేగమే। యుండనీక
గెంటు। యెవరిట నీచోటునంబురాదు 1002

గీ॥ సత్రమిదినాది। నాతండ్రి। చక్కగాను
కట్టినాడిట। నొకడనే। కరముమీద
నుందునంచును। కేకలు। నూరుమ్రోగ
యడుగులేయుచు। ముందుకు। నడచెవేగ- 1003

ఆ।వె। భయముతోడ ముసలి। వణకుచు చేతులు
కట్టుకొనియు నిల్వ। నట్టైనతడు
మరల మరల యడుగ। మానిన చెప్పక
మునలివానిగొట్టి। ముందుకొచ్చె 1004

కం॥ ఎత్తినచేయియు దించక
నత్తరి చీడీలమీద లడచెడు దానిన్
క్రొత్తగ మునివసనంబులు
మొత్తము ధరియించిరాగ। మూర్ఖుడునందున్ 1005

కం॥ చేలను గాంచియు, చేతిని
చాలగనటుదించి యతడు, సంభ్రమమెసగన్
ఏలను వేశ్యలవీధికి
చాలన్నను దెచ్చినారు, చవటల్, ముండల్ 1006

ఆ.వె. ఇదియుతండ్రికట్టి, నెనసెడు సత్రంబు
కాదటంచు నతడు వాదుకడుగ
సత్రశాల యిదియు, చక్కగ మీతండ్రి
కట్టజేసినాడు, సిగ్గెమీతండ్రి 1007

సీ॥ పూజ్యుడుమీతండ్రి- పొందిన పేరుకు, కీర్తికి
నెటుకళంకమురాదు- నిటులవినుము
పుణ్యాత్ములుండెడి- పుణ్యంపుఛాయలో
నిలచినపాపము- తొలగిపోవు
అదికారణంబుగ- వదలక నేసిందు
వచ్చిపోవుచునుండు నిచ్చతోట-
మిద్దిగుడ్లతోడ- త్రాగుడువలననునందు
వ్యంగ్యంబుగానందు- పలుకుమాట

గీ॥ నిలుప మునిముని నవ్వులు। నెనయజేసి
వికదహాసంబు జేసెను। వీదకుండ
అంతులేకుండసాగెను। యతని నవ్వు
తూలదేహంబు పట్టగ। చాలనతడు 1008

చం॥ విదలిచి। నాడువారి। నట। వేసియునుండెడి పీటపైననున్
వదనగ సత్వమంతయును। బాగతనంతనదగ్గు। మించగా
ముదితలు సేవచేయగని।మూర్ఖతొరొప్పుచుపానపాత్రనున్
కుదురుగనింపితెమ్మనుచు। కోరగదాసియు। పర్వుతీసియున్
1009

కం॥ దాసీ లిద్దరు పాత్రల
గాసియుపోవంగనందు కరముల చాపన్
దాసియు దేవంతియుమన
మే,సహియింపలేక। నెంతయుత్వరతో 1010

గీ॥ జలముతెచ్చిన దేవంతి। వలదుజూచి
ముసలినొకరు। చేలమ మోము జూచి
బెదరుదృష్టిని తనవంక। వదలకుండ
నిలుపజలములతోడను। గళము తడుపు 1011

మ॥ తరువాతన్మధుపాత్ర గై కొనుము। నంతలీరునంచిప్పుడున్
త్వరమా అమ్మయి గోరెమిమ్మనెడు దేవంతి న్గనెన్మోటయున్
వదలన్జేయగ।పాత్రలాగుకొని। యున్భావంబునశ్శంకయున్
దొరలన్జేయక। తృప్తిగా జలములన్ద్రోసిళ్ళతో త్రాగియున్
1012

కం॥ జలమూలు మిగిలినవాటిని।
తలపై బోర్లించుకొనుచు। తామును పాత్రన్
అలగియు పారగవైచెను
కలకలనవ్వుచును వారిగాంచియు బలికెన్ 1013

ఉ॥ చూచితె।యామ్మయున్నిపుడు। చోద్యము మేల్గొనుచుండె।దాపినే
జాచితిపాత్రమద్యమును।చాలగబోయుడు। బోయకున్నచో
ఓచెలి। నీటినిన్నొసగి। ఉత్తముజేయగజూడనేల। నా
కిచరితంబునచ్చదిక। యింతకుచచ్చుటొ చంపుటోయిక
1014

ఆ।వె। నన్నుమత్యపెట్టి। తిన్నగమీచేత
నౌనె యేదొయొకటి నెనుతేల్తు
అనుచు కోవలుండు। నాగదినిండంగ
నోటికొచ్చినట్లు। నూటివాగె 1015

కం॥ చేలమ యెదురుగగూర్చొని
ఏలను చచ్చుటయు, చంపు పేలను నిందున్
చాలగచెప్పగరాదొకొ
చేలమయన, కోపమెంతొ జేరెనుమదినిన్ 1016

కం॥ పరిచారిక చేతులలో
వరలెడు మధుపాత్రలాగి, పదపడియందున్
సరగున చేలమవైపుకు
గురిజేసియు చూపునందు, కోవలుడనియెన్ 1017

ఉ॥ వైరమునీకు మాధవికి, వచ్చెనె, యందుకె కన్నగీసతిన్
చేరియు మౌని వేసమున ఛీయిటు తార్పుడు వృత్తి బూనితే
నేరపుమీర సంచునటు, నిక్కము బల్కినరీతి, మద్యమున్
చేరిచెనోటికిన్నతడు, చేలమయిట్లనె బొగ్గుమాడియే 1018

గీ॥ వజ్రమౌనిని విజ్ఞులు, బలికెవరెట
నాదుతార్పుడు శాస్త్రమే, మీదుమిగిలి
ఇపుడు వేదాంత శాస్త్రమై యెలసె[శ్రేష్ఠి
యనుచు పలికిన వినియును ననియె[శ్రేష్ఠి 1019

గీ॥ నీవుజెప్పిన దెల్లనునిక్కమిదియ
యట్టిశాస్త్రంబు నేర్చియే, తత్త్వమంత
జీవితములోన యెరిగితి, చేలమత్త
ననగవినియును చేలమ, ననియె నామె 1020

చం॥ ముసిముసిరవ్వులున్నగుచు ముస్నగమీమది, యేమితెల్పనో
పసదగుతత్త్వమంత, నిటబాగుగనే వినగోరి తిందునన్
కొనరగలేను నేననగ గూర్చొనితీవిగ కోవలుందున్
కొనరగనేలయత్తనిట గూడిన, జాతిలో స్త్రీలబేదముల్ 1021

చ॥ పురుషునినాశనంబునిట, బొందగజేయును, చంపునింకనున్
అరయగనెన్నియో యనుచు,నాపియుకన్నగిమెట్లనుండియున్
ధరనట, జేరుచుండగను, తద్ఘనమంజిరనాద మెంతయో
వరలగనందుగాంచెనట, వర్తకముఖ్యుడు, నామెనంతయున్ 1022

కం॥ గనుగొని దేవంతినియట
వివిపించగనేల, యింటి విషయములిందున్
అనఘుని లోపలకునిక
గొనిరమ్మిక నీవననియు కోమలవెడలన్ 1023

ఉ॥ కన్నగి వైపుజూడగనె, కాంతుని గుండెయు లిప్తమాత్రమున్
అన్నెలవంక గన్నకలశాంబుధి వోలెను, పొంగె యెక్కడో
తిన్నగయాత్మమేల్కొనగ, తీరికదానిని నొక్కిపెట్టియున్
కన్నగి, యింటిపేరుసిట, గట్టిగనాడియు పెట్టెదే 1024

గీ॥ వీధినడివీధి యిల్లుగా వెలయుదేను
రమ్మక్రిందకు దిగిరమ్మ, రమ్మముందు
అనగయడుగును ముందుకు కదపలేక
నిలుఁరిబడిపోయె, నిశ్శబ్దమంయు కొంపయె 1025

గీ॥ విప్పుమంజీరముల నీవు, వేగయనుడు
యరచె కోవలుడందున, యరవులకును
బెదరి మంజీరధ్వనులట వినగరాక
నిలచిపోయెను కన్నగి, కలతజెంది 1026

గీ॥ తెమ్మమద్యంబు, వేగమే, తెమ్మటంచు
ననగదాసియొకర్తుక వినియుదాని
నింపియివ్వగ కడుహంత నిండునటు
త్రాగె, కార్యవాహుడుగని, తానువణకె 1027

కం॥ తూలుచు లేచెడు కోవలు
నాలలనలుజూచి తాము వణకిరి, యందున్
రాలగకండ్లను నిప్పులు
తూలుచునుండంగదాసి, దోరమునతనిన్ 1028

ఆ, వె, గూరుచుండ పెట్టి, గూర్చున్న తావును
శీఘ్రమీడలేక, చేలముండె
తూగుకండ్లతోడ, వాగుచు
కన్నగి, గాంచిపల్కెనిట్లు, కర్కశముగ 1029

కం॥ పాలించుము నాయాజ్ఞను
నేలనునాలస్వమింక, యీవును సతివే
బేలావిడిచితి నిన్నును, చాలదె
గృహమందునుండి, చాలగనెడితిన్ 1030

గీ॥ అంతవిడువక, నిన్నును, వింతయేమి,
నీదుదరినున్న సౌభాగ్యనిబిడమైన
వాని, మణిమంజీరములను, బూని
కొనియు, వేరెవారికి నేనిత్తు విశదముగను 1031

మ॥ అనుమాటన్విని। కన్నగీసతియు। తానాశ్చర్యమున్పొందకే
గనియ్యెన్ కోవలుమోము। నాతడునుతాగాంచంగ।లేకుండగా
గొనియెన్ మారగుమోము।నద్దిగనియు।న్గూడంగశాంతస్వరం
బనియెన్।కన్నగిమామగారిడిన।సౌభాగ్యంబునంబాడియున్ 1832

గీ॥ మరలనిట్లాడె। మీకును। మహిని
నిందు భార్యగానుండు యధికార। భాగ్యదాన
మదియు। వారునునాకిచ్చె। మరచినాదె
మాట పూర్తియుగాకుండ। మానినినట 1033

వ.। వేగంబున కన్నగీసతిని ముఖంబుపైకొట్టె। మరలచేయెత్తు
లోన చేలమ్మ వేగంబున పరువెత్తి యెత్తిన హస్తంబున
బలంబున। చేలమ్మపట్టి। శ్రేష్ఠీ। జాగ్రత్త సుమీ। నేను
జోక్యంబు పుచ్చుకొన్న వదలివేసిన తార్పుడు తార్పుడు
శాస్త్రంబును। సన్యాసంబు విడచి మరలబూను కోవలసి
వచ్చును। నీ హీనగుణ కార్యంబుల జూచియు నూరకుండ
నేను మహాశ్రేష్ఠిని గాను। కన్నగీ సతిని। యంత కంటె
గాను। ముఖప్రీతి కొరకు మాట్లాడు దానను గానని నీకు

కూడా తెలుసు। మాధవి నాశిష్యురాలే యయిన యొకరికి
యన్యాయంబు జరుగుచుండ నేను జూడజాల। మీకు శక్తి
వున్న చేయివదల్చు కొన్నజాలు। 1034

మ॥ అనుచేలమ్మనుగాంచి క్రోధమున। మోమంతన్నటన్క్రోధమున్
గొనిరక్తంరానుజిమ్మరొప్పుచును। తాగూర్చుండియేవెంటన్
గనిదాసీలనుసైగజేసె। కరమునైకొన్న। చేలమ్మనున్
వనరన్జూయు। కొట్టగాగనియు। నాభావంబు దేవంతియున్
1035

గీ॥ కార్యవాహుండువృద్ధుడు। గనుచుదాని
నాగరత్నయు పరుగుల। వేగవచ్చె
అతనివైఖరి గాంచియు। నందుమీద
పెరిగె చేలమ్మ కోపంబు। త్వరగనామె 1036

గీ॥ నన్నుదాసీల చేతనే। మున్న
గొట్టజేయగ జూచితి వట్టులైన
పదమహాజనవాడకు। బాగగొట్టి।
వచ్చునచ్చట। రమ్మంచు బట్టిలాగె 1037

కం॥ అనుచును లాగగచేలమ
గొనిపోకుము వారినిపుడు। గొవిరిబు శ్రమనున్
గనుమది పీటయునిందున।
యని కన్నగి సఖినియందు। నరసియుబల్కెన్ 1038

గీ॥ విసురుచుండుము దేవంతి
వేగమిపుడ। నేనువచ్చెదనంచును। లోనికేగు
కన్నగిని గాంచినీరీతి।
గర్జనంబు జేసెకోవలుడందున। సిగ్గువీడి 1039

గీ॥ ఆగు కళ్యాణమంజీమవియునిచ్చి
పొమ్మటంచన కన్నగి। పోవునద్ది
తిరిగివచ్చియు బలికెను। త్వరగనంత
కులవధువు ప్రాణముండగ। కోరినవ్వి 1040

కం॥ ఇతరులకిచ్చుట। ధర్మము
పతనము జేయుటయుగాన। బాగుగనన్నున్
పితదరికిని పంపియుమరి
జతజేయగవచ్చు। వేరె।చానకునివియున్ 1041

వ॥ అదియంతయు విని చేలమ్మ నీరీతిబల్కె 1042

ఉ॥ పంతము వీడుమంచునట బాగుగమాధవికేను చెప్పితిన్
ఎంతయొతల్లియౌ పెరియ, నెత్తియు బాదుకొనంగలేదె, నా
వంతయుమారలేమి, హృదయంబునచేయియునుంచి శ్రేష్ఠిరో
అంతయు సమ్మతంబనుచు, నాడుముబోగము వాడసిద్ధియే
1043

ఆ॥వె॥ నేర్చుకొన్నతత్వ, నిష్ఠయు నిదియేన
యనుచు చేలమాఖ్య నడుగనంత
మధ్యమంచునడిగి, మధ్యంబు కొరకునై
చేయిజాచె, కనులుజేరెమూత 1044

కం॥ పకపకనగుచును, కన్నగి
నికటంబుననుండునామె, నీవును నాకున్
యికతినుటకు నేదైనను
నొకటుండిన పెట్టుమంచు, నొనరగపలుకన్ 1045

కం॥ పదముల రెక్కలుంట్టుక
వదలక పరుగెత్తి సతియు, భవనముజేరన్
పదముల మంజీరంబులు
గదియంతధ్వనింప మ్రోగె, కమ్మనిధ్వనులున్ 1046

ఆ|వె| పానపాత్ర చెలియు| తానుసునందివ్వ
గాంచి చేలమనటు| గాంచుమనుచు
ఇదియెగొన్నసిద్ధియిదె భోజనంబుచు
భోగమిద్ది| తత్వపూర్ణమిద్దె- 1047

గీ|| మీకురెండును గలసియు| పోకనేమి|
నేర్పెనోశ్రేష్ఠి చెప్పుము| నేలవదవు
ఏమిలేదిట| వివశత్వమిందునేను|
యెందుగన్నను నిద్దియే యేవియుండు 1048

ఆ|వె| చక్రవ్యూహమందు| చక్కగ
కోర్కెలయొకటి కొకటిపెట్టియుంటినేను
దీనికేమియుండె| తెలిపినకారణ
మేమిచెపుమయనగ| నిట్టులనియె 1049

సీ|| ముఖమును చిట్లించి- ముదితరొ
కారణములయందునేమియు-బొందియుండె
జరిగిపోయినదంత- జరిగియు
బోయిన- కానినేనుమదిని బూనిభయము

భయపడువాడను - భయమునుగెలువగ
బయలువెడలినేను - బడితిగోత
అంతరాత్మయెపుడు - నదిమేలుకొనియుండు
లాభంబునేమిట - చేపటునిట

ఆ।వె। దానిజేరలేను। దానిభరింపగ
రాదునాకునేను। బోదునింక
దానిమరచు కొరకె। దీనినిగనిపెట్టి
మరచుచుంటి నేను। సరిగనత్తు 1050

ఆ।వె। నిలువకోవలుండు। నిలుచున్న దేవంతి
భోజనమ్ము తేగ। బోయెనమ్మ
అనగక్షణమునిలచి। యవియెనునీరీతి
జూచుచుండు మనుము। చోద్యమేమి 1051

గీ॥ జీవితంబదియుడిన। జేరత్తు
నేనుతినగను। తప్పకనేనువత్తు
అనుచుధర్మశాలనుదాటి జనుచునతడు
వద్దు కళ్యాణమంజీర మద్దినిప్పు 1052

ఆ।వె। ధర్మశాలనుండి। తానును మాధవి।
యుండుచోట కరిగి। యందునతడు
చతికలబడగనియు। చానయు తెచ్చితే
యనగనవ్వియతడు నవియెనిట్లు 1053

ఉ॥ ఆశనిరాశలన్విడచి యాతడు నేనును తెచ్చియుండినన్
బాశిలపట్టువేసికొని। భామిని నేనిల గూరుచుందు నే
ఆశయు వీడుమంచనగ నయ్యది రెచ్చియు నై నసీకునై
ఆశయు బెంచుకొంచుమది సంతయు। జీవిత మేను పూర్తిగా 1054

గీ॥ ధారవోసితి నైనను। తగినయటుల
యావగింజంతయైనను। నవని సుఖము
బొందలేకుంటి। సతిగను। నిందు
జేయలేకపోయితి నీవును। లేకిబుద్ధి 1055

చం॥ సతినిటుగాకపోతి। మరిసానిని నేనును వెళ్ళిపొందికన్
గతియిటలేక నేను నిను కట్టుగొనంగను లేదు నా గృహంబునన్
అతిత్వరపీడి బొమ్మనుచు।నాడగ వేశ్యయు।విస్మయంబునన్
అతడును మెల్లమెల్లగను నామెను గాంచె। శిరంబునెత్తియున్ 1056

ఉ॥ నమ్మశక్యమిందునను। నాకును గాకనుండె। సిద్ధియున్
సుమ్మమనంబునందునను। చోద్యమునందెడి దీనిమాటలన్
అమ్మకచెల్లకోపమున। నాడెడునద్దియు తగ్గినంతనే
సమ్మతిజెందునంచు। మదిచక్క-గతల్చెను కానివేశ్యయున్
1057

గీ॥ మనమున యోచించె- మాధవియీరీతి
సుతత మణిమేఖల- శుభమునొంద
యొసిగూర్చటయెనాకు- ముఖ్యంబటంచును
మోహములను నన్నుముడిచిద్రోచి
దానిముందున నన్నుబూనకుండనునద్ది
వీడిపైచియునిట్లు- నేడుసలుప.
వలయును నంచునుభామిచిమది
లోన కడునిశ్చయంబును। గాంచిమదిని

గీ॥ రాజదూతను నేరీతిరమ్మటంచు
పిలువబంపగ మాధవి సలుపనెంచి
అతనియాకర్షణంబును న్నంతజేతు
నంతకన్నను మించినయద్దిలేదు 1058

కం॥ మణిమేఖల రూపంబును
తనమది మెదలంగనద్ది। తానును గొంతున్
వినగనురానటు బెంచియు
ననె। మర్యాదగనునీవు। నరుగుము వేగన్ 1059

గీ॥ నీకుమర్యాదగనె నిందునేను
జెప్పియుంటి। పొమ్మిక్మట కానిచో। జూడునిన్ను
చీపురుంగొనిరత్నను చీదుదేను
వేగరమ్మని పంపంగ। వేగమిపుడు 1060

సీ॥ తనసుతనేకీతి- తానునురక్షించి
కాపాడుటేమది- గలిగియుండె
ప్రేమానురాగంబు- వీడియు వేశ్యయు
తమసుఖంబును గోరె తనదుమదిని
రాజధానినివీడి- రాజాజ్ఞతోడను
వచ్చివానికి నచ్చునటుల
నడచుచునుండుటే- విడువని
కర్తవ్యమంచును మదిలోన। నెంచితేను

గీ॥ అనగనీరీతి, నద్దియువినియునవ్వి
సత్కరించెడురీతియు చక్కనుండె
లక్షయెనిమిదివేలు నిర్లక్ష్యముగను
యిచ్చివరమాలగొంటినే, యింపుమీర 1061

గీ॥ అపుడెజేసిన సత్కారమంత
యద్దియెంతోయుచితంబుగా నుండునిందుననిన
అట్టిచాతుర్యమెంతొయోనందుకొనెదు
వేశ్యయెప్పుడు, చతురత, వీడకుండు 1062

గీ॥ కోరచూపులు, బరపియు
మీరకుండ, కొట్టుచీపురుతోడను, కొట్టరపుడు
అపుడునున్నట్టియర్థంబు, నిపుడులేదు
మాటలీడియు వేశ్యము, మాటలేల 1063

కం॥ పొమ్మన నీవవరపువన,
యిమ్మహినీయిల్లునాది, యింతిరోయనగన్
అమ్మా, యెప్పటిమాటిది
కొమ్మంచును సానిచేతగూర్చినయపుడే 1064

ఆ|వె| అంతదానిదగును। నదియంతయెందుకు
ముందులేచిపొమ్మ। నిందునుండి
అంచుచేయిపట్టి। నాతని విదలించ
చేయియెత్తి నేనుచిదిమివైతు 1065

కం|| ఆమాటలవిని మాధవి
యోమాటిటు। నాగరత్న। యుండెదురీతిన్
నామాట వినియు దీనిని
మోమోటము విడిచి యీడ్చుముందుగనీవున్ 1066

చం|| ఎపుడును వేశ్యగానెగనె। యీతడునన్నును। చంచలాత్ముడున్
చపలుడు। వేశ్యరీతిగను। చక్కయొనర్తును। చేయిపట్టుకో
ఇపుడును పూర్తిమారితిని। యీతనిబట్టియు। నీడ్చివేయగన్
ఇపుడు భయపడన్వలదు। నీతనినేను సహింపలేనికన్
1067

కం|| అనుచునుకోపలు హస్తము
గొని యున్మాదియునువోలె క్రూరముగాగన్
జనుమని లాగగనతడును
మునుదొర్లియుపడియె భూమి। పురుషుడునయ్యెన్ 1068

ఆ।వె। దొర్లి పడినవాని। తొలగగమాధవి
పిచ్చివానివోలె। విడువకుండ
బయటతలుపువరకు। బడబడయీడ్చెను।
దాసియదియుతోడు। దవిలియుండ 1069

కం॥ మణిమేఖల యాపనిగని
తనతండ్రిని యీడ్చుచుండ। తానటుగనియున్
గొనియును దుఃఖమునప్పా
యనిపిలుచుచుతానువెంట యరిగెనువేగన్ 1070

ఆ।వె। తనయమాటమదిని। దగులగనీకను
క్రూరవృత్తిబూని। క్రూరురాలు
ఈడ్చుచుండ। తనవుకెన్నియో
గాయముల్తగిలి రక్తమంత ధారలయ్యె 1071

గీ॥ పెదవివిప్పియు। కోవలుడనియునేమి
యనెడుమాటనునాడగ। యట్టెయుండె
అతని వెలుపలకీడ్చియు। నాలవెంది
గడియవేసెను సంశయపడక నదియు 1072

చం॥ తనగృహద్వారమందుననె, ధారుణిరాయియుపోలె, యాతడున్
గొనిబలహీనతన్ హృదయగోళము, నుబ్బుచునుండ శ్వాసయున్
అనయమువీడుచున్నచట, కంఠమునెండియుపోవ, నాల్కపై
గొనిజలమింతపోయుటకు గూడదునొక్కడువానికందునన్ 1073

మ॥ తినయాహారములేక, త్రాగగనటస్తీర్థంబు లేకుండగా
గొనమద్యంబదిలేక, పండుగొనగా, గూడంగనే శయ్యనున్
గనలేక, న్నిలువంటిదుర్దినమును న్హాంతున్నిటన్నంచునున్
మనమందెన్నడునూహమాత్రమయిన మన్నించితానుండెనే 1074

ఆ॥వె॥ పగలుగడచిపోయె, వదలనిదుఃఖంబు
నలముగొనియె, నిశియువలెనునన్లై
వేదనాభరంబు పీడక కుమిలెను
పడతిమధువు సుఖము బాసెనంచు 1075

గీ॥ తినగసుఖ శయ్యలేకున్న, తనను జూచి
వచ్చిపోయెడు దాసీలువదలుమాట
హేళనంబుల నెమియు, నింతగూడ
గొనకబ్రతికియుండితినంచు, గొనియెబాధ 1076

కం॥ మరణము। జీవింపగమది
సరగునతాగోరుచుండె। బావగధైర్యం
బరయగలేదయ్యోనుమరి।
ధరజీవింపగనులేక। తానునునుండెన్ 1077

గీ॥ వేదనాభరజలమంత
వేయిరెట్లు। పెరిగిముంచెత్తకొట్టుగ వేగబోయె
నిశిని చీకటులెంతయో
నిండుచుండ। యాభవంతిని చీకటుల్వెలుచబారె 1078

కం॥ సేవకుడొక్కడు కాగడతా
వహియించియునరాగ। తానునుగనియున్
ఏవిధినెరుగనిగతినట। కోవలుడును
కండ్లుమూసి। గూరుకయుండెన్ 1079

గీ॥ గృహమునుండియు పేటికల్గొంచువారు
బోవుశబ్దముల్వినవచ్చి। పోవువారి
తానుగమనించె। నిశిరాత్రి
తరుగువరకు। గొంచుబోవుచునుండిరి కోవలుండు 1080

గీ॥ బాళగలిగించుచున్నను
పట్టువదలి। సాహసింపగలేకుండె। చానదాసి
నాగరత్నయు మణినిట
వేగగొనుచు। పోవుచుంటిని। ననియుబూబోడిబలికె 1081

వ॥ రాజప్రతిస్సిధి పల్లకివచ్చు వరకునిందే నిరీక్షించు
చుండుమనె। నాగరత్న పలుక। మాధవి యీరీతి
వక్కాణించె 1082

గీ॥ శిబికప పియు। స్వయముగ
చేరకున్న। నేనురానని పలుకుము। నిక్కమిదియ
బిగ్గరగబలెక్క। గర్వంబు వెలయుచుంద
తానుతగులబెట్టిన యిల్లు। తానుజేరె 1083

గీ॥ అచటకాగడా పట్టియు
నందునిల్చు। సేవకునిగాంచి పెదదాసి। జేరియుండి
అమ్మగారిని కనిపెట్టి యందు
నుండుమనుజెప్పియు। బోయెను। నామెయంత 1084

ఉ॥ చప్పుడులేమియున్వినక, చయ్యనకోవలుడందునుండియున్
చప్పుడు సేయకుండజని, శబ్దములేకనునుండు గేహమున్
అప్పుడెజొచ్చి, సేవకుడుగాంచిన, త్రోసెదునంచుభీతియున్
గొప్పగనుండె.నెమ్మదిగ, కోరికతీరగ తొంగిచూచెతా- 1085

గీ॥ శబ్దమింతయులేకుండ, చక్కనుండ
తనగృహంబున, దొంగగాతానెజొచ్చి
తక్కితారుచు, చీకటి, తడుము
కొనుచు, మెట్లమీదుగ జేరెను నట్టైతాను 1086

గీ॥ గృహమునందున, దీపంబు
గూడలేదు, శూన్యమైయుండు భవనంబుజొచ్చితాను-
ఏమిగాంచంగలేకను, నింతమైన
గదిని, గదివీడివెదకెను, వదలకుండ 1087

ఆ.వె. ఎంతవెదుక, నందు నింతయు
గానక, దీపమైనగాని దేనిగనక
లోనగదికివేసి, గానగవచ్చెను
తాళమందు గనియె, దానినతడు 1088

ఉ॥ పోవుటతానెరింగియును పోయెనునేవిధి శబ్దమెంతయున్
నేవినకుండ। బోయెనెటు। నిట్లని మాధవి। యంచు పెద్దగా
కోవలుడందు బిల్వనటగూడి ప్రతిధ్వనివచ్చెమారుగా
ఏవిధిబోయెనంచు మదియేర్పడె శంకయునంతలోననే
1089

గీ అలరహస్యద్వారంబున
యందునుండి। బోయెనాయంచు యోచించిపూర్తి మదిని
ఎవుడు చెప్పగలేదిట
యేనువయిన। పోయిజూతునటంచున పోయెనటకు 1090

చం అనుకొనునట్లె ద్వారమును। నయ్యది పూర్తిగతీసిదానినే
అనుసరణంబుగై కొనియు।నావెలయాలును।నేగుగుర్తుగా
గనుపడెకాగడా యొకటి।గాలుచునుండియు। సన్న వెల్గునున్
బనుపుచు నుండగాగనియె। పాపము కోవలుడందువీడకన్
1091

కం॥ గనుగొన తానునుముందుగ
గొనువస్తు చయంబునంత గొనిపంపియుతా
జనె గుప్తపు మార్గముగొన
యనుకొనెనీరీతి యతడుబహువిధములుగా 1092

శా॥ ఎన్నోసార్లిటు। వంచనంబుసలిపెన్। నీసారియీ మోసమున్
మున్నెన్నండును। లేనిరీతిగొనియె। న్నూహించలేనట్లుగా
కన్నుల్గాంచ గృహంబునన్ తిరిగి। నన్గాంచంగ। నేముండె। యె
న్నెన్నెన్నో ధనసంచయంబు నటనుండె నన్నినిశ్శేషమై 1093

కం॥ కళకళలాడెడి హర్మ్యము
వెలవెల బోవుచునుండె। పీడియులక్ష్మిన్
గొలిపెను భూతనివాసము
తలపుననుండెడు నటంచు। తనమదిలోనన్ 1094

గీ॥ కాగడచేతగొనియును। గలయతిరుగు
తానెభూతంబుగాగను గానుపించె
తిరిగితిరిగియు। నలసియు। తిరిగి
యతడు। గృహముముంగిలికేతెంచి। గూలబడియె 1095

గీ॥ చేతనుండెడికాగడా శీఘ్రముగను
నారిపోవగ। దానిని పాదపైచె
నాల్గుదిక్కుల చీకటియలముగెనియె
మరుదినంబున గృహమును। వదలియతడు 1096

ఆ.వె. వీధివెంటనడువ. వీనినిజనులును
గాంచిముఖము మీద కలకబార
నవ్వుచుండవేగ. నాతడు మధు
శాల. జొచ్చియందు ముద్రికిచ్చిత్రాగె- 1097

కం।। తినియు. త్రాగియు కోపలు
దనయముస్పృహ తప్పిబడియె. యువనినియందున్
జనమూడగు ఝామలునట. గని
స్పృహయింతయతడు. గాంచెను. నచటన్ 1098

సీ।। పానశాలయందు- బడియుండెతానును
దానియందునులేక- తడసియుండు
నేలపై బడియుండె- నిండెను
దుర్గంధమంత లేచియతడు- నందుగనిన
పెంటకుప్పమీద- వివశత
బడియుండె యాభరణంబులు- నందులేక
పోయెదానిగనియు- పూర్తిగ
కోపలుదందు నవ్వుకొనియె- నద్దియెరిగి 1099

ఆ॥వె॥ నదియనంతపొంగి, వదలక
నగరంగునందురాజు కొరకు, నమరజేయు
వసతులన్ని యందువదలకు
ముంచెను బీదసాదలంత బిగ్గరేడ్వ 1100

గీ॥ వారిరక్షింప గోరక, ప్రభువు కొరకు
వేరె వసతులు సేవకుల్వేగిరమున
చేయుచుండిరి బీదల చేరదీసి
జూచువారును లేకుండె, శోకముగొని- 1101

ఉ॥ ఆకలితో శరీరమదియంతయు నీరసమూన యెందునన్
తాకనదుమ్మునిండె, మరితప్పక మేగతి పట్టణంబునున్
తాకొన, కారణంబితడె, దారిలోగాంచిన కోమలాంగులన్
ఛీకన పాపమంచుగనిజేరక వారిడిప్రక్కప్రక్కలన్ 1102

గీ॥ సఖులు పరిచయ మూనెడిజనులు
వారు, మనలసాయంబునర్థించు, ననుచునెంచి
తొలగిపోవుచునుండిరి, గలవారు
తిరిగి తిరిగియు, నొకచెట్టుదరికినడిగి 1103

ఆ.వె. కాళ్ళుచచ్చుబడగ, కాళ్ళను తా
నుగానొక్కకొనుచు బాధ, నుండకుండ
వేడియూర్పువదలి, వీడకనిద్రించి
దాగటంచుతలచె, బహువిధముల 1104

గీ|| మించక్షుద్బాధ, కదలకమెదలనీక,
యొక్కచోటను నిల్వక, చక్కనతడు
కదలితీరంబు కేసియు, బదలికయును
పోవునంచును నతడును బోయెనంత 1105

గీ|| కదలితీరంబు వెంబడి, వెదలుజనము
వరదబాధితులందున వదలకుండ
అందుజేరుచునుండెడి, యట్టివారు
యన్నదానంబు జేసెడియన్నమాట 1106

కం|| వినియును కోవలుడద్దియు
జనగూడదటుంచు తలచి, జనియెనుతానుఁ
గొని భిక్షాన్నము బ్రతుకుట
జనజీవితమీడి, మేలుచాలగగలుగున్ 1107

గీ॥ తలచుచుండెను మదిలోన। దాని
కవియె। గొంచుపోయెను। కావ్యమునెంచకతడు
సాగిపోయెను దూరాన। జనసముజేరి
యన్నదానంబుగొనగను సందువారు 1108

కం॥ త్రొక్కిసలాడుచుపోవగ
నక్కడనటజేసువారు। నామాధవియే
ఇక్కడ బాధితులందరి
కొక్కటె యన్నంబువెట్టి। గూర్చెనుముదమున్ 1109

సీ॥ అన్నమాటనువిని- యసహాయుడౌచును
తుప్పగూలియుపోయె- కోవలుండు
ముందుకేగగమరి- పోవగముందుకు
శక్తియులేకుండ- చక్కబడియె
దక్షిణాపథమంత- తగువాడటంచును
కోటీశ్వరుడంచు మేటియంచు
పేరునుపొందిన- విశ్రుతుడిశ్రేష్ఠి
సంద్రదంబుటీసుకలో- చక్కబడియె

గీ॥ అనుచువ్యంగోక్తులెన్నియో
నాడుచుండ వారిపల్కులుహృదయాన, వాడిబాకు
దిగినయటులను, బాధతోదిక్కు
లేక, కండ్లుమూయుచు తెరచుచు కటికనేల 1110

వ॥ బడియున్న కోవలునకు పల్కులునీరీతి వినవచ్చె 1111

ఉ॥ కోవలునీగతిన్వదలి, గూడెనుమాధవి వేరెయొక్కనిన్
కోవలుడిట్టిపాటుబడె, కూడెడువాడును రేపునీగతిన్
ఏవిధినొందకుండుట, నీగతివేశ్యల పాలెయైనచో
కావగవచ్చునేనరుని, ఖర్మము, వీడదుశిక్షవేయకన్ 1112

కం॥ అనుచును పలుకుచునేగగ
వినియామాటలను, క్రోధవేగుడునగుచున్
గనగ కుతూహలమీర్ష్యయుగనె
జయమట నీరసంబు, కరమటుతగ్గెన్ 1113

సీ॥ ఇంద్రోత్సవంబుల, నినుమిక్కిలిగ
జేయు- స్థలమునుజేరెను నరగనతడు
రాజురాకనుజేసి- రమణీయశిల్పము
లమరజేసిరి- యందునధికముగను

అస్త్రధారులునైన- సైనికులెందరో
ప్రజలను నడుపులో- వరుసనుంచ
జనములమధ్యను- జనుదెంచు కోవలు
గాంచియు జనములు కలవరమున
కోవలుడిక్కడ- కూడింతలేకను
నగబాట్లపాలాయె నద్దియేమొ
కులుకుచుతిరిగెను- గూడియు
వేరొక్కమానిషితోగూడి మాధవియును
వేశ్యపతివ్రత- విశ్వంబునందున
యేగతినగునిం- నెందుజూడ

గీ॥ అనెడిమాటల వినిని। యతడుశిలగ
నయ్యెమాధవి క్రొత్తగయండుకొనిన
జీవితంబదిద్వేషంబు। బెంపనతడు
సాగిపోయెనుముందుకు। సరభసమున 1114

గీ॥ రాజధానివీడియు। రాజునాజ్ఞ
వచ్చియుండెడివానికి। ప్రక్కగాను
నిలచియుండెను మాధవి వెలయులేని
శ్రేష్ఠిగారిచ్చు సంపద స్థిరముగాను 1115

ఆ।వె। స్వీకరించి। యదియు। వేగమ శ్రేష్ఠిదౌ
కోశమందునందుకొనిన యదియు
ఇతడె యర్ధయంత। నేగతివచ్చెనో
తెలుపుపత్రమద్ది తీర్చిదిద్దు 1116

వ॥ నదిగూడ యీయుద్యోగియేగాన। నారాజ ప్రతినిధి మాధవి భుజంబులతన హస్తంబుల మాలగావైచి। యేమియో జూపుచు। ముచ్చటలాడువారింగాంచి। కోపంబున తనువు దహియింప। మాధవీ యని యొక్క పెనుకేకవైచి- 1117

కం॥ కట్టిన యడ్డముతన్నక
యట్టేపోవంగజూడ। యతనినిగనియున్
కట్టెనుయడ్డము పెట్టిరి।
తిట్టుచునట కొవలుండు। ధీరతివిడియున్ 1118

ఆ।వె। వినగరానితిట్లు। వెలువడుచు దగ।
వినెడుజనము। ముదముగొనియువారు
హస్తతాళములను। నందునజేయంగ
పిచ్చివానువోలె। రెచ్చిపోయె 1119

కం॥ పైకినివచ్చెదు కోవలు
తాకనెచిట్టిచిచూపు। తనపరిసరమం
దే। కనిపించెడు జనముల
తాకనిదండింప యాజ్ఞతడయకయిచ్చెన్ 1120

ఆ॥వె। ఆజ్ఞయిచ్చెడువానిని। యతివనాపి
కోవలునిడగ్గరంగను। కోమలియును
వచ్చుచుండగ। శక్తియుపట్టిపొంది
యరగెటిగ్గరగాగను। నందునుండి 1121

కం॥ విషకన్యక వచ్చెడునట
విషయము నెరుగంగలేని। పెద్దలునిందున్
విషవలయంబున, చిక్కి
నిముషమునను జీవితంబు।పూర్తిగబోవున్ 1122

గీ॥ నగరమందుననున్నట్టి।
సగటుధనిక। వరులనందర। నాశంబు। త్వరగజేయు
ముద్దులనునిచ్చి విషకన్య
హద్దుమీరు। కులట విశ్వాసఘాతకి। క్రూరురాలు 1123

ఆ. వె. సర్వనాశనంబు, నుర్వినవినన్నను
జేసెఁద్రి, రేపుజేయు వీని
రెండుదినములేగ, దండిగమిమ్మును
పట్టిచంపునయ్య! ప్రజలు వినుడు 1124

గీ॥ పరమసత్యంబు గ్రహియించె
పాపమిపుడు, ననుచునరచెను యొక్కఁడు జనమునుండి
వేశ్యయనగనె, సంఘంబు
వీడలేని, నాశనంబును జేకూర్చు నద్దినిజము 1125

కం॥ కోవలుముందుకు వచ్చెను
నా వేశ్యయు, నందుజనము, లాడెడుమాటన్
తావినిభయమున నిటులనె
నేవినిచెదనెల్లవారు, నిక్కమువినుడీ- 1126

చం॥ కులటనె, వేశ్యనేనిజము, గూడెను, మానిసియన్న ద్వేషమున్
కులసతులమ్మనంబునను గొంచును ద్వేషము, ద్వేషమందునన్
మెలగుచు వేశ్య, తన్నెనిల, మిన్నగ ద్వేషము పెంచుకొంచునన్
మెలగెడికారణంబు, నిల, మీరును మీరును మీరుగాదొకో
1127

చం॥ సతులనువోలినేను, ధరచక్కగ, భర్తయటంచుపుత్రులన్
వ్రతములగైకొనన్దలచి, భానమునందున నుంచికొని, నే
మతిగొనునట్టిదానికిని, మన్ననలేకను కామవాంఛనున్
సతతముదీర్చుకో దగిన, చానగలోకముజేసె, నిక్కమౌ 1128

గీ॥ అందువలన సమాజంబు
నంతనాశ, మిందునీరీతి జేయుదునేనునంటి
సంఘమంతను ద్వేషించ
చక్కనైనయట్టియధికారమెంతయో నేనుగొంటి- 1129

ఉ॥ ఛీనిను ప్రేమనునొ్కలచి, జేసితిత్యాగము, లెన్నొనింకనున్
నేనిటదేవివోలుసతి, నిక్కమువీడితి నిన్నుగోరియె
తానన, నాదుపైసి యిటు దాటగరానటు ప్రేమలేదు, నీ
మానసమందునుందునల మానవికామము దీర్చుగొంటకే 1130

గీ॥ చేసినావిటుగానిచో, చిత్త
మందు, నలపతివ్రత కన్నగి గొలచుచున్న
మదితి ప్రేమింపలేకను, మానితివిట
నన్నుప్రేమింపనిజచూనె, నెన్నడైన 1131

గీ॥ తొలగిపొమ్మీవు। యెదుటను
నిలువకుండ। యనెడుమాటను వినియును। గొనియుకోప
మంత। విశ్వాసఘాతకి। యిందు
నన్నుయిటులనవమాన పరతువే। యిప్పుడేను 1132

గీ॥ నిన్నుఋంపెదనంచును। మున్ను
మదిని। నుండుకోపంబుదీరంగ। నువిదమెడను
పడిసిపట్టెను। వెంటనే
పరుగులెత్తి। వచ్చిరక్షకభటులును। పట్టిరతని 1133

కం॥ కోపముమించగ మాధని
నాపయిహస్తంబువేసి। నన్నిటునిచటన్
ఈపగిది జేయనూరక।
నేపడియుండంగనిందు। విధవనెచెపుమా? 1134

చం॥ అదియునుగాక।కోవలుడు।యంబుధులన్నియుదాటి। మించుచున్
మెదలెడికీర్తి కాంతగొను। మిన్నగు కోవలుడిందుగాడుగా
వదలియుపొమ్మ నన్నతియు। వర్తిల్లువేశ్యనుజూచితోషమున్
మదులను। నొందిగేలియటు। మానకజేసిరి। కోవలుండునున్
1135

గీ॥ నీరసించియుతనశక్తి। చేరదీసి
పట్టువిడిపించుకొన। పెనుగట్టులాడె
పచ్చిబూతులెన్నియో। పలుకుచుండె
భటుల విదిలించతండయు బాగగాంచి 1136

గీ॥ అచటియధికారినైగను। నందుకొనియు
భటులు లాఠీలతోగొట్టె। వదలకుండ
తనవునందునరక్తంబు। ధారలూన
యతని స్థితిజూచి మాధవి। యందెకలత 1137

వ॥ అంతనాయధికారి। హస్తంబునుంగొని। యాప్రదేశంబు
నుండి నిష్క్రమించె। దెబ్బలవలన। స్పృహకోల్పోయిన
యాకోవలుని। యధికారియాజ్ఞాప్రకారంబున భటుల దూ
రంబున యిసుకతిన్నెలపై బడవైచిరి- 1138

ఉ॥ కన్నగియున్నశాలకడ। గల్గెసుసంవడి। కాళ్ళసవ్వడుల్
మున్నుగయెన్నోతావినగ। పూర్తిగవచ్చినశయ్యవీడియున్
కన్నగిలేచి। దేవతిని గట్టిగలేపెను। ముందురోజునున్
తిన్నది। యేమిలేకయట। తీరెనుపూర్తిగ యేమిలేకనున్
1139

గీ॥ సూనెగొనలేక। దీపంబుగానిలేక
యుండె।సాయంబు జేయుచు। నున్న వాడు
శాలయధికారి। పెండిలిచక్కవచ్చె
యనుచు నరిగియుండెను। నపుడులేక- 1140

కం॥ యలజడి దగ్గరయైనను
చెతిగని యిదియేమియనుచు। చెలినడుగగాతా
అలయాత్రికులునువచ్చిరొ
యలజడి గలిగుండునన్న। యామెయుననియెన్ 1141

ఆ।వె। యాత్రికులను। నిందుపై జేర్చరు
క్రిందగదులు నెన్నొ। నందుగలవు
చేలమాఖ్యగొంతు జేరెనునంతలో
కోవలుండువచ్చె। గూడగాను 1142

గీ॥ దీపమిందునగొంచును। నీవుత్వరగ
రమ్మటంచును। చేలమ్మ నెమ్మదిగను
తడుముకొంచును పైకికి। తానువచ్చె
తలుపుతెలచియు దేవంతి పలికెనిటుల 113

కం॥ అక్కడవుండుము దీపము
నక్కడకేతెత్తునేను। ననుచునుపరుగున్
చక్కగగొన దేవంతియు
నిక్కడకేత్వరగరమ్మ। నెంతయొత్వరగా 1144

సీ॥ వేగిరమిందురమ్మ। నిలపెద్దగగాయములయ్యె శ్రేష్ఠికిన్
తాగొనడిందుసన్పృహాయు తాననుమాటలువించు। వారునున్
ఏగతియంచుభీతిగొని। యద్దరుడగ్గర। యందుకోవలుం
డీగతి। నందియుండగని। యెంతయుపెద్దగకేక వేసినన్
1145

కం॥ కన్నగికేకను వినియు
మున్నెదేవంతిమీరు పొందకుడిగులున్
తిన్నగశ్రేష్ఠినిపైకిని।
యెన్నెననుతెతుమమ్మ। యెందుకునేలన్ 1146

మ॥ మరునాడెప్పుడో। తెల్లవారుతరిలో। మత్త్రంతయుస్వీదగా
తెరచెన్కండ్లను। ప్రాణముల్కుదురుగా। తీతెన్త్వరన్వైద్యులున్
పరుపన్కన్నగిదేవతి చెలిని। నవ్వారల్పకాలంబునన్
త్వరగావచ్చియు వైద్యమున్నెరపినంతన్తేరియున్నాతడున్
1147

ఆ. వె. తెల్లవారువరకు, తెచ్చిన
యోషధుల్వాడి వైద్యవరుడు, పడ్డశ్రమకు
వైద్యువైపుజూచి, పరుపగ
దండంబు, చేయియెత్తులోన, జేరియున్న 1148

కం॥ ఆలదేవంతినిగనియెను
చెలగుచునటనున్న యట్టిచేలమగనియున్
చెలియగు కన్నగియచటను
మెలగుటుగనరాక యతడు, మించగత్వరయున్ 1149

సీ॥ కన్నగి కొరకునై - గాంచియుప్రక్కల
గాంచలేకసునందు- కొంచెమతడు
మధ్యాహ్నవేళకు- మణియంతసరిపడ
వైద్యునిచేతిని- పట్టెయతడు
చేలమ్మ దేవంతి- చేరగకన్నీరు
విడుచుచు క్షమియింప- వేగగోరె
ధైర్యంబుబూనుము- తగువైనరీతుల
పోయినదంతయు పొందవచ్చు

గీ॥ అనుచుచెప్పంగ పలుకులు। నవ్వివినియు
జీవితంబున యాశయు। చివురుజూపె
మేలుగాంచియు రాత్రియు చాలనుంట
యలసిపోయిరి నెల్లరు। యచటివారు 1150

గీ॥ వైద్యులంతట పథ్యంబుబాగజెప్పి
శిష్యులంగూడిబోవంగ। జేలమయును
కన్నగియు దేవంతియునట కాళ్ళలేళ్ళ
బడియు ప్రతిమాల। సాయంత్ర। మగుచునుండ 1151

వ॥ మరలివత్తునని పోయిరంత 1152

మ॥ దారిదాపున్గనలేని రీతిగను। నాదారిద్ర్యపుంబాధయున్
పరికింపన్నెట దారిదోపకయ। నెట్టుంగిన్నిటనైవ్యదమున్
నెరవేర్తున్నని కన్నగి సతియు తానెంచెన్మది న్నంతటన్
దరిజేరన్నిటురమ్మటంచు పిలచెన్స్త్రన్వంగి దేవంతినిన్
1153

కం॥ అరికాళ్ళమర్దనంబును
దరిజేయుచుండు। తన్వినిచేలినిన్
సరగున బిలువగకోవలు
డరసియు నాముఖముఁజూడ। డాయుదుబోలున్ 1154

చం॥ అనవిని కన్నగీసతియు। నప్పుడె। వచ్చియు భర్తృపాదముల్
మనమున। ప్రేమ నిండగను। మానిని హస్తముఁ జేర్చి। రుద్దగా
కణకణమందు పాదములు। గాలిని సోకినయట్లు చల్లనై
కనవినరాని శాంతిసటు। చల్లగజేసిన। కొద్దినేపటన్ 1155

ఆ వె। కనులు మూసికొంచు। గడువగ
క్షణమటు। తాను లేచివేగ। తరుణిచేయి
గొనియు వేగతాను। కౌగలిజేర్చగ।
తనదుపైవులాగె। తానునంత 1156

చం॥ కనులును నశ్రుపూరమయి। కన్నగిగుబ్బలపైన జారియున్
అనిశయము తాపదగ్ధదగు। నాతని। పాదము లెల్లనిండగా
గనియటకోవలుండు। తనకన్నులు నీరును గార్చుచుండగా
గనియది దేవతీ చెలియు। గ్రక్కునతానటునుండి బోయెగా-
1157

గీ॥ మదిని మంకోచమెందుకు। మానసీయ
నీదుపాదములంటియు। నేనునిన్ను
నన్ను క్షమియించుమంచును। మున్నె వేడ
గోర్కెగలిగియునుంటివి గూర్చొనుమిట- 1158

చం॥ శిరమునునెత్తి చిర్తగనె। చేడియ। యిద్దరిజూపు లొక్కపై
వరలగ। శాంతినొందు। హృదయంబుల సంతసమంతనిండగా
దొరకనిదేదొ గొన్నపుడు। తోచెడుతృప్తియు నద్దిగూడె। వా
రిరువురు। సిగ్గుముంచగను। నంతియుకోవలుహృత్ఫలంబునన్
1159

గీ॥ వ్రాలిపోవంగచుబుకంబు। వనితశిరము
పైనసుంచియు। రుద్దుచు। వదలకుండ
పొదివికౌగిలిజేర్చియు। పొందెసుఖము
కనులునరమోడ్పులై యటగ్రాలుచుండ- 1160

చం॥ గడచినజీవితంబుహృది। గారియపెట్టెను। నేనునిప్పుడున్
గడుపుచునుంటి। సంతసము। గద్దెడుచిత్తముతోడగూడి। నే
బడలితి। నీకుభారమయి। వర్తిలునంచని। నేనునామదిన్
విడకనుబాధజెందితిని। వింటివెకన్నగి యంచుబల్కగా
1161

కం॥ శిరమెత్తిమరలపతినటు
నరయుచునిట్లాడెనామె। యింతయునేలా
దొరికితిరి మీరునాకిట
సరియగు। భారంబుదీరె చాలికనాకున్ 1162

గీ॥ ఏదినా మనంబునునంట వింకనెందు
ననగదేహంబు విషయమై। యనుచునుంటి
మనసు విషయంబునేనును।
మాటలాడ। తనువునకునేదొ। వ్యాపారమనదగిన 1163

గీ॥ అదియునుండంగవలెగద। యదియె
ధనము। పలుకుబడియేమిలేనట్టి। బ్రతుకునిలను
వ్యర్థమౌగద। యనగను। వనిత
యనియె। బాధమీకేల। సరిపడుబాధవలదు 1164

కం॥ మరియొక వ్యాపారంబును
తిరిగియు మొదలిడగవచ్చు। దేనికిమీకీ
తిరుగుడు। కాలముమారుట
సరుగుననిట కెంతోపట్టజాలదు గనుడీ 1165

చం॥ అదియెటుతాను। యేపనికైనను। ద్రవ్యమె పెట్టిజేయగా
కుదురునుగాని। లేకయెటు। కోమలిజేయగవచ్చు నంచనన్
ముదితయుసిగ్గుతోదవిలి। ముచ్చటనౌ చిరునవ్వు నవ్వుచున్
వదలకమామగారిచట। పాదములందువ। లక్ష్మినుంచియున్
1166

గీ॥ స్వర్గధామంబుజేరిరి, చక్కనైన
నవ్వి మణిమంజీరములన, నెందునేని
ఆమ్మి వ్యాపారమెంతయో సమ్మ
దమున, జేయవచ్చును, కోమలిచిత్రమైన 1167

కం॥ పలుకులువించును విస్మయ
మలమగకన్నగినిజూచి, యనియెనునతడున్
తలయునువంచుక కన్నగి
సలలిత, తొమ్మిదియు లక్షలయ్యెను నపుడున్ 1168

గీ॥ ఇపుడుదౌర్భాగ్యవశతను, నెందు
నమ్మ నాల్గులక్షలువచ్చును, నమ్మిదిదియు
అసగవతడును, యెన్నియోకష్ట
ములను, నందిదాటితివీనాడు, నమ్మిమనుచు 1169

ఉ॥ ఉంటివినద్భుతంబు నగుచుండెనుసీమది, నేనెరుంగలే
కుంటిని, యంచనంగ, నదియుంచుడు, మీరువిలాసలాస్యముల్
కుంటెనకత్తెతోడ, నటగూడుచునుండగ నేనునడ్డమా
ఘంటిని, విప్రగౌరము, నున్నతిజేయగ, మార్గమిచ్చెదిన్
1170

గీ॥ అంతియేగాని। యేనెటునద్భు
తంపునై నదానిని గానిట। నంచుననియు
త్వరగయమ్మి। ప్రతిష్టనుబాగ
బెంచు। మార్గమన్వేషణంబును। మహినిజేయు 1171

కం॥ అనుచును కన్నగియనగను
వినికోవలుడద్దియనియె। వేగమనిటులన్
జనిస్వర్గంబునసుండెడు।
ఘనుడాతంద్రికిని ముఖముగా నగజేయు 1172

వ॥ ఏవిధంబుననగునునని కోవలుండు పలుక- 1173

ఉ॥ సంశయమింత నేల। మదిసంశయమీడుడు। నేనునిక్కమౌ
వంశపుకీర్తి వెల్గునటు। బాయకమంజిరముల్ దాననున్
భ్రంశమునందుదాక। మహిబాయవువర్తకమెంతొవృద్ధినిన్
సంశయమీడిజేయుమిక। చక్కగచేకొనవచ్చు పిమ్మటన్
1174

కం॥ వానిసమానముగా గను।
బూనికకొనలేకమీరు। పోయినపోసి
దేనికి। మంగళకరమగు
వానికి విలువనుచుకట్టి। వరమగుపనియే- 1175

ఆ॥వె॥ మామగారికైన। యేమేనియడ్డును
నుండబోడు। మనమునుండునద్ది
వారిదయతోగాదె। వారియభీ
ష్టము నిద్ధియించుతలతు। నిందునేను 1176

గీ॥ పువ్వులమ్మినచోటనే। పూవు
బోడి। కట్టెలమ్మంగ నౌనాకోగాననేను
ఇంమినుండియు చేయగలేను
ననగ। యిచటినుండియు నెందేనియేగుదమన 1177

కం॥ ఎక్కడికేగెద మిమ్మహి
యెక్కడజననౌను।నన్న। యింతియుననియెన్
చక్కగ యోచించియుమది।
యక్కలికియు బల్కెనిట్లు। నాతడువినగన్ 1178

చం॥ మధురను జేరబోదు మొకొ। మన్ననయందగసాలిచేత। నీ
మధురతరంపు। మంజిరము। మామయుజేయగనిచ్చెయాజ్ఞనున్
మధురను జేరిపీనిని। సమంపు(క్రయంబును వచ్చునట్లు। నా
విధమునయమ్మవచ్చు। నదిపీడకమార్గముజూపు నిక్కమౌ
1179

ఉ॥ నూతనజీవితంబున వినూత్నసుఖంబుల। కార్యధారణన్
చేతముతృప్తినందగను। జేయగవచ్చుని। దానిబుద్ధినిన్
ఆతడుతల్చుచుండెనట। యామెయులేచియు నిల్వచేయినిన్
ఆతరిపట్టిగూర్చొనగ। యందుఃజేయగ। యామెయిట్లనెన్ 1180

గీ॥ మీదువైద్యంబునకునేను। నెందుగొని
కాసునైననులేకుండ। గడుచునెటుల
నంచు। చింతించుచుంటిని। నపుడునాకు
జ్ఞప్తికొచ్చెను గృహమున జరుగునదియు 1181

కం॥ పడమరగృహమున। ద్వా
రమునిడియుండెడి దానిప్రక్క। నింపగుసొరుగున్
ఇడియుంటిమిదానిలోనే
బడవేసితి స్వర్ణముద్రల వియునునిపుడే 1182

గీ॥ తెమ్మటంచును నేనుదేవతినట
బంపుదానను దారిలో భత్యమునకు
వచ్చునంచును దేవంతిబంపివచ్చి
కోవలునకెదురుగ నామెగూరుచుండె 1183

గీ॥ ఒకరికెదురుగా నొకరును గూరుచుంటి
యెవరియాలోచనంబులు నెట్లునుండె
అటుల యోచించుచుండిరి। యందు
వారు। మిట్టమధ్యాహ్నమాయెను। నట్టికాని 1184

కం॥ దేవంతియురాకుండెను నావిధి
గడువంగ। బైటనయ్యెడు శబ్దం
చెవినిజూచిన చేలమ। తా
విసురుగవచ్చెనద్ది। దంపతులుగనన్ 1185

గీ॥ వారుముదమున నుండగ వనిత
జూచి। జంకెకొంచెము। ద్వారంబుజూచిపట్టి
పలికెనీరీతి కోవలువలనుజూచి
నిన్ను నిన్ను జూచియు। మదిమిన్నయైన 1186

ఆ॥వె॥ ధైర్యమూనియుండె। దానినిజూడరు
నిప్పుడైన। ధైర్యమెంతయుండె
అదియుగనగవచ్చు। నమ్మిరో
నీకును। దుఃఖవార్తతెస్తి। దోయిలొగ్గు 1187

మ॥ అనిచేలమ్మయనఁగయద్ది వినియున్నా యిద్దరున్నట్లనే
మనగాస్తంభమొలోలె, చేలమయెతామాట్లాడె, నీరీతిగా
వినుడీదేవతి మీభవంతిలోనట స్వీడంగప్రాణంబులన్
గొనియెన్దుష్టుడు, నన్నమాటవినియుఁగ్గాఢంగ దుఃఖంబునున్
1188

ఆ.వె. పెద్దకేకవైచి, పీడియుపలుకులు
క్షణమునుండె, చేలమాఖ్యయంత
తలుపులన్నిబార్ల, తామునుఁదీసియు
నిర్జనంబునౌచు, నెనయునింట 1189

కం॥ హంతకుడెవడును దూఁయు
పంతఁబునునుండెనేమొ. భామినిశవమున్
చెంతనునుఁడియె, ముద్రలు
నంతట విరజిమ్మియుఁడె, ననుచుండిరిగా 1190

గీ॥ స్వర్ణముద్రల కొరకునై, చానచంపె
నంచునందరు ననుకొనిరద్దిపిల్ల
లాడుకొనుటకు పోయియు, నద్ది
జూచి, కేకలేయుచురాగను, కీడుతెలసె 1191

గీ॥ జనము గూడగరక్షక జనపునేత।
యందుజనుదెంచి। శవమును నగ్నిజేర్చ
ఆజ్ఞయివ్వగగైకొని। జనిరియనగ
ఇద్దిమాధవి కృత్యంబెయింతయేల 1192

ఉ॥ కాదిది శ్రేష్ఠిగారు। మరికామిని మాధవి యిట్టిచేతయున్
వాదిదిజేయబోరు। నిదివట్టిది। కన్నగినైనచంపగా
వాదిడిబూనునేమొ। మరిబంపదు దేవతిచంపగాయనన్
వేదనతోడకోవలుడు పీడకబల్కెను నాకుజూడగా 1193

ఆ।వె। నన్నుతెచ్చునపుడె। నావెనువెంటనే
గుప్తచరులువచ్చి గూఢముగను
దాగియుండి। యీమెతానటు పో
వంగ వెంటదగిలి చంపివేసియుండె 1194

గీ॥ ఆమెచేయుటనిజమైన యర్ధరాత్రి
నిన్నవైద్యుల కొరకునై నేనుబంప
చంపకుందురె। సోదరిచంపదిందు
ననుచుపైమాట రాకను। నశ్రుజలము 1195

గీ|| గార్చుచుండెనుకన్నగి, కదలకుండ
యేదియేమైనకానిమ్ము, నింకమీరు
పురము వెళ్ళెడిపోవుట, పూర్తి మేలు
యొక్క క్షణమిట నుండక, చక్క వేగ 1196

వ|| మాధవి యెంతటి యీర్ష్యాసూయా సహితురాలై యున్నం
దున, యెప్పుడెట్టి క్రూరకార్యంబొన గూర్చునో? కావున
కన్నగినింతీసుకొని పురంబువీడి, పోవ నీకు సహాయంబే
నొనర్తు కళ్యాణమంజీరంబులు తనకుగూర్పలేదన్న క్రో
ధంబున నద్దికన్నగానక పోయియుండె యీర్ష్యాద్వేషం
బులు యెంతభయంకరంబో నేనెరుగుదు- 1197

గీ|| నూపురంబులపైనను, నొందియున్న
యాశపోవంగలేదిట, యతివకేను
పన్నశ్రేష్ఠియునిచ్చిన, బహుళ
ధనము, చాలలేదెకో యింకను, చాలదనుచు 1198

గీ|| రాజవంశంబునందున ప్రాపకంబు
బొందె, దానికియింకను, నిందునున్న
ఇవ్విమంజీరములునన, యెంత
విలువ, గల్గు, నింకేల యీకీతిగలుగజేయ 1199

శా॥ ఈమంజీరముల స్వనంబులతో। నెట్లీరీతి। మూల్యంబునున్
ఏమాత్రంబును గట్టరాదు। ధనమున్నివ్వంగలేనట్టిదా
ఆమూల్యంబును। బొంద। మాధవియు తానయ్యెన్నిటుల్నామెయున్
ఏమాత్రంబదినీచురాలు। కులజై। యిందుండలేదెప్పుడున్
1200

గీ॥ పట్టుబట్టియు బ్రతికెడు। పట్టుదలకు
ప్రాణములవీడు। కన్నగి ప్రాణములను
తానుగైకొను। నీమీదదానికెపుడు
పగయులేదిందు। మిమ్ములపట్టుదలతో 1201

కం॥ మరినుఱి బాధలపెట్టెడి। దరిజే
రియుక్షమను గోరుచుండును తలపే
జరుగుటయసంభంవగు దరిజేరుట
క్షమయు గోరిదనుపుట। యగునే 1202

ఉ॥ కన్నగికిందుకీడుగక। గల్గునటంచును నేనునామదిన్
గొన్నదిగాదసత్యమట। గూడినసత్తువనీకు। నీదినం
బున్నను। నెట్టినట్టులను। నూరునువీడియు। మీరుబోవుడీ
కన్నగిబిడ్డలాగునను। గాంచుచునుంటిని నిన్నుగావునన్
1203

గీ॥ నీదుమాంగల్యమును భగవంతు
డెపుడు। గాచుచుండెడి। గావున। కాదనకను
ఊరుపీడియుబోవుడు। సున్న
యట్లు। యంచుచేలమ్మ బల్కియు। నంపెవారి 1204

గీ॥ మదినసూయయు। ద్వేషంబు। మరు
గుచున్న। కోవలునిమీద దెబ్బలు। గూడిబడగ
మదిసహింపగలేకుండె। మాధవి
యట। యతనిగర్వంబుబాసెను। ననుచుతలచి 1205

సీ॥ పిజాత్యాహంకార- మెంతయు నిండుగ
కత్తిదూసెనునొక- కాలమందు
జలధులుదాటియు- జనుకీర్తికాంతయు
నదివీధిదొర్లాడ- పడతిగనియు
ఆనందమందెను- నామాధవియునందు
ఘోరనిరాశను- గూర్చినట్టి
అతనిపై కోపంబు- నావహిల్లగ
నద్దిదండించుచేనిట- దగునటంచు

గీ॥ తలచెమదిలోన కానియు। గలిగినట్టి
నద్దివిచారంబునై। యటయామెమదిలో
సహజమైనట్టి। కోమలజ్ఞానమంత
మేలుకొని విజృంభించెను। మిక్కుటముగ 1206

సీ॥ అదిగనితనువును- నందెనువివశత
గజగజవణకుచు కాంతయంత
అధికారిహస్తంబు- నామెయుగైకొని
బలవంతముగలాగి- పరుగునంట
రధమునచూర్చుండ- రధమదిసాగెను
మాధవిమనసది- మసలుచుండె
కోవలుడందున గూడియు రక్తంబు
గాయములనుగూడి- హేయముగను

గీ॥ విలవిలాడెడి దృశ్యంబు। వీడకుండె
మాధవిన్గనియధికారి। మాటలాడ
నవ్వితేనెలో ముంచినయట్టియీటె
బోలితాకెను హృదయంబు పూర్తిగాను 1207

చం॥ చతురతగల్గు వేశ్యలను। చాలగజూచితినేను। గాని। నీ
గతిచతురత్వమూను। వెలకాంతను। జూడగలేదు। నమ్మజీ
వితగతిశాశ్వతంబునగు। వీడనిదానితొ గూడువంశమున్
అతికినయట్లునుండుచును। వంశములుండెడు కొన్నివానినిన్ 1208

గీ॥ ఆమహాశ్రేష్ఠిమరచెడు నట్టులీవు
జేసినావిట। మరియును। జీవితమున
గల్గుతాత్కాలికంబైన। కార్యములును
వేరు శాశ్వత కార్యముల్వేరునుండు 1209

గీ॥ మదినితాత్కాలికంబౌచు। వదలనట్టి
క్షణిక సుఖములె పూర్తిగ। సత్యమనుచు
వానిశాశ్వతమంచును। వదలకుండు
కోవలునివంటి మూర్ఖుడుగూడియున్న 1210

కం॥ కోవలున కొదవుదుర్గతి।
యీావహిపట్టకబోదు। నెందునువినుమా
భావమునందున భోగము తా
విడకను నుండునపుడు। తప్పకవానిన్ 1211

గీ॥ నీవు ప్రేమించి యుందువు। నింతయైన
సర్వమునుదోవ దెబ్బలుచాలదినుచు
నుండువానినిజూచిన। నిందుమదిని
యేమితలచితివో సుంత। జెప్పుమీవు 1212

ఉ॥ ధర్మముబాయకుండగను। ధారుణిసిల్పిన వేశ్య వంశపుం
ధర్మముజేయుచుంట। యదితప్పకనీకును జెల్లు। నెంతయుఙా
ధర్మముపీడు కోవలుని దాకగజేసిన వన్నినీవు। నా
కర్మములన్ని నాపఘున। కాదనకుండగ జేయుమాధవి-
1213

కం॥ నాదగుచాతుర్యంబును।
కాదనకను జూడగలవు। కామినినివున్
ఏదరిగానని దానిని నాదరి
నేర్పంగగలవు। నమ్ముమునీవున్ 1214

గీ॥ అతనిమాటల వింటను। నతివమదిని
కుమిలిపోవుచునున్నను। గూడివాని
మౌనమూనియు గూర్చుండె। ముదిత
యంత। నిర్జనంబగుచోటుకు నేగరథము 1215

కం॥ ఆమెను రొమ్మున హత్తుక,
యా మహితలగడను వోలె, నా మాధవినిన్
కోమలియని తలచక మది,
యా మనుజుడు నలిపి పైచి యనియెను నిటునన్ 1216

కం॥ నాతోగూడియు నీవును,
నాతిరొసౌధంబుజేర నరుఁగుదుముగదే
నాతనిచేకొని మరలను,
నాతడుదమితీర, నలిపియందెను ముద్దున్ 1217

సీ॥ తనువును స్పృహవీడె- తానంత
రాత్మయుయున్నదంచును మతి యందుఁమరచె
వేశ్యయైనను తాను- విచ్చలవిడిగను
పరపూరుషుని బారి, బడకనుండ
అధికారి తనమదియందుల నుండెడి,
భయమును నాపద- పణముఁ వెట్టి
తననటువేశ్యగా కొనగను జేసియు
ననుభవింపగమది- యతడుఁగోరె

గీ॥ అతనికాదని రథమును। నందుపీడి
దుమికిపోయిననేనిట। దుస్సహంపు
కార్యమిటువచ్చెచేయగ కార్యమేమి
యున్నదయ్యయోయంచును నతివయేడ్చె 1218

కం॥ తనసౌధము జేరగరథమును
గొనిపొమ్మనియుతాను। ముదములనునిచ్చెన్
తనశక్తిగూడదీసియు।
వనితయువద్దనుచు వానివారించెను తా- 1219

ఉ॥ అంతకుపైన। మాధవియు। నాదకనారథవేగ వేగమే
ఎంతయుమించువేగమున।యేగెను।నాదగుపుత్రిప్రాణముల్
చెంతనెనుండునొక్క॥ మరిజేరునెనాదగుప్రాణమంతయున్
ఇంతకునామెకోర్కెనిట।దీరకపోవుట కొప్పకామెయున్ 1220

మ॥ తనవాంఛల్సకలంబుదీరగను। నాతందేగదామూలమౌ
తనసర్వస్వముబోవ। యాకలితొ। యంతన్నెన్నియోదెబ్బలన్
గొనుచుర్నక్తమునోడు దేహమున। నాకున్మొఖ్యదౌనాతడున్
గొనగా విస్మృతి। నేనునేవిధివి। కోర్కెన్నిటన్దీర్తునే 1221

కం॥ వదలుము నేటికి నన్నును
సదయతమరియొక్కరోజు। చక్కగదీర్తున్
వదలుమటంచని యనకను
మదినాకీరోజుహాయి। మానివిగల్గెన్ 1222

కం॥ అనువుగనుండెదు। నీదినమును
నదిపీడియును రేవు। మోదమునొందన్
గననగునే రాజును। విటకున
రేపింరునకుజేరు। గూడునేనాకున్ 1223

సీ॥ అధికారిమాటలనామెయువించును-
భయముతో రక్తంబు సరుగువదలి
గద్దయుగట్టంగ- గజగజవణకెదు
నామెనుక్రీగంట యతడుగాంచి
రాజదండననిక- రాకుండ జేసియు
కాపాడినందుకు నీపగిదివి
లంచంబునేనును- నెంచితినంచును
తలపకు మీవును తలపునందు

గీ॥ ధనముచేతనుమరినాడు। తనువు
చేతయెంతతృప్తినినందింతు నదియునీవు
తెలియగలదానవిల। కను। కలుగు
హృదయమందునీనీడసోకదు। నతివ తెలియు 1224

చం॥ తెలిసెనెనాదుతత్వమని। తిన్నగబల్కుచుదేహమంతయున్
వలపడిమించ హస్తములు ప్రాకగవాని దొలంగజేయుచున్
పలికెనువేశ్యభామయది। బాగుగనాస్థితిమీమనంబునన్
తెలియుసమర్థులున్దయయు। ధీగుణయుక్తులు। నేనునెప్పుడున్ 1225

గీ॥ ఎవరితోడను। నుండకయింతకాల
మనగ। తార్పుడు విద్యలఘనులునైన
వేశ్యకాంతలనెరుగుదు। విషమ
స్థితిని। సృష్టిజేయంగ నేర్పునుజూపువారు 1226

ఆ॥వె॥ పాతప్రేమికుండు। బడయ
దివాలాయె। కరుణరసముగురియ। సరిగక్రొత్త
ప్రియునిమీద। నతడుపీడక
శృంగారరసము। లోనమునగ। రంజుదేల 1227

కం॥ ఇటులయధికారి వాక్కులు
కటువుగానుండిననుగాని। కాంతయు నోరుక్
దిటవుగకదుపగ లేకను।
యిటులనె ధైర్యంబుజేర్చి। యేనును నిజమున్ 1228

గీ॥ చెప్పుచుంటిని వేశ్యలు జేరియుండు।
వాడలోననుతెరిగిన। పట్టువిడక
సతిగనుంటిని। యనగనతడునవ్వి
నిప్పుడైనను నాలాగె। నిందునుండు 1229

గీ॥ భద్రవేశ్యలు విటులున్న। ప్రక్కమీద
యున్న మరియొక విటువంక కన్నులెత్తి
జూడజాలరు। వారికిగూడియున్న
యాపతివ్రతాతత్వంబు। నంతవరకె 1230

చం॥ సతియనుదానికిన్నెటుల। చక్కగ క్రొత్తగనిచ్చువ్యాఖ్యనున్
మతియటునుంచి భీతిగొని। మానినియుండగనంత। హస్తముల్
కుతుకముమీరదేహమును। గొంకక। తాకకనెక్కడెక్కడో
గతియికయేమిలేక। యదిగడ్డయు రక్తము గడ్డనందునన్
1131

ఆ|వె| స్పృహను వీడిబడియె| జూడగ
నామెయు| నద్దియామెనందు నతనినుండి
తప్పునటుల జేయ| దారియుజూపెను
గృహముజేరికొంత| గోలకొనియె 1232

ఆ|వె| పిలచినాగరత్న వేగంబ కూతును
గూర్చియడిగె| యంతకోవలుందు
ఎట్లునుండెనంచు| నేమైన తెలసెనా
యనుచునడిగె| మరలనామెయందు 1233

కం|| లేదనిజెప్పగయామెయు
నేదియు తెలియకయనున్న మేలనిమదినిన్
తాదలచియు| నేమగునని| తా
దెలియగతలచియామె| త్వరగనుబలికెన్ 1234

గీ|| ఎవరినైనను బంపియు నెట్టులుండె
యద్దితెప్పింపు మనియును| నమితముగను
దెబ్బలుంతగిలెనటంచు| దెలియవచ్చె
ననియబద్ధంబులాడెను| నందునదియు 1235

చం॥ వెలుపలకంపిరత్న నటు। వేగమకూతురునున్నచోటికిన్
వెలదియువచ్చె। నందుననుపీడియు నిద్రనుకూతురుండగా
వెలుపలగర్జనల్సలుపు। భీకరసంద్రముపైన దృష్టియున్
నిలిపినకూతుజేరిత్వర। నిల్వగలేకను కౌగలించియున్ 1236

కం॥ హత్తుకహృదయంబునకును
మెత్తనిమాటలనుపీవు। మేల్కొనియుంటే
ఇత్తరియన। మణిమేఖల
బొత్తిగనిదురయునురాదు। పొందగతల్లీ 1237

గీ॥ బాధయేమైననున్నదాపలుకు మనగ
యేమిలేదనె నిదురయునేలరాదు
ననగ యోచనజేయుచు గనుచునుంటి
యేమియోచనజేసెదు। నేమియనగ 1238

మ॥ గురుదేవుండిపుడేజనెన్నిచటనే। గూర్చుండి। వారిచ్చు। నా
గురుతత్వార్థము। యోజచేయగను।తాగూడెన్సముద్రంబునున్
గురుముఃఖంబది। మేఘసంఘములతో। గూడెన్గదేదుఃఖమున్
సరిగాజూచినదుఃఖమూనుజనులే। చాలంగగన్పట్టుగా 1239

గీ॥ ఒక్కబుద్ధుఁడు దుఃఖంబునొందలేదు
యాతథాగతుడే గురుడైనవాడు
అఁచుగురుదేవులును, జెప్పినాఁడునాకు
ననియునామెను జూచియు, నమ్మనీవు 1240

ఆ.వె. శోఁ మేలనొందనీకునునంచును
కూతుచేతిస్పర్శ, నాతిపొంద
కనులుధారలూన, గొనియును
కోవలు, రూపమిందునిలచె, రూపుదీర్చి 1241

ఆ.వె. నాదుపైనపగయు, వాదుగతీర్చగ
నుఁడునంచుతలచె, యువిదయపుడు
నాగరత్నవచ్చె, వేగంబయంతయు
తెలసికొంచుఁద్ది తెలియజేయ 1242

శా. ఎన్నోగాయములూను కోవలుడు, నందేసంజ్ఞయున్వీడగా
గన్నారన్గనిచేలమాఖ్య త్వరతో గాయాలు తామాన్పగా
ఎన్నోమార్గములూని కన్నగికడన్జేర్చంగ, వైద్యుండునున్
కన్నమ్మాయక జేసెవైద్యమును, చక్కన్వింటినేనంతయున్
1243

గీ॥ వినిసమాచారమంతయు, వేశ్యయద్ధి
కొయ్యబారెనునిలు(గుడ్లుగూడె, దాని
చెడ్డపనిజేసినావిట, ఛీయనంగ,'
యనుచుతావిన్నదంతయు, ననియెనిట్లు 1244

చం॥ నగరములోన వ్యాప్తిగొను, నన్నిటిపీనుల విన్నయిందునన్
సెగలుగొనెన్నరీరమది, జేరె, (ప్రమాదము, నిందువీడకన్
నగరముముంచునోయనగ, నాగరికుల్భయమంద, నేరునున్
ఎగువకుబారెరాజునిట, రేపునువచ్చెడు, దారియేమిట౽
1245

గీ॥ ఉన్నపాటున పోవంగయనియెటుల
గూడునంచన, కాకున్న, గూడునెటుల
(ప్రభువువచ్చెడు సమయంబు, వలన
యన్నిమార్గముల మూసివేతురు, మానుఉన్న 1246

వ॥ ఒక్కమార్గంబు, కూడ రక్షణ లేకుండ నుండబోదు,
తక్కిన మార్గంబుల కావేరీనది యెన్నడో (మింగి
వైచె. యన 1247

కం॥ భయమది యేలనునీకును
స్వయముగ చేయూతనివ్వ జాలినదానిన్
రయమున గొందు సహాయము,
భయపడకీరీతియనుచు, పల్కెనుగానీ 1248

గీ॥ ఏదొ యావేశమందియు, నిటుతాను
వేశ్యయౌటకు నొప్పెను, వినియునద్ది
కోవలుండును నీర్ష్యతోకుములననుచు
తలచెవేశ్యగా జీవింప, తలపలేదు- 1249

కం॥ పతితనుగానిట నేనును
వ్రతమును వదలంగబోను, పరపురుషునితో
వ్రతమునువీడియు ధర్మము
క్షితిమంటను గలుపునట్లు జేయను నేనున్ 1250

కం॥ మణిమేఖల ప్రాణంబుల
ననయముజేయు నద్దియునందున్
గునపము గ్రుచ్చినరీతిని
గనుపడె, కక్కుర్తిబూని, గ్రన్ననతనువున్ 1251

గీ॥ ఇటులగాపాడ, సుతపైన జీవితంబు
గాలి మేడలు, నన్నియు, గాలిగలసి
పోవునంచును, మరియునుబోవునపుడు
పెరియ, చేలమ్మ చెప్పిన వీడరాని 1252

గీ॥ శానిసంసారియై, యెటజరుగుచుంట
కానిపనియంచు జెప్పిరి, సానినౌచు
బ్రతుకుసాగింపవలయునా? క్షితిని నేను
ననుచు చింతించెనా మెయు, ననుక్షణంబు 1253

చం॥ తుదికది, నిక్కమైతనరు, దుఃఖమువీడగ యాత్మహత్యయే
యది మెరుగైనకార్యమని, యాత్మకుతోచెడునాదుకూతునున్
వదలకకన్నగీసతియు, బాగుగపెంచియు, పెండ్లిజేసియున్
కుదురుగనాదునాశయము, గూర్చెడుపూర్తిగవృద్ధినొందెడున్
1254

చం॥ తనసుతబాగునున్ననగ, తానెటులుండును, కూతురడ్డమై
మనుచునునుండ, మోహమది, మానకపొంగు, నదీసమంబునై
గొనియుటమూడుదిక్కులను, కొంచెముమార్గములేకమూసె, తా
నును, యధికారితక్కుదకు, సుత్తమమార్గము, మూసినిల్చెగా
1255

కం॥ తనకామాగ్నికి యామెను
గొనయాహుతివేచియుండె, క్రూరుడునగుచున్
అనయము జరిగినయ్యది,
గొనెదనునేవేశ్యననుచు, గూడెదుపేరున్ 1256

కం॥ అనియమాధవి నిలువగొని
దిక్కులు, గృహమునందు, కోమలితిరిగెన్
జనియేను రాతిరియట్టులె
తెలవారగను గృహము, ముంగిటనిలచెన్ 1257

గీ॥ సేవకుండట్లునిలచియు, చిత్తమ
నుచుదేవిగారినిరమ్మనె, దేవిడివిడి
ప్రభువునాజ్ఞనురథమది, వచ్చియుండె
రమ్మటంచును జెప్పంగ, రమణినియు 1258

మ॥ వినియాదేశము, ఛిక్కు ఛిక్కుమనుచు న్వ్విన్నంత జేయంగ, నా
జ్ఞను, పీడంగనులేక, మాధవియు, నజ్ఞానంబు నద్రాత్రియున్
గొనునాక్షోభయు మించుచుండగను, తాకూతున్నటన్దాసినిన్
గనుచున్నుండుమటంచు, జెప్పియును, వేగన్పోయిగూర్చుండగా
1259

ఆ।వె। వెడలెరథమునంత। వీడక
వర్షంబు। తుంపరలట। భూమినింపుచుండె
వేగరథముబోయి। విడువక
చిత్రపు। శాలయందుజేర్చె। జాణనంన 1260

గీ।। మిట్టమధ్యాహ్నమగు వరకట్టెయామె
బిక్కుబిక్కుమటంచును। నొక్కతెయును
గూరుచుండెను। త్రాగంగనీరునేని
యిచ్చువారనులేకుండె। యచ్చటెవరు 1261

ఉ॥ ఆకసమంతమూనుకొనె. యాకొసనుండి మెఱుంగులీకొసన్
రాకలపోకలన్సలిపె. రానురాను భయంబుగొల్పుచున్
ఆకడకుంభవృష్టి। కురియన్నట। గాలులనుద్ధృతంబునై
ఏకడగాంగమించె। కనుఁజెంతయొ విభ్రమమొందుచుండగా 1262

గీ।। స్వాగతంబునుప్రభువుకు। చక్కనివ్వ
పలయుసన్నాహములనన్ని। బాగగూర్చి
వర్షమందునతడయుచు। వచ్చెవేగ
వచ్చియామెతో నీరీతిబల్కెనంత 1263

చం॥ జలనిధితీరమందుననుꓹ చాలగగల్గినయట్టికార్యమున్
కులమునపెద్దవారుꓹ నటగూడియుꓹ కోపముపట్టలేకనే
నిలువకꓹనంతరాజునకుꓹ నిక్కముతెల్పగనిశ్చయించియున్
సలుపుచునున్నవారుగదꓹ చక్కగమంతసముత్తలోదరీ
1264

మ॥ వినినిశ్చేష్టతనిల్చెపోయెనటꓹ తావిన్నంతనాతండునున్
వినిపించెన్నటుꓹ కానినాదియగుచు న్వీడంగలేనట్టిꓹ యా
ఘనతంత్రంబునꓹ వారుకొంచమటపక్కాణిపగా వెన్కకున్
జనునంచెంచుచునుంటి యేదియయిన న్వాలన్నిటన్తెల్పగా
1265

కం॥ చాలకనుంటినినేననెꓹ చాలగ
వర్షంబుహెచ్చుꓹ సమయమునందున్
కాలము సాయంసమయము
మేలుగనటుకాకమున్నెꓹ మించెనునిశియున్ 1266

గీ॥ చలికి,భయమున,వణకెదుꓹ చానగనియు
భయపడంగనువలదిటꓹ ప్రభువునాకు
బంధువగుటనుꓹ నీమీదꓹ ప్రబలినట్టి
వైరమంతయు పోవంగవలయునంచు 1267

గీ॥ హావభావాభినయములనంతజూపి
నీదువాక్చతురత్వంబు। నిక్కమందు
అలరజేసిన, వేశ్యవు। నందువలన
క్షమయులభియింపవచ్చును। సత్యమిదియ 1268

కం। క్షణమును నిలువగలేకను
గొని శ్రద్ధయును నేనునిట్లు। గూడియుజేతున్
గను మికవ్యర్థముజేయకు
గొను మామధుపాత్రయింక। కోమలినీవున్ 1269

ఆ।వె। ఆడిపాడి। నన్ను నలరింపుమాధవీ
యనుచు। మొలకునున్న। యసినినతడు
తీసిగోడకందు తిన్నగతగిలించి
తనువువిరచియతడు। గనియునామె 1270

గీ। వాసవుండునువచ్చియు। వలయుపనులు
నన్నిస్వయముగజూచె నాయనుచునుండె
అర్థరాత్రియెరాజునువచ్చు। దినము
భయంకరంబగు వర్షంబు ప్రబలిగురిసె 1271

సీ॥ ఒకవైపు కావేరీ- యుద్ధృతంబుగపొంగె
పట్టణంబునుముంచె- పట్టుబట్టి
కరితొండములబోలి- గురిసెడువర్షంబు
జడిగొట్టెలోపల- జాలవరకు
రాజ్యాధికారియు- రవ్వయుకిటికీల
జూచుచునిల్చుండె- చోద్యపడుచు
వర్షంపుధారలు- బహుళమై। మెర
పులు మెరయుచుగన్పట్టె- మించినటుల

గీ॥ వణకుచేతితో। మధుపాత్రపట్టి మగువ
వానిముందుకు జాపంగదానినంది
రెండుగుటకలు త్రాగియు। నిండ
ముదము। నామెపెదవులకదించె నద్దివేగ 1272

కం॥ కనులను మూసుకయామెయు
గొనెనొకగ్రుక్కయునునంత। కూరిమిమీదన్
వనితను కౌగిలిజేర్చెను।
ఘనమగుప్రేమయునునిండి। గ్రాలెమననగా 1273

కం॥ క్షణమునపాత్రను త్రాగియు
గొనిమరియొకసారిత్రాగి, కోమలిచేతన్
తనె త్రాగించెను నదియును
మనమునవిసమనుచుత్రాగె, మాధవియందున్ 1274

ఆ॥వె॥ సురలమరలత్రాగి, మదమున
యాతడు, కౌగలించెవనిత, కొంకులేక
తలనునెత్తి, యతని, తానునుగనలేక
కనులుమూయ ముద్దుగొనియెనతడు 1275

మ॥ బిగియారన్నటు కౌగలించియును, నాబింబాధరవ్రేలితో
వగలేకింతగవాక్షమార్గమును, నావక్రాలకన్దూపుచున్
బిగియారన్నటు నాకసంబుఘవినిన్వీడంగ లేనట్లుగా
తగతాకౌగలిజేర్చియున్నలిపె, కొంతాజూడుమా నీవునున్
1276

కం॥ అనుచునునతడును చనులను
గొనినలుపుచు తానుండ, కోమలినవ్వెన్
మనసదిలేకున్ననునట, గొను
నధికారినటుముదము, గూర్పగవచ్చెన్ 1277

గీ॥ అన్నపానాదులన్నియు। నన్నిముందు
రీతిమొదలయ్యె తనువును। నాతితనదు
ఆధిపత్యంబువీడెను। విధియులేక
వర్షమెంతయో హెచ్చెను। వదలకుండ 1278

మ॥ ప్రళయాంతంబుగగర్జనల్సలిపెగా। వర్షంబు హెచ్చయ్యె।నా
లలనన్గైకొని। రాజ్యపాలకుడు। లీలన్మ్రయ్యపై జేర్చినన్
తొలగన్జేయంగలేక ప్రాణములనందు న్విగ్గునున్వీడియున్
బలవంతంబుగ పాన్పుపై నబడియున్వర్తిల్లుచున్నుండెతా-
1279

గీ॥ మఱలనురిమెను। నాకాళమందు
చిత్రశాలకాంతితోనిండెను। చానకండ్లు
మూసుకొంచును పడియుండె ముఖము
దరికిపానపాత్రను తెచ్చియు। వడిగనతడు 1280

కం॥ తలనటుపైకిని నెత్తియు
వలపన్నినరీతి। మధువుబాగుగత్రాసన్
కలగెడు మనసునచేదును
మెలగెడు విసమంచుమ్రింగె। మించగలేకన్ 1281

గీ॥ హృదయనాళంబులన్నియు చీల్చుకొ
నుచునొక్కటొక్కటి జారెను। చిక్కనైన
బిందువులు। చిత్రవధజేసె। వేగమందు
నాతిజీవితమంతయు। భ్రాంతియాయె 1282

గీ॥ నీయహంకారమునకిట్లు। నేడుచాస్తి
జరిగె। కళ్యాణమంజీర భరితమైన
కోర్కెచచ్చెను। నింకను। గూడి
యున్నయాపతివ్రతాత్వంబుది। యంతజచ్చె 1283

ఉ॥ మైకములోననున్నదిని। మాధవితానునుగాంచె। పూర్వమున్
తాకొను పెండ్లిలగ్నమును। తత్కృతహోమము।కోవళుందునున్
చికొనిహస్తమున్తిరుగ।నిస్త్రఘమభూసురమంత్ర ఘోషలున్
ప్రాకుచునుండెకర్ణముల। భామభయంపడినట్టి హోమమున్ 1284

ఆ।వె। నీరుజల్లియార్పె। నింగినిపీడియు
పిడుగుబడియె। నద్దివడిగవచ్చి
పైనబడ్డయట్లు। భూమినికన్నుల
మూసుకొనియె। దుఃఖమొందియామె 1285

ఉ॥ ఘోరునవర్షమున్గురిసె। ఘోవక పెచ్చునేన్గుతొఁదముల్
జారినరీతిగన్పడియె। సర్వములోలి మెఱుంగుతీవెలున్
పారెను నాకసంబునను। పట్నముపుట్టినదాది। యింతయున్
నేరరునిట్టిగర్జనల। నెవ్వరునెప్పుడు। దిక్కులన్నియున్ 1286

గీ॥ బ్రద్దలయ్యెడునంచును। వసుధయంత
యెగిరిపోవునోయంచును। నెంతోదోచె
మెరపులకుగర్జనలకును। తెరపిలేక
దిక్కులన్నియు। ఘూర్ణిల్ల। నక్కడుండె 1287

గీ॥ పదునుబెట్టిన యీటెలపగిది
ధారభూమినిస్త్రిమ్మె గాలియు ఘోరమంచు
పీచెచలిగాలి। గుండెలదూసుకొంచు
పోవుచుండెను। ప్రళయంబుపోఁదుమాడ్కి 1288

చం॥ పనిసవరించిపాలకుడు। భౌమిషిదుస్తులన్నిచక్కగా
బనరిచి। దాసినిన్పిలచి। యొక్కడనాజ్ఞయునీయ। దాసియున్
గోనియును। దండము। త్వరగ। గూర్చియు। నన్నము। పానపాత్రలన్
జన। నొకదాసిపై దివగు। చక్కనిముద్రలసంచితెచ్చియున్
1.89

గీ॥ ప్రక్కనుంచియు దండంబువరలజేసి
యాజ్ఞగొనియును। నగరాధికారియిందు
వేచియున్నాడు। ననగను। వేగనతని
బంపుమంచును। నాజ్ఞను। బరుపనంత 1290

కం॥ దండముబెట్టియు నిలచిన
నిండగువార్తలనునిఖ। నేమియుజేరెన్
కొండికయేలను జెప్పుము
దండిగయననతడుజెప్పె। దదయుచునందున్ 1291

సీ॥ ఏమనిచెప్పుదు- నిందఱదుప్రజలవౌ
కష్టజాలంబుల గాంచినేను
పురముననుండెడు- పూర్వపుగృహములు
నేలమట్టంబులై - నీరునిండె
ప్రభువులకొరకునై- బహుళంబుగా
జేయు। శోభలునన్నియు- చూర్ణమయ్యె
ప్రజలనువరదల- పట్టినవారలు
నెందరోతెలియంగరాదునిందు

గీ॥ జలధిపొంగియు ముందుకు
చాలవచ్చె యిట్టి పెనుగాలివర్షంబు నింతవరకు
ఎరుగమంచునువృద్ధులునిట్టులాడె
వురుములును మెరుపులుపుట్టి। పెరిగెననగ 1292

గీ॥ నగరపాలకప్రకృతియే। యగణితముగ
జేయుభీభత్సమేనాకు। చిత్తమలరు
మన్మదోత్సవమౌచును। మాకునమరె
మీనగరవేశ్యలెంతయో। మించువారు 1293

కం॥ నెరజాణలంచువింటిని
పురముననిటుజూచినాడ। పూర్తిగవీరు౽
ధరయసమర్థులకును। గొను
వరమృత్యుసమానులౌచు। బరగెడునెపుడున్ 1294

గీ॥ కడుసమర్థులతాపంబు గడకుద్రోచి
యలసటను తాపమంతయునవలబోవు
నట్లు। సంతోషమొందగ। నవని
జేయు। వీరుశాంతులువేదాంత సారములన 1295

మ॥ తమశోకంబులనింతగైకొనక। కాంతల్చాతురీయుక్తులై
భ్రమలోమున్గి। పరుల్సుఖంబుల। నపారంబైగొనంజేతురే
సమయంబందుననైన।దిక్కిదియా। చానాయనన్వించునున్
అమరస్త్రీయ్యనితాపు। మాధవియు। నయ్యారేనిలగ్గంగినే- 1296

ఆ।వె। నేనునునిగిపోవ। నిక్కంబుముద
మును నొందునంచుతలచు। సుందరికడ
పైడిముద్రలున్న పట్టుదౌసంచియు
పానుపుమీదబడియె। పడతివద్ద- 1297

ఆ।వె। పాలనాధికారి। పటుకటుస్వరముటు
వీనులందుబడియె। విడువకుండ
వర్షమంతబోవ। వారకాంతనునీవు
యామెయిల్లుజేర్పుమంచు నతడు 1298

గీ॥ నృత్యమంజీరములుతెచ్చి। నృత్యమాడి
సంతసంబును గూర్చును నింతియింక
నృత్యమంజీరములెతాను। నింతిదాల్చ
నలఘుకళ్యాణమంజీర మంచుతలప- 1299

కం॥ జరుగదు నికపైయించును
వరలునెపరకాంతమెడను। వరలెడు దానిన్
వరమంగళ। సూత్రంబును। ధరి
యించగ। మదిని నీకు। తగదికతలపన్ 1300

గీ॥ అతిభయంకరమైనట్టి। యద్భుతంపు
సర్పమేది యోకాటును జరిపినట్లు
వెలవెలంబోయిమూర్జిల్లె। వేశ్యయంత
మరలవినిపించి యధికారమాటలిట్లు 1301

కం॥ ఏవేశ్యయు నికమీదట
యీవిధికులవధువులనిక। యింతయుపీడన్
తావొనరింపగరాదెట। యీ
విధినికజరుగ నేను। యింతినివిడకన్ 1302

గీ॥ నట్టనడవీధి। పాటకనగరజనుల
ముందుగజ్జెగట్టించి। నేనిందునాట్య
మాడచేతును। యెరుగుము మాధవి
యని। నగరమేనను జూడజనగతలంచు 1303

చం॥ ఇదిసమయంబుగాదు। ధరమీదను పాదములానబోవు। కా
నిదిపిడుగుల్విశేషముగ। యిందునరాలుచునుండె। మేడలున్
విదలిచినట్లుగూలెయిక। భీకరమయ్యెను మార్గమంతయున్
పదమిడిబోవరాదు।నన। ప్రాణముబోయిన రాచకార్యముల్ 1304

కం॥ వదలగరాదని తెలిపిన।
పదములకెగిరియును నతడు। వసులనుజేయగా
కదలియు నరిగినయంతట
వదలకనిటుబల్కె ప్రభువు। పనిచెడుదానిన్ 1305

చం॥ తెలిపెదనీకునివ్వేసుము। తిన్నగబుద్ధినినుంచిపీడకే
మెలగుము రాజునాజ్ఞయిది। మేదిని। యేకులనాతికీర్తినిన్
ఇలనిటు।గావ। వేశ్యకులమిందున। నుండియు వారిధర్మముల్
చెలగగ। పీడకుండునటు చేయుము। వారునెరుంగ సిద్ధియున్ 1306

కం॥ అనివ్రాక్రుచ్చెను రాజును
ననితర ధర్మానువర్తియగుచును నతడున్
అనగను తలయునువంచుక
వినిమేద్చుచును పలికెనటు। వేగమనదియున్ 1307

ఉ॥ నా దొక విన్నపంబునిట। నాదగుకూతురు। దీనిమీరునున్
ఏదరిలేనిదాని। యికయిప్పుడు। కన్నగినొద్దకంపుడీ
మీదయునింతజాలునన మేలని। పంపెదనంచునాతడున్
ఆదరిలేనివాననటు। నాతడుభీతిని వీడిపోయె తా- 1308

గీ॥ అతడునేగంగ। వానలో। యతివ
తాను। జరుగుబీభత్సమంతయు చాననందు
భయమునంతయుపోవంగ। మణిని నేను
కన్నగింజేర్చి మాతృత్వ। కార్యమంత 1309

వ॥ నెరవేర్చితి। నేనింతవరకు సతిప్రయత్నంబున। కాపాడు
కొన్న సతీత్వంబంతయు నేటితో హరించె। యిక నేనొక
వెలయాలినిగా ప్రవర్తిల్ల నేలభయంబు- 1310

సీ॥ ఏవిధమైనట్టి- యేరీతిభయము
తటపటాయింపులు- దగులవింక
సతిగాను నేనింక- పతితను। వేశ్యను
చావగోరకనేమి- చక్కగల్లు

అందచందంబులు- దండిగానుంచెడు
తనువుపొంకంబును దాల్చియుం
కోరికల్వ్యామోహ- భారంబు
నెంతయోకలిగియుంటిని నేనుగాననిందు

గీ॥ పరపతీనీవు చావింక। పట్టియుండు
వంచకీ చచ్చిపొమ్మిక। మణినిగన్న
తల్లి నశియించు। దేహమానెల్లవారు
గాంచినంతన మోహంబు। గాంచువారు 1311

చం॥ తనియగజేయసుస్థిరత।దాల్చియునందముచందమంతయున్
గొనియును। వేశ్యనాయకిగ।గూర్పుముతోషము।మాధవీయకన్
అనుకొనుచుండె। వర్ష మది। యల్లై పెరిగియు।పట్టణంబునన్
గనగభవంతులన్నియును।గానగారాకనుమృగ్యమౌచునున్
1312

ఆ। వె। కొట్టుకొనియుపోయె। కూలెనుతరువులు
పశువులన్ని నీటిపాలునయ్యె
కరులు, హరులు, జనము. తురుములై
పోయిన భవనములనుదాకి। వ్రయ్యలయ్యె 1313

గీ॥ ఎచటజూచినజనముల। నేడ్పుపెరిగె
నొరిగెభూకంపమందున నొదవగానె
గిరులవోలెడిభవనములొరిగిపడియె
త్రాగువానినివోలియు।ధరణియందు 1314

గీ॥ మరలిభూకంపమొకసారి। వరలనందు
నగరమందున శిధిలంబునట్టిగాని
దేదిగన్పించదాయెను। నెందుజూడ
వినగనేడ్పులే। మించియు వినగవచ్చె 1315

గీ॥ రాజభవనంబు ద్వారము। ల్రాజవీధి
యెందుగన్పడకుండగ। నిలనశించె
చిత్రశాలయుగూలెను। శీఘ్రముగను
కప్పుగూలియుపోయెను। కడకునందు 1316

ఆ।వె। వరలుపట్టిమంచమరుదైనదద్దియు
కొట్టుకొనియుపోయిగూడెనేట
స్తంభమొక్కదాని। చానయుమాధవి
పట్టుకొనియునుండె। నట్టితడిసి 1317

కం॥ కూలియుపోయినదాదిని।
జాలన్జలమట్లుపొంగి। చక్కగముంచెన్
ఆలలనమాధవియునట।
బేలైవణకుచునునుండె। వీక్షించియుతా 1318

ఆ।వె। పెరిగి పెరిగిపోయె। విడువక
పర్షంబు। పదనుయీాలెవోలె। వర్షధార
వచ్చిదగిలెతనువు। వనితకుమరణంబు
భయముజారిపోయె। వదలినామె 1319

చం॥ కనులనునశ్రువుల్వరల। కామిని దేహమునీటమున్గగా
ఘనమగుఘర్షణన్పదియు।క్రమ్మరనోడియుబోయె।మృత్యువా
వినియునురమ్మనన్నగొను।వీడకుమన్నను।నేత్రయుగ్మమం
దునసుతగానుపించె నటదూరినకొట్టినదెబ్బలెన్నియో 1320

క॥ తినియును నాయాసంబున
తనువునరక్తంబు। విడువకధారలుగట్టన్
కనులకు కోవలుడండున
గనుపించెను। నందునింక కన్నగిమాటన్ 1321

మ॥ తొలిరేయిన్నటి కన్నగీసతిని। నెంతోధిరిక్కృతిఙ్జేయగా
లలనారత్నము। సోదరీయెపుడు। నుల్లంబందునన్గోపమున్
వెలయన్నేరదు।నంచుపల్కులవియున్వ్యేన్నంటి।గన్పించినన్
వెలయాలున్నటస్తంభమున్కరము లన్వేగన్నటన్పట్టియున్ 1322

కం॥ కోపము మోహము మమ
తయునాపయిశోకంబు। నేమినంటవునామెన్
ఆపగిదిగుండెచప్పుడు। పై
పైకినివినగవచ్చె। పడతిభంధున్ 1323

కం॥ ఉరుములు మెరుములు నన్నియు
వరలెడు తనగుండెకొట్టు। పటుధ్వనివోలెన్
సరగుననంతయు నిండియు
వరలువిధంబందుదోచె। వనితకునందున్ 1324

మ॥ జలరూపంబునమృత్యువద్ది విడకన్నామీవ్యమున్జేరియున్
అలపాదంబులదాకె నీరు। మదియెన్నండో మునింగెన్నటన్
ఇల దేహంబది। మున్గిపోదొడగె। నింకేరీతిమార్గంబునున్
తెలియన్లేక జలంబులందుమునిగె స్థిరంబున్లేకనే 1325

ఉ॥ కన్నగికోవలుండునట। గాంచగానామధురాపులంబునున్
తిన్నగజేరబోవగను। ధీగుణయుక్తను। వైశ్యకీర్తికిన్
ఎన్నగరానిశోభనటు। నెంతయుగూర్చెడు। నామెకందునన్
సన్నజ్వరంబురాగనట। చక్కగవైద్యుడు। మందునిచ్చినన్ 1326

గీ। జ్వరముతీవ్రతదగ్గెను। జ్వరమువలన
వచ్చుబలహీనతయునుంత। వదలకుండె
ప్రొద్దుగూకెడులేశను క్రొత్తవారు। వచ్చి
సత్రంబునందున। బసయుజేసి 1327

ఆ। వె। ఒకరికొకరువారు తగపరిచయ
ములుజేసుకొనెడువేళ। జేరువారు
వెచ్చములుగొనగ। నెచ్చటదొరునును
గ్రామమందుమాకు। కరముచెపుడు 1328

కం॥ గ్రామీణులునిట మనలను
నేమియునాపదలపాలుజేయక సుఖమున్
ప్రామగజేయుమిరేయిట।
యీమలదస్సుల భయంబునేమియులేదే 1329

కం॥ ఇంతకునెక్కడ నుండియు
చెంతలజేరితిరిమీరు। జెప్పుడియనుచున్
ఇంతకు కావేరీపురిచెంతల
నుండియును వచ్చి చేరితిరవునా। 1330

వ॥ అయిన నాకావేరీ పురంబు నెటులనున్నయది
ప్రజలందరు సుఖంబున నుండిరాయని ప్రశ్నింప
వారిట్లనిరి- 1331

శా॥ కావేరీపురియింకనెక్కడిది। నింకన్దానిని న్వృద్ధినిన్
నీవున్వీడగవచ్చు। సంద్రమునసే నిక్కంబుగాజేరె తా
ఏవీధుల్జనసాంద్రమై వెలయుగాందేని। వ్యాపారముల్
ప్రావీణ్యంబునవెల్గుచుండె నవియున్వాడయ్యెసంద్రంబులో 1332

కం॥ ఏడంతస్తుల మేడలు।
పాడయిసంద్రంబునందు। పరువడికలసెన్
నేడట ప్రళయము గల్గిన
గూడినజనులంత జలధిగూడియుకలసెన్ 1333

గీ॥ బౌద్ధభిక్షులదృష్టిలోనను। శోకపడిన
వారి। పడతులపిల్లల। వారువిడక
సరగరక్షించినారట। జాలవకు
తక్కువారలు। కడలిలో సొక్కిపడిరి 1334

గీ॥ వారిమాటలలోనను। వదలకుండ
కన్నగీసతి కోవలు। దన్నియెడల
మాధవీయనుపల్కులు। మాటిమాటి
కందువినవచ్చె కోవలుదద్దివినియు 1335

కం॥ మణిమేఖల నేటినిలబడి।
జనుచునునుండంగ బౌద్ధసంయమెనామెన్
గనిరక్షించెను। మాధవి
జనుజాడయులేదునెందు। చక్కగననునున్ 1336

గీ॥ వారిమాటలవించును। భూరిదుఃఖ
వకొందునొచును। నాతడువశముతప్పి
ఏమివింటిని దేవుడా। యిందుననుచు
గూలబడిపోయెనందున కోవలుందు 1337

ఉ॥ వచ్చెదునాడు కన్నగియు। బల్కినపల్కుల।సంస్మరించె తా
నిచ్చట।వైభవంబుగొని।యెంతొసమున్నతినొందు।నిపురిన్
ముచ్చటదీరగాంచగను। పూర్తిగనాఖరుసారి। యంచునున్
అచ్చటబల్కెకన్నులను। నశ్రులుగారగ। నామెయింకినున్ 1338

గీ॥ జన్మభూమికినాకును। సరిగనిందు
తీరిపోయెను। ఋణమది। తీరెన ఇచు
నేడ్వ। మాటలిట్లాడంగ। నేలనీకు
తిరిగిరామొకో। దుఃఖంబు। తీరదేమి? 1339

గీ॥ ఇంతలోపలనీరీతి। యిట్లువచ్చు
నంచుతలచితిమేమది। యంచునతడు
పలికెకన్నగితోడుత। వదలకుండె
శోకమంతయుమదిలోన। జొచ్చియుండ 1340

శా॥ వెంటన్వెచ్చినరొక్ఖమంతయును। నవ్వీటన్జ్వరంబూనగా
వెంటన్నుండెడి। కన్నగీసతికినై। వెచ్చించగా। దారినిన్
గొంటన్జర్చురకేవి। లేకనటులన్గూడంగ। యాలోచనన్
వెంటన్నుండెందు। కన్నగీపతియును।స్వీడంగ।నాశోకమున్
1341

కం॥ చల్లనిచిరునవ్వులతో। నుల్లము
రంజిల్లజేసి। నువిదయుతానున్
మెల్లగసంతోషంబును।
కొల్లలుగా గూర్చుచుండె। కోవలుకందున్ 1342

ఆ।వె। పోవునపుడువారు। పొందక
రథమటు। ధనములేనికతన। దారినడచి
ఊరునుండి। నూరుచేరుచుపోయిరి
మధురజేరెవారు। మానకుండ 1343

ఆ।వె। ధర్మశాలలోన। తామును బసజేసి
బడలికంతదీర। వారువేగ
కన్నగియునుపతియు। కామాక్షి
దేవిని। దర్శనంబుజేయ। తగునటంచు 1344

కం॥ పతినటుతొందరపెట్టగ।
సతితోగూడియునుతాను జలములస్నానం
బతిరయమున। జేసియునట
నతిజేసిరిగౌరికందు। నతితమభక్తిన్ 1345

గీ॥ మధురరాణికి కళ్యాణమంజీ
రముల జేసియిచ్చు కుప్పుస్వామి జేరి చరిత
మంత వివరంబుగాగను నందు పెలుప
మరుదినంబున కోవలుందరిగె తెలుప 1346

కం॥ కోవలుదైన్యస్థితినటు
తావినియంతయునునతడు తగువిధమున తా
పోవగచీదరయంతయు
నీవిధిమాట్లాడెనతడు నెంతయొ ప్రేమన్ 1347

గీ॥ స్వర్ణకారుడు దక్షిణభారతంబు
నందు పేర్గాంచు బంగారునగలు జేయు
వాడు గొప్పదౌతప్పును వవరజేసి
యుండె రాణియుతనదైన యున్నతమగు 1348

కం॥ మణిమంజీరమ్మలనటుగని
చెడిపోవంగ తానుగ్రగకుసవానిన్
పనివానకి బాగుజేయను
పంపించగనుసద్ది యపహరణంబున్ 1349

ఆ.వె. తానుజేసియద్ది తగువైనయట్టుల
మరలరాణికివ్వ మార్గమింత
లేకయుండెతాను. వేగతిగానగ
యందెతెచ్చియివ్వ. నందులేక 1350

ఆ.వె. అపహరించుపనిలో యధికారు
లెందరో. ధనవిలోభమూని. తగలిదాని
కరగబెట్టియమ్మి. కడమదిగైకొని
రాణిజేరియిట్లు. తానుబలికె 1351

గీ॥ ముష్కరుండెవ్వడోగొంచు. పోయెనద్ది
యంచునేడ్చుచు గడువిందునమ్మ నెలకు
దొంగనుప్పట్టితెచ్చియు. దోస
మేమి లేదటంచునత్యంబు. కాదటంచు 1352

కం॥ అనిశము బుజువునుచేతుము
ననిమొరపెట్టియును. నెట్లో. నవనివిహారల్
గొనిప్రాణంబులు. వెలుపల
జనిరట. వ్యపధియినువచ్చె. చయ్యనింకన్ 1853

మ॥ మణిమంజీరము మాకునివ్వకయ। నీమాడ్కిన్నిటనున్న। నీ
వును। శిక్షన్గొని। ప్రాణమీదెదవుగా। పోలేవునీ వెందునన్
అనిభీతిల్లగ।చెప్పెరాణి। నిదియెట్లాయంచు। నాలోచనన్
గొనియుండ।న్సమయంబుచక్కఁగొసిరాగూడెన్నటవ్నిద్దియే 1354

గీ॥ నగరపాలకులెల్లరు। నందువచ్చి
త్వరగనటువంటిమంజీర। వరమునీవు
జేసియివ్వుము లేకున్న జేతుమిందు
విన్నుదోషిగయుంచును। మున్నువలుక 1355

ఉ॥ దానినియమ్మినప్పుడును। మునుభాగములూనయెందరో
బూనివచ్చినారు। మరిపొందినకష్టము ।నట్టివేళలో
దానిలొభాగమూనగను। తక్కినవారు రారుదాననున్
బూనియుచిక్కి।దోషియయి।పొందెనుదుఃఖము।స్వర్ణకారుడున్ 1356

గీ॥ క్రొత్తదానినిజేసియు। నిత్తుమనగ
యేడొయెనిమిది లక్షలు। నెందుతేను
ఉండునదియంత వెచ్చింప। దండుగనుచు
మరియు చావంగనొప్పక। మరుగుచుండె 1357

గీ చావుబ్రతుకులమధ్యను। చాలగలిగి
పోవుసమయంబునందున। కోవలుండు
మచ్చిమంజీరమమ్మగ। వానిగలువ
పోవుప్రాణంబు। లేచెను। పూర్తిగాను 1358

ఉ॥ దానినిజూచినప్పుడును। తామదియోజనజేసెనిట్లు। నే
డీవనిగొంచుపోయినిక। దేలికిరాణికిజూపిభీతినిన్
ద్రావలత్రోలవాదనని। ఘట్టిగ। నిర్ణయమూని। రాణినిన్
కానగబోవ। కోవలుని। గాంచుచునుండుము। వత్తునిప్పుడే 1359

ఉ॥ కన్నగి। భర్తపోయియును। కాలముచాలగనయ్యె। నేలనో
తిన్నగరాదటంచుమది। తీరికగూర్చొనలేక। యామెయున్
సన్నగదేహమున్వణక। చానయుభీతినిబూని। లోనికిన్
క్రన్ననబైటకున్తిరుగు। కన్నులనూరకనిండెనశ్రువుల్ 1360

గీ॥ మధురమీనాక్షి। భారంబు। వదలినీదు
పైననుంటినియంచును। పదతియందు
ధ్యానమొనరించె। మనసార
తదయకుండ। సంధ్యజారియుచీకటి। చక్కవచ్చె 1361

చం॥ జనయటసంధ్య। చీకటులు। చాలగచిక్కనగాగ। భీతియున్
గనుగొనరె క్రాలన్విసరి। కాలమునంతయు మ్రింగియు।పర్వగా
మనమున। కన్నగిసతికి। మానసమంతయు భీతినిండియున్
జనియెడురాత్రి।కన్నులను। చక్కగనిల్చెనుగుండెలందునన్
1362

కం॥ తెలవారుఝామునందున।
మెలకువరానందునామె। మేల్కొనిజనులున్
పలువిధములనాడెడునవి।
పలుకులువినియామెనందు। బరువెత్తియుతో 1363

చం॥ వినియెను। రాణిమంజిరము। పీడకదొంగయుగొంచుపోవగా
నొనరుపయత్నము।న్నపుడునుండిన నాయగసాలి।వానినిన్
గనుగొనిపట్టుకొంచునట। గ్రక్కునరాణికి విన్నవించగా
విని।యురిశిక్షవేసిరట పీడకవానికియన్నమాటయున్ 1364

చం॥ వినియును కేకవేసియట।పీడియు ధైర్యము। సిగ్గుయెగ్గునున్
గొనితనయొద్దయున్ననగ। గొంచును। వేగమవీధిలోనికిన్
జని।పరువెత్తె దండనము।చక్కగజేసెడి। ప్రాంతభూమినిన్
గనగను। చెప్పుదానినిజ। కారణముల్తెలియంగ నామెయున్
1365

ఉ॥ నిలిచి [illegible] గొట్టుచున్న [illegible] నిర్మలముగా జీవితము [illegible] మున్
వెలగపడాని [illegible] గలిచె, [illegible] నియామము చెప్పగా
నిలచిన [illegible] వారు [illegible] నమ్మి గెలిచిన్
తొలగి [illegible] దెబ్బలు, [illegible] గొట్టియు, [illegible] చుమున్
1366

చం॥ పశువును పోలెయీ దెబ్బ కొని, వారును ముందుకు సాగ నాతడున్
విశదముగయ్యె మౌనమును, వీడియు నేమియు పల్కకుండగా
అశనము లేక, రా యియెటు నా భువి నుండెను ట్లునుండె, నా
యశమును బోయికోవలదు, నందన మౌనము బూని యోగియై
1367

శా॥ ఎన్నో దుఃఖముల న్సహించియును, తానేకష్టముల్పొందియున్
అన్నింటిన్గొని, వాటిపైని, మదినిన్నత్యంత, నిష్ఠామతన్
గొన్నన్బుద్ధియు, నెంతొ వేగముగనే, గూడెన్నటన్యోచనల్
ఎన్నో దెబ్బలు గొట్టుచుండనట నున్నెన్నెన్నొ యాలోచనల్
1368

శా॥ ఎన్నో బోయిన బోవుగాక, నిక, నాకిందున్మహాసాధ్వియౌ
అన్నింటన్నిట కన్న గీసతియె నాకందెన్న దేవాలుగా
మున్నెన్నెనియు రాభనష్టములును నొప్పింపంగనాకేల, నం
చేనో యోచనలందు జేసియును తానీరీతిన న్బూనెగా 1369

ఉ॥ ఎంతటిగౌరవలబుగొని, యెన్నొధనాదులగూడి కీర్తియున్
ఎంతయొగొంచు, దొంగనయి, యీగతిదెబ్బలదించు, నెల్లరున్
చింతయుచెందునట్లుగను, ఛీయనినాడుచునుండ నేనునున్
ఇంతభరించి, నేబ్రతుక, నేలనుచచ్చుట మేలెయంచునున్ 1370

గీ॥ పుణ్యవ్రతములజేసెడి, పుణ్యవరుల
పాపితాకంగ వారిదౌఫలితమంత
పీడి, పాపులౌచును, వెలయు
నేమొ, నాదుసాంగత్యదోషంబు, మీదుమిగిలి 1371

కం॥ కానగసత్పురుషునివలె
గానగవచ్చెడునునితడు, కాంచన మేలన్
తామనుదొంగిలె, ఛీయన,
వీనులవీనుచుండె, నందు, వివశుడునగుచున్ 1372

కం॥ చావునుడగ్గరపడినను, నేవిధి
యాశయును జావదెందును దానన్
కోవలుడప్పుడు తలనటు,
నావైపుకునెత్తిజూచి, యనియెనునతడున్ 1373

గీ॥ ఇందునాధార్యయున్నది, యెందు
నైన, చివరిసారిగాజూతుడు చెప్పుడన్న
ముందమోనెడి, కబురది, మున్ను
గానె, జెప్పిగావలె, నేలనుజెప్పుమిందు 1374

గీ॥ దండధారునిమాటలు, తానువినియు
ధైర్యమూనియుతానును, తలచెనిటుల
చచ్చుటెంతయు తధ్యమే, చాయగనిన
చచ్చిపోయినవెన్కను, నిచ్చుడుండు 1375

ఉ॥ వారలు నెల్లరున్నిచట, బాయకచెప్పు కొనంగజేతు, న
న్నారసి, నవ్వువారలను, నందరు క్రుళ్ళియునేచ్చునట్లుగా
చేరగజేసి చచ్చెనను, చిత్తమునందున నాదుగాధయున్
చేరగ నెల్లకాలమును,జేసెదనంచు తలంచి యాతడున్
1376

కం॥ ధీరుడునౌచును కోవలు
దారయనట నుండికదలియావురిత్రాటిన్
చేరగజనియును, నందుల
జేరెను పరశివుని, చెంత, చింతలుబాయన్ 1377

చం॥ వెదకియునన్ని చోటులను। వీడకకోమలి। భర్త యెచ్చటన్
వదలెన్ జీవితమ్ము। నటవచ్చియు గాంచియు దుఃఖచిత్తయై
వదలిన బాణమే విధిని। చారునొనాగతి। సాధ్వివేగమే
పదములు। తొట్రుపాటుగన। పాయనిక్రోధముమించనామెయిన్
1378

కం॥ సర్వమునెరిగియు నక్కడ
నుర్వీపతిసభనుజేర। యున్నతగతినిన్
శర్వాణినిపోలియునట।
గర్వంబుననుండురాజు। గాంచగవెడలెన్ 1379

సీ॥ ప్రళయార్కబింబంబు- పగిదిని మోమంత
విస్ఫులింగంబులు- వెడలుచుండ
మధురమీనాక్షియే. యధములశిక్షింప
యవతరించెనొయని- యందరనగ
పదములు భువిపైన- పడుచుండ వసుధయు
క్రుంగునేమొకొయంచు- కొంకువడగ
మహిషాసురుని జంపు- మహిమాన్వితయు గౌరి
వచ్చెనేమొకొయని- పజలుననగ

గీ॥ భర్త మరణంపు శోకంబు - ప్రజ్వరిల్ల
దావదవవహ్ని వోలెను। తాను వేగ
వచ్చిరాజసభను జొచ్చి। భర్త చంపు
కారణంబును తెలుపంగ। కాంతగోర 1380

కం॥ చోరునకు శిక్షతప్పదు।
నారయ మంజీరమిందు। నతడు నుదొంగై
కోరికగైనబోవగ। యా
రసిదండించినాము నదితప్పగునే 1381

ఉ॥ చేరిచినొక్కన్నిచట। జేసెనుదొంగతనంబటంచునున్
కూరుప। సేవకాధములు। కొల్వుననుండెడివారు। చెప్పగా
నేరనిరాజు। ధర్మమును నిక్కమెరుంగగలేక। సుంతయున్
చేరపకాలు। ధర్మమది। చేకురునేయెట ధర్మమార్గమే 1382

సీ॥ అధికారనిచయంబు - నందియుదుర్బుద్ధి
నేరంబుజేసిన నేరగాని
వీడియు - చేయనిపివళునిదొంగగా
ప్రకటింపరాజును - వల్లెయనుచు

గంగిరెద్దునువోలె- కడదాక నెరంబు
చూడకశిక్షింప- చోద్యముగద
అపరాధిపలనను- నావంతవిషయంబు
నెరిగితివేయిందు- నింతయేని

ఆ|వె| ఏమికారణంబు| ఏమది
సాక్ష్యంబు| నాదుభర్త శిక్షనొందజేయ
అనుచునామెసభను| నాక్రోశమొనరింప
పతియుధర్మభీతి| పరుడునగుచున్ 1383

శా॥ అమ్మాయెవ్వతెవీవు| నేమిజరిగెన్నంత న్వివన్జెప్పుమా
ఎమ్మాడిక్కన్నిటునీకనర్థమొదలె| న్నేలాటిదుష్కార్యమున్
అమ్మాపొందిన|వాడెవండు|విపులంబై యుండగా|నంతయున్
కొమ్మాధైర్యము|జెప్పుమాయనగ|తాగూడెన్మనోధైర్యమున్ 1384

ఉ॥ నాపతిసత్యవర్తనుడు| నన్నునుగొంచును జీవితార్థమై
నీపురిజేరె| తండ్రియడు| నిర్మలమంజీరమమ్మవచ్చి| తా
నీపురిలోననుండుచును| నిందునస్వర్ణమయంపు వస్తువుల్
తాపరిశుద్ధవర్తనను| తానునుజేసెడువాడునంచునున్ 1385

కం॥ నమ్మి్మ్రయునాపతి యిప్పుడు
సొమ్ము్మనునమ్మంగజేరె। చోద్యముగాదే
పొమ్మిదిదొంగదియంచును
నమ్మి్మ్రయును। నపరాధిగాని। నాపతినిందున్ 1386

ఆ।వె। ఉరినితీసిమీరు తీరనియపచార
మిందుజేసినారు। నేమటంచు
న్యాయమిందునేను। నర్థించుచుంటిని
ప్రభువులుమీరుగాన। పనరజేయ 1387

చం॥ అనియునుకన్నగీసతియు నట్టులనాడగ। రాజువిస్మయం
బునుగొని।మంత్రిగాంచియును।పొందెననర్థమటంచునీమెయున్
కొనియునువచ్చెన్యాయమును।గూడగగావుననీవునిక్కమున్
గనుమునటంచు బల్కగను। కార్యముదీర్చగ స్వర్ణకారునిన్ 1388

కం॥ పిలువగబంచియు సభలో
తెలుపుము నిందేమిజరిగె। తెలియకపనియా
నిలుపుము న్యాయంబునిట
గలుగదు భయమింతవీకు। గావునజెపుమా 1389

ఉ॥ అనియని న్యాయనిర్ణయము। నందునసల్పగ ప్రశ్న వేసినన్
మనసునదాచియున్నియును। మానెనుసత్యముజెప్పనద్దియున్
వినియునుకన్నగిసతియు। వీడియుశాంతము। నిర్బలుండునై
మనియెడురాజు। రాజ్యమును। మన్ననగల్గునె। సత్యవాదికిన్
1390

గీ॥ నోరులేనట్టిగోవది త్వరగనరిగి
న్యాయనిర్ణయమడుగంగ। న్యాయమొప్ప
జేసినట్టిదౌభూమిని జేరిపుట్టి
యుంటి నిట్టిదియెరుగను। నుర్వియందు 1391

మ॥ ఇదిగోసాక్ష్యమునీకు। రాజగనుమా। నీదైనమంజీరమున్
మది। నేజూపినదానినగ్గనియునిమ్మా। తీర్పునన్నీవునన్
వదలన్నేనిక నిన్నుదుర్భదమునన్యాయింపకే న్యాయమున్
ఇదినీరీతిగజేసినాడవిట। గోమ్మవిందుమచ్ఛాపమున్ 1392

సీ॥ కన్నగిమంజీరమున్నతిగా నెత్తి
సభికులుప్రభువును- చక్కజూడ
విసురుగాచేయెత్తి- వినుడుమీరంత
మణిరత్నసహితమై- నైనయుననుచు

భూమి కేసియుగొట్టి- పూర్తిగానయ్యది
బ్రయ్యలొచ్చుననటు వసుధయంత
అగ్నికణంబులు- నంతయువిరజిమ్మ
నేరీతినుండెనో- నిక్కమటుల

గీ॥ జిమ్మరత్నంబులనునట। జేరి
జూచువారలెల్లరు విస్మయభావములను
మాటలురాకయు బొమ్మలు మహినినిల్చి
నట్లునిలుచుండిపోయిరి। నందరచట 1393

ఉ॥ ఒక్కొకరత్నమే యిచట। నుండియు నగ్నికణ బుపోలియున్
బ్రక్కలబోక రాజగృహవర్యము దగ్ధముజేయుగాక। నే
నొక్కెడభర్తృపాదముల। నుంచియునామనమందుపీడకన్
చక్కగనున్న। శాపమునచయ్యనగాల్చెదు। నాదువాక్కుపై 1394

చం॥ అనియనికన్నగీసతియు। నక్కడనెల్లరుజూచుచుండగా
మనమునభర్తృపాదముల। మానకనిల్పియు। గొశితల్చియున్
ఘనమగునగ్నిహోత్రమున।గాల్చెనునామె। శరీరమందునన్
గొనియునుదుఃఖమెల్లరును। గూడియువిస్మయమందుజూడగా 1395

మ॥ ధరపై జిమ్మిన రత్నజాలమదియు న్తన్వంగియున్నగ్నిలో
త్వరగాలన్నపుడవ్వి। నన్నియును। నెవ్వారున్నటన్నిల్పగా
ధరశక్యంబును గానియట్టులను। తద్వాక్యంబును న్గొంటచే
పరగన్నగ్నికణంబులోలె। యెగెసెన్నాహోయనన్నా జనున్
1396

కం॥ ధరపీడియు నెగసినయవి
ధరనాయకుగృహముమీద। దాడియుజేసెన్
త్వరగగాల్చియు వేసెను।
వరలునెనన్యాయమెంమి। వసుధనునెపుడున్ 1397

శా॥ శాపాగ్నిన్పడి। దివ్యమౌళవనము న్సంక్షేమమున్వీడగా
ఆపాటున్గని యెల్లవారుభాయమున్నందంగ। నవ్వీటిలో
తాపొందెన్నట కన్నగీసతియును న్దైవస్వరూంబునున్
ఏపోరుండును వీడకుండ సలుపన్నెంతెని సద్భక్తినిన్ 1398

చం॥ నిలచెను। దైవరూపమున। నిష్ఠురభర్తృపదాశ్రితంబునై
మెలగెడి దివ్యచిత్తమును। మిక్కిలిగై కొవియుంట। నామెయున్
ఇలనిటనుండువారలును। నెప్పుడువీడక భక్తియుక్తులై
తలపుననుంచ కన్నగియు। తానును ధన్యతజెంది నిత్యమున్
1399